మ్యాగజైన్
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

విశాఖపట్నం
fb.com/vaartha

Published from Visakhapatnam,Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupati, Kakinada, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

10-3-2024 ఆదివారం సంపుటి: 30 సంచిక: 39 పేజీలు: 16 వెల: 8.00

లోక్‌సభ ఎన్నికలకు బిఎస్పీ ఒంటరి పోటీ
హిమాచల్‌లో కూలనున్న కాంగ్రెస్ ప్రభుత్వం
5లో





# టిడిపి-బిజెపి పొత్తుకు సై

తెలుగుదేశం మాకు పాత మిత్రపక్షమే: బిజెపి

రాష్ట్రాన్ని రక్షించాలనే బిజెపితో పొత్తు: టిడిపి

ఢిల్లీనుంచి నేరుగా పార్టీ శ్రేణులకు చంద్రబాబు దిశానిర్దేశం

టిడిపి- జనసేన- బిజెపి మధ్య సీట్ల సర్దుబాటు ఖరారు!


**అమరావతి, మార్చి 9, ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజకీయాలు మరో సంచలన ఘట్టానికి తెరతీశాయి. ముఖ్యంగా జాతీయ పార్టీ బిజెపి, టిడిపి-జనసేన పొత్తుతో నూతన పరిణామాలు చోటుచేసుకోబోతున్నాయి. ప్రస్తుతం రాష్ట్రంలో ప్రతిపక్షపార్టీ తెలుగుదేశంతో పొత్తుపై మూడు రోజుల సుదీర్ఘ భేటీల అనంతరం శనివారం సాయంత్రం బిజెపి కీలక ప్రకటన చేసింది. ఈ మేరకు బిజెపి జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డా లేఖరూపంలో అధికారిక ప్రకటనచేశారు. ఎన్డీఎలో టిడిపి అధినేత చంద్రబాబునాయుడు, జనసేన అధ్యక్షుడు పవన్‌కల్యాణ్ తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని బిజెపి అధిష్ఠానం తన అభిప్రాయాన్ని వెల్లడించింది.

ప్రధాని మోడీ నేతృత్వంలో ఇక ఆంధ్రప్రదేశ్‌లో బిజెపి-టిడిపి-జనసేన పార్టీలు ఉమ్మడిగా దేశాభివృద్ధికి కట్టుబడి ఉంటాయని పేర్కొన్నారు. అంతేకాకుండా ఎపి అభివృద్ధికి ఎన్డీఎ తగిన విధంగా కృషిచేస్తుందని జాతీయ అధ్యక్షుడు నడ్డా విడుదల చేసిన లేఖలో పేర్కొన్నారు. ఇదిలా ఉండగా మూడు రోజులుగా హస్తిన వేదికగా బిజెపి దిగ్గజ నేతలతో టిడిపి జాతీయ అధ్యక్షుడు >>2

## బిజెపి, జనసేనకు 30 అసెంబ్లీ, 8 లోక్‌సభ!

**అమరావతి, మార్చి 9, ప్రభాతవార్త ప్రతినిధి:** రానున్న ఎన్నికలకుగానూ రాష్ట్రంలో కొత్తగా ఏర్పడిన బిజెపి-టిడిపి-జనసేన పొత్తుకు సంబంధించి అగ్రనేతల తాజా భేటీ తర్వాత టిడిపి అధినేత చంద్రబాబు శనివారం సాయంత్రంమాట్లాడారు. బిజెపి, టిడిపి, జనసేన కలిసిరావటం దేశానికి, రాష్ట్రానికి అభివృద్ధిపరంగా కలిసివచ్చే తరుణమని అన్నారు. ప్రధాని మోడీ నాయకత్వంలో అభివృద్ధి సాగుతుందన్నారు. శనివారం ఉదయం బిజెపి అగ్రనేత అమిత్‌షా నివాసంలో 50 నిముషాల పాటుసాగిన >>2

## ఉమ్మడి బహిరంగ సభకు రానున్న ప్రధాని మోడీ

**అమరావతి, మార్చి 9, ప్రభాతవార్త ప్రతినిధి:** రానున్న ఎన్నికలకు సంబంధించిన ప్రచారంలో భాగంగా ఈనెల 17న పల్నాడుజిల్లా చిలకలూరిపేటలో నిర్వహించనున్న బిజెపి, టిడిపి, జనసేన ఉమ్మడి కూటమి బహిరంగ సభలో ప్రధాని మోడీ పాల్గొంటారని టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు శనివారం సాయంత్రం వెల్లడించారు. అయితే ప్రధాని షెడ్యూల్‌లో ఒకవేళ మార్పులు గనుక ఉంటే బహిరంగ సభను ఈనెల 18న నిర్వహించేందుకు అందుకు సంబంధించిన ఏర్పాట్లు పూర్తిచేయాలని పార్టీశ్రేణులకు బాబు >>2

# పర్యాటకానికి రాష్ట్రం చిరునామా

12 నుంచి 14 ప్రాంతాలలో ప్రత్యేక ప్రణాళికతో చర్యలు

విజయవాడ, విశాఖలో మరిన్ని ఏర్పాట్లు

భవాని ద్వీపం అభివృద్ధికి ప్రత్యేక చర్యలు

టూరిజం కోసం ప్రత్యేక ప్యాకేజి: సిఎం జగన్



**విజయవాడ. మార్చి9,ప్రభాతవార్త ప్రతినిధి:** పర్యాటక రంగంలో రాష్ట్రాన్ని అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం ముఖ్యమంత్రి జగన్ ఆదేశాలకు అనుగుణంగా ప్రత్యేక కార్యచరణ అమలు చేస్తోంది. ఇందులో భాగంగా పర్యాటక ప్యాకేజీని అమలు లోకి తీసుకుని వచ్చింది. నది, సముద్ర తీర ప్రాంతాలను గుర్తించి అక్కడ పర్యాటకులను ఆకర్షించే అంశాలను అందుబాటులోకి తీసుకుని వస్తోంది. విశాఖ నగరంలోని బీచ్ తరహాలో సూర్య లంక తదితర బీచ్‌లను అభివృద్ధి చేస్తోంది. టూరిజాన్ని విస్తృతంగా అభివృద్ధి చేసే విధంగా పర్యాటక ప్రాంతాల్లో జాతీయ, అంతర్జాతీయ అతిధేయ సంస్థలను ఆహ్వానిస్తోంది. ఆయా సంస్థలు ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం సహకారం లభించడంతో రూ.7వేల కోట్లకుపైగా పెట్టుబడులకు ముందుకు వచ్చినట్లు సమాచారం. లంబశింగి తదితర శీతల ప్రాంతాలు సహజ సిద్ధ ప్రకృతి సోయగాలతో కూడిన ప్రదేశాలను మరింతంగా పర్యాటకులను ఆకర్షించే దిశలో అభివృద్ధి చేయాలన్న సిఎం జగన్మోహనరెడ్డి లక్ష్యాలకు అనుగు >>2

# రాజంపేట ఎంపి సీటుకు కిరణ్?

## బిజెపి, టిడిపి ఉమ్మడి అభ్యర్థిగా బరిలోకి



**కడప ప్రభాతవార్తబ్యూరో మార్చి 9:** ఎట్టకేలకు టిడిపి, జనసేన కూటమితో బిజెపి పొత్తు కుదరడంతో రాజంపేట పార్లమెంటు నుండి ఉమ్మడి అభ్యర్థిగా మాజీ ముఖ్యమంత్రి నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డిని బిజెపి బరిలో దింపనుంది. గతంలో కిరణ్‌కుమార్‌రెడ్డి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా పని చేశారు. రాష్ట్ర విభజన తర్వాత 2014లో సమైక్యాంధ్ర పేరుతో ఈయన పార్టీ స్థాపించి ఎన్నికలకు వెళ్లినప్పటికీ కిరణ్ మాత్రం పోటీ చేయలేదు. అనంతరం కొంతకాలం క్రియాశీలక రాజకీయాలకు దూరంగా ఉన్నారు. గత యేడాది ఏప్రిల్ 7న కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి బిజెపిలో చేరారు. తెలుగు రాష్ట్రాల్లో కిరణ్‌కుమార్‌రెడ్డి సేవలు ఉపయోగించుకోవాలని బిజెపి పెద్దలు గత కొద్దిరోజులుగా ప్రయత్నిస్తున్నారు. ఏ రకంగా ఆయన సేవలు ఉపయోగించుకోవాలని ఆలోచిస్తున్న తరుణంలో టిడిపి, జనసేన పొత్తుకుదరడంతో రాజంపేట పార్లమెంటు స్థానం నుంచి కిరణ్‌ను పోటీ చేయించేందుకు నిర్ణయించుకున్నారు. కిరణ్‌పై కమలనాథులు ఇక్కడ సర్వేకూడా చేయించుకున్నట్లు సమాచారం. ఈ పార్లమెంటు పరిధిలో ముస్లిం మైనార్టీ ఓట్లు ఎక్కువగా ఉన్నాయి. ముఖ్యంగా రాయచోటి, మదనపల్లి, పీలేరు నియోజకర్గాల్లో ముస్లిం ఓటర్ల సంఖ్య అధికంగా ఉంది. అయినప్పటికీ ఈ పార్లమెంటు నుండి కిరణ్‌కుమార్‌రెడ్డిని పోటీ చేయించడం బిజెపి తీసుకున్న సాహసోపేత నిర్ణయం. కిరణ్‌కుమార్‌రెడ్డి 1989లో మొదటిసారి వాయల్పాడు నియోజకవర్గం నుండి ఎమ్మెల్యేగా గెలుపొందారు. అనంతరం 1999, 2004, 2009 ఎన్నికల్లో విజయం సాధించారు. 2009లో నియోజకవర్గాల పునర్విభజనలో వాయల్పాడు అసెంబ్లీ రద్దు కావడంతో పీలేరు నుండి పోటీ చేసి విజయం సాధించారు.

రాజశేఖర్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న హయాంలో కిరణ్ 2007లో చీఫ్‌విప్‌గా, 2009 నుండి 2010 వరకు శాసనసభ స్పీకర్‌గా పని చేశారు. 2010 నవంబరులో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టి 2013 వరకు కొనసాగారు. అనంతరం కాంగ్రెస్‌ను వీడి బిజెపి గూటికి చేరారు. 2014లో టిడిపి, బిజెపి ఉమ్మడి అభ్యర్థిగా ప్రస్తుత రాష్ట్ర బిజెపి అధ్యక్షురాలు దగ్గుపాటి పురంధరేశ్వరి రాజంపేట నుంచి పోటీ చేశారు. మళ్లీ ఇపుడు రాజంపేట పార్లమెంటు స్థానాన్ని బిజెపికి కేటాయించడంతో టిడిపి క్యాడర్ ఖంగుతిన్నారు. ఇప్పటికే తెలుగుదేశం పార్టీ తరఫున సుగవాసి బాలసుబ్రమణ్యం ఎంపీ అభ్యర్థిత్వాన్ని ఖరారు చేయడంతో ఆయన ప్రచారంలో ఉన్నారు. పొత్తులో భాగంగా ఈ స్థానాన్ని టిడిపి వదులుకోవాల్సి వచ్చింది. ఇదే పార్లమెంటు పరిధిలోని పీలేరు టిడిపి అసెంబ్లీ అభ్యర్థిగా కిరణ్‌కుమార్‌రెడ్డి సోదరుడు కిశోర్‌కుమార్‌రెడ్డి బరిలో ఉన్నారు. ఈ క్రమంలో అన్నదమ్ములిద్దరూ వేర్వేరు పార్టీల తరఫున పోటీ చేయడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమైంది.

# అరకు లోయలో ఘోర ప్రమాదం

మూడు ద్విచక్రవాహనాలు ఢీకొన్న దుర్ఘటనలో

ఐదుగురు మృతి, జాతరకు వెళ్లివస్తుండగా ఘటన

**అరకులోయ, మార్చి 9, ప్రభాతవార్త:** అరకులోయ మండలంలో శుక్రవారంరాత్రి ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. మహాశివరాత్రి సందర్భంగా జాతరకు వెళ్లి వస్తున్న మూడు ద్విచక్రవాహనాలు అదుపుతప్పి ఢీకొన్నాయి. ఈ ప్రమాద సంఘటనలో ఐదుగురు మృతి చెందగా, మరో నలుగురు తీవ్రంగా గాయపడ్డారు. దీనికి సంబంధించి వివరాలిలా ఉన్నాయి. అరకులోయ మండలంలోని మాదల పంచాయతీ నందివలస గ్రామంలో మహాశివరాత్రి సందర్భంగా జాతర జరిగింది. ఈ జాతరకు వెళ్లి వస్తున్న మూడు ద్విచక్రవాహనాలు మాదల పంచాయతీ పరిదిలోని దుమ్మగుడ్రివద్ద అదుపుతప్పి ఢీ కొన్నాయి. ఈ సంఘటనలో చినలబుడు గ్రామానికి చెందిన బురిడి హరి (17), గొల్లోరి అమలా కాంత్ (13), లోతేరు గ్రామానికి చెందిన త్రినాథ్ (32), భార్గవ్ (6) మృతి చెందారు. అలాగే ఈ ఘోర సంఘటనలో తీవ్రంగా గాయపడిన జి సింహాద్రి (35) విశాఖ కెజిహెచ్‌కు తరలిస్తుండగా మార్గ మధ్యలో మృతి చెందారు. తీవ్రంగా గాయపడిన మరో నలుగురు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఇదిలా ఉండగా రోడ్డు ప్రమాదంలో మృతిచెందినవారి కుటుంబాలను, ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను శనివారం స్థానిక ఎమ్మెల్యే చెట్టి ఫాల్గుణ, టిడిపి అరకు అసెంబ్లీ అభ్యర్థి సివేరి దొన్నుదొర, సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కిల్లో సురేంద్ర, టిడిపి అరకు అసెంబ్లీ రెబల్ అభ్యర్థి సివేరి అబ్రహాం, పెదలబుడు మేజర్ పంచాయతీ సర్పంచ్ పెట్టెలి దాసుబాబు తదితరులు పరామర్శించారు.



## 15న విశాఖకు తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డి

ఉక్కు పరిరక్షణ బహిరంగ సభకు హాజరు

**విశాఖపట్నం, మార్చి 9, ప్రభాతవార్త:** తెలంగాణా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విశాఖ పర్యటన ఈనెల 15వ తేదీకి మారిందని కాంగ్రెస్ వార్‌రూమ్ సభ్యులు వేగి వెంకట్ తెలిపారు. ఆరోజు ఎపిసిసి ఆధ్వర్యంలో విశాఖ ఉక్కు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగాజరిగే బహిరంగ సభలో రేవంత్‌రెడ్డి పాల్గొం >>2



10-3pg2exHMNWJQE.qxd:10-3pg2exHMNWJQE.qxd 1/1/02 6:40 AM Page 1





శనివారం అసోంలోని కాఫీ తోటలను పరిశీలిస్తున్న ప్రధాని మోడీ

# కాకినాడ ఎంపి స్థానంపై పవన్ ఫోకస్

**అమరావతి, మార్చి 9, ప్రభాతవార్త ప్రతినిధి:** జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఎమ్మెల్యేగా పోటీచేస్తారని అందరు భావించిన సంగతి తెలిసిందే. టిడిపి-జనసేన కూటమి అభ్యర్థుల తొలి జాబితాలో పవన్ పేరు లేకపోవటంతో రెండో జాబితాలో పక్కాగా ఉంటుందని పార్టీ వర్గాలు వెల్లడించాయి అయితే.. తాజాగా చంద్రబాబు, పవన్ ఢిల్లీ పర్యటన శనివారం సాయంత్రం ముగిసింది. అయితే ఈ ఢిల్లీ పర్యటన పవన్‌కు ఒకింత ఊహించని షాక్ ఇచ్చిందని అంటున్నారు. ఢిల్లీలో బిజెపి పెద్దల సూచన ప్రకారం రానున్న ఎన్నికల్లో పవన్ ఎమ్మెల్యే అభ్యర్థిగానే కాకుండా ఎంపి అభ్యర్థిగా పోటీచేయనున్నారని తెలిసింది.. కాకినాడ ఎంపి అభ్యర్థిగా పోటీచేస్తామని ఆపార్టీ పెద్దలు అంటున్నారు. ఒకవేళ పవన్ ఎంపి అభ్యర్థిగా పోటీచేస్తే ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల వరకు ప్రభావితం ఉంటుందని తెలిసింది. కాకినాడ పార్లమెంట్ నియోజకవర్గం కావటంతో ఈ పార్లమెంట్ పరిధిలోని అసెంబ్లీ స్థానాల్లో అధికశాతం కాపు సామాజిక వర్గం ఓట్లు ఎక్కువగా ఉండటంతో కాకినాడ నుంచే పోటీచేయాని నిర్ణయించినట్లు తెలిసింది. కాకినాడ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని 7అసెంబ్లీ స్థానాలు తుని, పిఠాపురం, పత్తిపాడు, కాకినాడ రూరల్, కాకినాడ సిటీ, జగ్గంపేట, పెద్దాపురం ఉన్నాయి. ఇదిలా ఉండగా, పవన్ ఎంపీగా పోటీచేసే గెలుపొందితే ఎన్డీయే భాగస్వామిగా కేంద్రమంత్రి అయ్యే అవకాశాలు కూడ ఉన్నాయని పార్టీ శ్రేణులు భావిస్తున్నాయి.

# రాష్ట్రం చిరునామా

ఇంగా అక్కడ రిసార్టులు,ఇతర ఆకర్షణీయక అంశాలను ఏర్పాటు చేస్తోంది. ఒబరాయ్ వంటి హోటల్, రిసార్ట్ రంగంలో బ్రాండ్ ఇమేజ్ ఉన్న సంస్థలకు ఆ దిశలో ప్రభుత్వం అవకాశం కల్పించింది.

ఇటీవల విశాఖలో జరిగిన జిఐసిలో సైతం కొన్ని పేరున్న సంస్థలు రాష్ట్రంలో పర్యాటక రంగంలో పెట్టుబడులకు ఎంవోయిలను చేసుకున్నాయి.తాజా బడ్జెట్‌లో ప్రభుత్వం రూ.1700కోట్లుపైగా పెట్టుబడులను కేటాయించింది.ఈ అంశాలన్ని దృష్టిలో ఉంచుకుని పర్యాటక రంగంలో తీసుకుని వచ్చే సంస్కరణలను దృష్టి పెట్టాలని సిఎం జగన్ అధికారులకు ఆదేశించారు.ఈ విషయంలో అధికారులు ప్రణాళికయుతంగా చర్యలు చేపట్టాలన్నారు. ప్రపంచ పర్యాటకరంగంలో ఏపికి తగిన స్థానం కలి ్పంచాలన్నారు.రాజస్థాన్‌కు ధీటుగా పర్యాటక ప్రాంతాలను అభివృద్ధి చేయాలని, పర్యాటక రంగానికి ఏపీ చిరునామాగా మారాలని సిఎం జగన్ అధికారులకు సూచించారు. ఆతిధ్యరంగంలో సుప్రసిద్ధ కంపెనీల భాగస్వామ్యం తీసుకోవాలన్నారు. రాష్ట్రంలో 12నుండి 14 ప్రాంతాలను అభివృద్ధి చేయాలని, అరకులో ప్రపంచస్థాయిమలిక సదుపాయాలు కల్పించాలని సిఎం జగన్ సూచించారు. ఇతర ప్రాంతాలనుంచి వచ్చేవారికి చక్కటి అతిధ్యం,అంతకు మించి ఆయా ప్రాంతాలకు సంబంధించిన విశేషాలను వివరంగా తెలియచేయాల్సిన అవసరం ఉందన్నారు. ఇందుకు హాస్పిటాలిటీలో శిక్షణ అవసరం ఉందన్నారు.ఆయా దేశాలు, రాష్ట్రాలనుంచి వచ్చిన వారి అభిరుచులను, మానసిక ఆసక్తిని గమనించి తదనుగుణంగా వారిని ఆహ్వానించాల్సి వుంటుందన్నారు. ఇందుకోసం హాస్పిటాలిటీ మేనేజ్‌మెంట్ కోర్సులతో కూడిన మంచి కళాశాలను ఏర్పాటు చేయాలన్నారు. ఈ కళాశాలలో చదివి బయటకు వస్తే తప్పనిసరిగా ఉద్యోగం వస్తుందనే విశ్వాసం, నమ్మకం విద్యార్థులకు ఉండాలన్నారు. కచ్చితంగా ఈ కోర్సు పూర్తి చేసి బయటకు వచ్చే వారికి పర్యాటకశాఖలో ఉద్యోగాల కల్పనకు అన్ని విధాలుగా అవకాశాలుంటాయన్నారు.

మన పుణ్యక్షేత్రాలు తిరుపతి, శ్రీశైలం, విజయవాడలకు సంబంధించిన అవగాహన కల్పించాల్సివుందన్నారు. విజయవాడ నగరంలో పర్యాటక రంగాన్ని ఆకర్షించే అంశాలతో పాటుగా సమీపంలోని కొండపల్లి తదితర ప్రాంతాలను అభివృద్ధి చేయడం కీలకంగా తీసుకోవాలని,ఆయా ప్రాంతాలకు విజయవాడ నగరం నుంచి ప్రత్యేక టూరిజం సర్వీసులను ఏర్పాటు చేయడం కీలకంశంగా తీసుకోవాలని సిఎం జగన్ ఆదేశించినట్లు సమాచారం. విజయవాడ నగరంలో అంబేద్కర్ 125 విగ్రహంఏర్పాటు,దానితోపాటు స్మృతివనం ప్రపంచ పర్యాటకులను కీలకంగా బౌద్ధులను ఆకర్షించే దిశలో చర్యలు చేపట్టాలన్నారు. మనం పరా ్యటక ప్రాంతాలుగా అభివృద్ధి చేసే ప్రతి చోట అవసరమైన సదుపాయాలు కల్పించాలన్నారు. విజయవాడ,విశాఖనగరాలను మరింత సుందరంగా తీర్చిదిద్దాల్సి వుందన్నారు.విజయవాడ భవాని ద్వీపాన్ని మరింత అభివృద్ధి చేయడంతో పాటు సఫారీ ఏర్పాటు ప్రతిపాదనలకు తగిన సదుపాయాలు, అవకాశాలు గమనించి నివేదికను ఇవ్వాలన్నారు.మనం అనుకున్నట్లుగా రాజస్తాన్‌కు పోటీనిచ్చేరీతిలో రాష్ట్రాన్ని పర్యాటక ఆకర్షణీయంగా తీర్చిదిద్దాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని పర్యాటక ప్రాంతాలను సందర్శించేందుకు టూరిస్టు ప్యాకేజీని అందుబాటులోకితీసుకుని రావాలన్నారు. బోటింగ్ సదుపాయాలున్న ప్రాంతాల్లో ఇప్పటికే మనం అనేక కట్టుదిట్టమైన ఏర్పాటు చేపట్టామన్నారు. విజయవాడ నగరంలో కృష్ణాతీరాన్ని వేగవంతంగా సుందరీకరించాల్సి వుందన్నారు. మనకు గుర్తింపులో వున్న బీచ్‌లను అభివృద్ధి చేస్తునే ఇతర బీచ్‌లను గుర్తించి అభివృద్ధి చేయాలన్నారు. సంక్షేమ కార్యక్రమాలకు సంబంధించి మనం ఇంకామెరుగైన రీతిలో వ ్యవహరించాలంటూ సిఎం జగన్ అధికారులకు ఆదేశాలు జారీ చేసారు.

# ఎన్డీయేలో తిరిగి చేరుతున్నందుకు సంతోషిస్తున్నా..

## అభివృద్ధిలో నూతన శకానికి నాంది పలుకుతాం: చంద్రబాబు

**అమరావతి, మార్చి 9, ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి, తెలుగు ప్రజల సంక్షేమానికి తెలుగుదేశం పార్టీ కట్టుబడి ఉందని టిడిపి అధ్యక్షుడుచంద్రబాబు ట్వీట్‌చేశారు.. ఎపికి మంచి చేసేందుకే టిడిపి, జనసేన, బిజెపి మధ్య పొత్తు అనిపేర్కొన్నారు. రాష్ట్ర ప్రజలు తమకు సేవ చేసేందుకు కలిసిన మూడుపార్టీల పొత్తును ఆశీర్వదిస్తారని, రాష్ట్ర బంగారు భవిష్యత్‌కు మేం కలిసి బాటలువేస్తామని తెలిపారు. ఎన్డీఎలో తిరిగి చేరుతున్నందుకు సంతోషిస్తున్నానని తెలిపారు. ప్రధాని మోడీ, అమిత్‌షా, జెపి నడ్డాలతో నేను, పవన్‌కళ్యాణ్ కలిసి పనిచేసి అభివృద్ధిలో కొత్త శకానికి నాంది పలుతుతామని తెలిపారు.

# 11న సిఎం జగన్ కడప జిల్లా పర్యటన

**కడప ప్రభాతవార్తబ్యూరో మార్చి 9:** ఈనెల 11వ తేదీ సోమవారం ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి కడప జిల్లా పర్యటనకు రానున్నారు. సోమవారం ఉదయం 9గంటలకు తాడేపల్లి నివాసంనుంచి బయలుదేరి పులివెందుల చేరుకుంటారు. ముందుగా డాక్టర్ వైఎస్ఆర్ గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ ప్రారంభించారు. తర్వాత బనాన ఇంటిగ్రేటెడ్ ప్యాక్ హౌస్ ప్రారంభించారు. అక్కడి నుంచి బయలుదేరి డాక్టర్ వైఎస్ఆర్ మినీ సెక్రటేరియేట్ కాంప్లెక్స్‌కు చేరుకుని ప్రారంభిస్తారు. అనంతరం డాక్టర్ వైఎస్ఆర్ జంక్షన్‌కు చేరుకుని ప్రారంభిస్తారు. అక్కడే సెంట్రల్ బౌల్‌వార్డు ప్రారంభించిన తర్వాత వైయస్ జయమ్మ షాపింగ్ కాంప్లెక్స్‌ను చేరుకుని ప్రారంభిస్తారు. అక్కడి నుంచి గాంధీ జంక్షన్‌కు చేరుకుని ప్రారంభించిన అనంతరం డాక్టర్ వైఎస్ఆర్ ఉలిమెల్ల లేక్ ఫ్రంట్‌వద్దకు చేరుకుని ప్రారంభిస్తారు. తర్వాత ఆదిత్యా బిర్లా యూనిట్‌కు చేరుకుని ఫేజ్-1 ప్రారంభోత్సవంలో పాల్గొంటారు. అక్కడి నుంచి బయలుదేరి నంయూ గ్లాస్ వద్దకు చేరుకుని, అక్కడి నుంచి బయలుదేరి మధ్యాహ్నం ఇడుపులపాయ చేరుకుంటారు. వైఎస్ఆర్ మెమోరియల్ పార్కు ప్రారంభోత్సవంలో పాల్గొంటారు. అనంతరం వైయస్ఆర్ ఎస్టేట్‌లోని గెస్ట్‌హౌస్‌కు చేరుకుంటారు. అక్కడి నుంచి బయలుదేరి సాయంత్రం తాడేపల్లి చేరుకుంటారు.



అరుణాచల్ ప్రదేశ్‌లోని తేజ్‌పూర్ నుండి తవాంగ్ వరకు నిర్మించిన 'సెలా టన్నెల్'ను శనివారం ప్రధాని మోడీ వర్చువల్‌గా ప్రారంభించిన చిత్రం

# 30 అసెంబ్లీ, 8 లోక్‌సభ!

ఈ సమావేశంలో సీట్ల సర్దుబాటుపైస్పష్టత వచ్చింది. రాష్ట్రంలో 175 అసెంబ్లీ, 25 లోక్‌సభ స్థానాలు ఉన్నాయి. అయితే లోక్‌సభ ఎన్నికల దృష్ట్యా బిజెపి ఎక్కువ సీట్లు అడగటంతో చర్చలు ఒకింత సుదీర్ఘంగా సాగాయి. తుదకు బిజెపి, జనసేన కలిసి 8 లోక్‌సభ, 30 అసెంబ్లీ స్థానాల్లో పోటీ చేస్తుందని తెలిపారు. మిగిలిన 17లోక్‌సభ, 145 అసెంబ్లీ స్థానాల్లో టిడిపి పోటీచేస్తుందని అధికారికంగా ప్రకటిస్తామన్నారు. అయితే బిజెపి స్వయంగా 6 లోక్‌సభ, 6 అసెంబ్లీస్థానాల్లో పోటీచేసే అవకాశం ఉందని తెలిపారు.

**బిజెపి, జనసేన పోటీచేసే లోక్‌సభ స్థానాలు:**

అరకు, రాజమండ్రి, నర్సాపురం, తిరుపతి, హిందూ పూర్, రాజంపేట లోక్‌సభస్థానాలకు బిజెపి; అనకాపల్లి, కాకినాడ, మచిలీపట్నం మూడింటిలో రెండుచోట్ల జనసేన.

# రేవంత్ రెడ్డి

టారు. తెలంగాణా అధికారం చేపట్టిన తర్వాత రేవంత్‌రెడ్డి విశాఖపట్నంకు రావడం ఇదే తొలిసారి రావడం ప్రాధాన్యతను సంతరించుకుంది. విశాఖ ఉక్కు పరిరక్షణకోసం కార్మిక సంఘాలు దాదాపు రెండేళ్ల నుంచి చేస్తున్న ఉద్యమం పలచబడిపోతున్న సమయంలో రేవంత్‌రెడ్డి రావడాన్ని విశాఖ ప్రజలు, ఉక్కు కార్మికులు హర్షిస్తున్నారు.

విశాఖ ఉక్కు ప్రైవేట్ పరం కాకండా కాపాడే విషయంలో వైఎస్సార్సీ, టిడిపి, జనసేనపార్టీ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వాన్ని నిలదీయలేక పోయాయి. ఈ మూడు పార్టీలు బిజెపితో సఖ్యతగా ఉండడంతో పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. ఈ కష్టసమయంలో రేవంత్‌రెడ్డి రావడాన్ని కొండంత అండగా ఉత్తరాంధ్ర ప్రజలు, ఉక్కు కార్మికులు,కార్మిక సంఘాల నాయకులు భావిస్తున్నారు.

# ప్రధాని మోడీ

సూచించారు..

**పొత్తుపై ఎలాంటి గందరగోళం లేదు:**

భాజపా,జనసేన పార్టీలతోకలిసి పొత్తుతో ఎన్నికలకు వెళ్తున్నామని టిడిపి అధినేత చంద్రబాబు మరోసారి పార్టీశ్రేణులకు స్పష్టం చేశారు. శనివారం ఆయన నేరుగా ఢిల్లీ నుంచి పార్టీశ్రేణులతో టెలికాన్ఫరెన్స్‌లోపలు విషయాలను ప్రస్తావించారు. సీట్ల సర్దుబాటుపై చర్చలు సఫలం అయ్యాయని, ఈవిషయంపై స్పష్టత వచ్చిదని అన్నారు. అయితే పోటీ చేసే స్థానాలపై మరోసారి సమావేశం తర్వాత నిర్ణయం తీసుకోవటం జరుగుతుందని తెలిపారు. అయితే మా మధ్యఎలాంటి గందరగోళం లేదని చంద్రబాబు స్పష్టం చేశారు.

# ప్రజల ఆకాంక్షలు రూపుదాల్చేలా ఎన్డీఏ కూటమి: పవన్

**అమరావతి, మార్చి 9, ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలకుండా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రనప్రజల ఆకాంక్షలు నెరవేర్చేందుకు జనసేన, ఎన్డీఏ కూటమి భాగస్వామ్యం అయ్యాయని జనసేన అధినేత పవన్ కళ్యాణ్ వ్యాఖ్యానించారు.. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో బిజెపితో కలిసిముందడుగు వేయనున్నామని తెలిపారు. ప్రధాని మోడీ నాయకత్వంలో మనదేశం పురోగమనంలోఉందని, గత దశాబ్దా కాలంగా మోడీ అవిశ్రాంతంగా చేస్తున్న అవిరళ కృషి ఇందుకు మూల కారమణమన్నారు. భారతీయ జనతా పార్టీతో కలిసి పనిచేయటం ద్వారా ఎపి రాష్ట్ర సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని, శాసనసబ, లోక్‌సభ ఎన్నికల్లో ఆంధ్రప్రదేశ్ ప్రజల ముందుకు బిజెపి, టిడిపి,జనసేన కూమి వస్తుందన్నారు. ఈకూటమి రాష్ట్ర ప్రజల ఆశలను నెరవేరుస్తుందని అన్నారు.

# టిడిపి-బిజెపి పొత్తుకు సై

చంద్రబాబు, జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ వరుస భేటీలతో చర్చలు సాగించిన విషయం విదితమే.. కాగా ఈ సుదీర్ఘ చర్చల అనంతరం బిజెపి 'ఉమ్మడి' పొత్తుకు శనివారం సాయంత్రం గ్రీన్ సిగ్నల్ రావటంతో త్వరలో జరగనున్న ఎపి సార్వత్రిక ఎన్నికల్లో బిజెపి-టిడిపి-జనసేన కూటమి కలిసికట్టుగా ప్రజల్లోకి వెళ్లనుంది.

**బిజెపి చేసిన ప్రకటన సారాంశమిది:**

1996లో తెలుగుదేశం పార్టీ ఎన్డీఏతో కలిసి పనిచేసిందని, సుదీర్ఘకాలం ఆ పార్టీతో కలిసి ముందుకెళ్లామని, అయితే 2014లోటిడిపి-బిజెపి కలిసి అప్పటి ఎన్నికల్లో పోటీచేయటం జరిగిందని, టిడిపి పాతమిత్రపక్షమే అనిపేర్కొంటూ ఒకటి రెండు రోజుల్లో సీట్ల కేటాయింపు, పంపకంపై క్లారిటీ ఇస్తాం. అంటూ రాష్ట్రంలో తాజా పొత్తుల సమావేశాల అనంతరం శనివారం రాత్రి బిజెపి విడుదల చేసిన అధికార ప్రకటనలో పేర్కొంది.. అంతేకాకుండా చంద్రబాబు, పవన్‌ల నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామంటూ జెపి నడ్డా ట్విట్టర్ వేదికగా పోస్ట్‌చేశారు. డైనమిక్, దూరదృష్టి కలిగిన ప్రధాని మోడీ నేతృత్వంలో దేశప్రగతికి, ఎపి తెలుగు ప్రజల సంక్షేమం అభివృద్ధి కోసం టిడిపి-జనసేన- బిజెపి కలిసి పనిచేస్తామని నడ్డా పేర్కొన్నారు.కాగా శనివారం సాయత్రం బిజెపి అధిష్ఠానం నుంచి పొత్తుపై అనుకూలంగా స్పందిస్తూ ప్రకటన జారీ చేయటం పట్ల రాష్ట్రంలోని టిడిపి-జనసేన పార్టీ శ్రేణుల్లో ఆనందోత్సాహాలు మిన్నంటాయి. మళ్లీ 2014 నాటి సీన్ రిపీట్ అవుతూ తమ ఉమ్మడి కూటమి విజయం ఖాయమంటూ ధీమా వ్యక్తంచేస్తున్నారు.

**ఇక రాష్ట్రంలో 'త్రిముఖ' సుహృద్భావ స్నేహం:**

సుదీర్ఘంగా మూడు రోజులపాటు జరిగిన భేటీల పరంపర అటు బిజెపి, ఇటు టిడిపి-జనసేన కూటమి పార్టీల మధ్య సాన్నిహిత్యాన్ని మరింత పెంచాయనే వ్యాఖ్యలు వినవస్తున్నాయి. దేశ రాజధానిలో బిజెపి అగ్రనేతలు అమిత్‌షా, జెపి నడ్డాలతో చంద్రబాబు, పవన్‌కల్యాణ్ సంయుక్త కీలక చర్చలు పూర్తిగా సఫలీకృతమయ్యాయనిచెప్పవచ్చు.

ఇదిలా ఉంటే తాజాగా ఢిల్లీ పర్యటన చర్చలు ముగిసిన అనంతరం శనివారం సాయంత్రం టిడిపి అధినేత చంద్రబాబు కీలక ప్రకటన చేయటం పార్టీ శ్రేణుల్లో కొత్తఉత్సాహం నెలకొల్పింది.. భేటీల అనంతరం చంద్రబాబు ఢిల్లీ నుంచి నేరుగా రాష్ట్రంలో టిడిపి ముఖ్య నేతలతో టెలికాన్ఫరెన్స్‌లో మాట్లాడారు. ఢిల్లీలోమూడు రోజుల పర్యటనలు, కేంద్ర పెద్దలతో సాగిన భేటీల్లో ఏంజరిగింది? బిపిపికి ఎన్ని సీట్లు కేటా యిస్తున్నామనే విషయాలపై అధినేత తమ పార్టీ ముఖ్యనేతలతో సుదీర్ఘంగా చర్చించారు. అందులో ముఖ్యాంశాలను పరిశీలిస్తే 'మనం ఎన్డీఎలోకి చేరబోతున్నాం.. సీట్ల సర్ద బాటుకూడా కుదిరిందంటూ చంద్రబాబు తమపార్టీనేతలతోపేర్కొన్నారు. పొత్తులపై కూడఅతి త్వరలోనే అధికారిక ప్రకటన రానుందని తెలిపారు. తాజా సమీకరణల దృష్ట్యా రాష్ట్రంలో బిజెపికి 6 అసెంబ్లీ సీట్లు, 5 లోక్‌సభ సీట్లు ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నట్లు చంద్రబాబు ఆయన పార్టీ నేతలతో చెప్పారు. అంతేకాకుండా భాజపా,జనసేనతోకలిసి రానున్న ఎన్నికలకు వెళ్లబోతున్నామని పేర్కొన్నారు.

**రాష్ట్రాన్ని ఐదేళ్లలో దివాళా తీసిన జగన్:**

గడచిన ఐదేళ్లలో రాష్ట్రాన్ని జగన్ దివాళా తీయించారని, ఈ పరిస్థితుల్లో రాష్ట్రానికి కేంద్రం నుంచి సహాయ సహకారాలు ఎంతో అవసరమని పార్టీశ్రేణులకు వివరించారు..అసమర్ధ వైఎస్సార్సీ పాలనతో రాష్ట్రం ఆర్థిక విధ్వంసంలో చిక్కుకుందని దీన్ని నుంచి రాష్ట్రం బయటపడాలంటే కేంద్రంతో కలిసి ఉండాలని పేర్కొన్నారు. రాష్ట్ర ఉజ్వల భవిష్యత్.. భావితరాల ప్రజల కోసం, అదేవిధంగా విభజన హామీలు నెరవేరటం, అరాచక పాలనను అంతమొందించటం కోసమే బిజెపితో పొత్తు పెట్టుకుంటున్నామనిచంద్రబాబు పార్టీ శ్రేణులకు వివరించారు. శనివారం సాయంత్రానికే ఢిల్లీ నుంచి హైదరాబాద్‌కు వస్తున్నానని, సోమవారం నాడు మిగిలిన అభ్యర్థుల రెండో జాబితా ప్రకటన ఉండొచ్చు..అని చంద్రబాబు టెలిక్ఫారెన్స్‌లో వెల్లడించారు. అయితే 'పొత్తులు, సీట్ల సర్దుబాటు, ఆయా కారణాలతో పార్టీలో టిక్కెట్లురానివారు,. అసంతృప్తితో ఉన్నవారిని వెంటనే పార్టీ సీనియర్లు పిలిపించుకుని వారితో మాట్లాడండి అంటూ పార్టీ సీనియర్ నేతలకు చంద్రబాబు కీలకమైన సూచనలు చేశారు. అయితే ఇప్పటికే ఒక అడుగు ముందుగా శనివారం ఉదయం నుంచే చంద్రబాబు నేరుగా ఢిల్లీ నుంచి పలువురు నేతలతో ఫోన్‌లో మాట్లాడి వారిని బుజ్జగించిన విషయం విదితమే.

**చర్చలు ఫలప్రదం: టిడిపి, జనసేన అగ్రనేతల తిరుగు ప్రయాణం**

ఢిల్లీలో మూడు రోజులపాటు బిజెపి కీలక నేతలతో 'పొత్తుల' భేటీని సఫలీకృతం చేసుకున్న టిడిపి, జనసేన అధ్యక్షులు చంద్రబాబు, పవన్ కల్యాణ్ శనివారం సాయంత్రం ఢిల్లీ నుంచి హైదరాబాద్‌కు తిరుగు ప్రయాణమయ్యారు. ఇక్కడకు చేరుకున్న తర్వాతి రోజున ఈ ఇరువురునేతలు రాష్ట్ర అభివృద్ధికి, ఉజ్వల భవిష్యత్‌కు, వైఎస్సార్సీని గద్దెదించేందుకు.. తమ కూటమికి ఎందుకు ఓటు వేయాలో రాష్ట్ర ప్రజానీకానికి వివరించనున్నారు. ఈమేరకు మూడుపార్టీల ముఖ్యనేతలు ఇదే విషయాన్ని ప్రస్తావించారు.

## వారం - వర్జ్యం

**తేది: 10-03-2024,ఆదివారం**
**శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,**
**మాఘ మాసం, ఉత్తరాయనం**
**శిశిర ఋతువు, బహుళ పక్షం**
అమావాస్య మ 2:30 ,
పూర్వాభాద్ర రా 1:54
వ,ఉ 10:31 -11:55,
దు:సా 04:45 - 05:33,
శుభసమయం- లేదు,
రాహుకాలం - సా . 04:30-6:00 వరకు

## వార్తాఫలం

**మేషం:**పెట్టుబడులకు తగిన లాభాలు పొందుతారు. ఆర్థికాభివృద్ధి సాధిస్తారు.

**వృషభ:**ప్రయాణాలు లాభిస్తాయి.ఆరోగ్య సమస్యలు తీరి ఊరట చెందుతారు.

**మిథునం**: దూరప్రాంతాల నుండి వచ్చిన సమాచారం ఆనందం కలిగిస్తుంది. శుభవార్త వింటారు.

**కర్కాటకం**: బాధ్యతలు పెరిగిన సమర్థవంతంగా నిర్వహిస్తారు.కొత్త స్నేహాలు చిగురిస్తాయి.

**సింహం**: ప్రముఖులతో పరిచయాలు పెరుగుతాయి. నూతన బాధ్యతలు పెరుగుతాయి.

**కన్య:** ఆకస్మిక ప్రయాణాలలో నూతన మిత్రుల పరిచయం కలుగును.శిరో వేదన కలుగుతుంది.

**తుల** : నూతన వ్యాపారం ప్రారంభించి విజయవంతంగా కొనసాగిస్తారు.

**వృశ్చికం**:బంధువులను కలిసి కష్టసుఖాలనుపంచుకుంటారు.నేత్ర వ్యాధులు బాధిస్తాయి.

**ధనుస్సు**: జీవిత భాగస్వామి నుండి ఆస్తి లాభం పొందుతారు. పనులలో ప్రయత్న లోపం ఏర్పడుతుంది.

**మకరం** :పనులలో జాప్యం జరిగినా సన్నిహితుల సహాయంతో పూర్తి చేస్తారు.కార్యజయం కలుగుతుంది.

**కుంభం**:సోదరుల నుంచి ధనలాభం పొందుతారు.పొగడ్తలకు పొంగిపోవద్దు.

**మీనం** :బంధువులతో ఏర్పడిన వివాదాలుపరిష్కరించుకుంటారు. కొత్త స్నేహాలు చిగురిస్తాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

### SINGAM KUIL WHITE SATURDAY
DrawDate on:09/03/24

DAY - SINGAM SERIES Dr No:229
1st Prize Rs.100000/- 718927
2nd Prize Rs.7000/- 68971
3rd Prize Rs.3500/-
22089 22945 32383 40842 60773
70942 75263 76758 85221 87834
4th Prize Rs.200/-
0153 1526 1892 3513 3674 4346 6483
7478 8792 9577
5th Prize Rs.100/-
2587 4259 4296 4748 4992 5885 6343
6560 8845 9353
6th Prize Rs.50/-
0167 1692 2892 4689 5799 7571 9081
0237 1757 2918 4810 5978 7672 9148
0291 1807 2940 4904 6210 7810 9202
0294 1902 2942 4917 6262 8180 9387
0417 1962 3100 4919 6424 8183 9422
0513 2102 3144 4935 6463 8383 9512
0564 2196 3236 5006 6725 8446 9624
0595 2214 3675 5019 6907 8454 9642
0682 2419 3745 5048 6929 8583 9783
0999 2455 3862 5064 7118 8780 9896
1057 2470 3964 5118 7162 8831
1256 2487 4113 5220 7231 8833
1264 2538 4560 5320 7366 8877
1472 2664 4574 5439 7429 8885
1480 2791 4600 5793 7448 9066

DAY - KUIL SERIES Dr No:229
1st Prize Rs.100000/- 643452
2nd Prize Rs.7000/- 71896
3rd Prize Rs.3500/-
10018 11066 13229 20241 42581
53640 73588 87832 90981 92034
4th Prize Rs.200/-
0622 1171 1288 1361 2079 3137 4052
4603 6573 6602
5th Prize Rs.100/-
0662 1584 3072 3291 3598 4246 5789
7419 9650 9785
6th Prize Rs.50/-
0020 1538 3618 5398 6714 8033 9075
0145 1551 3633 5624 7057 8069 9114
0267 1578 3725 5710 7140 8090 9566
0297 1585 3797 5809 7196 8134 9676
0338 1652 3915 6101 7219 8144 9687
0484 1708 4028 6160 7301 8199 9769
0614 2164 4109 6193 7350 8217 9866
0630 2471 4339 6198 7421 8415 9906
0850 2548 4422 6228 7478 8491 9915
0907 2914 4646 6323 7518 8562 9985
1020 2977 4654 6398 7522 8603
1093 3003 4754 6420 7530 8783
1369 3358 4814 6494 7536 8854
1416 3474 5022 6645 7742 8877
1419 3487 5036 6695 7872 9062

### ROSA DEAR DIAMOND SATURDAY
DrawDate on:09/03/24

DAY - ROSA SERIES Dr No:229
1st Prize Rs.100000/- 973310
2nd Prize Rs.7000/- 79289
3rd Prize Rs.3500/-
21922 34175 37646 41663 43855
75349 81316 82840 87830 93451
4th Prize Rs.200/-
1454 2203 2676 3022 3693 4127 4496
5057 5844 7580
5th Prize Rs.100/-
2543 3417 3865 4582 4936 5027 6348
7172 8795 8905
6th Prize Rs.50/-
0000 0948 2451 3694 5842 7449 9207
0019 1158 2481 3964 5857 7466 9336
0060 1165 2487 4149 5992 7477 9373
0291 1209 2501 4400 6134 7512 9384
0325 1215 2616 4659 6137 7549 9506
0380 1387 3131 4690 6509 7885 9551
0382 1418 3175 4842 6587 8020 9594
0483 1532 3239 4941 6807 8050 9638
0509 1683 3348 5000 7077 8063 9653
0554 1837 3395 5185 7094 8327 9715
0586 1870 3444 5270 7117 8756
0637 1921 3446 5295 7214 8915
0652 2032 3628 5595 7234 8962
0818 2181 3646 5660 7238 8981
0835 2295 3656 5739 7370 9052

DAY - DEAR SERIES Dr No:229
1st Prize Rs.100000/- 334864
2nd Prize Rs.7000/- 87282
3rd Prize Rs.3500/-
15366 25998 28084 32467 41715
48126 49227 54193 57698 75654
4th Prize Rs.200/-
1322 1651 2428 2725 2852 4589 4871
6687 8693 9603
5th Prize Rs.100/-
1055 1317 2904 4657 5163 5985 6507
7462 8850 9939
6th Prize Rs.50/-
0075 1222 2603 4377 6603 8130 9261
0128 1268 2647 4418 6640 8138 9274
0248 1341 2687 4463 6745 8182 9303
0485 1575 2746 4539 6766 8325 9369
0487 1617 2781 4711 6793 8385 9397
0508 1657 2812 4742 7113 8414 9482
0642 1691 3005 4744 7616 8518 9745
0661 1786 3290 4812 7722 8623 9924
0699 1864 3479 4851 7727 8703 9926
0737 1917 3492 5206 7905 8816 9960
0825 1949 3585 5253 7927 8845
0856 2239 3843 5296 7929 9179
1027 2333 3910 5578 7954 9183
1079 2493 3939 5780 7957 9186
1092 2502 4344 6506 8030 9201

### THANGAM VAIRAM SKILL SATURDAY
DrawDate on:09/03/24

DAY - THANGAM SERIES Dr No:229
1st Prize Rs.100000/- 362367
2nd Prize Rs.7000/- 39387
3rd Prize Rs.3500/-
14085 19950 23644 28203 32984
41357 42526 81209 98646 99577
4th Prize Rs.200/-
1788 1977 2146 3052 4054 4210 5440
5817 5957 6828
5th Prize Rs.100/-
0054 0331 5438 6978 7310 7805 7914
8527 9375 9584
6th Prize Rs.50/-
0135 2051 3879 5016 6081 7562 9057
0390 2081 4065 5142 6198 7688 9213
0884 2170 4110 5265 6205 7892 9295
1007 2190 4241 5376 6285 7910 9306
1066 2196 4270 5417 6316 7935 9364
1139 2425 4364 5429 6506 8163 9488
1165 2765 4403 5549 6827 8192 9537
1212 2846 4464 5615 6884 8194 9549
1278 3020 4474 5635 7004 8197 9687
1354 3110 4610 5649 7049 8251 9711
1428 3320 4635 5664 7124 8286
1739 3502 4679 5807 7184 8558
1745 3547 4707 5926 7274 8620
1846 3637 4717 5972 7370 8814
1863 3759 4723 6054 7488 8891

DAY - VAIRAM SERIES Dr No:88
1st Prize Rs.50000/- 527200
2nd Prize Rs.7000/- 43760
3rd Prize Rs.3500/-
11540 21813 42310 43430 64101
75947 87299 89095 93716 95505
4th Prize Rs.200/-
1397 2026 4029 4061 4966 6126 6787
6843 7821 7840
5th Prize Rs.100/-
1243 1814 2059 2586 2698 2914 3224
4782 6090 7377
6th Prize Rs.50/-
0255 1664 3723 5293 6659 7943 9183
0292 1745 4016 5425 6873 7962 9274
0357 1924 4077 5467 6983 8115 9416
0552 2025 4168 5471 7177 8550 9509
0565 2085 4228 5616 7252 8574 9528
0698 2091 4310 5806 7297 8608 9620
0976 2118 4705 5834 7411 8634 9651
1101 2127 4719 5861 7455 8638 9660
1102 2174 4759 6018 7459 8673 9745
1306 2202 4908 6212 7493 8686 9882
1340 2339 5090 6271 7545 8711
1368 2780 5174 6335 7605 8783
1493 3311 5180 6361 7659 8851
1558 3458 5227 6413 7759 8934
1607 3498 5232 6471 7841 9056

### NALLANERAM MANI SKILL SATURDAY
DrawDate on:09/03/24

DAY - NALLANERAM SERIES Dr No:229
1st Prize Rs.50000/- 136302
2nd Prize Rs.7000/- 02863
3rd Prize Rs.3500/-
22529 28695 41971 52562 52586
63193 75325 76634 81265 92482
4th Prize Rs.200/-
0207 0695 0923 1604 4021 4295 5342
6231 8581 9157
5th Prize Rs.100/-
2807 3525 3803 4067 4807 5018 5385
6330 7457 9520
6th Prize Rs.50/-
0039 1794 3610 4797 5795 7442 9200
0124 1859 3812 4802 5890 7504 9279
0158 1889 3930 4806 5900 7565 9508
0294 1926 3937 4908 5964 7574 9510
0346 1960 3952 5092 6066 7642 9524
0528 1982 3998 5102 6223 7764 9571
0619 2155 4055 5259 6229 8133 9688
0620 2344 4137 5406 6314 8195 9695
0645 2430 4204 5426 6461 8320 9869
0787 2737 4364 5433 6632 8445 9902
0980 2743 4377 5474 6815 8639
1022 3179 4398 5550 6818 8889
1563 3188 4452 5562 6843 8936
1618 3350 4568 5623 6977 9055
1759 3363 4679 5631 7015 9088

DAY - MANI SERIES Dr No:88
1st Prize Rs.50000/- 262258
2nd Prize Rs.7000/- 37143
3rd Prize Rs.3500/-
00953 22643 44741 54322 54456
56957 74774 83791 92827 93163
4th Prize Rs.200/-
0140 0868 1733 4940 5335 6099 7334
7823 8782 9303
5th Prize Rs.100/-
0112 0275 0586 3471 3884 4299 5750
8051 9748 9846
6th Prize Rs.50/-
0165 1920 3240 4585 6347 7610 9374
0321 1930 3368 4656 6397 7841 9405
0486 1950 3402 4781 6441 7855 9542
0747 1988 3454 4795 6459 8086 9610
1014 2118 3543 4907 6529 8206 9624
1134 2292 3690 4950 6611 8305 9731
1290 2534 3789 4984 6797 8362 9759
1301 2570 3960 5174 6881 8453 9763
1324 2670 3963 5360 6912 8681 9852
1374 2753 4004 5403 7212 8704 9988
1382 2773 4124 5413 7323 8814
1568 2891 4193 5585 7352 8817
1681 3062 4216 6034 7451 9071
1860 3116 4480 6095 7478 9336
1917 3153 4564 6335 7603 9352

### KUMARAN VISHNU WAVE SATURDAY
DrawDate on:09/03/24

DAY - KUMARAN SERIES Dr No:229
1st Prize Rs.50000/- 825942
2nd Prize Rs.7000/- 75854
3rd Prize Rs.3500/-
06084 09473 12537 17403 35072
45654 46536 50509 60416 99991
4th Prize Rs.200/-
0349 3000 3585 3936 3976 3979 5047
8508 8980 9413
5th Prize Rs.100/-
2240 2404 2898 3211 3601 3952 4632
6265 7722 8902
6th Prize Rs.50/-
0068 1194 2701 4652 6125 7438 8875
0124 1200 2730 4671 6201 7442 9045
0152 1351 2923 4716 6247 7445 9160
0161 1454 3175 5030 6374 7637 9219
0344 1488 3216 5106 6484 7965 9322
0596 1712 3288 5125 6599 8037 9426
0702 1797 3300 5269 6618 8099 9732
0817 1862 3375 5309 6628 8133 9790
0820 1940 3553 5315 6632 8222 9862
0882 1986 3665 5336 6652 8236 9910
0901 1999 4081 5378 6948 8329
0991 2067 4252 5381 7157 8579
1008 2229 4432 5394 7290 8790
1046 2305 4565 5447 7335 8803
1133 2435 4573 5648 7382 8809

DAY - VISHNU SERIES Dr No:229
1st Prize Rs.50000/- 437919
2nd Prize Rs.7000/- 54522
3rd Prize Rs.3500/-
17909 32050 56324 70607 73500
76486 82926 84424 89829 94098
4th Prize Rs.200/-
0155 1611 3373 3554 4728 4837 5117
5283 7984 8418
5th Prize Rs.100/-
0514 2081 3589 3858 5110 5689 6407
6563 6899 8294
6th Prize Rs.50/-
0019 1691 3118 4777 6382 7473 9315
0044 1777 3438 4884 6484 7588 9388
0090 1810 3671 4993 6512 7704 9454
0166 1824 3688 5018 6678 7970 9487
0261 1923 3703 5020 6692 7975 9538
0505 2012 3753 5021 6711 8027 9580
0580 2252 3783 5219 6735 8089 9745
0587 2490 3855 5398 6835 8610 9856
0652 2502 4067 5422 6970 8613 9874
0750 2510 4189 5541 7148 9070 9948
0758 2589 4475 5775 7236 9076
1077 2644 4608 5777 7290 9138
1313 2676 4664 6306 7317 9239
1370 2759 4696 6343 7410 9253
1615 3088 4717 6376 7439 9275

### SWARNALAXMI LION GOLD SATURDAY
DrawDate on:09/03/24

SWARNALAXMI SERIES Dr No:229
1st Prize Rs.50000/- 241808
2nd Prize Rs.7000/- 96617
3rd Prize Rs.3500/-
17442 17752 28748 39301 41329
52438 52969 63995 74725 85952
4th Prize Rs.200/-
0182 0916 1078 3541 3630 4578 8075
8082 8937 9796
5th Prize Rs.100/-
1238 2852 3101 3327 6127 6205 7389
7439 8895 9787
6th Prize Rs.50/-
0177 1564 3022 4756 6097 7691 9227
0366 1646 3217 4895 6104 7723 9234
0663 1847 3654 4932 6132 7765 9268
0667 1862 3777 5101 6242 7788 9345
0708 1882 3962 5311 6955 7902 9387
0780 1980 4019 5358 7016 7982 9470
0815 2139 4025 5629 7056 8027 9646
0851 2325 4245 5649 7199 8200 9914
0930 2405 4249 5716 7224 8374 9961
0982 2458 4372 5727 7343 8500 9994
1323 2547 4456 5756 7351 8688
1421 2776 4513 5783 7435 9041
1515 2835 4564 5963 7437 9123
1558 2856 4601 5989 7523 9148
1560 2904 4657 6064 7577 9179

DAY - LION SERIES Dr No:88
1st Prize Rs.50000/- 527279
2nd Prize Rs.7000/- 84294
3rd Prize Rs.3500/-
16869 38219 49765 51477 62146
73531 84609 95409 95742 95831
4th Prize Rs.200/-
0589 0949 1123 1596 1993 2808 3644
5594 7425 9848
5th Prize Rs.100/-
1597 3414 4197 4439 5766 6661 6921
8440 8757 9957
6th Prize Rs.50/-
0000 1476 3304 4889 6403 7873 9213
0023 1619 3368 5040 6585 7884 9331
0060 1792 3380 5142 6680 8018 9505
0141 1828 3409 5161 6711 8030 9731
0354 1910 3438 5456 6723 8200 9780
0355 1976 3513 5874 6793 8264 9811
0497 2020 3530 5879 7024 8361 9822
0509 2025 3787 5933 7184 8437 9870
0512 2310 4086 6016 7296 8597 9924
1037 2430 4087 6034 7355 8618 9936
1059 2478 4221 6167 7386 8704
1143 2806 4304 6211 7407 8805
1212 2845 4462 6222 7449 8932
1257 2980 4586 6365 7725 9058
1290 3283 4808 6389 7742 9179

10-3Pg3fBV.qxd:10-3Pg3fBV.qxd 1/1/02 6:28 AM Page 1



# కనుల విందుగా కాళహస్తి రథోత్సవం

**(శ్రీకాళహస్తి-ప్రభాతవార్త)** 'కైలాస వాసీ భగవాన్ శ్రీకాళహస్తీశ్వరవః కరోతు నిత్యకళ్యాణం కరుణా వరుణాలయః', హర హర మహాదేవ శంభోశంకర,'జై కాళి, జై జై భద్రకాళి' అంటూ గౌరీ శంకరుల రథాలు పురవీధుల్లో ఊరేగాయి. శనివారం శ్రీకాళహస్తి పట్టణంలోని నాలుగుమాడా వీధుల్లో సుమారు మూడు లక్షల మంది వరకు కైలాసనాధుని రథోత్సవంలో పాల్గొన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా శనివారం రథోత్సవానికి వచ్చిన జనం రాత్రి తెప్పోత్సవం వరకు నిరీక్షించటం కనబడింది. మహాశివరాత్రి జనజాగరణ శుక్రవారం, రథోత్సవం శనివారం రావటంతో జనం తండోపతండాలుగా కదలి వచ్చారు. ఉత్సవాల్లో యువత అధికంగా కనబడ్డారు. మహాశివరాత్రి జన జాగరణకు వచ్చిన పల్లెల్లోని జనం రథోత్సవం వరకు స్వామి అమ్మవార్ల సేవలో గడిపారు. మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో రథోత్స వానికి సంబంధించి హాలాహలాన్ని సేవించిన గరళకంతుడు పనర్జన్మ ఎత్తినట్లు తమ ఆరాధ్యదైవాన్ని ఊరేగిస్తూ నిర్వహించే ఉత్సవాన్ని రథోత్సవం అని అంటారని చెబుతారు.

**అలంకార మండపంలో ప్రత్యేకాలంకారం:** శుక్రవారం అర్థరాత్రి దాటిన తరువాత నందిసేవలో పాల్గొన్న స్వామి అమ్మవార్లను ఉదయం లింగోద్భవ అభిషేకం అనంతరం ప్రకటించిన వేళ ప్రకారం ఉదయం పదిగంటలకే ముస్తాబు చేసారు. దేవాలయంలో ప్రదక్షిణలు జరిపిన తరువాత శాస్త్రోక్తంగా పాతాళవినాయక ఆలయం ఎదురుగా ఉన్న శివయ్యగోపురం గుండా రాజగోపురం నుంచి నిప్పాళ, మురారి వారి మండపం వద్దకు తీసుకొచ్చారు. మేళ తాళాలు, మంగళవాయిద్యాలు, వివిధ నాట్యాలు చేసే బృందాలు, భారీ ఎత్తున భక్తులకు కనువిందుచేసే అంశాలతో ముందుకు సాగారు. మండపాల వద్ద వేదపండితులు వేదమంత్రాలను పఠిస్తుండగా ఆలయప్రధార్చకులు డాక్టర్ ఎస్ఎంకె స్వామినాధన్ గురుకుల్ హోమం పెట్టి పూజలు జరిపి సంకల్పం చేసారు. ఈ కార్యక్రమాల్లో ఉభయదారులు కోనేటి జగదీశ్వరరావు కుటుంబ సభ్యులు సంకల్పం చేయగా అలాగే అదిథులు శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి, చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు ధర్మకర్తల మండలి సభ్యులుతో సంకల్పం చేసి పూజలు జరిపారు. ఈ కార్యక్రమాల్లో వైకాపా నాయకులు హాజరయ్యారు.

**శాస్త్రోక్త పూజలు - సాగిన గౌరీశంకరుల రథాలు** శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహించబడుతున్న మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో బాగంగా ఆరవ రోజు రథోత్సవం ఘనంగా విజయవంతంగా సాగింది.



శ్రీకాళహస్తిలో రథోత్సవం దృశ్యం



వేమూరు ఉజ్వల (ఫైల్)

## ఆస్ట్రేలియాలో విషాదం తెలుగువైద్యురాలు మృతి

### - ట్రెక్కింగ్‌కు వెళ్లి కాలుజారి లోయలో పడి మృత్యువాత

**అమరావతి, మార్చి 9, ప్రభాతవార్త ప్రతినిధి:** ఆస్ట్రేలియాలో తెలుగు వైద్యురాలు మృతి తీవ్ర విషాదం నింపింది.. తన స్నేహితులతోకలిసి సరదాగా గడిపేందుకు ట్రెక్కింగ్‌కు వెళ్లిన యువ వైద్యురాలు ప్రమాదవశాత్తూ లోయలో పడి మృతిచెందింది.. వివరాలిలా ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్ కృష్ణాజిల్లాకు చెందిన వేమూరు ఉజ్వల (23) ఆస్ట్రేలియా గోల్డ్ కోస్ట్‌లోని బాండ్ విశ్వవిద్యాలయంలో ఎంబిబిఎస్ పూర్తి చేసింది. ప్రస్తుతం రాయల్ బ్రిస్బేన్ ఉమెన్స్ హాస్పిటల్‌లో ఆమె పనిచేస్తుంది. మార్చి 2న సరదాగా తోటి స్నేహితులతోకలిసి ట్రెక్కింగ్‌కు వెళ్లారు.. ప్రమాదవశాత్తూ కాలుజారి లోయలోపడి మృతిచెందింది..

అనుకోకుండా జరిగిన ఈ సంఘటనలో ఉజ్వల మరణించటం తల్లిదండ్రులకు తీరని శోకాన్ని మిగిల్చింది. ఉజ్వల తల్లిదండ్రులు వేమూరు వెంకటేశ్వర రావు, మైధిలి కొన్నేళ్లుగా ఆస్ట్రేలియాలోనే స్థిర పడ్డారు.

# పులికాట్ సరస్సు ముఖద్వారం పూడికతీత పనులకు శ్రీకారం

### - శ్రీహరికోట సమీపంలో పులికాట్‌ను పరిశీలించిన తిరుపతి ఎంపి, కలెక్టర్, ఎమ్మెల్సీ

### - వర్చువల్ పద్ధతిలో 12న సిఎంచే ప్రారంభం



పులికాట్ సరస్సులో పడవలపై వెళుతున్న తిరుపతి ఎంపి, కలెక్టర్, ఎమ్మెల్సీ

**తడ, మార్చి 9 ప్రభాతవార్త** ఆంధ్రా, తమిళనాడు సరిహద్దుల్లో 600 చదరపు కిలోమీటర్లు విస్తరించిన పులికాట్ సరస్సు పూడికతీత పనులకు మరోసారి శ్రీకారంచుట్టారు. గతంలో ఈ పనుల ప్రారంభం పలుసార్లు వాయిదా పడ్డాయి. రాష్ట్ర, కేంద్రప్రభుత్వాలు రూ.130 కోట్లను ఇందుకోసం వెచ్చించినట్లు గతంలో ప్రకటించి ఉన్నారు. బంగాళాఖాతం, పులికాట్ సరస్సు కలిసేచోట ముఖద్వారం పూడిక తీత చేయిస్తే వేసవి కాలంలోను పులికాట్‌లో సమృద్ధిగా నీళ్లు నిలిచి వేలాది మత్స్యకార కుటుంబాలకు ఉపయోగం కలుగుతుందని ఈ ప్రాజెక్టును తీసుకొచ్చారు. ఎన్నో దశాబ్ధాల కల ఇది. అయితే కొన్ని అభ్యంతరాల కారణంగా పలుమార్లు శంఖుస్థాపన జరగలేదు. గతం ఏడాది నవంబర్ 21న రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తిరుపతి జిల్లా తడ మండలం మాంబట్టు నుంచి ఈ ముఖద్వారం పనులకు శంఖుస్థాపన చేయాల్సి ఉంది. అన్ని ఏర్పాట్లు జరిగిన తర్వాత భారీవర్షంతో ఆ కార్యక్రమం రద్దయింది. మళ్లీ ప్రస్తుతం ఈ నెల 12న ముఖ్యమంత్రి వర్చువల్ విధానం ద్వారా పూడికతీత పనులకు శంఖుస్థాపన చేయనున్నారు. ఈ మేరకు తిరుపతి ఎంపీ మద్దెల గురుమూర్తి, జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీషా, ఎంఎల్‌సి మేరిగ మురళీధర్‌లు ప్రకటించారు. వారు ప్రత్యేక పడవల ద్వారా శ్రీహరికోట తీరప్రాంతానికి వెళ్లి పనులు జరిగే ప్రదేశాన్ని శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా పులికాట్ పూడిక తీత పనులతో సరస్సు సమీపంలోని పులికాట్ జాలర్లు, ఇతర మత్స్యకారులకు ఎంతో ఉపయో గపడు తుందని వీరు పేర్కొన్నారు. ఈ పనులు ఈ సారి ఎటువంటి అవాంతరం లేకుండా ప్రారంభం కావాలని, ముఖ్యంగా తడ మండలంలోని 16 జాలర్ల కుప్పాల వారు కోరుకుంటున్నారు. మత్స్యకార కుటుంబాల ముఖాలలో చిరు నవ్వు లక్ష్యంగా పులికాట్ సరస్సు ముఖద్వారం పూడికతీత పనులు ఉంటాయని తిరుపతి ఎంపి ఎం.గురుమూర్తి అన్నారు. ముఖద్వారం పూడికతీత ద్వారా జాలర్లకు ఉపాధితో పాటు ఈ ప్రాంతం పర్యాటక రంగ అభివృద్ధికి కూడా అవకాశం ఉంటుందని తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీషా పేర్కొన్నారు. ముఖ్యమంత్రి ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేశారని ఎంఎల్‌సి మేరిగ మురళీధర్ చెప్పారు. గూడూరు, సూళ్లూరుపేట ఆర్డీఓలు కిరణ్‌కుమార్, చంద్రముని, జిల్లా మత్స్యశాఖ అధికారి నాగరాజు, ఎస్ఇలు శంకర నారాయణ, విజయకుమార్, ఇతర జిల్లాస్థాయి అధికారులు పాల్గొన్నారు.

# నేడు అయోధ్యకాండ అఖండపారాయణం

**తిరుమల,మార్చి 9ప్రభాతవార్తప్రతినిధి:** లోకకల్యాణం కోసం కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వర స్వామిని ప్రార్థిస్తూ తిరుమల నాదనీరాజనం వేదికపై నేడు ఆదివారం ఉదయం 18వ విడత అయోధ్యఅఖండపారాయణం జరగనుంది. ఉదయం 156 శ్లోకాలు నిరంతరాయంగా పండితులు పారాయణం చేయనున్నారు. ఈ అఖండపారాయణంలో 26వ సర్గనుండి 30వసర్గ వరకు 156 శ్లోకాలు, యోగవాశిష్టం, ధన్వంతరి మహామంత్రం 25 శ్లోకాలు వేదపండితులు పఠించనున్నారు.

# తిరుమల సమాచారం

## పురుషమృగవాహానంపై కపిలేశ్వరుడు



**తిరుపతి,మార్చి 9ప్రభాతవార్తప్రతినిధి:** కపిలేశ్వర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాల్లో శనివారం ఉదయం సోమస్కంధమూర్తి పురుషమృగ వాహనంపై శైవభక్తులకు దర్శనమిచ్చాడు. ఉదయం వాహనంపై అధిరోహించి ఆలయ మాఢవీధుల్లో భక్తులను కటాక్షించాడు. ఓంనమ:శ్శివాయ నామస్మరణతో ఆలయం మారోమోగింది. వాహనాల ముందు భక్తజన బృందాల కోలాటలు, చెక్కభజనలు వాయిద్యాలు ఆకట్టుకున్నాయి. ఈ వాహనసేవల్లో ఆలయ డిప్యూటీ ఇఓ దేవేంద్రబాబు, ఎఈఓ సుబ్బరాజు, ఆలయ సూపరింటెండెంట్ భూపతి, ఆలయ అర్చకులు ,ఆలయ ఇన్‌స్పెక్టర్‌లు రవికుమార్, బాలకృష్ణ, భక్తులు పాల్గొన్నారు. నేటితో కపిలేశ్వరుని బ్రహ్మోత్సవాలు ముగుస్తున్నాయి.

## శ్రీవారి అనుగ్రహంతో ప్రజలు సంతోషంగా ఉండాలి

### - జమ్మూకాశ్మీర్ గవర్నర్ మనోజ్‌సిన్హా



**తిరుమల,మార్చి 9ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో తెలుగుప్రజలు, జమ్మూకాశ్మీర్ ప్రజలకు శుభాలు కలగాలని ,అందరూ సంతోషంగా ఉండాలని శ్రీవారిని వేడుకున్నట్లు ఆ రాష్ట్ర గవర్నర్ మనోజ్‌సిన్హా తెలిపారు. శనివారం ఉదయం తిరుమల ఆలయంలోనికి కటుంబసభ్యులతో కలసి చేరుకున్నారు. తొలుత ధ్వజస్తంభం మొక్కారు. టిటిడి డిప్యూటీ ఇఓ పి.హరీంధ్రనాథ్ స్వామివారి దర్శనం చేయించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## శ్రీవారి సేవలో మాజీక్రికెటర్ గౌతమ్‌గంభీర్



**తిరుమల,మార్చి 9 ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగ ప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి కరుణా కటాక్షాలతో తెలుగుప్రజలు సుభిక్షంగా ఉండాలని వేడుకున్నట్లు పలువురు ప్రముఖులు తెలిపారు. శనివారం ఉదయం విఐపి బ్రేక్ దర్శనంలో మాజీ క్రికెటర్ గౌతమ్ గంభీర్, తెలుగురాష్ట్రాల ఆదాయపుపన్నుశాఖ ప్రిన్సిపల్ చీఫ్ కమిషనర్ మధుస్మిత, మద్రాసు లెఫ్టినెంట్ జనరల్ కరంబీర్‌సింగ్ ,సినీ దర్శకుడు గోపీచంద్ మలినేని తదితరులు వేర్వేరుగా ఆలయంలోనికి చేరుకున్నారు. మహద్వారం వద్ద వీరికి టిటిడి అధికారులు స్వాగతం పలికారు. తిరు మలేశుని దర్శించుకున్నారు. ఆలయ అధికారులు స్వామివారి దర్శనం చేయించి తీర్థప్రసాదాలు అందజేశారు.




# తెలుగు రాష్ట్రాలకు జల 'గండం'

'నీళ్లు లేని ఎడారిలో కన్నీళ్లైనా తాగి బ్రతకాలి " సి. నారాయణరెడ్డి అన్నట్లు వేసవి వాకిట్లోనే జనం తాగు నీటికి మైళ్ళు నడిచే పరిస్థితి దాపురించింది. భారతదేశం మొత్తం దాహార్తిలో ఉంది. తెలుగురాష్ట్రాలలో జలాశయాలలో నీరు నిండుకోవడం మరోవైపు భూగర్భజలాలు పాతాళంలోకి పడిపోవడంతో కోటి 43లక్షల మంది ఉభయ రాష్ట్రాలలో తాగునీటి కోసం తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారు. నేషనల్ ఇనిస్టిట్యూట్ ఫర్ ట్రాన్స్‌ఫార్మింగ్ ఇండియా కాంపోజిటివ్ వాటర్ మేనేజ్‌మెంట్ ఇండెక్స్ 2018లో వెల్లడించిన నివేదిక ఇప్పుడు యథార్థం అని కళ్లకుకట్టినట్లు మనకు అనుభవపూర్వకంగా తెలుపుతోంది. దేశచరిత్రలోనే అత్యధిక తాగు నీటి సంక్షోభాన్ని 2024వేసవి నుంచి చవిచూడబోతున్నామని వారి నివేదిక తెలిపింది. రక్షిత మంచి నీరు లభించక దేశంలో రెండులక్షల మంది ఏటా మరణిస్తారని వారు నివేదికలో పేర్కొన్నారు. దేశంలో 60కోట్ల మంది తాగునీరు దొరకక మలమలా డిపోతారని భవిష్యత్ చిత్రీకరణ చేశారు. ప్రభుత్వాలు తేరుకోవాలని లేకపోతే 2025 నాటికి కోట్లాది మంది తీవ్రమైన నీటి ఎద్దడిబారిన పడి జీవన్మరణ సమస్య ఎదుర్కొంటారని ఆ సంస్థ హెచ్చరికలు చేసింది. ముఖ్యంగా భూగర్భజలాల నీటి మట్టాలు ప్రమాదకరంగా పడిపోకుండా చర్యలు చేపట్టాలని తక్కువ నీటితో పండించే ఆరుతడి పంటలవైపు రైతులను మళ్ళించాలని ప్రభుత్వాలకు సలహాలు ఇచ్చింది. విద్యుత్ రాయితీలు, సాగు నీటిరాయితీలపై పున:సమీక్ష చేసుకోవాలని లేకపోతే ఇప్పటికే ప్రపంచంలో 180 దేశాలలో రక్షిత మంచినీటి వాటా సూచికలో 141స్థానంలో ఉన్న భారత దేశం మరింత దిగజారేపరిస్థితి నెలకొంటుంది. తెలుగు రాష్ట్రాలలో నీటి ఎద్దడి తీవ్రంగా ఉంది. అందుబాటులో ఉన్న నీటి నిల్వలలో దాదాపు 73శాతం కలుషితమైన నీరే మన చుట్టు ఉంది. దీనికి తోడు కృష్ణాబేసిన్‌లో ఈ యేడు వర్షాపాతం తగ్గడంతో దక్షిణ తెలంగాణ జిల్లాలు, ఆంధ్రప్రదేశ్‌లోని ఉమ్మడి కర్నూల్, ఉమ్మడిప్రకాశం, ఉమ్మడి గుంటూరు, ఉమ్మడి కృష్ణా జిల్లాలో నీటి కటకట ఫిబ్రవరి రెండో వారం నుంచి ఏర్పడింది. 2023అక్టోబర్ 6న కృష్ణా నదియాజమాన్య బోర్డు త్రిసభ్యకమిటీ సమావేశంలో ఈ యేడు

**భాగ్యనగర్ భాస్కర్‌కుమార్**

కృష్ణాజలాలను సాగునీటికి వినియోగించకూడదని తీర్మానం చేసినా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రైతులను నియంత్రిచలేకపోయింది. ఫలితంగా ఇప్పటికే 51 టిఎంసిలను కృష్ణాబేసిన్ బయటకు తరలించడంతో తాగునీటి కటకట మొదలైంది, కర్నూల్ జిల్లా గోనెగండ్ల మండలంలోని హెచ్‌కైరావడి గ్రామంలో తీవ్రనీటి ఎద్దడి ఉండటంతో అక్కడి సర్పంచ్ సువర్ణమ్మ కూడా గ్రామం విడిచి వలసవెళ్లాల్సిన దుస్థితి నెలకొంది. గ్రామ అవసరాల



కోసం హంద్రీనదిలో వేసిన తొమ్మిది బోర్లలో ఐదు ఎండిపోయాయి. మిగిలిన నాలుగు బోర్లు రోజుకు గంటకంటే ఎక్కువ నీటిని తోడుకోలేని పరిస్థితి దాపురించింది. ఈ గ్రామంలో ఆరు వేల జనాభా వుంటే ఫిబ్రవరి రెండోవారం నుంచే నాలుగు రోజులకొకసారి తాగునీటిని విడుదల చేస్తున్నారు. జిల్లా పంచాయతీ అధికారులు ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులు తక్షణమే సమస్య పరిష్కరించాలనుకున్నా నీటివనరుల లభ్యత ఇబ్బందిగా మారింది. కృష్ణా జిల్లా కూడా తాగునీటి సమస్య పరిష్కారం కోసం జడ్పీచైర్‌పర్సన్ ఉప్పాల హారికతో కలిసి కలెక్టర్ పి రాజాబాబు తాగునీటి ఎద్దడి ఎదుర్కొంటున్న ప్రాంతాలలో పర్యటించి సమస్య పరిష్కారం కోసం కార్యాచరణ చేస్తున్నారు. బంటుమిల్లి మండలం మల్లేశ్వరం మెగా రక్షిత మంచినీటి చెరువు కృత్తివెన్ను మండలం శీతనపల్లి మెగా రక్షిత మంచినీటి చెరవు,పల్లెపాలెం చెరువులపై విద్యుత్ మోటార్లు ఏర్పాటు చేసి సాగునీటికి వినియోగించడంతో తాగునీరు అందక ప్రజలు దాహార్తితో విలవిలలాడుతున్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధిలో పంచాయతీ చిన్న అగ్రహారం ఆదివాసిలు తాగునీటికి అల్లాడిపోతున్నారు. కిలోమీటర్లు పొలాలగట్లపై నడిచి దూరంగా ఉండే ఊటగెడ్డకుపోయి నీళ్లు తెచ్చుకుంటున్నారు. సత్యసాయి జిల్లా ఆగళి మండలంలో ఆరునెలలుగా ఎన్టీఆర్ సుజల స్రవంతి నీరు రాకపోవడంతో ప్రజలు తాగునీటికి ఇబ్బంది పడుతున్నారు. ఇనగలూరులో తాగునీటిసమస్య తీవ్రంగాఉంది. వేసవి ప్రారంభంలోనే సత్యసాయి జిల్లా మడకశిర మండలంలోని గ్రామాలలో తాగునీటి ఎద్దడి తీవ్రమవుతోంది నీకంతాపురం, దాసప్పపాళ్యం కదిరేపల్లి, కంబాలపల్లి, వైబీహళ్ళీ కోడిగానిపల్లి, టిడిపల్లి, డిరామగిరి అచ్చంపల్లి యురంగాపురం గ్రామాలలో తీవ్రవర్షాభావ పరిస్థితి కారణంగా భూగర్భజలాలు బాగాతగ్గాయి. చాలా గ్రామాలలో బోర్లు కూడా ఎండిపోయాయి. బిందెడు నీటి కోసం చాలా సేపు వేచి వుండాల్సి వస్తున్నది. పెనుకొండ పట్టణంలో తాగునీటి కొరత బాధను చూడలేక ట్యాంకర్లతో నీటిని సరఫరా చేస్తున్నామని టిడిపి రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శితెలిపారు. శ్రీశైలం నాగార్జునసాగర్ జలాశయాలలో నీరు అడుగంటడంతో హైదరాబాద్ మహానగరంతోపాటు మహబూబ్‌నగర్, నల్లగొండ జిల్లాలో కూడా తాగునీటికి ఇబ్బంది నెలకొంది. నాగార్జునసాగర్‌లో ప్రస్తుతం 518 అడుగుల మేరకు నీటి మట్టం ఉన్నది. ఎన్ఎస్‌పిలో డెడ్‌స్టోరేజి లెవల్ 510 అడుగులుకు చేరితే హైదరాబాద్ నీటి సరఫరాపై ప్రభావం చూపుతుంది. సాగర్ ఫోర్‌షోర్‌లో అత్యవసర మోటార్లు ఏర్పాటు చేసి తాగునీరు హైదరాబాద్‌కు అందించాల్సి వుంటుంది. జూన్‌లో వర్షాకాలం మొదలవుతుంది. నాగార్జునసాగర్‌కు జులై ఆగస్టులో వరద వచ్చే అవకాశం ఉంటుంది. అంటే వచ్చే ఆరునెలలు ప్రస్తుతం ఉన్ననీటితో దాహార్తి తీర్చుకోవడం దక్షిణ తెలంగాణ జిల్లాలకు కష్టమే. జూరాలనుంచి 0.4 టిఎంసి తాగునీరు, రామనపాడు నుంచి 0.208టి.ఎం.సి శ్రీశైలం ఎల్లవేరు రిజర్వాయర్ నుంచి 1.765టి. ఎం.సిలు, పాలేరు రిజార్వాయర్ నుంచి 1.443 టిఎంసిలు, ఉదయసముద్రం నుంచి 0.35, అక్కమ్మపల్లి నుంచి 7.584, పెండ్లిపాక నుంచి 0.0191టిఎంసిలు మొత్తం 11.769 టిఎంసిలు తాగునీరు అవసరం ఉంది. దీనికోసం పొరుగున ఉన్న కర్ణాటక నుంచి నీరు తెచ్చుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి యోచిస్తున్నారు. ఆ దిశగా చర్యలు కూడా చేపట్టారు. ఆదిలాబాద్ జిల్లా నార్నూర్ మండలం భీంపూర్, బొజ్జ కొలాంగూడలో గిరిజనులు తీవ్రంగా తాగునీటి ఇబ్బంది పడుతున్నారు. తాంశి తలమడుగు బేలా ఏరియాలో కూడా భూగర్భజలాలు అడుగంటాయి. ఎస్సారెస్పీలో కూడా నీరు అడుగంటడంతో ఉత్తర తెలంగాణలో నీటి ఎద్దడి దశాబ్దం తరువాత మొదలైంది. కాళేశ్వరం ప్రాజెక్టు కుంగడంతో అందులో నిల్వ ఉన్న 11 టిఎంసిల నీటిని కిందికి వదిలారు. అదే విధంగా అన్నారం బ్యారేజి, సుందిళ్ల బ్యారేజి నుంచి కూడా నీటిని వదిలిలేశారు. ఎల్లంపల్లిలో 11టి.ఎం.సి నీరు ఉంది పెద్దపల్లికి రోజు 120 ఎంఎల్‌డి, మంచిర్యాల పట్టణం 80 ఎంఎల్‌డి, ఇది కాకుండా గ్రామాలకు మిషన్ భగీరథ కోసం సరఫరా చేయడం కూడా ఇబ్బందిగా మారింది. కరీంనగర్, జగిత్యాల జిల్లాలో తాగునీటి ఎద్దడి మొదలైంది. ఓదెల జూలపల్లి, కాల్వా శ్రీరాంపూర్, చిన్నరాతుపల్లి, శనిగరం, ఉప్పుల, కమలాపూర్, జమ్మికుంట, హుజురాబాద్, రేగొండ, భూపాలపల్లి, పరకాల బెల్ట్‌లో తాగునీటి సమస్య మొదలైంది. మార్చి మొదటివారం లోనే ఉత్తర తెలంగాణలో 3907 హబిటేషన్‌లలో ట్యాంకర్లతో నీటిని రవాణ చేస్తున్నారు. వరంగల్, కరీంనగర్, నిజామాబాద్ జిల్లాలో బావులను వ్యవసాయ బావులను అద్దెకు తీసుకొని గ్రామీణుల తాగునీటి అవసరాలు తీర్చేందుకు మిషన్‌భగీరథ అధికారులు కసరత్తు చేస్తున్నారు. దక్షిణ తెలంగాణతోపాటు హైదారాబాద్ దాహార్తి తీర్చడానికి అలమట్టి నారాయణపూర్ రిజర్వాయర్ నుంచి నీళ్ల తెప్పించుకుంటామనే ధీమా నానాటికి సన్నగిల్లుతోంది. బెంగుళూర్ నగరంతోపాటు కర్ణాటక రాష్ట్రంలో నానాటికి నీటిసమస్య పెరిగిపోతున్నది. నీటి ఎద్దడి కారణంగా ఇప్పటికే స్కూళ్లు, కోచింగ్‌సెంటర్లు మూసిసేని ఆన్‌లైన్ విధానంలో క్లాస్‌లు నిర్వహిస్తున్నారు. బెంగూళూర్‌లో నీటిని కార్లు కడగటానికి గార్డెనింగ్‌కు నిర్మాణ పనుల క్యూరింగ్‌కు, వాటర్ పౌంటెన్లకు రోడ్ల నిర్మాణంకు ఉపయోగించకూడదని నిషేధం విధిచింది. ఒకవేళ ఎవరైనా నిషేధంను ఉల్లంఘిస్తే ఐదువేల రూపాయల జరిమాను ప్రకటించంది. బెంగుళూర్‌లో వేలాది బోర్‌వెల్స్ ఎండిపోయాయి. ●

రెండువేల ఇరవైమూడులో వర్షాభావ పరిస్థితుల కారణంగా కర్ణాటకలో అత్యంత తీవ్రమైన నీటి ఎద్దడి నెల కొంది. కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య నివాసంలో కూడా వాటర్ ట్యాంకర్లతో నీరు రవాణ చేయాల్సిన పరిస్థితి దాపురించింది. బెంగుళూర్‌లో ఒకప్పుడు 7వందల నుంచి 8వందల వరకు తీసుకునే ట్యాంకర్ ధర నీటి కొరత కారణంగా 15 వందల నుంచి 18 వందలకు పెరిగింది. నీరు ప్రకృతి ప్రసాదం. మానవ నాగరికత జలంతో ముడిపడి ఉంది. నీటిని కొత్తగా సృష్టించలేం. నీటి వనరులు కాలుష్య కాసారాలుగా మారినాయి. తాగునీటి ఎద్దడి గండం నుంచి తప్పించుకోవాలంటే జలసిరులతో రాజకీయాలు చేయడం మానుకోవాలి. బహుళార్థక సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం వల్ల కలిగే ప్రయోజనాలను కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ చేసే (శవపరీక్ష) ఆధారంగా గణన చేసి ప్రయోజనం వ్యయ నిష్పత్తికి (బిసిఆర్) పరిమితం చేసి పంచభూతాల్లో ఒకటైన జలం విలువను కించపరచడం తగదు. జలమే జీవమన్న స్పృహ ప్రతి ఒక్కరిలో రావాలి. ఎండలు ముదురుతుండడంతోనే తెలుగు రాష్ట్రాలలో గొంతులు ఎండుతున్నాయి. రిజర్వాయర్లు, భూగర్భజలాలు అడుగంటి తరిగిపోతున్నాయి. ఖమ్మం జిల్లాలో గత ఏడేళ్లుగా ఏ నీటిఇబ్బందులు ఎదుర్కొని రైతాంగం వరిపైరు ఎండి మాడిపోవడంతో పొట్ట దశలో ఉన్న వరిపంట కాపాడటానికి పాలేరు జలాశయంపై దండెత్తి గేట్లు ధ్వంసం చేసి ఎత్తినీటి విడుదల చేసుకొనడం తీవ్రకలకలం రేపింది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ అంతటా తాగునీటి సాగునీటి గండం పాలకులను ఇరుకున పెడుతున్నది. హైదరాబాద్, విశాఖపట్నం కర్నూల్ అనంతపురం, నిజామాబాద్ ఆదిలాబాద్‌తోపాటు తెలుగు రాష్ట్రాల్లోని ముప్పైఏడు పట్టణ, నగరాల్లో తాగునీరు కొరత మెడపై కత్తిలా వేలాడుతోన్నది.

---

# 'న్యాయ' రాజకీయం!

పశ్చిమబెంగాల్

ఒక రాజకీయ నాయకుడు పార్టీ మారితే అది ఆశ్చర్యపోవలసిన విషయమేమీ కాదు. కానీ సమాజంలో 'మూడవ పిల్లర్'గాఉండే న్యాయవ్యవస్థకు చెందిన ఒకఉన్నత స్థాయి వ్యక్తి హఠాత్తుగా రాజకీయాల్లోకి ప్రవేశిస్తే? అది సంచలనమేకాదు, అనేక అనుమానాలు కూడా కలిగిస్తుంది. కోల్‌కతాలో అభిజిత్ గంగోపాధ్యాయ్ అనే హైకోర్టుజడ్జిరెండు రోజుల క్రితం తన భవిష్యత్ దిశను మార్చుకుంటూ తీసుకొన్న చర్య దేశం యావత్తు ఆయనపై దృష్టిని కేంద్రీకరించేట్లు చేసింది. గతమంగళవారం ఆయన పదవికి రాజీనామా చేసి, తర్వాత రెండు రోజుల్లోనే గురువారం (7,మార్చి) బిజెపిలో చేరారు. రాజీనామా చేయడం, ఓ రాజకీయ పార్టీలో చేరడం ఆయన వ్యక్తిగత విషయమే కావొచ్చు. కానీ గత కొన్ని సంవత్సరాలుగా ఆయన ఇచ్చిన కొన్ని తీర్పులు రాజకీయంగా వివాదస్పదం కావడంతో, ఇప్పుడు చేసిన రాజకీయ అరంగేట్రం అందరికి ఆశ్చర్యం కలిగించింది. రాజకీయ పార్టీలలో అవినీతిపరులు ఎక్కువనీ, ముఖ్యంగా పశ్చిమ బెంగాల్‌లో అధికారంలో ఉన్న తృణమూల్ కాంగ్రెస్‌లో అవినీతి మరింత ఎక్కువనీ ఆయన అభిప్రాయం. గతంలో వివిధ కేసులకు సంబంధించి ఆయన ఇచ్చినతీర్పులు కూడాఅటువంటివే. టిఎంసికి వ్యతిరేకంగా తాను ఎంత పోరాటమైనా చేస్తానని రెండు నెలలక్రితం ఒక సందర్భంలో అన్నప్పుడే ఆయన కదలికలపై చాలామందికి అనుమానం కలిగింది. ప్రధాని మోడీని ప్రశంసిస్తూ కొన్నిసమావేశాలలో ఆయన చేసినవ్యాఖ్యలు అటువంటి అనుమానాలకు బలం చేకూర్చాయి. అంతలోనే ఆయన రాజీనామా చేయడం, బిజెపిలో చేరడం కూడా జరిగిపోయాయి. ఉపాధ్యాయ భర్తీ కుంభకోణంపై గతంలో ఆయన ఇచ్చినతీర్పు చాలా సంచలనం కలిగించింది. ఆ తరువాత కూడా ఆ మూసలోనేఆయన మరికొన్ని తీర్పులు ఇచ్చారు. తృణమూల్ కాంగ్రెస్‌ను, ముఖ్యమంత్రి మమతాబెనర్జీని ఇరుకున పెట్టే విధంగా ఆయన చేస్తున్నవ్యాఖ్యలతో ఏం జరగబోతున్నదో అందరూ గ్రహించినా, ఇంత త్వరగా పదవి నుంచి తప్పుకొని బిజెపిలో చేరతారని ఎవరూ అనుకోలేదనే చెప్పాలి. జస్టిస్ గంగోపాధ్యాయ కోల్‌కతా హైకోర్టులో 2018 మే 2న అడిషనల్ జడ్జిగా చేరారు. తర్వాత రెండేళ్లకే పర్మినెంట్ జడ్జిగా

**ఎ.వి.వి ప్రసాద్**

ఆయన పదోన్నతి పొందారు. ఆయన ఇచ్చే తీర్పులు తరచుగా వివాస్పదమైనా, ధైర్యంగా తీర్పులు చెబుతారనే పేరుండడంతో, 'రాజకీయ ఆశ్రయం' రక్షాకవచంగా ఉంటుందని ఆయన భావించిఉండవచ్చుననుకొంటున్నారు. తృణమూల్ కాంగ్రెస్‌లో 'రెండోబాస్'గా ఉన్న అభిషేక్ బెనర్జీతోగలతగాదా వల్లనే అభిజిత్ రాజకీయాలలోకి వచ్చి ఉంటారని కూడా పలువురు భావిస్తున్నారు. మరో ఇద్దరు అరెస్టయితే టిఎంసియే ఇక ఉండదని అభిజిత్ తరచుగా వ్యాఖ్యానించడం అందుకేననీ, వ్యక్తిగతభద్రత పెంచుకొనడానికే రాజకీయాల్లోకి వచ్చారనీ వారు పేర్కొంటున్నారు. జస్టిస్ అభిజిత్ ఇచ్చిన తీర్పుల వల్ల గతంలో పలువురు టిఎంసి నేతలు అరెస్టవడంతో ఒక జడ్జిగా ఆయనకు తగినంత భద్రత ఉన్నా, ప్రమాదం ఎదురవబోతుందనే అనుమానం కూడాఉంది. తృణమూల్ సర్కార్‌పై వచ్చిన అవినీతి ఆరోపణలకు సంబంధించి 14 ఉదంతాల్లో సిబిఐ దర్యాప్తునకు ఆయన ఆదేశించడంతో 'రాజకీయ శత్రువులు' అధికంగా ఉండడంలో ఆశ్చర్యంలేకపోయినా, ఆయనే రాజకీయాల్లోకి ప్రవేశించడం అందరికి ఆశ్చర్యంకలిగిస్తోంది. ముల్లును ముల్లుతోనే తీయాలనే విధానం ఆయనలో ఎక్కువగా కనిపిస్తోంది. ఆయన ఉత్తర్వులకారణంగానే, 2022లో ఉన్నత విద్యాశాఖమంత్రిగా ఉన్న పార్థా ఛటర్జీతోపాటు మరికొందరు అరెస్టయ్యారని చెప్పుకొన్నారు. అవినీతికి వ్యతిరేకంగా జరిపే పోరాటంలో తాను ముందుటానని ప్రకటించిన అభిజిత్ సొంతంగా ఉద్యమం నడిపితే బాగుండేదని కూడా కొందరు అభిప్రాయం వ్యక్తంచేస్తున్నారు. గతంలో అటువంటి ఉద్యమాలు నడిపిన ఐఎఎస్, ఐపిఎస్ అధికారుల తర్వాత అధికారంలోకి వచ్చి ఎలా మారారో అందరూ చూస్తూనే ఉన్నారు గనుక



అభిజిత్ గంగోపాధ్యాయ

అభిజిత్ కూడా అదేదారిలో వెళ్తారని వారు అనుకున్నారు. కానీ ఆయనసొంత ఉద్యమమో, సంస్థనో నడపడంగాక ఏకంగా బిజెపిలో చేరడంతో ఆయనచాలా వ్యూహాత్మకంగానే ముందుకు వెళ్తున్నారని కూడా పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. చాలా అత్యున్నతస్థానంలో ఉన్న అభిజిత్ రాజకీయాల్లోకివచ్చి ఎన్నికలలో పోటీచేస్తే దానిప్రభావం ఇతరులపై అధికంగానేపడే అవకాశం ఉంది. గతంలో జస్టిస్‌రంగనాథ్ మిశ్రా, జస్టిస్‌కోకాసుబ్బారావు, జస్టిస్ ఫాతిమా, జస్టిస్ రంజన్ గొగొయ్ వంటి కొందరు కీలక వ్యక్తులు కూడా రాజకీయ ప్రవేశం చేసినా, వారు ఇలా పదవిని మధ్యలోనే వదిలిరాలేదు. తాము అధిష్టించిన పదవులలో రిటైర్ అయిన తర్వాత, కాలక్షేపంగా రాజకీయ ప్రవేశంచేసినావారు ఎక్కువ ప్రభావం చూపలేదు. కానీ అభిజిత్ ఇంకా కొంత సర్వీసు ఉండగానే దానిని త్యజించి రాజకీయాలలోకి రావడంతో ఆయనపై ఎలాంటిఒత్తిడులు పనిచేసి ఉంటాయనే కోణంనుంచి కూడా పలువురు ఆలోచిస్తున్నారు. జడ్జిల వంటి రాజ్యాంగ పదవులనధిష్టించినవారు ఎన్నోఆధికారిక రహస్యాలను గోప్యంగా ఉంచవలసి ఉంటుంది. అందువల్ల వారు రాజకీయాలలోకి రాకుండా ఉండడమే మంచిదని పలువురు నిపుణులు అంటున్నారు. అభిజిత్ వంటి వారు రాజకీయపదవులు పొంది అధికారంలోకి వస్తే దాని ప్రభావం న్యాయవ్యవస్థపై ఏవిధంగా ఉంటుందనే అంశం కూడా చర్చనీయాంశమవుతోంది. రాజ్యాంగ పదవి, రాజకీయ పదవి ఏది లాభసాటిగా ఉంటుందనేవిషయం పక్కన పెడితే, ఏది ఎక్కువ ప్రభావం చూపుతుందనేది ఆలోచిం చవలసి ఉంది. ఆయన లోక్‌సభకు తమ్లుక్ లేదా తూర్పు మిద్నపూర్ నుంచి బిజెపి తరపున పోటీ చేయవచ్చునని కూడా తెలుస్తోంది. అదే నిజమైతే రానున్న ఎన్నికల్లో మమత ప్రభుత్వానికి గడ్డు పరిస్థితి ఎదురవుతుందనే అంతా భావిస్తున్నారు. మమతా బెనర్జీ పార్టీకి చెందిన పలువురు నేతలు ఇప్పటికే అరెస్టయ్యారు. అభిజిత్ ప్రచారంలోకి దిగితే చాలా మంది రంగులే బయటపడవచ్చు. ●

---

# ఎన్నికలకు 'కన్సర్వేటివ్' ఉక్కుమహిళ గుడ్‌బై!

బ్రిటన్

బ్రిటన్ రాజకీయాల్లో ఆమె పేరు తెలియనివారుండరు. ఆమె తీసుకునే సంక్లిష్ట నిర్ణయాలు కొంత మందికి రుచించకపోయినా మద్దతి వ్వక తప్పని అనివార్యపరిస్థితులను సైతం ఆమెసృష్టించే శక్తిమంతురాలు. అత్యంత కీలకమైన సమయంలో బ్రెగ్జిట్ ఒప్పందాలను అమలుచేయాల్సిన తరుణంలో ఆమె బ్రిటన్ ప్రధానిగా వచ్చారు. ఉన్నట్టుండి ఒక్కసారిగాతాను క్రియాశీలక రాజకీయాల నుంచి నిష్క్రమించదలుచుకున్నానని, వచ్చే ఎన్నికల్లో తాను పోటీచేయబోవడంలేదని కన్సర్వేటివ్ పార్టీ ఎంపి వెల్లడించడం బ్రిటన్ రాజకీయాలను ఒక్కకుదుపు కుదిపింది. బ్రిటన్ పార్లమెంటు హౌస్ ఆఫ్ కామన్స్‌కు 27 ఏళ్లపాటు కన్సర్వేటివ్‌పార్టీ ఎంపిగా కొనసాగిన ఆమె ఒక్కసారిగా రాజకీయాలనుంచి నిష్క్రమిస్తున్నట్లుచేసిన ప్రకటన ఎవ్వరికీ అంతుబట్టడంలేదు. ఇలా అత్యవసర నిర్ణయాలకు దారితీసిన పరిస్థితులు ఏమిటి? థెరిస్సామేకు ఒత్తిళ్లు అధికం అయ్యాయా? ఎవరి ఒత్తిడితో ఆమె ఈ నిష్క్రమణ నిర్ణయం తీసుకున్నారన్నది ఇప్పుడు బ్రిటన్ రాజకీయాల్లో ప్రధాన చర్చగానడుస్తోంది. 1997 నుంచి ఏడు పర్యాయాలు అధికార కన్సర్వేటివ్‌పార్టీ ఎంపిగా కొనసాగుతూ వచ్చిన ఆమె మార్గరెట్ థాచర్ తర్వాత బ్రిటన్ ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన రెండో మహిళగా రికార్డు నెలకొల్పారు. 2016 సంవత్సరం జూన్‌లో జరిగిన రెఫరెండమ్ నేపథ్యంలో కుదిరిన బ్రెగ్జిట్ ఒప్పందాన్ని పార్లమెంటు తిరస్కరించడంతో అప్పటినుంచి బ్రిటన్ రాజకీయాలే మారిపోయాయి. రాజకీయాల నుంచి వైదొలుగుతున్నా తన మద్దతు ప్రస్తుత ప్రధాని రిషిసునక్‌కు కొనసాగుతుందని ఆమె స్పష్టంచేసారు. 2016నుంచి2019 వరకూ ప్రధానిగా పనిచేసిన మెయిడెన్‌హెడ్ నియోజకవర్గ ఎంపి థెరిస్సా మొక్కవోని ధైర్యంతో ముందుకు నడిచిన మహిళగా పేరుంది. బ్రిటన్ ఐరన్‌లేడీగా పేరుతెచ్చుకున్నారు. 1997 నుంచి బెర్క్‌షైర్ ఎంపిగా కొనసాగుతూవచ్చారు. పదవినుంచి వైదొలిగినా తాను బ్యాక్ బెంచ్ మహిళగానే ఉంటానని అందుకు బాధపడాల్సిన అవసరం లేదని వెల్లడించారు. మానవ అక్రమ రవాణా, ఆధునిక బానిసత్వానికి వ్యతిరేకంగా ఆమె తన కార్యాచరణను ప్రారంభించారు. వీటిపై మరింతగా కష్టపడి పనిచేసేందుకు ఎంపిగా తన

**గన్ని మోహన్**

సమయం వినియోగించలేకపోతున్నానని అందువల్లనే వైదొలగడం సరైన నిర్ణయమని భావించినట్లు వెల్లడించారు. 2010నుంచి 2016 వరకూ డేవిడ్ కేమరూన్ కేబినెట్‌లో అంతర్గత వ్యవహారాల మంత్రిగాకూడా పనిచేసారు. కేమరూన్‌యూరోపియన్ యూనియన్ నుంచి బ్రిటన్ వేరుపడాలన్న రిఫరెండమ్ ఫలితాలతో రాజీపడలేక2016లో రాజీనామా తర్వాత నెలరోజులకే ఉక్కుమహిళగా పేరుతెచ్చుకున్న థెరిస్సామే ప్రధానిగా బాధ్యతలు చేపట్టి సంక్లిష్టమైన బ్రెగ్జిట్ తీర్మానం ఆమోదింపచేసుకునేందుకు ఎనలేని కృషిచేసారు. తీరా హౌస్‌ఆఫ్ కామన్స్‌లో తీర్మానం ఆమోదం పొందకపోవడం వల్లనే ఆమె రాజీనామా చేసి హుందాగా దిగిపోయారు. 1986నుంచి1994వరకూ డర్బ్నిపోర్డ్ వార్డుకు ఎన్నికయ్యారు. 1992లో పోటీచేసినా విజయవంతం కాలేదు. అయినా కూడా పట్టువీడకుండా మెయిడెన్‌హెడ్ నియోజకవర్గం నుంచే పోటీచేసి గెలిచారు. 1997నుంచి అదే నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహించారు. షాడో కేబినెట్‌లో కొనసాగారు. విద్య, ఉపాధి, రవాణ పోర్టుఫోలియోల్లో విశేష కృషిచేసి ప్రభుత్వానికి సమగ్ర నివేదిక లివ్వడంలో కీలకపాత్ర పోషించారు. 2002లో ఏకంగా కన్సర్వేటివ్ పార్టీకి తొలి ఛైర్‌పర్సన్‌గా ఎంపికయ్యారు. ఆ తర్వాత నుంచి కూడా 2003,2004 సంవత్సరాల్లోకూడా పర్యావరణం, రవాణా, హోంశాఖ, కుటుంబ సంక్షేమం వంటి వాటికిషాడో మంత్రిగానే వ్యవహరించారు. మహిళల సమానత్వశాఖలో కూడా ఆమె 2007వరకూ కొనసాగారు. 2010లో అత్యంత కీలకమైన హోంశాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టి మహిళల సమానత్వ హక్కుల శాఖనుసైతం నిర్వహించారు. గడచిన 60 ఏళ్లలో సుదీర్ఘకాలం హోంశాఖలోకొనసాగిన మహిళా మంత్రిగా ఆమెకు పేరుంది. లేబర్‌పార్టీ ప్రభుత్వాల్లో చేసిన చట్టాలను సవరించారు. యాంటిసోషల్ బిహేవియర్ చట్టాన్ని పునఃసమీక్షకు ఆమోదించారు. ఔషధాల దుర్వినియోగం, డ్రగ్స్ దుర్వినియోగంపై ఉన్న సలహా మండలిలో గంజాయి సాగును తీవ్రంగా వ్యతిరేకించారు. అలాగే పెరుగుతున్న అక్రమ వలసలను కట్టడి చేసేందుకు థెరిస్సా ఎంతో కృషిచేసారు. ఐరోపాయేతర దేశాలేకాకుండా ఈయూ సభ్యదేశాల నుంచి కూడా బ్రిటన్‌కు వలసలు ఒక్కసారిగా పెరిగాయి. 43వేలకు తక్కువ ఉండే వలసలు ఒక్కసారిగా 2.51 లక్షలకు పెరగడంతో థెరిస్సా తన ఫోకస్‌ను పెంచి లక్షకు మించకుండా కట్టడి చేసారు. అలాగే తప్పనిసరిగా శరణార్థుల కోటా ఉండాలన్న యూరోపియన్ యూనియన్ ప్రతిపాదనను నిష్కర్షగా తిరస్కరించారు. ఎన్నో కీలకమైన నిర్ణయాలను అలవోకగా అమలు చేసిన ఉక్కుమహిళ ఇప్పుడు హఠాత్తుగా తానుక్రియాశీలక రాజకీయాల నుంచి తప్పుకుంటున్నానని, వచ్చే ఎన్నికల్లో పోటీచేయబోనని ప్రకటించడం వెంటాడుతున్న వయోభారమా? లేక అంతకు మించిన పార్టీలో వచ్చిన ముసలమా అన్నదే అంతుబట్టకుండా ఉంది. ఇప్పటికే 60 మంది ఎంపిలు వైదొలుగుతున్నట్లు ప్రకటించారు. ఇప్పుడు మాజీ ప్రధానితోపాటు మాజీకేబినెట్ మంత్రులు బెన్‌వాలెస్, సాజిద్ జావిద్, డొమినిక్‌రాబ్, క్వాసి క్వార్టెంగ్‌లు కూడా గుడ్‌బై బాటలోనే కొనసాగుతున్నట్లు తెలుస్తోంది. ఎంతయినా బ్రెగ్జిట్ పరిణామాల తర్వాత బ్రిటన్‌లో రాజకీయాలు కూడా శరవేగంగా మారిపోయాయి. డేవిడ్ కామెరూన్ నిష్క్రమణ తర్వాత నుంచే శరవేగంగా మార్పులు సంభవించాయి. మొత్తంగా చూస్తే ఇప్పుడు బ్రిటన్‌లో సుదీర్ఘకాలం పాలించిన కన్సర్వేటివ్ పార్టీ ఎంపిలు ఇలా ఒక్కొక్కరుగా ఎన్నికల రాజకీయాల నుంచి తప్పుకుంటున్నట్లు ప్రకటించడాన్ని చూస్తే టోరీలకు చీకటిభవిష్యత్తు తప్పదన్న సంకేతాలను పంపిస్తున్నాయి. ●



థెరిస్సా మే

---

# రైతు సమస్యలను వెంటనే పరిష్కరించాలి

మూడు వ్యవసాయ చట్టాలను రద్దు చేయాలని, పంటల మద్దతు ధరలకు చట్టబద్ధత కల్పించాలని ఇంకా అనేక డిమాండ్లతో 2021లో దేశవ్యాప్తంగా 18నెలల పాటుసాగిన రైతాంగ ఉద్యమం కేంద్ర ప్రభుత్వం వెన్నులో వణుకు పుట్టించింది. ఢిల్లీ, హర్యానా సరిహద్దుల్లో కదంతొక్కిన రైతాంగం కేంద్ర ప్రభుత్వ పాలననే స్తంభింపచేసింది. ఈ ఉద్యమంలో 700 దాకా రైతులు ప్రాణత్యాగం చేశారు, వేలాదిమంది రైతులు పోలీసు నిర్బంధానికి గురై అరెస్టులు, అక్రమ కేసులకు గురైయ్యారు. నిర్బంధానికి భయపడకుండా సాగిన రైతాంగ ఉద్యమానికి కేంద్ర ప్రభుత్వం లొంగక తప్పలేదు. మూడు వ్యవసాయ చట్టాలను రద్దు చేస్తున్నట్లు ప్రకటించి, పార్లమెంట్‌లో వాటిని ఉపసంహరించుకుంది. రైతుల ప్రధాన డిమాండ్ అయిన పంటల మద్దతు ధరల చట్టబద్ధత విషయం పరిశీలించేందుకు కమిటీని ఏర్పాటు చేస్తానని ప్రకటించింది. రైతాంగ ఉద్యమానికి భయపడి మూడు వ్యవసాయ చట్టాలను ఉపసంహరించుకున్నా దొడ్డిదారిన కేంద్ర ప్రభుత్వం వాటిని అమలు జరుపుతూనే ఉంది. మద్దతు ధరలకు చట్టబద్ధత గురించి కమిషన్ ఏర్పాటు చేస్తానని చెప్పి సంవత్సరాలు గడిచినా దాని ఊసే ఎత్తలేదు. చట్టబద్ధత గురించి రైతాంగం దాన్ని సాధించుకునేందుకు తిరిగి ఉద్యమబాట పట్టక తప్పలేదు. ఈ మేరకు కార్యాచరణ ప్రకటించి కేంద్ర ప్రభుత్వానికి కూడా తెలియజేశారు. రైతు సంఘాల ఐక్య కార్యాచరణ వేదిక నిర్ణయం ప్రకారం రైతాంగఆందోళన ప్రారంభించారు. పంజాబ్, హర్యానా సరిహద్దుల వద్దకు రెండు రాష్ట్రాలకు చెందిన రైతాంగం వేలాది ట్రాక్టర్లతో ముందుకు సాగారు. రైతులను అడ్డుకునేందుకు వేలాది మంది పోలీసులను హర్యానా ప్రభుత్వం సరిహద్దుల వద్దకు పంపింది. రైతుల ఉద్యమ నేపథ్యంలో కేంద్రం కుట్ర పూరితమైన ప్రకటన చేసింది. పప్పు ధాన్యాలు, నూనె గింజలు, మొక్కజొన్న, పత్తి వంటి వైవిధ్య పంటలు పండిస్తే ప్రభుత్వరంగ సంస్థలు ఐదు సంవత్సరాల వరకు మద్దతు ధరకు కొనుగోలు చేస్తామని ప్రకటించింది. ఇది చట్టబద్ధత అంశాన్ని మరుగు పర్చటమే. పైన పేర్కొన్న పంటలకు కేంద్రం మద్దతు ధరలను ప్రకటించినప్పుడు ప్రభుత్వరంగ సంస్థలు ఆ పంటను కొనుగోలు చేయాలి గదా!అలా ఎందుకు చేయలేదు. వాటిని ఇప్పటికే పండిస్తున్నారు గదా!దీన్ని గమనిస్తే మద్దతు ధరల పేరుతో రైతులను మభ్యపెట్టడమే గదా! ప్రభుత్వం కొంటామన్న పంటను కూడా కొంటుందన్న గ్యారంటీ ఏమిటీ? వీటిని తప్ప మిగతా పంటలను కొనుగోలు చేయమని చెప్పటమే గదా!ఏ పంట కూడా చట్టబద్ధత కల్పిస్తామన్న హామీ ఎందుకు ఇవ్వటంలేదు. అందుకే ప్రభుత్వ ప్రతిపాదనను రైతు సంఘాలు వ్యతిరేకించాయి. వ్యవసాయ నిపుణుల పేరుతో కొందరు ప్రభుత్వ వైఖరిని సమర్థిస్తున్నారు. 1960 కాలంలో దేశం తీవ్ర ఆహారధాన్యాల కొరత ఎదుర్కొంటున్న సమయంలో ఉత్పత్తులను పెంచటానికి ఎంఎస్‌పీ ప్రకటించవలసి వచ్చిందని, ఇప్పుడు ఆహార ధాన్యాల ఉత్పత్తిలో స్వయం సమృద్ధి సాధించి ఎగుమతి చేసే స్థాయికి దేశం చేరిందని, అందువల్ల కనీస మద్దతు ధరలు చట్ట బద్ధత చేయాల్సిన అవసరం లేదని, జాతీయ ఆహార భద్రతా చట్టం కింద సేకరించాల్సిన దానికన్నా ఎక్కువ సేకరణ జరుగుతున్నదని, దేశంలో ఆహారధాన్యాలకు నిల్వకు, అందుకు తగ్గ సౌకర్యాలు లేకపోవటం వలన పెద్ద మొత్తంలో ధాన్యం వృధాఅవుతున్నదని వారు మాట్లాడుతున్నారు. రైతుల నుంచి ధాన్యసేకరణ చేయాల్సిన అవసరం లేదని ప్రభుత్వానికి మద్దతు ఇస్తూ రైతు వ్యతిరేక వైఖరిని ప్రదర్శిస్తున్నారు. ధాన్య నిల్వకు కావాల్సిన ఏర్పాటు అనేది ప్రభుత్వ బాధ్యత. ఆ బాధ్యత నిర్వహణలో విఫలమైన

**బొల్లిముంత సాంబశివరావు**

కేంద్ర ప్రభుత్వాన్ని విమర్శించకుండా రైతల నుంచి ధాన్య సేకరణను ఈ కుహనా మేధావులు వ్యతిరేకిస్తున్నారు. దేశంలో ఆకలి కేకలు వీరికి కనిపించటం లేదు. వినిపించడం లేదు. విదేశాల నుంచి ఆహార ధాన్యాల దిగుమతులు ఎందుకు జరుగుతున్నాయో చెప్పటానికి వీరినోరు మూగపోతున్నది. అసలు ప్రభుత్వమద్దతు ధరల నిర్ణయమే వంచన పూరితమైంది. సేద్యపు ఖర్చు అంటే, అందుకు బ్యాంకులు ఇచ్చే 25 వేలనే ప్రామాణికంగా తీసుకున్నది. ఈ ప్రామాణికం రైతులకు నష్టదాయకమైంది. సేద్యపు ఖర్చుల్లోకుటుంబ శ్రమ, భూమి అద్దె, అప్పులకు వడ్డీలు కలసి ఉంటాయి. కాని ప్రభుత్వం అలా సేద్యపు ఖర్చులను పరిగణనలోకి తీసుకోకుండా ప్రకటించే మద్దతు ధరలు రైతులను నష్టదాయకంగాను, బడా వ్యాపారులకు లాభసాటిగా మారింది. ఇలా ప్రకటించే ధరలకు కూడా చట్టబద్ధత లేకపోవడం వల్ల వ్యాపారులు పంటల ధరలను తమ ఇష్టానుసారంగా ప్రకటిస్తున్నారు. ప్రభుత్వ మద్దతు ధరల మోసాన్ని గ్రహించిన రైతాంగం న్యాయమైన మద్దతు ధరలు ప్రకటించి వాటికి చట్టబద్ధత కల్పించాలని కోరటం న్యాయమైనది. దీన్ని ప్రజలు గుర్తించి మద్దతు ఇవ్వాలి. మద్దతుధరలకుచట్టబ్ధత కల్పిస్తే తన ఇష్టులైన బడావ్యాపారుల లాభాలు తగ్గుతాయనిఅందుకు కేంద్ర ప్రభుత్వం నిరాకరిస్తున్నది. పంటకు చట్టబద్ధత కల్పిస్తే ఆహార ధాన్యాల ధరలు పెరిగి వినియోగదారులపై భారం పడుతుందని కుహనా మేధావులు చెబుతున్నారు. పంటకు న్యాయమైన ధరలు లభించక రైతులు నష్టపోతుంటే, వినియోగదారులు అధిక ధరలకు ఎందుకు కొనుగోలు చేయాల్సి వస్తున్నది. బడా వ్యాపారులు రైతులను, వినియోగదారులను దోచుకుంటున్నారు. రైతుల పంటకు చట్టబద్ధత కల్పిస్తే ధరలు పెరగవు, సేద్యానికి కావల్సిన వాటి ధరలు తగ్గిస్తే ఉత్పత్తి ఖర్చులు తగ్గిమార్కెట్లో వినియోగదారులకు అవసరమైన ధరలకే ఆహార ధాన్యాలు లభిస్తాయి. బడా పారిశ్రామిక వేత్తలకు లక్షలు కోట్లు మాఫీ చేస్తున్న కేంద్ర ప్రభుత్వం రైతులకు సబ్సిడీలు పెంచితే ధరలు పెరగాల్సిన అవసరం ఉండదు. ఈ వాస్తవాన్ని కుహనా మేధావులు ఎందుకు గుర్తించరు. ప్రసుత్తం మద్దతు ధరలకు కూడా పది శాతం మంది రైతులు మాత్రమే పంటను అమ్ముకోగలుగుతున్నారని వ్యవసాయ ఉత్పత్తుల ధరల మాజీ ఛైర్మన్ అశోక్ గులాటీ ఇటీవల జర్నలిస్టు థావర్‌తో 'దివైర్ వార్తా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో తెలిపారు. 23 పంటలకు చట్టపరంగా మద్దతు ధరలు అడుగుతున్నారని, అవి కేవలం వ్యవసాయ ఉత్పత్తిలో 22.8% మాత్రమేనని గులాటి పేర్కొన్నారు. 2022లో రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధరల లభించక వారికి 14లక్షల కోట్ల రూపాయల నష్టం వచ్చిందని ఒక రిపోర్టు చెబుతున్నది. పప్పుల ధాన్యాలు, నూనె గింజలు, మొక్కజొన్న, పత్తి పంటల వైపు ఎక్కువగా మళ్లమని కేంద్ర ప్రభుత్వం రైతులకు చెప్పటమంటే ఆహార ధాన్యాలను తమ దేశం నుంచి దిగుమతి చెసుకోమని అమెరికా చెప్పేదానికి కేంద్ర ప్రభుత్వం ఆమోదించటమే. మొక్కజొన్న, నూనె గింజల, పత్తి వంటి పంట సాగుకి రైతులు ఎందుకు వెనకాడుతున్నారో మంత్రి పీయూష్ గోయల్ చెప్పాలని, పప్పులు నూనె గింజలు అమ్మటం వలన రైతులకు ఎక్కువ లాభంవస్తే వరి గోధుమలు రైతులు ఎందుకు పండిస్తారని కేంద్రమంత్రుల చర్చల్లో పాల్గొన్న భారతీయ కిసాన్ యూనియన్ ఎక్తాఅధ్యక్షుడు జర్జిత్ సింగ్ దల్లె వాల్ మంత్రులను ప్రశ్నించాడు. గతంలో ఇచ్చిన మాటలను నిలబెట్టుకోని కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా తమ కోర్కెల సాధన కోసం తిరిగి ఉద్యమ బాట పట్టాల్సిన పరిస్థితి రైతులకు ఏర్పడింది. రైతుల న్యాయమైన డిమాండ్లు పరిష్కరించకుండా ఉద్యమ అణచివేతకు కేంద్ర ప్రభుత్వం పూనుకుంటున్నది. పంజాబ్‌లోని రైతులు తమ ఢిల్లీ యాత్రను ప్రారంభించటంతో సరిహద్దుల్లో బలగాల మోహరింపుతో ఢిల్లీకి వెళ్లే రహదారులన్నీ వాహనాలతో నిండిపోయాయి. ఉద్యమాన్ని ముందుకుసాగనీయకుండా రోడ్లపై ముళ్ల కంచెలను, పెద్ద మేకులను నాటారు. రైతులు ముందుకు రాకుండా అడ్డు కోవటానికి హర్యానా పోలీసులు మూడుసార్లు టియర్ గ్యాస్ ప్రయోగించారు. పోలీసుల దాడిలో శుభకరణ్ సింగ్( 22సం) అనే రైతు యువకుడు మరణించాడు. పలువురు రైతుల వీపులు చిట్లి గాయాలతో ఎర్రబారాయి. మమ్మలను ఢిల్లీ వెళ్లనీయకపోతే రాజకీయ నాయకులను గ్రామాలకు రానీయమని రైతులు రైతుసంఘాల నాయకులు హెచ్చరికలు చేశారు. యువరైతు మరణం, పలువురు రైతుల గాయాలతో పరిస్థితి ఉధృతంగా మారటంతో మరోసారి చర్చలకు కేంద్ర ప్రభుత్వం రైతులను ఆహ్వానించింది. కేంద్రప్రభుత్వం చర్చలపేరుతో కాలయాపన చేస్తూ రైతుల ఉద్యమాన్ని పక్కదారి పట్టించాలనేప్రయత్నం చేస్తున్నది. ఇంతకు ముందు ఇలానే చేసింది. ●



# అరుణాచల్‌కు వస్తే మోడీ గ్యారంటీ ఏమిటో తెలిసేది!

## రాహుల్‌పై ప్రధాని మోడీ పరోక్ష విసుర్లు

**ఇటానగర్, మార్చి 9:** ఎన్డీయేప్రభుత్వం ఐదేళ్లలో చేసిన అభివృద్ధిని చేయాలంటే కాంగ్రెస్ పార్టీకి 20 ఏళ్లు పట్టేదని ప్రధాని నరేంద్రమోడీ ఎద్దేవాచేసారు. అరుణాచల్‌ప్రదేశ్‌లో పలు అభి వృద్ధిపనులకు ప్రారంభోత్సవాలుచేసిన ప్రధాని అనంతరం రాజధాని ఇటానగర్‌లో ఏర్పాటు చేసిన బహిరంగసభలో పాల్గొని ప్రసంగించారు. దక్షిణాసియా, తూర్పు ఆసియా దేశాలతో మన వాణిజ్య పర్యాటక తదితర సంబంధాలకు ఈశాన్య భారత దేశం బలిమైన లింకుగా మారబోతున్నదని ప్రధానిచెప్పారు. ఇవాళ అక్కడ 55,600 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శంకుస్థాపన జరిగిందన్నారు. ఒకసారి అరుణాచల్‌ప్రదేశ్‌లో పర్యటిస్తే ఒకాయనకు మోడీ గ్యారంటీ ఏమిటో స్పష్టంగా అర్థం అవు తుందని కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీని ఉద్దేశించి ప్రధాని వ్యాఖ్యలు చేసారు. మోడీ గ్యారంటీ ఎలా పనిచేస్తోందో యావత్ ఈశాన్య భారతదేశం చూస్తున్నదని ఆయన వ్యాఖ్యానిం చారు. మేం దేశం అభివృద్ధికోసం పనిచేస్తుంటే ప్రతిపక్ష కూటమి మాపై దాడులుచేస్తోందని ప్రధాని విమర్శించారు. అరుణాచల్ పర్యటనలో భాగంగానే అదిపెద్ద టన్నెల్‌ను ప్రధాని మోడీ వర్చువల్‌గా ప్రారంభించి జాతికి అంకితం ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ 70 ఏళ్లలో చేయలేని పనులను తాను ఐదేళ్లలో చేసి చూపించా



నన్నారు. ఎన్నికల్లో విజయం కోసం పనిచేయ నని, ప్రజలకోసం మాత్రమే పనిచేస్తానని అన్నారు. యుపిఎ పాలనలో అభివృద్ధి పూర్తిగా కుంటుపడిందన్నారు. ఈశాన్యరాష్ట్రాల్లో నేడు అభివృద్ధికోసమే 55వేల కోట్ల విలువైన ప్రాజెక్టు లకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేసామ న్నారు. అష్టలక్ష్మీపథకం ద్వారా ఈశాన్య రాష్ట్రాలను అభివృద్ధిచేయడమే నా లక్ష్యమని, పర్యాటకరంగం పరంగా దక్షిణాసియా, తూర్పు ఆసియా దేశాలతో ఈశాన్యరాష్ట్రాలకు ఎంతో దృఢమైన సంబంధాలున్నాయని పర్యాటకరం గాన్ని మరింత అభివృద్ధి చేస్తామని అన్నారు. లోక్‌సభ ఎన్నికల్లో 400 స్థానాలు గెలవడం కూడా సాధ్యమేనని మోడీ మరోసారి గుర్తు చేసారు. అంతకు ముందు మోడీ అసోంలోని కజిరంగా నేషనల్ పార్కులో పర్యటించారు. ఏనుగుపై సవారీచేసారు. నేషనల్ పార్కులో తిరుగుతూ కొద్ది సమయం అక్కడే గడిపారు.

# ధరలు పెంచబోమని మోడీ తన మేనిఫెస్టోలో చెపుతారా?

## కేంద్ర మాజీ మంత్రి చిదంబరం సూటిప్రశ్నలు



**చెన్నై,మార్చి 9:** అంతర్జాతీయ మహిళా దినో త్సవం రోజున ఎల్పీజీ సిలిండర్‌ధరను రూ. 100 తగ్గిస్తూ కేంద్రం నిర్ణయాన్ని స్వాగతి స్తున్నామని, అయితే తమ పార్టీ అధికారంలోకి వస్తే ధరలు పెంచబోమని ప్రధాని మోడీ హామీ ఇవ్వాలని కాంగ్రెస్‌సీనియర్ నాయకుడు కేంద్ర మాజీ మంత్రి చిదంబరం డిమాండ్ చేసారు. లోక్‌సభ ఎన్నికలకు ముందు పార్టీ అధినేత రాహుల్ గాంధీ దేశానికి ఐదు హామీలు ఇచ్చారు. వాటన్నింటినీ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో చేరు స్తున్నట్లు చెన్నైలో సత్యమూర్తి భవన్‌లో మీడియాతో మాట్లాడుతూ చెప్పారు. 30 లక్షల ఉద్యోగాలను భర్తీచేయడం ద్వారా నిరుద్యోగ సమస్యను నిర్మూలించడానికికాంగ్రెస్ చర్యలు తీసుకుంటుందని అన్నారు. ప్రశ్నాపత్రం లీక్ వంటి చర్యలు అరికట్టేందుకు కూడా కొత్త చట్టాలు చేయనున్నట్లు తెలిపారు. ఇవన్నీ జర గాలంటే వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ అధి కారంలోకి రావాలని అన్నారు. గ్యాస్‌ధరలను వంద తగ్గించిన బిజెపి ప్రభుత్వం ఇంధన ధరల తగ్గింపు యువతకు రెండుకోట్ల ఉద్యోగాలు, 15 లక్షల రూపాయలు ప్రజల బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తామని చెప్పిన హామీలను నెరవేర్చ డంలో విఫలం అయిందని చిదంబరం మండి పడ్డారు. ఫిబ్రవరి 22నుంచి మార్చి ఏడువరకూ తమయిళనాడుకు రూ.17,300 కోట్లతో సహ దేశానికి 5.90 లక్షలకోట్ల ప్రాజెక్టులను ప్రధాని ప్రకటించారు. వీటి ప్రస్తావన నాకు కనిపిం చలేదని అన్నారు.

# 'న్యాయానికి మొదటి అడుగు' కులగణన

## కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ

**పాట్నా, మార్చి 9:** దేశంలో మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తేనే హామీలన్నీ నెరవేరుతాయని రాహుల్‌గాంధీ శనివారం అన్నారు. బీహార్ కుల గణనను దేశానికి 'ఎక్స్‌రే' గా అభివర్ణించారు. పేదలు ఎవరని మనం ఎప్పుడైనా ఆలోచించామా? ఎంతమంది పేదలు ఉన్నారు. వారంతా ఏ స్థితిలో ఉన్నారు. వీట న్నింటిని తెలుసుకోవలసిన అవసరం ప్రభు త్వానికి ఉంది. బీహార్‌లో నిర్వహించిన కుల గణనలో 88శాతం మంది పేదలు (దళిత, గిరి



జన, వెనుకబడిన వర్గాలు) ఉన్నట్లు తెలిసిందని రాహుల్‌గాంధీ వెల్లడించారు. బీహార్ కులగణన నివేదిక కేవలం చిన్న సంగ్రహావలోకనమే అని రాహుల్‌గాంధీ అన్నారు. కాబట్టి 'క్యాస్ట్ కౌంటింగ్, ఎకనామిక్ మ్యాపింగ్' అవసరమని, దీని ఆధారంగా 50 శాతం రిజర్వేషన్ పరిమి తిని నిర్మూలిస్తామని ఆయన అన్నారు. దీని ద్వారా రిజర్వేషన్‌లు, హక్కులు వంటి వాటిని ప్రతి ఒక్కరికి కల్పించడానికి వీలుం టుందని అన్నారు. ఈ కులగణన మిమ్మల్ని కష్టాల చీకట్లోంచి వెలుగువైపు తీసుకెళ్లడానికి ఉపయోగ పడుతుందని, ఇది 'న్యాయానికి మొదటి అడుగు' అని రాహుల్‌గాంధీ పేర్కొ న్నారు. అంతేకా కుండా సాధారణ కుటుంబ నేపథ్యాల నుంచి వచ్చిన యువత కూడా తమ సొంత వ్యాపా రాలను ప్రారంభించేందుకు వీలుగా వారిలో వ్యవస్థాపకతను ప్రోత్సహించేందుకు ప్రత్యేకంగా రూ.5,000 కోట్ల ప్రత్యేక కార్పస్‌ను రూపొంది స్తామని రాహుల్‌గాంధీ హామీ ఇచ్చారు.

# అరుణాచల్‌ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్ష పదవికి నబామ్ టుకి రాజీనామా



**ఇటానగర్, మార్చి 9:** అరుణాచల్ ప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవికి ఆ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి నబామ్ టుకీ రాజీనామా చేశారు. ఇటీవల కాంగ్రెస్ పార్టీకి చెందిన ముగ్గురు ఎమ్మెల్యేలు రాజీనామా చేసి బిజెపిలో చేరడం తో అందుకు నైతిక బాధ్యత వహిస్తూ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవి నుంచి తప్పు కుంటున్నట్లు నబామ్ టుకీ తెలిపారు. ఈ మేరకు ఆయన తన రాజీనామా లేఖను ఎఐసిసి కార్యాలయానికి పంపించారు. బిజెపిలో చేరిన ముగ్గురు కాంగ్రెస్ ఎమ్మెల్యేలను పార్టీ మార కుండా నిలువరించలేకపోయినందుకు నైతిక బాధ్యత వహిస్తూ పార్టీ రాష్ట్ర అధ్యక్ష పదవికి నబామ్ టుకీ రాజీనామా చేశారని ఆ రాష్ట్ర కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గ్యామార్ తానా చెప్పారు. ఈనెల మొదట్లో సీనియర్ ఎమ్మెల్యే, అరుణాచల్ కాంగ్రెస్ శాసనసభాపక్ష నేత లోంబో తాయెంగ్ బిజెపిలో చేరారు. ఆరుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన ఆయన ఈస్ట్ సియాంగ్ జిల్లాలోని మెబో నియోజకవర్గం నుంచి అసెం బ్లీకి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. అంతకు ముందు అంటే ఫిబ్రవరిలో నినాంగ్ ఎరింగ్, వాంగ్లిన్ లోవాంగ్‌డాంగ్ కూడా కాంగ్రెస్‌ను వీడి బిజెపిలో చేరారు.



# గాజాలో మరో విషాదం..ఆహార పార్సిళ్ల పారాచ్యూట్ కూలి పలువురు మృతి

**జెరూసలెం, మార్చి 9:** గాజాలో మరో విషాదం చోటు చేసుకొంది. మానవతా సాయం కోసం క్యూలో ఎదురుచూస్తున్న గాజా వాసులపై విమానాల నుంచి జారవిడిచిన ఆహార ప్యాకెట్ల పారాచ్యూట్ కూలింది. భారీ పార్సిళ్లు పడడంతో ఐదుగురు అమాయకులు ప్రాణాలు కోల్పో యారు. మీడియా కథనాల ప్రకారం, ఇజ్రాయెల్ దాడులతో గాజా వాసుల పరిస్థితి దయనీ యంగా మారింది. ఆకలి బాధను తీర్చేందుకు కొన్ని దేశాలు ముందుకొచ్చి ఎయిర్‌డ్రాప్‌ల ద్వారా ఆమార పొట్లాలను జారవిడుస్తున్నాయి. వీటిలో అమెరికా,జోర్డాన్, బెల్జియం, ఈజిప్ట్, ఫ్రాన్స్, నెదర్లాండ్స్ ఉన్నాయి. ఉత్తర గాజాలోని ఒక శిబిరం వద్ద ఆహారప్యాకెట్ల కోసం ఎదురుచూస్తున్న పౌరులపై పారాచ్యూట్ కూలింది. సమయానికి అది తెరుచుకోకపోవడమే ఈ ప్రమాదానికి కారణం. దీంతో ఐదుగురు మృతి చెందగా, పది మంది గాయపడ్డారు. క్షత గాత్రులను అల్-షిఫా ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై పాలస్తీనా ఆగ్రహం వ్యక్తం చేసింది. ఎయిర్‌డ్రాప్ ఆకటి సమస్యకు పరిష్కారం కాదని, ఇది పనికిరాని చర్య అంటూ మండిపడింది. వాయు మార్గాన చేసే సాయం ప్రజలకు ముప్పు కలిగిస్తుందని హెచ్చరించినట్లు తెలిపింది.

మానవతా సాయం పేరిట ప్రచారం పొందుతున్నాయంటూ ఆరోపించింది. ఎయిర్ డ్రాప్ ప్రమాదానికి దారి తీస్తుందని రఫా సరి హద్దు నుంచి మరిన్ని ఆహార ట్రక్కులను అను మతించాలని ఇజ్రాయెల్‌ను ఐక్యరాజ్యసమితి కోరిన విషయం విదితమే. కూలిన పారాచ్యూట్ తాము జారవిడిచింది కాదంటూ జోర్డాన్, అమె రికా సైన్యాలు ప్రకటించాయి. బెల్జియం, ఈజిప్ట్, ఫ్రాన్స్, నెదర్లాండ్స్ కలిసి చేపట్టిన సాయంలో ఈ ప్రమాదం జరిగినట్లు భావిస్తు న్నాయి. ఇటీవల ఆహారం కోసం ట్రక్కుల వద్ద గుమిగూడిన వారిపై ఐడిఎఫ్ విచక్షణా రహి తంగా కాల్పులు జరిపిన సంగతి విదితమే. ఈ ఘటనలో 100మందికిపైగా ప్రాణాలు కోల్పోగా, పలువురు తీవ్రంగా గాయపడ్డారు. తాజాగా జరిగిన ప్రమా దంలో ఐదుగురు మరణించడం బాధాకరం.

# కాంగ్రెస్‌కు మరో షాక్.. బిజెపిలో చేరిన కేంద్ర మాజీ మంత్రి

**భోపాల్, మార్చి 9:** కాంగ్రెస్‌కు మరోషాక్ తగిలింది. మధ్యప్రదేశ్ సీనియర్ నేత, మాజీ కేంద్రమంత్రి సురేశ్ పచౌరీ బిజెపిలో చేరారు. రాష్ట్ర ముఖ్యమంత్రి మోహన్ యాదవ్, మాజీ సిఎం శివరాజ్ సింగ్ చౌహాన్ సమక్షంలో కాషాయ కండువా కప్పుకున్నారు. ఆయనతో పాటు కాంగ్రెస్ పాటు ఎంపీ గజేంద్ర సింగ్ రాజ్‌ఖేడి కూడా బిజెపిలో చేరారు. చేరిక అనంతరం సురేశ్ మీడియాతో మాట్లాడుతూ, కాంగ్రెస్‌పై తీవ్ర విమర్శలు గుప్పించారు. 'దేశానికి నా వంతు సేవ చేయాలనే ఉద్దేశంతో రాజకీయాల్లోకి అడుగుపెట్టా. కుల,వర్గ భేదాలు లేని సమా జాన్ని ఏర్పాటు చేయడమే లక్ష్యం. కానీ గత కొన్నిరోజులుగా కాంగ్రెస్ తీసుకుంటున్న నిర్ణ యాలు ఆమోదయోగ్యంగా లేవు. బాల రాముడి ప్రాణప్రతిష్ఠ వేడుకను తిరస్కరించడానికి పార్టీ ఉపయోగించిన భాష ఎంతో నిరాశపరిచింది. అసలు కేంద్ర ప్రభుత్వ ఆహ్వానాన్ని తిరస్కరిం చాల్సిన అవసరం ఏంటి? కాంగ్రెస్ తీసుకుం టున్న నిర్ణయాలు ఆందోళన కలిగిస్తున్నాయి' అని విమర్శించారు. గాంధీల కుటుంబానికి సురేశ్ పచౌరీ సన్నిహితుడు. కాంగ్రెస్ హయాం లో ఆయనకేంద్ర రక్షణ శాఖ సహాయమంత్రిగా వ్యవహరించారు. నాలుగుసార్లు రాజ్యసభ సభ్యు డిగా పనిచేశారు. సురేశ్ పచౌరీ బిజెపిలో చేర డంపై శివరాజ్ సింగ్ చౌహాన్ హర్షం వ్యక్తం చేశారు. 'కాంగ్రెస్ నాయకత్వంతో ఆపార్టీ నేతలు విసిగిపోయారు. హస్తంపార్టీ అంతరించే దశకు చేరుకుంది. దాన్ని పూర్తిగా నాశనం చేసిన తర్వాతే రాహుల్ గాంధీ ఊపిరి పీల్చుకునేలా ఉన్నారు' అంటూ వ్యంగ్యాస్త్రాలు సంధించారు. కాంగ్రెస్ మాజీఎమ్మెల్యేలు సంజయ్‌శుక్లా, విశాల్ పటేల్, అర్జున్ పాలియా, రాష్ట్ర ఎన్‌ఎస్‌యుఐ మాజీ అధ్యక్షుడు అతుల్ శర్మ, భోపాల్ కాంగ్రెస్ శాఖ మాజీ అధ్యక్షుడు కైలాష్ శర్మ మరికొందరు బిజెపిలో చేరనున్నట్లు తెలుస్తోంది.

# కమల్‌హసన్ పార్టీ డీఎంకే కూటమిలో చేరిక

**చెన్నై, మార్చి 9:** లోక్‌సభ ఎన్నికల వేళ ప్రముఖ నటుడు,రాజకీయ నాయకుడు కమల్ హాసన్ నిర్ణయం తీసుకున్నారు. తమిళనాడులోని అధికార డీఎంకే సారథ్యంలోని కూటమి కమల్ పార్టీ 'మక్కల్ నీధి మయ్యం' శనివారం నాడు చేరింది. పొత్తులో భాగంగా 2025 రాజ్యసభ ఎన్నికల్లో ఎంఎన్‌ఎంకు ఒక సీటు కేటాయిం చనున్నారు. డీఎంకేతో సమావేశానంతరం కమల్‌హసన్ మాట్లాడుతూ, తమ పార్టీకానీ, తాను కానీ ఈ ఎన్నికల్లో పోటీ చేయడం లేదని అయితే కూటమి పూర్తి సహకారం అందిస్తామని చెప్పారు. డీఎంకే కూటమితో చేరడం పదవుల కోసం కాదని, దేశం కోసమని చెప్పారు. పార్టీ ప్రధాన కార్యదర్శి అరుణాచలం మాట్లాడుతూ, ఎంఎన్‌ఎం పార్టీ ఈ ఎన్నికల్లో పోటీచేయడం లేదన్నారు. ప్రచారంలో పాల్గొంటామని చెప్పారు. కూటమిలో భాగంగా 2025లో రాజ్య సభలో ఎంఎన్‌ఎస్‌కు ఒక సీటు కేటాయింపు ఉంటుందని చెప్పారు.

# రూ.2వేల కోట్ల డ్రగ్స్ అక్రమ రవాణా కేసులో సినీ నిర్మాత అరెస్టు

**చెన్నై, మార్చి 9:** అంతర్జాతీయ డ్రగ్స్ దందాలో తమిళనాడుకు చెందిన సినీ నిర్మాత ఏఆర్ జాఫర్ సాదిక్‌ను పోలీసులు అరెస్టు చేశారు. అంతర్జాతీయ డ్రగ్స్ దందాలో తమిళనాడుకు చెందిన సినీ నిర్మాత ఏఆర్ జాపర్ సాదిక్‌ను పోలీసులు అరెస్టు చేశారు. రూ.2వేల కోట్ల విలువైన డ్రగ్స్ అక్రమ రవాణా కేసులో జాఫర్‌ను అరెస్టు చేసినట్లు ఎన్‌సీబీ అధికారులు శనివారం వెల్లడించారు. దేశంలో భారీ డ్రగ్స్ రాకెట్ గుట్టు రట్టైన విషయం తెలిసిందే. ఢిల్లీ పోలీసులు, ఎన్‌సీబీ అధికారులు గత నెలలో సంయుక్త ఆపరేషన్ చేపిట్టి అంతర్జాతీయ డ్రగ్స్ నెట్‌వర్క్‌ను ఛేధించారు. ఈ కేసులో ఇప్పటికే అధికారులు కొందరిని అదుపులోకి తీసుకు



న్నారు. వారి నుంచి 50కిలోల సూడో ఎఫెడ్రిన్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఈ దందాలో జాఫర్ సాదిక్ కీలకసూత్రధారిగా గుర్తించిన పోలీసులు అతడికోసం గాలింపు చేపట్టారు. ఎట్టకేలకు అతడిని అదుపులో తీసుకున్నట్లు ఎన్‌సీబీ అధికారులు ఇవాళ వెల్ల డించారు.కాగా, ఈ డ్రగ్ నెట్‌వర్క్ భారతదేశం, న్యూజిలాండ్, ఆస్ట్రేలియా, మలేషియాలకు విస్తరించినట్లు పోలీసులు తెలిపారు. హెల్త్ మిక్స్‌పౌడర్, ఎండు కొబ్బరి వంటి ఆహార పదార్థాల ముసుగులో కొన్ని సరకుల ద్వారా దీనిని అక్రమంగా రవాణా చేస్తున్నట్లు గుర్తించారు. గత ఏళ్లలో మొత్తం 45 సరకులు పంపారని, అందులో సుమారు 3,500కిలోల సూడో ఎఫెడ్రిన్ ఉన్నట్లు అధికారులు వెల్లడిం చారు.దాని విలువ అంతర్జాతయా మార్కెట్‌లో రూ.2000 కోట్లకు పైగా ఉంటుందని చెప్పారు.

# రామేశ్వరం కేఫ్ కేసులో అనుమానితుడి కొత్త ఫొటోలు

## దర్యాప్తు ముమ్మరం చేసిన ఎన్‌ఐఎ




**న్యూఢిల్లీ:** బెంగళూరు రామేశ్వరం కేఫ్ పేలుడు కేసులో జాతీయ దర్యాప్తు సంస్థ శనివారం కీలక ప్రకటన చేసింది. అనుమానితుడి కొత్త ఫొటోను విడుదల చేసి.. ఆచూకి తెలిస్తే తమకు సమా చారం అందజేయాలని ప్రజలను కోరింది. ఇందుకు గానూ రూ.10 లక్షల రివార్డు కూడా ఉంటుందని ఫోన్ నెంబర్లు, మెయిల్ అడ్రస్‌ను సోషల్ మీడియా వేదికగా పంచుకుంది. మార్చ్ 1వ తేదీ మధ్యాహ్నం రామేశ్వరం కేఫ్‌లో పేలుడు జరిగింది. బస్సులో వచ్చిన ఓ వ్యక్తి తన బ్యాగ్‌ను కేఫ్‌లో వదిలివెళ్లడం.. కాసేపటికే అది పేలడం సీసీటీవీల్లో రికార్డు అయ్యింది. ఈ పేలుడు ఘటనలో 10మందికి గాయాల య్యాయి. అయితే పుటేజీల ఆధారంగా అను మానితు సంచరించినట్లు పేర్కొంటూ ఓ పుటేజీని నిన్న జాతీయ దర్యాప్తు సంస్థ విడుదల చేసింది. ఈ ఘటన తర్వాత తుమకూరు, బళ్లారి, బీదర్, భట్కాల్, ఇలా బస్సులు ప్రాం తాలు మారుతూ మధ్యలో దుస్తులు మార్చుకుంటూ పోలీ సులు దొరక్కుండా తప్పించుకు తిరగాడని దర్యాప్తు అధికారులు చెబుతున్నారు. చివరకు అతను పుణే వెళ్లి ఉం డొచ్చని భావిస్తు న్నారు. వీలైనంత త్వరలో అతన్ని పట్టుకుని తీరతా మని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. అనుమాని తుడికి సంబంధించిన ఎలాంటి సమాచారం అయినా సరే తమకు తెలియజేయాలని ఎన్‌ఐఏ ప్రజల్ని కోరుతుంది. పేలుడు జరిగిన రెండ్రోజులకు .. అంటే మార్చి 3వ తేదీన రామేశ్వరం బ్లాస్ట్ కేసులోకి యాంటీ టెర్రర్ ఏజెన్సీ దిగింది. ఈ కేసును బెంగళూరు సెంట్రల్ క్రైమ్ బ్రాంచ్‌తో కలిసి సంయుక్తంగా దర్యాప్తు చేస్తోంది. ఎన్‌ఐఏ. రెండేళ్ల కిందటి బళ్లారి బాంబు పేలుడుతో పోలిక ఉండేసరికి.. ఆ పేలుడికి కారణమైన నిందితుడ్ని జైల్లోనే అదుపులోకి తీసుకుని ఎన్‌ఐఏ ప్రశ్నిస్తోంది. ఇక మరోవైపు బెంగళూరులో స్కూళ్లకు బాంబు బెదిరింపు సంబంధించిన కేసుల్ని సైతం పరిశీలి స్తోంది. అంతేకాదు నిషేధిత పాపుల్ ఫ్రంట్ ఆఫ్ ఇండయాతో సంబంధాలున్న ఓ గ్రూప్‌ను సైతం ఎన్‌ఐఏ అరెస్టు చేసింది. ఇక ఇప్పుడు రామే శ్వరం కేఫ్‌లో అనుమానితుడి చిత్రాలు విడుదల చేసి ఆచూకీ తెలిపిన వారి వివారాల్ని గోప్యంగా ఉంచడంతోపాటు పదిలక్షల రివార్డు ప్రకటిం చింది ఎన్‌ఐఎ.

# హిమాచల్‌లో కూలనున్న కాంగ్రెస్ ప్రభుత్వం

## రిసార్ట్‌లకు చేరిన 11 మంది ఎమ్మెల్యేలు

**సిమ్లా, మార్చి 9:** ఇటీవల జరిగిన రాజ్యసభ ఎన్నికల సందర్భంగా తలెత్తిన రాజకీయ సం క్షోభం హిమాచల్ ప్రదేశ్‌లో మరింత ముదు రుతోంది. కాంగ్రెస్ హై కమాండ్ రంగంలోకి దిగి రంగంలోకి దిగి పరిస్థితిని చక్కబెట్టే ప్రయత్నాలు చేసినా అవి ఆగడం లేదు. ఈ నేపథ్యంలోనే ఇప్పటికే హిమాచల్‌ప్రదేశ్‌లో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ఉన్న ఒకే ఒక్క రాజ్యసభ స్థానాన్ని దక్కించుకోలేక బిజెపికి అప్పగించేసిన తరుణంలో త్వరలోనే ఆ రాష్ట్రంలో అధికారం కూడా బిజెపి వశం కానుందనే ఊహాగానాలు నెలకొన్నాయి. ఇప్పటికే రాజ్యసభ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థికి మద్దతుగా క్రాస్ ఓటింగ్ చేసిన ఆరుగురు ఎమ్మెల్యేలతో పాటు ఇండిపెండెంట్ ఎమ్మెల్యేలు సహా మొత్తం 11 మంది ప్రస్తుతం బిజెపి పాలిత రాష్ట్రమైన ఉత్తరాఖండ్‌లోని రిసా ర్టులకు వెళ్లడం పెను ప్రకంపనలు సృష్టిస్తోంది. ఇటీవల జరిగిన రాజ్యసభ ఎన్నికల్లో హిమాచల్ హిమాచల్‌ప్రదేశ్ నుంచి కాంగ్రెస్ పార్టీ బరిలో ఉంచిన అభిషేక్ మను సింఘ్వి కాకుండా బిజెపి నిలిపిన హర్ష్ మహాజన్ విజయం సాధించడంతో కాంగ్రెస్ పార్టీకి బిగ్ షాక్ తగిలింది. ఆ రాష్ట్రం లో అధికార కాంగ్రెస్ పార్టీకి చెందిన ఆరుగురు



ఎమ్మెల్యేలు, బిజెపి అభ్యర్థి హర్ష్ మహాజన్‌కు ఓటు వేశారు. అయితే ఇప్పుడు ఆ ఆరుగురు ఎమ్మెల్యేలను స్పీకర్ సస్పెండ్ చేశారు. దీంతో హిమాచల్‌ప్రదేశ్‌లో రాజకీయ సంక్షోభం తలెత్తింది. ఆ ఆరుగురు ఎమ్మెల్యేలు బిజెపికి మద్దతుగా ఉన్నట్లు వార్తలు రావడం పెను దుమారానికి కారణం అయింది. తాజాగా ఆ ఆరుగురు శాసనసభ సభ్యులతోపాటుమరో ఐదు గురు ఎమ్మెల్యేలు శనివారం ఉత్తరాఖం డ్‌లోని రిషికేష్ సమీపంలో ఉన్న ఓ రిసార్టుకు వెళ్ల డంతో హిమాచల్ ప్రదేశ్‌లోని సుఖ్వీం దర్‌సింగ్ సుఖు ప్రభుత్వం కూలిపోనుందని వార్తలు గుప్పుమంటున్నాయి. వీరికి మరికొంత మంది ఎమ్మెల్యేలు కూడా కలిసి వారంతా బిజెపిలో చేరే అవకాశాలు ఉన్నాయని రాజకీయ వర్గాల్లో విస్తృత చర్చ జరుగుతోంది. దీంతో త్వరలోనే హిమాచల్‌ప్రదేశ్‌లో కాంగ్రెస్ ప్రభుత్వం కూలి పోయి ఆ స్థానంలో బిజెపి సర్కార్ కొలువుదీరే అవకాశాలు ఉన్నాయనే అభిప్రాయాలు వ్యక్తమ వుతున్నాయి. ఇక హిమాచల్ ప్రదేశ్ బడ్జెట్‌పై ఓటింగ్‌కు దూరంగా ఉన్న ఆ ఆరుగురు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు రాజిందర్ రాణా, సుధీర్ శర్మ, దేవీందర్ కుమార్ భుత్తు, ఇందర్ దత్ లఖన్ పాల్, రవి ఠాకూర్, చైతన్యశర్మలను ఆ రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ కుల్దీప్‌సింగ్ పఠానియా సస్పెండ్ చేశారు. వీరితోపాటు మరో ముగ్గురు స్వతంత్ర్య ఎమ్మెల్యేలు హోషియార్ సింగ్, కెఎల్‌ఠాకూర్, ఆశిష్‌శర్మ ఫిబ్రవరి 27వ తేదీన జరిగిన రాజ్య సభ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థి హర్ష్ మహాజన్‌కు మద్దతుగా ఓటు వేశారు. బిజెపి హైకమాండ్ ప్రభుత్వాన్ని పడగొట్టేందుకు ప్రయత్నిస్తోందని ముఖ్యమంత్రి సుఖ్వీందర్ ఆరోపించారు. ఆరు గురు ఎమ్మెల్యేలు సొంత రాష్ట్రానికి తిరిగి రావా లని వారి కుటుంబ సభ్యులు కోరు కుంటు న్నారని సుఖ్వీందర్ తెలిపారు. హిమా చల్‌ప్రదేశ్ అసెంబ్లీలో మొత్తం 68 స్థానాలు ఉండగా కాంగ్రెస్ పార్టీకి 40 మంది ఎమ్మెల్యేలు ఉండగా బిజెపికి 25 మంది ఎమ్మె ల్యేలు, ఇండిపెండెంట్ ఎమ్మెల్యేలు ముగ్గురు ఉన్నారు. మ్యాజిక్ ఫిగర్ 35 కాగా రాజ్యసభ ఎంపి అభ్యర్థి ఓడిపో వడంతో కాంగ్రెస్ పార్టీకి అసెంబ్లీలో బలంలేదని బిజెపి నేతలు ఆరోపిస్తున్నారు.

# సార్వత్రిక ఎన్నికల్లో ఒంటరిగానే పోటీ చేస్తాం


## బిఎస్పీ అధినేత్రి మాయావతి

**ఉత్తరప్రదేశ్,మార్చి9:** రానున్న లోక్‌సభ సార్వత్రిక ఎన్నికల్లో బహుజన్ సమాజ్ పార్టీ ఒంటరిగానే పోటీ చేయనున్నట్లు ప్రకటించింది. ఈ మేరకు ఆ పార్టీ అధినేత్రి మాయావతి తేల్చిచెప్పేశారు. తమ పార్టీ పొత్తుతో వెళ్తుందని వస్తున్న వదంతులన్నీ అబద్ధమని స్పష్టం చేశారు. సోషల్ మీడియా ఎ ప్లాట్‌ఫామ్ 'ఎక్స్'లో ఈ మేరకు మాయావతి పోస్ట్ చేశారు. రానున్న లోక్‌సభ సార్వత్రిక ఎన్నికలలో బీఎస్పీ తన సొంత బలంతో పోటీచేస్తుంది. ఇందుకోసం పార్టీ పూర్తి సన్నద్ధత, బలంతో ఉంది. ఇటువంటి పరిస్థితి



లో పొత్తులు, మూడవ ఫ్రంట్ ఏర్పాటు గురించి వస్తున్నవి తప్పుడు వార్తలు. ఇలాంటి వార్తలతో మీడియా తన విశ్వసనీయత కోల్పోకూడదు. ప్రజలు కూడా జాగ్రత్తగా గమనించాలి' అని తన రాసుకొచ్చాడు. ఉత్తరప్రదేశ్‌లో లోక్‌సభ ఎన్నికల ప్రణాళికల గురించి మాయావతి పేర్కొంటూ 'ముఖ్యంగా యూపీ బీఎస్పీ ఒంటరిగా ఎన్నికల లో పోటీ చేస్తుండటంతో ఇతర పక్షాలు అస హనానికి గురవుతున్నాయి. అందుకే రోజూ రక రకాల పుకార్లు పుట్టిస్తూ ప్రజలను తప్పుతోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నాయి. అయితే బహు జనవర్గాలు ప్రయోజాల దృష్ట్యా ఎన్నికల్లో ఒం టరిగా పోటీచేయాలని నిశ్చయమైంది అన్నారు.

# కుటుంబ శ్రేయస్సుకోసమే పనిచేసిన కాంగ్రెస్, ఆర్జేడీలు



**పాట్నా,మార్చి 9:** కేంద్ర మంత్రి అమిత్ షా నేడు బీహార్‌లో పర్యటించారు. తమ బీజేపీ ప్రభుత్వమే ప్రజలకు మేలు చేస్తుందని వెల్లడించారు.కాంగ్రెస్, ఆర్జేడీ అగ్రనాయకులు

## సోనియా గాంధీ, లాలూ లక్ష్యాలివే: పాట్నాలో అమిత్‌షా

తమ కుటుంబాల ఎదుగుదల కోసమే పాటుపడ్డారని, పేదలకోసం ఏమీ చేయలేదని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా దుయ్య బట్టారు. ప్రధాని మోడీ బీజేపీ మాత్రమే పేదలకు మంచి చేయగలవన్నారు. శనివారం బీహార్‌లో పర్యటించిన ఆయన బీజేపీ ఓబీసీ మోర్చా నిర్వహించిన ర్యాలీలో పాల్గొన్నారు. కాంగ్రెస్‌లోని అగ్రనాయకులు ఎప్పుడూ వారి కుటుంబం కోసమే పని చేశారు. వెనబడిన వర్గాల పేరు చెప్పి.. లాలూతన జీవితమంతా కుటుంబం కోసమే పాటుపడ్డారు. రాహుల్ గాంధీ ప్రధానిని చేయడం సోనియాగాంధీ ఏకైక లక్ష్యం. మరోవైపు లాలూజీ లక్ష్యం తన కుమారుడి తేజస్వీయాదవ్‌ను సీఎం చేయడం. పేదలకు మంచి చేయగలిగేది కేవలం మోడీ, బీజేపీ మాత్రమే. పేదల నుంచి భూమిని లాగేసుకున్న వారిపై కఠిన చర్యలు ఉంటాయి. ఆ దిశగా ప్రభుత్వం ఒక మకిటీని ఏర్పాటు చేస్తుంది. లాలూ యాదవ్‌ను హెచ్చరించేందుకు ఇక్కడికి వచ్చాను.

మరోసారి ఇక్కడ డబుల్ ఇంజిన్ ప్రభుత్వం ఏర్పడుతుంది. ల్యాండ్ మాఫియాపై కఠిన చర్యలు తీసుకుంటుంది. అని అమిత్‌షా అన్నారు. అలాగే సుదీర్ఘకాలం కాంగ్రెస్-ఆర్జేడీ రాష్ట్రంలో అధికారం ఉన్నప్పటికీ బీహార్ మాజీ సీఎం,దివంగత నేత కర్పూరీ ఠాకూర్‌ను గౌర వించలేదని విమర్శించారు. మోడీ ఆయనకు భారత రత్న పురస్కారం ప్రకటించారు.

# నాడు టివి యాంకర్..నేడు అసెంబ్లీ స్పీకర్!

**ఐజ్వాల్, మార్చి 9:** అంతర్జాతీయ మహిళా దినో త్సవం నాడు ఈశాన్య రాష్ట్రం మిజోరాం రాజకీ యాల్లో చరిత్రాత్మక ఘట్టం చోటు చేసుకుంది. 40మంది సభ్యులున్న మిజోరాం రాష్ట్ర అసెంబ్లీకి మొట్టమొదటిసారిగా, ఎమ్మెల్యే బారిని వన్నెహసాంగి మార్చి 7న జిరిగిన అసెంబ్లీ సేషన్‌లో స్పీకర్ స్థానాన్ని అధిష్టించారు. మిజోరాం మహిళా అసెంబ్లీ స్పీకర్‌గా నియ మితులయ్యారు. రాష్ట్రంలో మరింత మంది మహిళలు రాజకీయాల్లోకి వచ్చేందుకు మార్గం చూపారు. గత సంవత్సరం జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ముగ్గురు మహిళలు శాసనసభ్యులుగా ఎన్నికయ్యారు. వీరిలో జోరెమ్ పీపుల్స్ మూవ్ మెంట్‌కి చెందిన వన్నెహసంగి ఒకరు. మిజో నేషనల్ ఫ్రంట్ అభ్యర్థి ఎఫ్ లాల్నున్మావియాపై ఆమె9,370 ఓట్లతో తేడాతో గెలుపొందారు. రాష్ట్రంలో అత్యంత పిన్నవయస్కురాలైన ఎమ్మె ల్యేగా కూడా 32 ఏళ్ల బారిల్ వన్నెహసాంగి చరిత్ర సృష్టించారు. రాజకీయ రంగంలోకి అడుగు పెట్టక ముందు వన్నెహసాంగి ఐజ్వాల్ మున్సిపల్ కార్పొరేషన్‌లో కార్పొరేటర్‌గా పని చేశారు. మేఘలయలోని షిల్లాంగ్‌లోని నార్త్ ఈస్టర్న్ హిల్ యూనివర్శిటీ నుండి ఆర్ట్స్‌లో మాస్టర్స్ డిగ్రీచేసిన ఆమె టెలివిజన్ యాంకర్‌గా పనిచేశారు. వన్నెహసాంగికి ఆకట్టుకునే సోషల్ మీడియా ఫాలోయింగ్ ఉంది.

10-3pg6exHMNWJQE.qxd:10-3pg6exHMNWJQE.qxd 1/1/02 6:31 AM Page 1



# కమనీయం స్వామి వారి కళ్యాణోత్సవం

### జయజయ ధ్వానాల నడుమ ఆదిదంపతుల నగర విహారం



**ఇంద్రకీలాద్రి, మార్చి 9, ప్రభాత'వార్త' :** శ్రీ గంగాభవానీ సమేత మల్లేశ్వర స్వామివార్లు నగర విహారంతో భక్తులను అనుగ్రహించారు. శనివారం నాడు ముందుగా మండపారాధన, ఔపోసనలు, బలిహరణం, మూలమంత్ర హవనం, హారతి, మంత్రపుష్పం, తీర్థ ప్రసాద వినియోగం చేసిన అనంతరం శ్రీ స్వామి అమ్మవార్ల ఉత్స వర్లకు వేదస్వస్తి సదస్యం పలికిన పండితులు అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంసంధ్యాకాలంలో శ్రీ స్వామి అమ్మవార్లను పల్లకీలో వేంచేపు చేసి పాత శివాలయంకు తీసుకొచ్చి అక్కడ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అక్కడినుండి రథం సెంటర్‌కు ఊరేగింపుగా తీసుకొచ్చి సుందరంగా ముస్తాబు చేసిన రథంపై వేంచేపు చేశారు. భక్తుల జయజయ ధ్వానాల మధ్య నడుమ శ్రీ స్వామి అమ్మవార్ల రథంకు పూజలు నిర్వహించిన అనంతరం నగర పోలీస్ కమీషనర్ క్రాంతిరాణా టాటా, ఆలయ ఇఓ కెఎస్ రామారావు, చైర్మన్ కర్నాటి రాంబాబు, పాలకమండలి సభ్యులు ముందుండి రథాన్ని లాగుతుండగా మేళతాళాలు, మంగళవాయిద్యాలు, భేరీ మృదంగాలు, కోలాట ప్రదర్శనలు, కళాకారుల నృత్య విన్యాసాల నడుమ చిద్విలాసంతో రథంపై వేంచేసియున్న శ్రీ స్వామి అమ్మవార్లు నగర విహారం చేస్తూ భక్తులను అనుగ్రహించారు. అశేష భక్తజనం రథాన్ని భక్తి ప్రపత్తులతో జయజయశంకర, శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్లకు జయహో అంటూ రథాన్ని కెనాల్‌రోడ్డులో వినాయకుని ఆలయం వద్దకు తీసుకెళ్ళి అక్కడనుండి తిరిగి కనకదుర్గానగర్ మీదుగా శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానంకు తీసుకొచ్చారు. అక్కడినుండి శ్రీ స్వామి అమ్మవార్లను ఆలయంలోకి తీసుకెళ్ళి అక్కడ ప్రత్యేక పూజలు, పవళింపు సేవలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ స్థానాచార్యులు విష్ణుబొట్ల శివప్రసాదశర్మ, అర్చక సిబ్బంది, పాత శివాలయం ఇఓ, కన్యకా పరమేశ్వరి సత్రం అధికారులు, సిబ్బంది, పెద్దఎత్తున భక్తులు పాల్గొన్నారు.

**- కమనీయంగా దివ్యలీలా కళ్యాణోత్సవం:** శ్రీ గంగా భవానీ సమేత దుర్గా మల్లేశ్వర స్వామివార్ల దివ్యలీలా కళ్యాణోత్స వాన్ని శుక్రవారం అర్ధరాత్రి 12.30 గంటలకు నిర్వహించారు. వేదపండితుల మంత్రపఠనాల నడుమ, మేళతాళాలు, భాజా భజంత్రీలు నడుమ లోకాలనేలే శ్రీ స్వామి అమ్మవార్ల కళ్యాణ క్రతువును నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాద వినియోగం జరిగింది. కార్యక్రమంలో ఆలయ ఇఓ కెఎస్ రామారావు, చైర్మన్ కర్నాటి రాంబాబు, వేదపండితులు, అర్చకస్వాములు, పెద్దసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# అనంత రాజకీయం హాట్..హాట్..

### - మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఆయన కుమారుడు మితిన్‌రెడ్డి అనంతలో ఫోకస్
### - నేడు..రేపు.. లోకేష్ పర్యటనలు, - లోకేష్ పర్యటనతో జెసి పవన్‌రెడ్డి గ్రాండ్ ఎంట్రీ
### - జిల్లాలో బిజెపికి సీట్లు.. ఒక లోక్‌సభ, ఒక అసెంబ్లీయేనా?

**అనంతపురం, మార్చి 9 ప్రభాతవార్త బ్యూరో** ఎన్నికలు సమీపిస్తుండటంతో ఉమ్మడి అనంతపురం జిల్లాలో ప్రధాన రాజకీయ పార్టీల్లో రాజకీయం హాట్‌హాట్‌గా మారింది. అధికార వైసీపీ, ప్రతిపక్ష టీడీపీ, జనసేన, బిజెపి పార్టీల్లోని నేతల మధ్య ఎన్నికల వాతావరణం కొట్టొచ్చినట్లు కనిపిస్తోంది. పొత్తులు, సీట్ల కేటాయింపు, అభ్యర్థుల ఎంపిక, ఎన్నికల్లో గెలుపుపై ఎవరికి వారు వ్యూహాలు రచిస్తున్నారు. వైసీపీ విషయానికి వస్తే.. జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిఆయన కుమారుడు రాజంపేట ఎంపిమితున్‌రెడ్డి శనివారం ఉమ్మడి అనంతపురం రాజకీయాలపై ఫోకస్ పెట్టారు. వారిద్దరు ఒకే రోజు పర్యటను వచ్చి వేర్వేరు ప్రోగ్రాములలో పాల్గొనడం విశేషంగా చెప్పవచ్చు. మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి హోగాలో రాయదుర్గం, కళ్యాణదుర్గం, తాడిపత్రి నియోజకవర్గాల్లో వేరువేరుగా నియోజకవర్గాల వారీగా వైసీపీ కార్యకర్తల సమావేశాల్లో పాల్గొని ఎన్నికల్లో అనుసరించాల్సి న వ్యూహంపై దిశ నిర్దేశం చేశారు. ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు కష్టపడి పని చేయాలని వారికి సూచించారు. ఇదే సమయంలో రాజంపేట ఎంపి మిథున్‌రెడ్డి అనంతపురంలోని సప్తగిరి సర్కిల్ సమీపంలోని ఓ లాడ్జిలో బస చేసి ఉమ్మడి అనంతపురం జిల్లాలో వైసీపీ తరుపున బరిలో దిగనున్న అభ్యర్థులను, ఎమ్మెల్యేలతో సమావేశం అయ్యారు. 1టు వన్ పేరుతో ఒక్కొ నియోజకవర్గం వారితో ఒకసారి మిథున్‌రెడ్డి సమావేశమై ఆయా నియోజకవర్గాల్లో పార్టీ పరిస్థితులు అసమ్మతులు తదితర వివరాలతో కూడిన నివేదికల అంశాలను వారి దృష్టికి తీసుకెళ్లి ఆయా నియోజకవర్గాల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలని మిథున్‌రెడ్డి దిశ నిర్దేశం చేశారు. కొన్ని నియోజకవర్గాలకు సంబంధించి అసమ్మతిగా ఉన్న నాయకులతో కూడా మిథున్‌రెడ్డి మాట్లాడినట్లు సమాచారం. ఒక్క తాడిపత్రినియోజకవర్గంలో మాత్రం మంత్రిపెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఎంపి మిథున్‌రెడ్డిలు ప్రత్యేకంగా సమావేశమై ప్రత్యేకంగా ఎమ్మెల్యేపెద్దారెడ్డితోపాటు అక్కడ ఉన్న కీలక వైసీపీ నాయకులు, స్తబ్దతగా ఉన్న నాయకులను పిలిపించి ప్రత్యేకంగా చర్చించడం విశేషం. తాడిపత్రినియోజకవర్గంపై వైసీపీ అధిష్టాన వర్గం ఫోకస్ పెట్టిన్ల దీనిని బట్టి అర్థం అవుతోంది. శనివారంజిల్లా పర్యటనలో వైసీపీ క్యాడర్‌ను ఉత్తేజ పరిచేందుకు మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డితోపాటు రాజంపేట ఎంపిమిథున్‌రెడ్డి ప్రత్యేక చర్యలు తీసుకున్నారని చెప్పవచ్చు.

**నేడు రేపు లోకేష్ పర్యటన :**
టిడిపి యువ నాయకుడు నారా లోకేష్ ఆదివారం, సోమవారం రోజుల్లో అనంతపురం జిల్లాలో పర్యటించనున్నారు. ఈ సందర్భంగా రోజుకు 3 నియోజకవర్గాల చొప్పున రెండు రోజుల్లో ఆరు నియోజకవర్గాలు ఏర్పాటుచేసే బహిరంగ సభల్లో నారాలోకేష్ పాల్గొననున్నారు. ఆదివారం రోజు కళ్యానదుర్గం, రాయదుర్గం, ఉరవకొండ నియోజకవర్గాల్లో సోమవారం తాడిపత్రి, శింగనమల, అనంతపురం అర్బన్ నియోజకవర్గాల్లో తెలుగుదేశం పార్టీ నిర్వహించే బహిరంగ సభల్లో నారాలోకేష్ పాల్గొననున్నారు. ఆయా నియోజకవర్గ ఇన్‌చార్జులు ఎన్నికల్లో బరిలో దిగే టిడిపి అభ్యర్థులు నారాలోకేస్ పర్యటనను విజయవంతం చేసేందుకు భారీగా సన్నాహాలు చేస్తున్నారు. ముఖ్యంగా గత కొంత కాలంగా పార్టీ కార్యక్రమాల్లో స్తబ్దతగా ఉన్న అనంతపురం పార్లమెంట్ ఇన్‌చార్జ్ జెసి పవన్‌రెడ్డి రెండు రోజుల లోకేష్ పర్యటనలో పాల్గొంటుండటం హాట్ టాపిక్‌గా మారింది. లోకేష్ పర్యటన ద్వారా మళ్లీ రాజకీయంగా గ్రాండ్‌ఎంట్రీ ఇచ్చేందుకు జెసి పవన్‌రెడ్డి సన్నాహాలు చేస్తున్నట్లు టిడిపి వర్గాలు చెబుతున్నాయి. గత 2019 ఎన్నికల్లో అనంతపురం పార్లమెంట్‌కు టిడిపి తరుపున పోటీ చేసి తలారి రంగయ్య చేతిలో ఓడిపోయిన సంగతి తెలిసిందే. రాబోయే ఎన్నికల్లో టిడిపి తరుపున అనంతపురంపార్లమెంట్ నుంచి బరిలో దిగాలని గట్టి ప్రయత్నాల్లో ఉన్నారు. ఇటీవల టిడిపి అధినేత చంద్రబాబునాయుడు పెనుకొండ సభకు వచ్చినప్పుడు మాజీ ఎంపి జెసి దివాకర్‌రెడ్డి సభ వేదికపైన ప్రత్యేకంగా చంద్రబాబుతో గుసగుసలాడటం కనిపించింది. అనంతపురం పార్లమెంట్ టికెట్ జెసి పవన్‌రెడ్డికి ఇస్తే ఎన్నికల ఖర్చు అంతా పెట్టుకుంటామని జెసి దివాకర్‌రెడ్డి అడిగినట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో లోకేష్ పర్యటనలో జెసి పవన్‌రెడ్డి పాల్గొంటుండటం చర్చనీయాంశంగా మారింది.

**ఉమ్మడి అనంతపురం జిల్లాలో బిజెపికి ఇచ్చే సీట్లు ఏవి..?**
టిడిపి, జనసేన, బిజెపి పార్టీలు పొత్తులు కుదుర్చుకున్నట్లు శనివారం అధికారికంగా ప్రకటించారు. పొత్తుల్లో భాగంగా భారతీయ జనతాపార్టీ హిందూపురం పార్లమెంట్, ధర్మవరం శాసనసభ స్థానం విషయంలో గట్టిగాపట్టుపడుతోంది. ధర్మవరం నుంచి మాజీ ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణ బిజెపి తరుపున పోటీ చేయాలని ఉన్నారు. హిందూపురం లోక్ సభ నుంచి రెండు మూడు పేర్లు ప్రతిపాదనలో ఉన్నప్పటికీ పరిపూర్ణానంద స్వామిజీ బిజెపి టికెట్ ఇచ్చే అవకాశం మెండుగా ఉంది. పొత్తుల్లో భాగంగా హిందూపురం కేటాయిస్తే పరిపూర్ణానందస్వామికే టికెట్ దక్కే అవకాశం మెండుగా ఉంది. ఇదిలా ఉండగా అనంతపురం పార్లమెంట్ టికెట్‌ను బిజెపికి తరుపున కె.చిరంజీవిరెడ్డికి ఇవ్వాలని బిజెపి తరుపున బిజెపి నాయకులు కె.చిరంజీవిరెడ్డిని, అంకాల్‌రెడ్డి, ప్రతాప్‌రెడ్డిలు ఢిల్లీలో బిజెపి పెద్దలను కలిసినట్లు తెలిసింది.

# చంద్రబాబు బూటకపు హామీలను నమ్మొద్దు

### - వైఎస్సార్సీ సింగిల్‌గా పోటీ చేసి అత్యధిక స్థానాల్లో గెలవబోతున్నాం - మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

**అనంతపురం, మార్చి 9 ప్రభాతవార్త బ్యూరో** మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు రాజకీయ వికలాంగుడు, అందుకే ఊత కట్టలాగా ఇతర పార్టీలతో పొత్తు పెట్టుకున్నాడు. వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి నేతృత్వంలోని వైసీపీ రాబోయే ఎన్నికల్లో సింగిల్‌గానే పోటీ చేసి అత్యధిక స్థానాల్లో గెలువబోతున్నామని వైసీపీ రీజనల్ కోఆర్డినేటర్, రాష్ట్ర విద్యుత్, అటవీ, భూగర్భ గనుల శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి వెల్లడించారు. ఎన్నికల కురుక్షేత్రంలో నియోజకవర్గాల్లో పార్టీ కార్యకర్తలు నాయకులు ఎక్కువగా శ్రమించి ఎమ్మెల్యే, ఎంపి అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని మంత్రి విజ్ఞప్తి చేశారు. శనివారం అనంతపురం జిల్లాలోని రాయదుర్గం, కళ్యాణదుర్గం, తాడిపత్రి నియోజకవర్గ కేంద్రాల్లో వైసిపి విస్తృత కార్యకర్తల సమావేశాలు వేరువేరుగా జరిగాయి. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి శంకర్‌నారాయణ, జిల్లా వైసీపీ అధ్యక్షులు నరసింహయ్యా యాదవ్, ఎంపి తలారి రంగయ్య, తాడిపత్రి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి, రాయదుర్గం నియోజకవర్గ సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మాట్లాడుతూ.. నలబై రోజుల్లో ఎన్నికలు రాబోతున్నాయి. మనం చేసిన సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు తీసుకెళ్లాలి. కులమతాలు, పార్టీలు చూడయకుండా సిఎం వైఎస్.జగన్ పేదరికాన్ని కొలమానంగా తీసుకొని పథకాలు అమలు చేశారన్నారు. వైసీపీ ప్రభుత్వంలో గతంలో లాగా జన్మబూమి కమిటీలు పెట్టి ప్రజలను దోచుకున్న పరిస్థితి లేదు. గతంలో ఎప్పుడైనా ఇలాంటి అభివృద్ధి జరిగిందా..? అని ఆయన ప్రశ్నించారు. చంద్రబాబు 14 ఏళ్ల ముఖ్యమంత్రిగా ఉండి, ఒక్క పదకమైన గుర్తుపెట్టుకునేలా చేశారా..? ఆరోగ్యశ్రీ అనగానే వైఎస్.రాజశేఖర్‌రెడ్డి గుర్తొస్తారు. అమ్మఒడి, ఆసరా అంటే వైఎస్.జగన్ గుర్తుకువస్తారు అని మంత్రి వెల్లడించారు. సూపర్ సిక్స్ అనే పథకాలతో చంద్రబాబు మరోసారి ప్రజలను మోసం చేయాలని చూస్తున్నారు. చంద్రబాబు హామీలు నెరవేర్చాలి అంటే అదనంగా రాష్ట్రానికి 2.5 లక్షల కోట్లు అవసరం. అది సాధ్యం కాదని, సీఎం వైఎస్.జగన్ గణాంకాలతో సహా అసెంబ్లీలో చూపించారు. 2014లో చంద్రబాబు 600 హామీలు ఇచ్చారు. అధికారంలోకి వచ్చాక ఆ మేనిఫెస్టో ఆన్‌లైన్‌లో కూడా లేకుండా చేశ్వారు అని ఆరోపించారు. వైసిపి ప్రభుత్వంలో సిఎం వైఎస్.జగన్‌మోహన్ ఇచ్చిన హామీలు అన్ని నెరవేర్చాలని, సీఎం వైఎస్ జగన్ అనేక మంచి పథకాలు తీసుకొని పేదలకు అండగా నిలిచారు. మంత్రి వివరించారు. మనమంతా వైసీపీ సైనికులుగా పని చేసి వైఎస్.జగన్‌కు మరోసారి అత్యధిక సీట్లు ఇచ్చి గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఇప్పుడు మళ్లీ దొంగ హామీలతో చంద్రబాబు మన ముందుకు వస్తున్నారని, ప్రజలు వారి దొంగ హామీలను నమ్మి మోసపోతే పరిస్థితిలో లేరు అని ఆయన వ్యాఖ్యానించారు. కులం, మతం, పార్టీ చూడకుండా కేవలం పేదరికాన్ని మాత్రమే కొలమానంగా తీసుకుని సిఎం జగన్ పథకాలు ప్రజలకు అందిస్తున్నారు. నామినేటెడ్ పోస్టుల్లో కూడా 50 శాతం పోస్టులు బిసి, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు అందిస్తున్నారు. చెప్పింది చేసే శక్తి వైఎస్ జగన్‌కు మాత్రమే ఉంది. చంద్రబాబు బూటకపు హామీలు నమ్మవద్దు అని కోరుతున్నా అని మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి విజ్ఞప్తి చేశారు.



తాడిపత్రి సభలో మాట్లాడుతున్న మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

# వీరులు-దేవరల ప్రాచీన విశిష్ట 'ఆరాధనా సంస్కృతి'



సంప్రదాయసిద్ధంగా పవిత్ర కృష్ణానదిలో దేవరలను సంప్రోక్షణచేసి మేళతాళాలతో తోడ్కొనివెళ్తున్న భక్తులు.

**జగ్గయ్యపేట, మార్చి 9, ప్రభాతవార్త :** భారతీయ సంప్రదాయంలో తెలుగువారి సంస్కృతిలో అంతర్భాగంగా బడుగుల జీవన విధానంలో ఆచారంగా వీరులు-దేవరల ఆరాధనలను తరతరాలుగా కొనసాగిసు న్న నేపథ్యంలో శివరాత్రి గడిచిన తెల్లారి ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట ప్రాంతంలో కొనసాగుతున్న ప్రాచీన సంస్కృతి ప్రజలను ఆకర్షిస్తోంది. పూర్వికుల ఆత్మలకు శాంతిచేకూరాలని, తమ వంశాలకు వారి ద్వారా సుఖశాంతులు, రక్ష కలగాలని ఆకాంక్షిస్తూ రుణానుబంధానికి కర్మఫలంగా దేవరలను వీరులుగా పూజించే అత్యద్భుతమైన జీవన విధానాన్ని బడుగులు ఆవిష్కరిస్తున్నారు. పాశ్చాత్యపోకడలతో భారతీయ జీవన సరళిలో దేశీయ సంస్కృతిని కొందరు విద్యావంతులు తృణీకరిస్తున్న సమకాలీనంలో సంస్కృతి సంప్రదాయాలను గౌరవిస్తూ భారతీయతను చాటుతున్న బడుగులు వంశపారంపర్య కర్తవ్యదీక్షను, నిస్వార్థ భక్తిని ప్రతిబింబిస్తూ ప్రాచీన ఆచారాలను ఒడిగట్టనీయకుండా స్ఫూర్తిని ఈవిధంగా పాదుగొల్పుతున్నారు. కష్టజీవులైన పేదబడుగు వర్గాలకు చెందిన వడ్డెర, ఎరుకల, యానాది, దాసరి, కుమ్మరి తదితర నిమ్న జాతుల, కులాలవారు శివరాత్రి వేడుకల్లో తమ పూర్వికులకు విశేషమైన శక్తిని, పారమార్థిక ఫలితాన్ని విశ్వాసంతో అందిస్తున్నారు. భక్తి ప్రపత్తులతో సంస్కృతిని గౌరవిస్తూ వారసత్వ సంపదగావస్తున్న ఆచార విధి విధానాలను అనుసరిస్తూ ఆరాధన, అర్చనాది క్రతువులను స్ఫూర్తిదాయకంగా నిర్వర్తిస్తున్నారు. శివరాత్రి పర్వదినం నాడు తమ పితృదేవతలకు చాలా కులాలవారు పిండ ప్రధానంచేస్తారు. నెలసరి మాసికాలు, సంవత్స రాది దినాలు, ప్రత్యేక కర్మలను సక్రమంగా పాటించలేని వారు కూడా శివరాత్రినాడు శాస్త్రోక్తంగా ఈవిధి నిర్వర్తించటం అనాదిగావస్తోంది. కృష్ణానది ఒడ్డునవున్న శైవ క్షేత్రంలో తమ పితృదేవతలకు పిండప్రధానాలు చేయటం ద్వారా వారిని తృప్తిపర్చటం కర్తవ్యంగా స్వీకరించి ఈకార్యక్రమాలను నిర్వర్తించటం అనదిగా జరుగుతోంది. అలాగే బడుగులు తమ కుటుంబాల్లో వివాహం కాకుండా దివంగతులైన వారు వీరులుగా వచ్చి తమకు రక్షణగా నిలుస్తారని, ఇలవేల్పులై కాపాడుతారని విశ్వశిస్తూ వారి పేరుతో కత్తులు రూపొందించి వాటికి కంకణకట్టి పూజించి వెదురుబుట్టలో నిక్షిప్తంచేసి పూజిస్తారు. కృష్ణాజలాల్లో ఈకత్తులను శుద్ధిచేసి వాటితో ఊరేగుతూ డోలుడప్పుల మేళతాళాల మధ్య నృత్యాలుచేస్తూ తమ నివాసాలకు చేరుకుంటారు. కొన్ని కుటుంబాల్లో వారి ఇలవేల్పులుగా దేవరలు ఉంటారు. వెదురుబుట్టల్లో భద్రపర్చిన దేవరల రూపులు (కత్తులు తదితర కొయ్య బొమ్మ వస్తువులు) ప్రతి ఏడాది శివరాత్రినాడు మండలంలోని ముక్త్యాల క్షేత్రానికి తీసుకువెళ్ళి రాత్రిజాగారంచేసి ప్రత్యేక పూజలు నిర్వహించి తెల్లవారిన తర్వాత వేడుకగా పల్లకీల్లో ఊరేగిస్తూ తమ ఇళ్ళకు చేరుకుంటారు. పట్టణ వడ్డెరల సంఘ నాయకుడు కుంచపు నారాయణ, మిట్టగూడెంలో వేంచేసివున్న అంకమ్మ, రెడ్డంకమ్మ దేవరల భక్తులు ఆధ్వర్యంలో ఈవేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు.

# బంద్‌కు టిడిపి సంపూర్ణ మద్దతు

### టిడిపి అరకు పార్లమెంట్ అధ్యక్షుడు - కిడారి శ్రావణ్ కుమార్




**అరకులోయ, మార్చి 9, ప్రభాతవార్త:** ఆదివాసీల నిరుద్యోగుల సమస్యలపై నేడు జరగబోయే బంద్ కు టిడిపి పార్టీ సంపూర్ణ మద్దతు ఇస్తున్నట్లు ఆ పార్టీ అరకు పార్లమెంట్ అధ్యక్షులు కిడారి శ్రావణ్ కుమార్ తెలిపారు. శనివారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ ఆదివాసుల నిరుద్యోగుల కోసం జరుపుతున్న బంద్ కు తెలుగుదేశం పార్టీ సంపూర్ణ మద్దతునిస్తుందన్నారు. జిఓ నెంబర్ 3, స్పెషల్ డియస్‌సి సాధనకై చేపడుతున్న బంద్ లో టిడిపి పాల్గొంటుందన్నారు. వైసిపి ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి గిరిజనులకు అన్ని విదాలుగా అన్యాయం జరుగుతూనే ఉంద న్నారు. ఏజెన్సీ ప్రాంతంలో గిరిజన నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలన్న ఉద్దేశ్యంతో టిడిపి పార్టీ జిఓ నెంబర్ 3 ను తీసుకువచ్చి గిరిజన ప్రాంతంలో గిరిజన నిరుద్యోగుల చేత భర్తీ చేసి ఉపాది అవకాశాలు కల్పించినట్లు తెలిపారు.

# కేన్సర్ వ్యాధిపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి

### - బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ ఆస్పత్రి నేతృత్వంలో శిబిరం
### - ఉచిత శిబిరాన్ని ప్రారంభించిన నారా బ్రాహ్మణి, నందమూరి వసుంధరాదేవి



**మంగళగిరి, మార్చి 9,ప్రభాతవార్త :** టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ సహకారంతో తాడేపల్లి పట్టణంలోని మహానాడు చిన్నపోతుల చిన్నగారి టిడిపి కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ శిభిరాన్ని శనివారం నారా బ్రాహ్మణి, నందమూరి వసుంధరాదేవి లు ప్రారంభించారు. ముందుగా ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులరి ్పంచారు. మొబైల్ వాహనంలో ఏర్పాటు చేసిన పాప్ స్మెర్, మామోగ్రామ్, అల్ట్రాసౌండ్, ఎక్స్ రే సదుపాయాలాను 250మందికి పైగా వినియోగించుకున్నారు. బసవ తారకం ఇండో-అమెరికన్ క్యాన్సర్ హాస్పటల్ అండ్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ నుంచి వచ్చిన అత్యుత్తమ వైద్యుల పర్యవేక్షణలో ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ శిబిరాన్ని ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా నారా బ్రాహ్మణి మాట్లాడుతూ ఎన్టీఆర్ కుటుంబం మొదటి నుంచి ప్రజల ఆరోగ్య పరిరక్షణకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని స్పష్టంచేశారు. క్యాన్సర్ వ్యాధిపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలన్నారు. 40ఏళ్ళు దాటిన మహిళలు ఏడాదికోసారి వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. మా నాయనమ్మ క్యాన్సర్ బారిన పడటంతో మాతాత ఎన్టీఆర్ బసవతారకం క్యాన్సర్ ఆస్పత్రిని నిరి ్మంచారన్నారు. నా భర్త లోకేష్, నాన్న బాలకృష్ణ, నాకు హెల్త్ క్యాంప్స్ నిర్వహించడం అంటే చాలా ఇష్టమన్నారు. లక్షలాది మందికి క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించి నిర్ధారణ అయిన వారికి ఉచితంగా క్యాన్సర్ వైద్యం అందించడం గర్వంగా ఉందన్నారు. నారా లోకేష్ నియోజకవర్గంలో అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేయడంతోపాటు ఆరోగ్య సంజీవని ద్వారా పేదలకు ఉచిత వైద్యం అందిస్తున్నారని పేర్కొన్నారు. రెండోరోజు అనగా ఆదివారం తాడేపల్లి పట్టణం తెలుగుదేశం పార్టీ కార్యాలయం పక్కన ఉన్న సంజీవని ఆరోగ్య కేంద్రంలో ఉదయం 10నుంచి సాయంత్రం 5గంటల వరకు క్యాన్సర్ స్క్రీనింగ్ శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. బసవతారకం ఇండో-అమెరికన్ క్యాన్సర్ హాస్పటల్ అండ్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ సీఈవో డాక్టర్ కృష్ణయ్య మాట్లాడుతూ మొబైల్ వాహనాల ద్వారా 1200కు పైగా ఉచిత వైద్య శిబిరాలను ఏర్పాటుచేసి 2లక్షల 20వేల మందికి క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించి, క్యాన్సర్ నిర్ధారణ అయిన వారికి బసవతారకం క్యాన్సర్ ఆస ్పత్రిలో ఉచితంగా వైద్యం అందించినట్లు తెలిపారు. అనుభవం కలిగిన వైద్య బృందం చేత వైద్య పరీక్షలు నిర్వహించడం జరుగు తుందన్నారు. నందమూరి బాలకృష్ణ చొరవతో ఎంతోమందికి ప్రపంచస్థాయి వైద్యాన్ని అతి తక్కువ ఖర్చుతో అందించడం జరుగుతుం దన్నారు. కార్యక్రమంలో డాక్టర్లు శరత్‌కుమార్, సులోచనరాణి, స్వర్ణకుమారి, సునీల్ పారా మెడికల్ సిబ్బంది, టిడిపి నాయకులు, కార్యకర్తలు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.




# చరిత్రలో చెత్తపై పన్ను వేసిన ఘనుడు జగన్

### మధ్యప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్

**నెల్లూరు మార్చి 9, ప్రభాతవార్త-వైద్యం** భారతీయ జనతా పార్టీ, ప్రధాని మంత్రి నరేంద్రమోదీ అందిస్తున్న సుపరిపాలనతో, దేశంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ నేతలు సైతం బీజేపీలోకి వచ్చేందుకు సిద్ధంగా ఉన్నారని మధ్యప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ తెలిపారు. శనివారం నగరంలోని కస్తూరిదేవి గార్డెన్స్ జరిగిన క్లస్టర్ సమావేశంలో ఆయన పాల్గొన్నాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రాలోని ఈ నెల్లూరు నగరంలో మహాకవి తిక్కన నడమాడిన నేలలోకి నేను రావడం చాలా సంతోషంగా ఉందన్నాడు. ఆయన మహాభారతాన్ని సంస్కృతం నుంచి తెలుగులోకి అనువదించాడని చౌహాన్ గుర్తుచేశాడు. నరేంద్రమోదీ అందిస్తున్న చక్కటి పాలన చూసి కాంగ్రెస్సే కాకుండా ఇతర పార్టీల నేతలు కూడా ఆయా పార్టీలని వీడి బీజేపీలోకి వచ్చేందుకు సిద్ధంగా ఉన్నారన్నాడు. దేశంలోనే కాదు ఇతర దేశాలకు వెళ్లినా కూడా ప్రజలంతా మోదీ మోదీ అంటూ స్మరిస్తున్నారనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదన్నాడు. మధ్యప్రదేశ్‌లో బీజేపీ ఓడిపోతుందని, అందరూ అన్నారు, అయితే అక్కడ ప్రజలు బీజేపీకే పట్టడం జరిగిందని, అందుకు నిదర్శనం మోదీ అందిస్తున్న పాలనే కారణమన్నాడు. అలాగే చత్తీస్‌ఘడ్, రాజస్థాన్‌ల్లో కూడా బీజేపీ విజయం కేతనాన్ని ఎగురవేసిందన్నాడు. ఇండియా కూటమి గురించి ప్రజలు పట్టించుకోవడంలేదని, మేమంతా మోదీ కుటుంబం అని అంటున్నారన్నాడు. వచ్చే ఎన్నికల్లో ఎన్‌డిఏ కూటమి 400స్థానాలను గెలవబోతోందని ఆయన జోస్యం చెప్పాడు.

# ఆర్మీ రిక్రూట్‌మెంట్ ర్యాలీ నోటిఫికేషన్ విడుదల

### - 22న దరఖాస్తుకు చివరి రోజు - అర్హులైన అభ్యర్థులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి: కలెక్టర్ ఎం.గౌతమి

**అనంతపురం, మార్చి 9 ప్రభాతవార్త బ్యూరో** ఆర్మీ రిక్రూట్‌మెంట్ ర్యాలీ నోటిఫికేషన్ విడుదల చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి ఒక ప్రకటనలో తెలిపారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలో ఉన్న అర్హులైన అభ్యర్థులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. దరఖాస్తుకు ఈ నెల 22వరకు గడువు ఉందన్నారు. ఆర్మీ రిక్రూట్‌మెంట్ ర్యాలీ నోటిఫికేషన్ విడుదల అనంతరం మూడు దశల్లో రిక్రూట్ మెంట్ నిర్వహించడం జరుగుతుందన్నారు. అందులో ఆన్‌లైన్‌కంప్యూటర్ ఆధారిత రాత పరీక్ష (ఆన్‌లైన్ సీఈఈ), రిక్రూట్‌మెంట్ ర్యాలీ, ఇంటర్వ్యూ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని ఉమ్మడి జిల్లా అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఇతర వివరాల కోసం 08554-241146 అనే నెంబర్‌కు సంప్రదించాలన్నారు. **అభ్యర్థులకు ముఖ్య సూచనలు :** అభ్యర్థి లాగిన్‌లో అవసరమైన విద్యార్హత, శారీరక/వైద్య ప్రమాణాలు, ఉద్యోగ వివరణల వివరాలు జాయిన్ ఇండియన్ ఆర్మీలో అందుబాటులో ఉన్నాయి. ఈ సమాచారాన్ని అభ్యర్థి సైన్ ఇన్ చేయకుండానే యాక్సెస్ చేయవచ్చన్నారు. యానిమేటెడ్ వీడియోలు ఎలా రిజిస్టర్ చేసుకోవాలి, దరఖాస్తు చేయాలి, ఆన్లైన్ కామన్‌ఎంట్రన్స్ ఎగ్జామినేషన్ కోసం ఎలా హాజరు కావాలి (సిఇఇ)లో అందుబాటులో ఉన్నాయన్నారు. అభ్యర్థులు తమ వర్గం ప్రకారం ఆన్లైన్ కామన్‌ఎంట్రన్స్ ఎగ్జామినేషన్‌ను ప్రాక్టీస్ చేయడానికి వీలుగా జాయిన్ ఇండియన్ ఆర్మీ(జెఐఎ) వెబ్‌సైట్‌లో కేటగిరీ వారీగా లింక్ అందించబడింది. అభ్యర్థులందరూ అసలు కామన్ ఎంట్రెన్స్ ఎగ్జామినేషన్ (సిఇఇ) హాజరయ్యే ముందు కనీసం ఒక్కసారైనా ప్రాక్టీస్ చేయాలని సూచించారు. అభ్యర్థులు అడ్మిట్ కార్డు కలర్‌ప్రింట్ అవుట్‌తో పరీక్షా కేంద్రానికి చేరుకోవాలి. పరీక్షా వేదిక వద్ద ప్రాథమిక ధృవీకరణ సమయంలో లేదా ఎంపిక ప్రక్రియ యొక్క ఏదైనా తదుపరి దశలో క్రమరాహిత్యాలు/అక్రమాలు/తప్పుడు సమాచారం గమనించిన పక్షంలో అభ్యర్థులు ఆన్‌లైన్ పరీక్షకు హాజరుకాకుండా డీబార్‌చేయబడుతారన్నారు. అభ్యర్థులు ఎంపిక పరీక్ష (ఫేజ్1, 2, 3) మెడికల్‌టెస్ట్ కోసం నివేదించినప్పుడల్లా వారి ఆధార్‌కార్డు(అడ్మిట్‌కార్డులో ప్రదర్శించబడినట్లుగా) గుర్తింపు రుజువుగా తీసుకెళ్లాలన్నారు. ఆన్‌లైన్ సిఇఇ కోసం హెల్ప్ డెస్క్, ఆన్లైన్ సిఇఇకి సంబంధించిన అన్ని ప్రశ్నకు సమాధానం ఇవ్వడానికి హెల్ప్ డెస్క్ ప్రభావవంతంగా ఉంటుందని, అభ్యర్థులు హెల్ప్‌డెస్ ్క ఇ-మెయిల్ ఐడిని సంప్రదించవచ్చునన్నారు. ఆన్‌లైన్ సిఇఇ హెల్ప్‌డెస్క్ అట్ జి మెయిల్ డాట్ కాం, హెల్ప్ డెస్క్ నెంబర్ 022-69567250ని సంప్రదించవచ్చు. హెల్ప్‌డెస్క్ సోమవారం నుంచి శుక్రవారం వరకు ఉదయం 10 గంటల నుంచిసాయంత్రం 4 గంటల వరకు పనిచేస్తుందన్నారు.

# కన్నుల పండువగా శ్రీశైల మల్లన్న రధోత్సవం

**శ్రీశైలంప్రాజెక్టు,మార్చి9,ప్రభాతవార్త** మహాశివరాత్రి పురస్కరించుకోని నవాహ్నికదీక్షతో పదకొండు రోజుల పాటు నిర్వహింపబడే మహాశివరాత్రి బ్రహ్మోత్స వాలు తోమి ్మదవ రోజైన శనివారం నాడు శ్రీస్వామిఅమ్మవార్లకు విశేష పూజలు జరిగాయి. తరువాత యాగశాల యందు శ్రీచండీశ్వర స్వామికి ప్రత్యేక పూజాదికాలు జరిపించబడా ్డయి. అనంతరం లోక కల్యాణం కోసం జపాలు, పారాయణలు చేయబడ్డాయి. అనంతరం మండపారాధనలు, పంచావర ణార్చనలు, శివపంచాక్షారి, నిత్యహోమాలు , రుద్రహోమం, చండీహోమం, కార్యక్రమాలు ఆగమ శాస్త్రం ప్రకారంగా జరిపించబడ్డాయి. అదే విధంగా ఈ సాయంకాలం ప్రధోషకాల పూజలు, జపానుష్టానాలు, రుద్రపారాయణలు, హోమాలు జరిపించబడ్డాయి. కన్నుల పండువగా ఇలకైలాసం శ్రీశైల మల్లన్న క్షేత్రం నిత్య ద్వేదీపానంగా విరాజిల్లుతున్న ఈ క్షేత్రం ముక్కోటి దేవతలకు నెలవు. నిత్యం శిపంచాక్షారి నామ: ప్రజ్వరిల్లూతూ ఓం నమం:శివయా అంటూ భక్తాదులు పటిస్తూ శ్రీభ్రమరాంబా, మల్లికార్జునస్వామివార్ల దర్శన భాగ్యంతో పునితులౌవుతుంటారు. తమను చల్లగా చూడవయ్యా స్వామి నీ వేడుకలకు తరలి వచ్చాము అంటూ మనసారా వేడుకుంటుంటారు భక్తాదులు. అ పరమశివుని దర్శన భాగ్యం కోరకు రాష్ట్రాల సరిహద్దులను దాటి పెద్ద ఎత్తున భక్తులు తరలివస్తుంటారు, మహాశివరాత్రి పర్వ దినం మరుసటి రోజున స్వామిఅమ్మవార్ల రధోత్స వం జరిపించబడింది.

విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు
26
వార్త
ఆదివారం, 10 మార్చి, 2024


# ఆడారి ఆనంద్‌కుమార్ ఆధ్వర్యంలో వైసీపీలోకి భారీ చేరికలు

వివిధ పార్టీలకు చెందిన కార్యకర్తలు, అభిమానులు



8లో

## 15న నగరానికి రానున్న తెలంగాణ సిఎం రేవంత్‌రెడ్డి

### ఉక్కు పరిక్షణ బహిరంగసభలో పాల్గొంటారు



జగదాంబ, మార్చి 9, ప్రభాతవార్త

తెలంగాణా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విశాఖ పర్యటన ఈనెల 15వ తేదీకి మారిందని కాంగ్రెస్ వార్‌రూమ్ సభ్యులు వేగి వెంకట్ తెలిపారు. ఆరోజు ఎపిసిసి ఆధ్వర్యంలో విశాఖ ఉక్కు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా జరిగే బహిరంగ సభలో రేవంత్‌రెడ్డి పాల్గొంటారు. తెలంగాణా అధికారం చేపట్టిన తర్వాత రేవంత్‌రెడ్డి విశాఖపట్నంకు రావడం ఇదే తొలిసారి రావడం ప్రాధాన్యతను సంతరించుకుంది. విశాఖ ఉక్కు పరిరక్షణకోసం కార్మిక సంఘాలు దాదాపు రెండేళ్ల నుంచి చేస్తున్న ఉద్యమం పలచబడి పోతున్న సమయంలో రేవంత్‌రెడ్డి రావడాన్ని విశాఖ ప్రజలు, ఉక్కు కార్మికులు హర్షిస్తున్నారు. విశాఖ ఉక్కు ప్రైవేట్ పరం మిగతా 8లో

# భక్తి శ్రద్ధలతో మహాశివరాత్రి పుణ్యస్నానాలు



8లో

# అద్దంలా మెరిసిపోతున్న విశాఖ

పర్యాటకులను ఆకట్టుకొంటున్న థీమ్ పార్కులు -బ్యూటిఫికేషన్ పేరుతో ఆకర్షిస్తున్న కొత్త బీచ్‌లు -సత్ఫలితాలు సాధిస్తున్న ఏకో వైజాగ్ -సీఎం జగన్ ఆలోచనలకు దగ్గరగా జివిఎంసి కమిషనర్ సాయికాంత్ వర్మ మార్క్



11లో

## సంక్షేమాభివృద్ధి యజ్ఞంలో నిమగ్నమైన నాయకుడు జగనన్న

భీమిలి నియోజకవర్గం ఎమ్మెల్యే ముత్తంశెట్టి


8లో

## అరకు, అనకాపల్లి ఎంపీ స్థానాలు జనసేన, బీజేపీకి కేటాయింపు..!


8లో

విశాఖ ఎంపీగా శ్రీభరత్? -అమిత్‌షా, నడ్డాలతో చంద్రబాబు, పవన్ భేటీ -ఏపీ పొత్తులపై కుదిరిన అవగాహన -ఎన్డీఏతో టీడీపీ

# అండగా ఉంటాను ఆశీర్వదించండి..


8లో

ప్రతి గడపలోని సమస్యలు పరిష్కారం కొరకే భోజనం -ఎంపీ, తూర్పు నియోజకవర్గం సమన్వయకర్త ఎంవివి

## నిరుద్యోగులకు టోకరా వేసిన నకిలీ పోలీస్ అరెస్ట్

సహకరించిన ప్రియురాలికి కూడా సంకెళ్లు -ఉద్యోగాల కోసం డబ్బులిచ్చి మోసపోవద్దు -మీడియా సమావేశంలో డీసీపీ-2 సత్తిబాబు


10లో

## విశాఖపట్నంకు మరో రెండు వందేభారత్ రైళ్లు


8లో

## దివ్యాంగులకు అండగా పోలీసులు

పోలీస్ కమిషనర్ రవిశంకర్ అయ్యన్నార్ -దిశా దివ్యాంగ సురక్ష హెల్ప్‌లైన్ వినియోగంపై అవగాహన కార్యక్రమం


11లో

## అరకులోయలో ఘోర రోడ్డు ప్రమాదం

మూడు ద్విచక్ర వాహనాలు ఢీ - ఐదుగురు మృతి -దుమ్మగుడ్డి వద్ద ఘటన -జాతరకు వెళుతూ ప్రమాదం


9లో

# ఏ పదవి వచ్చినా ఈ పదవికి సరిపోదు

సమిష్టి కృషితో పార్టీని ముందుకు తీసుకెళ్దాం : నియోజకవర్గం ఇంచార్జ్ ప్రగడ నాగేశ్వరరావు
సహనం కోల్పోయిన కార్యకర్తలు -రసాభసాగా మారిన సమావేశం


8లో


## ఆడారి ఆనంద్‌కుమార్ ఆధ్వర్యంలో వైసీపీలోకి భారీ చేరికలు

విశాఖపట్నం, మార్చి 9,ప్రభాతవార్త

పారిశ్రామిక ప్రాంతంలోని కొత్త నక్కవానిపాలెంలోని వైఎస్ఆర్సీపీ కార్యాలయంలో 59వ వార్డుకు చెందిన నర్సింగ్ యాదవ్ ఆధ్వర్యంలో వైఎస్ఆర్సీపీ పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్ సమక్షంలో శనివారం వివిధ పార్టీలకు చెందిన పలువురు కార్యకర్తలు అభిమానులు వైఎస్ఆర్సీపీలో చేరారు. ఇది మేరకు ఆడారిఆనంద్‌కుమార్ సుమారు వంద మందిని వైఎస్ఆర్సీపీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని నన్ను నమ్మి వైయస్సార్ కుటుంబంలోకి5 చేరిన మీ అందరికి శుభాకాంక్షలు తెలియజేశారు. నియోజకవర్గం ఇన్చార్జిగా బాధ్యతలు తీసుకున్నప్పటి నుంచి కొన్ని కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేయడంతో పాటు సాంకేతిక సమస్యల ద్వారా పెంచిన రాని వారిని నా సొంత నిధులతో పింఛను ఇవ్వడం ఇల్లు లేని వారికి ఇల్లు కట్టుకునే విధంగా చర్యలు తీసుకోవడం జరిగిందని ఆయన తెలియజేశారు. నామీద నమ్మకంతో పార్టీలో చేరిన మీకు అన్యాయం జరిగిందని ఆయన హామీ ఇచ్చారు. కోలనీలోసమస్యలు గానీ వ్యక్తిగత సమస్యలు గానీ వ్యక్తిగత సమస్యలు ఉన్నా నా దృష్టికి తీసుకువస్తే వాటిని పరిష్కరించే విధంగా నా సాయి శక్తుల కృషి చేస్తానని ఆయన తెలిపారు. నిత్యం ప్రజలతో మమేకమై వారి సమస్యలు తెలుసుకుని వాటిని నా దృష్టికి తీసుకురావాలని ఈసందర్భంగా వారికి సూచించారు. ఈకార్యక్రమంలో కజిల్లా ట్రేడ్ యూనియన్ నాయకులు కలిగింది బద్రీనాథ్ వైఎస్ఆర్టీసీ నియోజకవర్గం అధ్యక్షులు పుర్రె సురేస్ 59వ వార్డు అధ్యక్షులు రేవల్ల సత్యనారాయణ మండలపార్టీ అధ్యక్షులు అంగరాం ప్రసాద్ జెసిఎస్ కన్వీనర్ బోగవల్లి నాగభూషనం జింక్ ఆంజనేయస్వామి ట్రస్ట్ బోర్డు మెంబర్ లోపింటి రమణ సమాధుల సురేష్ హరీష్ సచివాలయం కన్వీనర్లు కుంచారావు పద్మనాభం పెద్దిజు గాలి సన్యాసిరావు రాజు, అప్పలరాజు వివిధ వార్డుల కార్పొరేటర్లు అధ్యక్షులు ఇన్చార్జిలు మండల పార్టీ అధ్యక్షులు వైఎస్ఆర్సీపీలో చేరిన వివిధ పార్టీలకు చెందిన కార్యకర్తలు అభిమానులు, వైఎస్ఆర్సీపీ పార్టీ సీనియర్ నాయకులు ఇన్చార్జిలు మండల పార్టీ అధ్యక్షులు వైఎస్ఆర్సీపీలో చేరిన వివిధ పార్టీలకు చెందిన కార్యకర్తలు అబిమానులు వైఎస్ఆర్సీపీ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఏ పదవి వచ్చినా ఈ పదవికి సరిపోదు

విశాఖపట్నం, మార్చి 9, ప్రభాతవార్త

ఎలమంచిలి పట్టణంలో ఒక ఫంక్షన్ హాల్‌లో తెలుగుదేశం నియోజకవర్గం సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈసమావేశంలో నియోజకవర్గం ఇన్చార్జి ప్రగడ నాగేశ్వరరావు సీనియర్ తెలుగుదేశం నాయకులు మాజీ పార్లమెంట్ సభ్యులు పప్పుల చలపతిరావు నాలుగు మండాలలకు చెందిన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.ఈసందర్భంగా ప్రగడ నాగేశ్వరావు మాట్లాడుతూ తాను నియోజకవర్గం బాధ్యతలు చేపట్టి నాటినుంచి కార్యకర్తలు 4మండలాలకు చెందిన నాయకులు సమిష్టి కృషితో పార్టీని ముందుకు తీసుకెల్లామని ఏదైమైనా ఎమ్మెల్యే టికెట్ పై గెలిచింది ఒకరకంగా ఉంటుందని ఏ పదవి వచ్చినా ఈ పదవికి సరిపోదని అన్నారు. గత 20సంవత్సరాలు నుంచి కార్యకర్తలు అందరూ చాలా బావోద్యేగానికి గురువుతున్నారని పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు 9సర్వేల ఈ సర్వేలో ఈసారి ఎలాగైన ఎలమంచిలి నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ ప్రగడ నాగేశ్వరరావు సుమారు 35వేల ఓట్ల మెజార్టీతో గెలుపొందుతారని సర్వేలు కూడా చెబుతున్నాయని తమ మనోభిప్రాయాలు ఈ సందర్భంగా తెలియజేశారు. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు శుక్రవారం తనను ఫోన్‌లో సంప్రదించి జనసేన పార్టీ పొత్తులో భాగంగా ఎలమంచిలి సీటు జనసేనకు కేటాయింపు దిశగా అవుతుందని అందరం కలిసి జనసేన పార్టీ టికెట్ వచ్చిన వారికి సహకరించాలని కోరారు. ఇదే సందర్భంలో నాయకులు కార్యకర్తలు సహనం కోల్పొయి నియోజకవర్గంలోని నాయకులు అందరూ రాజీనామా చేయాలంటూ కుర్చీలను నేలకేసి కొట్టి భయంకరనమైన వాతావరణ సృష్టించారు ఆ త్వరాత నాయకులు కార్యకర్తలును సముదాయించడంతో తర్వాత తిరిగి సమావేశాన్ని నిర్వహించి రెండు మూడు రోజుల్లో జాతీయ పార్టీ అధినేతను కలిసి ఇక్కడ ఉన్న పరిస్థితుల వివరిస్తానని సీనియర్ తెలుగుదేశం నాయకులు మాజీ ఎంపీ పప్పల చలపతిరావు తెలియజేశారు. అనంతరం నాయకులు కార్యకర్తలు శాంతించి కార్యక్రమాన్ని కొనసాగించారు ఈ సందర్భంగా ఎలమంచిలి నియోజకవర్గానికి సంబంధించి నాయకులు మూకుమ్మడిగా రాజీనామా చేస్తామని ఒకవేళ తెలుగుదేశం పార్టీకి టికెట్ కేటాయించిన పక్షంలో తమ రాజీనామాకు సిద్ధపడతామని తెలియజేశారు ఈకార్యక్రమంలోని సీనియర్ తెలుగుదేశం నాయకులు నాలుగు మండలాల నుంచి వందలాదిగా కార్యకర్తలు పాల్గొన్నారు.

## 15న నగరానికి రానున్న తెలంగాణ సిఎం రేవంత్‌రెడ్డి

7వ పేజీ తరువాయి..

కాకండా కాపాడే విషయంలో వైసిపి, టిడిపి, జనసేనపార్టీ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వాన్ని నిలదీయలేక పోయాయి. ఈ మూడు పార్టీలు బిజెపితో సఖ్యతగా ఉండడంతో పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. ఈ కష్టసమయంలో రేవంత్‌రెడ్డి రావడాన్ని కొండంత అండగా ఉత్తరాంధ్ర ప్రజలు, ఉక్కు కార్మికులు,కార్మిక సంఘాల నాయకులు భావిస్తున్నారు.

## సంక్షేమాభివృద్ధి అనే యజ్ఞంలో నిమగ్నమైన నాయకుడు జగనన్న

విశాఖపట్నం, మార్చి 9, ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకుని చేపడుతున్న 4వ విడత వైయస్సార్ చేయూత, కార్యక్రమం రైతు భరోసా కేంద్రం ప్రారంభోత్సవ కార్యక్రమం మాజీ మంత్రి భీమిలి నియోజకవర్గం ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు పిలుపుతో యంపిపి కంటుభోతు రాంబాబు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈకార్యక్రమంకి విచ్చేసిన ముత్తంశెట్టికి నాయకులు కార్యకర్తలు ప్రజలు ఘనమైన సాదర స్వాగతం పలికగా ఆయన మహిళా అక్కాచెల్లెళ్ళు మధ్యకు అభిమానం చేసుకుంటూ వెళ్ళి వారి సమస్యలు ఏమైనా ఉన్నాయా అని అడిగి తెలుసుకుని తక్షణ పరిష్కారం చేయాల్సిందని అధికారులు ద్వారా పరిష్కారం చేయడం జరిగింది. అనంతరం ముత్తంశెట్టి మాట్లాడుతూ మండలంలో 13,963మంది మహిళా అక్కాచెల్లెళ్ళకు 4వ విడత వైయస్సార్ చేయూత 7కోట్ల 43లక్షల, 6వేల 250రూపాయల చెక్కును అందిస్తూ జరిగింది. ఈకార్యక్రమంను ఉద్దేశించి శాసనసభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు మాట్లాడుతూ గత ప్రభుత్వాలు పాలనలో రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర లేక బ్యాంక్ రుణాలు కట్టలేక అప్పులు బాధలతో రైతన్నలు హత్యహత్య లు చేసుకొనే పరిస్థితి చూసాం వ్యవసాయ సాగులో పంట పండించే విషయంలో వారు పడే కష్టాలు నష్టాలు నేరుగా తెలుసుకొని రైతే దేశానికి వెన్నెముక రైతే అనే మంచి ఆలోచనతో దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్‌రెడ్డి రైతులకు ఉచిత విద్యుత్ అందిస్తే ఆయన కుమారుడైన జగనన్న ఈరోజుల్లో వ్యవసాయం దండగ అనే దానిని వ్యవసాయం పండుగలా చేసుకునేలా ప్రతి రైతన్న జీవితంలో నూతన సంస్కరణలు తీసుకువచ్చి రైతు భరోసా కేంద్రాలు ఏర్పాటు చేసి కల్తీ లేని విత్తనాలు ఎరువులు అందించడంతో పాటు ఏదైనా అకాల వర్షాలు వలన రైతన్న పంట నష్టపోతే నష్టపరిహారం అందివ్వడంతో పాటు పంట కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి ప్రభుత్వమే నేరుగా రైతన్నలు పండించిన పంటను కొనుగోలు చేయడంతో గతంలో ఎప్పుడూ లేనటువంటి విధంగా ఎక్కడా మంచి విధంగా రైతన్నలకు తోడుగా ఉండాలన్నదే జగనన్న పాలన లక్ష్యం అని పగటి పూట రైతన్నలకు ఉచిత విద్యుత్ ఇస్తుంది వైసీపీ ప్రభుత్వం అని, నేటి వైసీపీ ప్రభుత్వ జగనన్నకు రాదు చేతలతో చేసి మహిళలచేత ఆయనకు తెలిసిన పాలన అని జలాంటి పాలన కావాలంటే మళ్ళీ జగన్న రావాలి ఆయన రావాలి అంటే భీమిలిలో అవంతి గెలవాలి రాబోయే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తు పై ఓటేసి నన్ను గెలిపించాలని పిలుపు నిచ్చారు అనంతరం లక్షల ఎంజినీరింగ్స్ అంచనా విలువ రూ. 21.00లక్షల నిధులతోనూతనంగా నిర్మించిన రైతు భరోసా కేంద్రంని అవంతి చేతుల మీదుగా ప్రారంభోత్సవం చేయడం జరిగింది. అనంతరం ఇచ్చిన మాటకు కట్టుబడి 4వ విడత వైయస్సార్ చేయూత తమ ఖాతాల్లో జమ చేసినందుకు సంతోషంతో హర్షం వ్యక్తం చేస్తూ మహిళలు రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం చేసి జై జగన్ జై అవంతి అంటూ నినాదాలతో హోరెత్తించారు. ఈకార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు పద్మనాభం మండలం వైసీపీ పార్టీ శ్రేణులు ఆయా ఆయా పదవుల్లో ఉన్నవారు సచివాలయం సిబ్బంది వాలంటీర్లు సచివాలయం కన్వీనర్లు గృహసారథులు నాయకులు కార్యకర్తలు రైతు పాల్గొన్నారు.

## అరకు, అనకాపల్లి ఎంపీ స్థానాలు జనసేన, బీజేపీకి కేటాయింపు..!

విశాఖసిటీ, మార్చి 9 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్‌లో టీడీపీ,జనసేన,బీజేపీ పార్టీల పొత్తుపై హాట్‌టాపిక్ మారింది. రాష్ట్రంలోని 25 లోక్‌సభ, 175 అసెంబ్లీ స్థానాల్లో మిత్రపక్షమైన జనసేనకు 3 లోక్‌సభ,24 అసెంబ్లీ స్థానాలు ఇవ్వనున్నట్లు తెలుగుదేశం పార్టీ అంగీకరించింది. దీంతో ఇప్పటికే తొలి జాబితా విడుదల చేయడం కూడా పూర్తయింది. మిగిలిన స్థానాలకు అభ్యర్థులను ఎంపిక చేయాల్సి ఉన్నందున అందులో బీజేపీ కేటాయించేసీట్ల అంశంపై ప్రస్తుతం కసరత్తు చేస్తున్నారు. బీజేపీ, జనసేన కలిసి 30 అసెంబ్లీ, 8 లోక్ సభ స్థానాల్లో పోటీ చేసేలా అంగీకారం తెలిపినట్లు తెలుస్తుంది. బీజేపీ 6 పార్లమెంట్ సీట్లు కోరగా 5 ఎంపీ సీట్లు, 6వరకు ఎమ్మెల్యే సీట్లు ఇవ్వాలని టీడీపీ ఆలోచనలో ఉన్నట్లు సమాచారం. అరకు, అనకాపల్లి జిల్లాలు బీజేపీ,జనసేనకేను దాదాపు ఖరారైనట్టే అయితే ఇప్పటికే అరకు ఎమ్మెల్యే అభ్యర్థిగా టీడీపీ నాయకులు సివేరిసోమ్మ ను చంద్రబాబు తొలి లిస్టులో ప్రకటన చేశారు. మూడు పార్టీల పొత్తులో భాగంగా ఎంపీగా బీజేపీ కొత్తపల్లి గీతకు అవకాశం కల్పిస్తారని అవకాశం కలుగుతున్నట్లు తెలుస్తోంది. ఇటు అనకాపల్లి జిల్లాకు జనసేన పార్టీ తరపున కొణతాల ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటిస్తారని అనుకుంటు పవనాలు వీస్తున్నాయి దీంతో కొణతాల కొద్ది రోజుల క్రితం దాడి నివాసానికి వెళ్ళి కలిసి తాము రాజకీయంగా ఎదుర్కొని పెడమొఖంగా ఉండేవారమని వ్యక్తిగతంగా ఎటువంటి దూరంలేదని వారిద్దరూ చెప్పాగా చెప్పారు. అయితే అనకాపల్లి బీజేపీ జనసేనకు కేటాయించబడినందని అక్కడ సీఎం రమేష్, పీవీఎన్ మాధవ్, జీవీఎల్ పేర్లు వినబడుతున్నాయి. దీంతో విశాఖ ఎంపీగా శ్రీభరత్‌కు లైన్ క్లియర్ అయినట్లే అని వార్తలు వినిపిస్తున్నాయి.

## అండగా ఉంటాను ఆశీర్వదించండి..

విశాఖపట్నం, మార్చి 9, ప్రభాతవార్త

ప్రతి గడపలోని సమస్యలు పరిష్కారం కొరకే ప్రతి గడపలోని మధ్యాహ్నం రాత్రి భోజనము చేసి వారి సమస్యలు తెలుసుకుంటున్నానని విశాఖ పార్లమెంట్ సభ్యులు తూర్పు నియోజకవర్గం వైసీపీ సమన్వయకర్త ఎంవివి సత్యనారాయణ తెలిపారు. నియోజకవర్గంలో ఇప్పటికే పలు సమస్యలను గురించామని తమ దృష్టికి వచ్చినాని స్వల్ప వ్యవధిలోనే ఇప్పటికే కొన్నిన కోట్ల రూపాయల వ్యయంతో అభివృద్ధి పనులు చేపట్టామని చెప్పారు. అనంతరం శనివారం స్థానికంగా విశాఖ జిల్లాలోని 18వ వార్డు అప్పుఘర్‌లో నివాసం ఉంటున్న వాసుపల్లి మసీనమ్మ ఇంట్లో రాత్రి భోజనం చేసి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు.

## భక్తి శ్రద్ధలతో మహాశివరాత్రి పుణ్యస్నానాలు





జగదాంబ, మార్చి 9, ప్రభాతవార్త

మహాశివరాత్రి పర్వదినం సందర్భంను పురస్కరించుకుని శివభక్తులు రాత్రంతా ఉపవాసాలు నిర్వహించి శనివారం ఉదయం ఆర్కేబీచ్‌లో పుణ్యస్నానాలు నిర్వహించారు. స్థానిక భక్తులే కాకుండా ఇతర ప్రాంతాల నుంచి కుటుంబాలతో వచ్చి పుణ్యస్నానాలు ఆచరించారు. బీచ్‌లో ఎటువంటి ప్రమాదాలు జరగకుండా గజ ఈతగాళ్ళను సిద్దం చేసారు. వీరితో పాటు పోలీసులు అప్రమత్తంగా ఉండి భక్తులు ఎటువంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా భక్తులకు సహకరించారు. అంతేకాకుండా భక్తులు స్నానాలు ఆచరించి దుస్తులు మార్చుకోవడానికి ప్రత్యేక టెంపరరీ గదులు ఏర్పాటు చేసారు. చిన్నారుల స్నానాలకు కూడా పలు జాగ్రత్తలు తీసుకున్నారు. బీచ్‌లో దేగకళ్ళతో పోలీసు గస్తీ, గజ ఈతగాళ్ళను ఏర్పాటుచేయడంతో ఎటువంటి దుర్ఘటనలు జరగకుండా మహాశివరాత్రి పుణ్యస్నానాల కార్యక్రమం ఆద్యంతం సుఖవంతమయ్యింది.

## విశాఖపట్నంకు మరో రెండు వందేభారత్ రైళ్లు

విశాఖసిటీ, మార్చి 9 ప్రభాతవార్త

ఉత్తరా ంధ్ర ప్రజలకు రైల్వే శుభవార్త తెలిపింది. విశాఖపట్నం –పూరీ, విశాఖపట్నం –సికింద్రాబాద్ మధ్య మరో రెండు వందేభారత్ రైళ్లను ప్రవేశపెట్టడంతోపాటు డబ్లింగ్ ప్రాజెక్టులు ఇతర మౌలిక సదుపాయాల కల్పినలో పూర్తయిన కనెక్టివిటీని మెరుగుపరుస్తుంది. ఉత్తరాంధ్ర ప్రజలకు మరో రెండు రైలు అదనంగా మరో వందేభారత్ రైలును విశాఖపట్నం – సికింద్రాబాద్ మధ్య ప్రవేశపెడతారు. భారత్ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఈ రైళ్లను ఈ నెల 12 న వర్చువల్ గా జెండా ఊపీ ప్రారంభిస్తారు. ఈ రెండు వందేభారత్ రైళ్లతోపాటు కొత్తవలస, కోరాపుట్ సెక్షన్లు కోరాపుట్–రాయగడ లైన్లులో రెండు డబ్లింగ్ ప్రాజెక్టులు, విజయనగరం –టిట్లాగఢ్ థర్డ్ లైన్ ప్రాజెక్ట్‌లో పూర్తి చేసిన భాగాలు, గూడ్స్ షెడ్, డివిజన్ మీదుగా ఒక స్టేషన్ వన్‌ప్రాడక్ట్ స్టాల్స్ ఉంటాయి.

### రైలు నెంబరు 20841 - 20842 పూరి -విశాఖపట్నం వందేభారత్ ఎక్స్‌ప్రెస్ ....

రైలు నెంబరు 20841 పూరీ విశాఖపట్నం వందేభారత్ వారానికి 6 రోజులు (శనివారం మినహా) పూరిలో 05.15 ఐకు బయలుదేరుతుంది. అదేరోజు 11.30 గంటలకు తిరిగి విశాఖపట్నం చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో రైలు నెంబరు 20842 విశాఖపట్నం – పూరీ వందేభారత్ వారికి 6 రోజులు (శనివారం) మినహా విశాఖపట్నం నుండి 15.40 గంటలకు బయలుదేరుతుంది అదే రోజు పూరీకి 21.55 గంటలకు చేరుకుంది ఖుర్ధారోడ్డు, బ్రహ్మపూర్, పలాస, శ్రీకాకుళంరోడ్డు ,విజయ నగరం రైల్వే స్టేషన్‌లలో ఆగనుంది.

## టీడీపీ ఆధ్వర్యంలోనే మహిళలు అభ్యున్నతి

### మహిళల అభ్యున్నతికి కలలకు రెక్కలు పోస్టర్ ఆవిష్కరణ : పల్లా శ్రీనివాసరావు




విశాఖసిటీ, మార్చి 9 ప్రభాతవార్త

మహిళలు అభ్యున్నతికి టీడీపీ కృషి చేస్తుందని తెలుగుదేశం పార్టీ విశాఖ పార్లమెంట్ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు అన్నారు. శనివారం ఎన్‌టీఆర్ భవన్‌లో జరిగిన విలేకరుల సమావేశం నిర్వహించారు ముందుగా మహిళల అభ్యున్నతికి కలలకు రెక్కలు పోస్టర్ ను పల్లా శ్రీనివాసరావు తెలుగుమహిళలతో కలసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పల్లా శ్రీనివాస రావు మాట్లాడుతూ తెలుగు మహిళలతో మహిళలను సాధికారత దిశగా నడిపించాలనే ఆలోచ నతో కలలకు రెక్కలు పథకాన్ని టీడీపీ జనసేన పార్టీలు తీసుకువచ్చాయని నారా భువనేశ్వరి కలలకు రెక్కలు పథకం పోస్టర్, వెబ్‌సైట్ ను ప్రారంభించారని చెప్పారు. ఉన్నత చదువులు కోసం మహిళలు తీసుకొనే రుణాలకు కలలకు రెక్కలు పథకం ద్వారా సూరిటీతోపాటు వడ్డీని చెల్లిస్తారు అని తెలిపారు. ఆర్థిక పరిస్థితులు బాగోలేకపోవడం వలన అనేక మంది మహిళ ఉన్నత చదువులకు దూరమౌతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.టీడీపీ జనసేన ప్రభుత్వం వచ్చిన తరువాత మహిళల ఉన్నత చదువుకి తీసుకున్న రుణాలకు ప్రభుత్వమే సూరిటీగా ఉంటుందని అన్నారు. మహిళలు ఉన్నత చదువు కోసం తీసుకున్న ఋణానికి ప్రభుత్వమే వడ్డీ చెల్లిస్తుందని కలలకు రెక్కలు అద్భుతమైన పథకం అని అన్నారు.

## నావల్ కమాండర్స్ కాన్ఫరెన్స్ మొదటి ఎడిషన్

విశాఖసిటీ, మార్చి 9 ప్రభాతవార్త

ద్వివార్షిక నావల్ కమాండర్స్ కాన్ఫరెన్స్ 2024 యొక్క మొదటి ఎడిషన్ ఈ నెల 5 నుండి 8 వరకు నిర్వహించారు. ఈ కాన్ఫరెన్స్ ఒక సంస్థాగత ఫోరమ్ తోటు సముద్రంలో ముఖ్యమైన సముద్ర భద్రత సమస్యలపై చర్చలు చేశారు. ఫైనిక వ్యూహాత్మక స్థాయి కాన్ఫరెన్స్ ప్రారంభ సెషన్ విమాన వాహక నౌక ఐఎన్ఎస్ విక్రమాదిత్యలో నిర్వహించారు. న్యూ ఢిల్లీలో ఫాలో ఆన్ ప్రొసీడింగ్స్ హైబ్రిడ్ ఫార్మాట్‌లో నిర్వహించారు. కేంద్ర రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ ప్రారంభ సెషన్‌కు అధ్యత వహించారు. చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ డిఫెన్స్ సెక్రటరీ తో పాటు ఇతర సీనియర్లు ఎంఓడీ అధికారులు నౌకాదళ కమాండర్లు హాజరయ్యారు.

## క్లస్టర్ -2 వార్డుల బూత్ కమిటీ సభ్యులతో ఆత్మీయ సమావేశమైన ఆడారి



విశాఖపట్నం, మార్చి 9, ప్రభాతవార్త

క్లస్టర్ -2 (58, 59,60) వార్డుల బూత్ కమిటీ సభ్యులతో పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్ ఆత్మీయ సమావేశం అయ్యారు. శనివారం సాయంత్ర క్లస్టర్ 2 వార్డులకు సంబందించిన బూత్ కమిటీ సభ్యులతో క్లస్టర్ అధ్యక్షులు అంగరాం ప్రసాద్ జెసి ఎస్ కన్వీనర్ పిల్లా కన్నబాబు ఆధ్వర్యంలో పారిశ్రామిక ప్రాంతంలోని నక్కవానిపాలెం కార్యాలయంలో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈసందర్భ ంగా ఆయన మాట్లాడుతూ బూత్ స్థాయిలో అందరూ కష్టపడి పని చేయల్సి న తరుణం ఆసన్నమైందన్నారు. మనం చేసే మంచిని చేసిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించండి అన్నా రు. వార్డు స్థాయిలో మీ గౌరవం పెంచాలని ఉద్దే శంతో కష్టం అంటూ మీరు నా ద్గరకు తీసికొచ్చిన ప్రతి ఒక్కరికి సాయం చేయడం జరుగుతుందని ఆయన స్పష్టం చేశారు. పార్టీ ఎవరికి అన్యాయం చేయదని అందరికీ న్యాయం జరుగుతుందన్నారు. ప్రధానంగా ఎన్నికల దగ్గర పడుతున్న నేపథ్యంలో వివాదాల



కుపోకూడదని మీకు విజ్ఞప్తి చేస్తున్నానని ఆయన అన్నారు. ఈకార్యక్రమంలో వార్డు కార్పొరేటర్లు వార్డు అధ్యక్షులు వార్డు ఇన్‌చార్జిలు, మాజీ కార్పొరేటర్లు, మండల కార్యవర్గ సభ్యులు జిల్లా కార్యవర్గ సభ్యులు సీనియర్ నాయకులు కార యకర్తలు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## గ్రామాభివృద్ధి లో గొన్నరమాదేవి పాత్ర అద్వితీయం

### గొన్నవానిపాలెం గ్రామాభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో గొన్న రమాదేవికి సన్మానం

అగనంపూడి, మార్చి 9, ప్రభాతవార్త



గొన్నవానిపాలెం గ్రామాభివృద్ధి కమిటీ, అభయాంజనేయ ఆలయ కమిటీ సభ్యులకు ఎప్పుడు ఏ అవసరం వచ్చినా తాను ముందుంటానని గొన్న రమాదేవి అన్నారు. మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరిుచుకొని గొన్నవానిపాలెంలోని అభయాంజనేయ స్వామి వారి తీర్ధమహోత్స వాన్ని అభయాంజనేయ ఆలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈకార్యక్రమంలో గొన్నరమాదేవి గ్రామా భివృద్ధి కమిటీ సభ్యులకు 50వేల రూపాయల అర్ధిక సహాయం చేశారు. ఈసందర్భంగా రమాదేవి మాట్లాడు తూ గ్రామంలోని యువకులు ఒక సంఘంగా ఏర్పడి గ్రామంలో ఉన్న సమస్యలను అధికా రులు దృష్టికి తీసుకువెళ్లడం,పండుగలు ఘనంగా నిర్వహించడం శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయాన్ని అభివృద్ధి చేయడం అభినందనీయమన్నారు. పండుగను పరిస్కరించుకొని బొర్రమాంబ యూత్ వారి సొంత నిధులతో ఆలయానికి సుమారు 70వేల రూపాయలతో పచ్చి పూల అలంకరణ చేశారు. ఉదయం నుంచి భక్తులు వందలాదిగా వచ్చి స్వామివారిని దర్శించుకున్నారరు.ఆలయం వద్ద మంచు శివలింగానిన ఏర్పాటు చేశారు.సాయంత్రం ఆలయం వద్ద కోలాటం సాంస్కృతికకార్యక్రమాలు నిర్వహించారు.

## ద్విచక్రవాహనాన్ని ఢీకొట్టిన ఆర్టీసి బస్సు



### యువకుడికి తీవ్రగయాలు

చింతూరు డిశంబర్ 09ప్రభాతవార్త

చింతూరు మండలం ఎర్రంపేట కలప డిపోకు సమీపంలోని ఒరిస్సా క్రాస్ రోడ్డు వద్ద ద్విచక్రవాహనాన్ని ఆర్టీసి బస్సు ఢీకొట్టింది.ఈ ఘటనలో కూనవరం మండలం అభిచర్ల గ్రామానికి చెందిన రవ్వ శివకుమార్ అనే యువకుడికి తీవ్రగాయాలు అయ్యాయి.క్షతగాత్రుడిని వెంటనే చింతూరు ఏరియా ఆసుపత్రికి తరలించి వైద్యసేవలు అందించారు.కాళ్ళకు ,తలకు తీవ్రగాయాలు అయ్యాయి.ఎపి 16 జెడ్ 0583 అనే నెంబరుగల గన్నవరం డిపో బస్సు ఒరిస్సా సరిహద్దుల్లోని కల్లేరు వైపు నుండి చింతూరు వైపు వస్తుంది.టియస్ 28,జే1549 నెంబరుల గల పల్సర్ బైక్‌పై శివకుమార్ మరో యువకుడితో కల్సి చింతూరు నుండి రాజమండ్రి వైపు వెల్తున్నాడు.క్రాస్ రోడ్డు వద్ద బస్సు సడెన్‌గా రోడ్డుపైకి రావటంతో బైక్ బస్సు క్రిందకు దూరిపోయింది.అదృష్టం బావుండి వెనక కూర్చున్న యువకుడికి చిన్న గాయాం కూడా కాలేదు.బైక్ నడుపుతున్న శివకుమార్ గాయాలై ప్రాణాలతో బయటపడ్డాడు.దాదాపు రెండు గంటల పాటు ట్రాఫిక్‌కు తీవ్ర ఇబ్బంది కలిగింది.భారీ వృక్షాలు అడ్డంగా ఉండటం,ప్రమాదం జరిగిన ప్రదేశం క్రాస్ రోడ్డు కావటం గమనార్హం.విషయం తెల్సుకున్న చింతూరు యస్.ఐ.శ్రీనివాస్ ఘటన స్థలానికి చేరుకోని ,బస్సును అక్కడి నుండి తొలగించి ట్రాఫిక్ క్లియర్ చేశారు.

## అటవి కలప డిపోవద్ద కొనసాగుతున్న లారీ యూనియన్ ఆందోళన

### మద్దతుగా నిలిచిన గోకవరం లారీ యూనియన్ సంఘీభావం ప్రకటించిన జనసేన

చింతూరు డిశంబర్ 09ప్రభాతవార్త



చింతూరు కలప డిపోవద్ద చింతూరు లారీ యూనియన్ ఆందోళన కొనసాగుతుంది.తమ లారీలకు బాడుగలు లేకుండా బయల నుంచి వచ్చే లారీలతో కలపను తరలించటంతో తాము తీవ్రంగా నష్టపోతున్నామని,కలప డిపోలో కొందరు బ్రోకర్లు ఇష్టా రాజ్యంగా వ్యవహరించటంతో తమకు నష్టం జరుగుతుందని,తమ సమస్యను పరిష్కరిం చాలని అధికారులకు విన్నవించుకున్నా పట్టించుకోవటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.శనివారం చింతూరు లారీ యూనియన్ ఆందోళన 6వ రోజుకు చేరటంతో గోకవరం లారీ యూనియన్ నాయకులు చింతూరుకు చేరుకొని మద్దతు తెలిపారు.లారీ యూనియన్ ఆందోళనకు జనసేన నాయకులు మడుగు రాజు,చిలకం కన్నారావు,టేకుల రవి,కారం దుర్గారావు,పొడియం నాగార్జులు మద్దతు తెలిపారు.ఈ కార్యక్రమములో బిజేపి మండల అధ్యక్షులు చిట్టిబాబు,లారీ యూనియన్ నాయకులు పాల్గోన్నారు.

## జివో నెంబరు 3కు చట్ట బద్దత కల్పించాలి

### ఏజెన్సీ స్పెషల్ డిఎస్సీ ప్రకటించాలి ఐటిడిఏ వద్ద సిపిఎం జనరక్షక దీక్ష



చింతూరు డిశంబర్ 09ప్రభాతవార్త

జివో నెంబరు 3కు చట్ట బద్దత కల్పించాలని ,ఏజెన్సీ స్పెషల్ డిఎస్సీ ప్రకటించాలని డిమాండ్ చేస్తూ శనివారం చింతూరు ఐటిడిఏ ముందు సిపిఎం ఆధ్వర్యంలో జనరక్షక దీక్షలను ప్రారంభించారు.ఈ సందర్భంగా సిఐటిడియు జిల్లా కార్యదర్శి పల్లపు వెంకట్ మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఆదివాసిలను,వారి హక్కులను కాలరాస్తున్నాయని,ఉద్యోగ ,ఉపాధి అవకాశాలు కల్పించే జివో నెంబరు 3కు చట్ట బద్దత కల్పించి ఉద్యోగ,ఉపాధి అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు.ఈ దీక్షలో మండల కార్యదర్శి సీసం సురేష్,పొడియం లక్ష్మణ్,కారం సుబ్బారావు పాల్గోన్నారు.

## కొత్త టీవీసీ ని విడుదల చేసిన పాలీక్యాబ్

విశాఖపట్నం, మార్చి 9, ప్రభాతవార్త

ప్రముఖ ఎలక్ట్రికల్ గూడ్స్ కంపెనీ పాలిక్యాబ్ ఇండియా దక్షిణాధి మార్కెట్ కోసం రూపొందించిన పాలిక్యాబ్ మాక్సిమా ప్లస్ గ్రీన్ వైర్‌ను ప్రదర్శించేందుకు ఎక్స్‌ట్రా సేఫ్ పాలిక్యాబ్ మాక్సిమా ప్లస్ కోసం తమ సరికొత్త టివిసిని విడుదల చేసినట్లు ప్రకటించింది. ఈ ప్రచారం ద్వారా పాలిక్యాబ్ ఆవిష్కరణ కస్టమర్ భద్రత పట్ల తమ అంకితభావాన్ని పునరుద్ఘాటిస్తుందని పాలిక్యాబ్ ఇండియా ప్రతినిధి ఇషి ్వందర్ సింగ్ ఖురానా చెప్పారు. వినియోగదారులను వారి గృహాల శ్రేయస్సు కోసం ప్రాధాన్యత న్విడానికి సమాచార నిర్ణయాలు తీసుకునేలా ప్రోత్సహిసుందన్నారు. ఈ టివిసి గృహ నిర్మాణంలో భద్రత యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెబుతుందని ఒకరి కలల ఇంటికి సరైన వైరింగ్ ను ఎంచుకోవడం ప్రాముఖ్యతను నొక్కిచెప్పడానికి ఆధునికభద్రతా చర్యలతో సాంప్రదాయ ఆచారాలను మిళితం చేస్తుందన్నారు. పాలిక్యాబ్ తాజా ప్రచారం తమ పరిస్కారాలతో సురక్షితమైన భవిష్యత్తును రూపొందించడం లో కంపెనీ యొక్క నిబద్ధతను నొక్కిచెప్పేదాని మునుపటి ప్రచారం యొక్క విజయం ఆధారంగా తీర్చిదిద్దారని వైర్లు కేవలం ఎలక్ట్రికల్ సొల్యూషన్స్ మాత్రమే కాదు ప్రతి ఇంటిలో ముఖ్యమైన భాగాలు నేడు మా భవిష్యత్తు తరాలకు భద్రత కల్పిస్తాయని ఈ టివిసి నొక్కి చెప్పిందని ఒగిల్వీ ఇండియా ద్వారా రూపొందించబడిన టివిసి సురక్షితమైన వైర్ల యొక్క ప్రాముఖ్యతను అందంగా వివరిస్తుందని తెలిపారు.

## గ్రామ సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో అభినందన సభ

### ముఖ్యఅతిధిగా ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ

ఆరిలోవ, మార్చి 9, ప్రభాతవార్త



విశాఖ జిల్లా వైఎస్సార్ పార్టీ ఎస్సీ సెల్ జనరల్ సెక్రటరీగా నియమితులైన పిల్లి వీర్రాజుకు శనివారం స్థానిక 13వ వార్డు శివాజీ నగర్‌లో గ్రామ సంఘా ఐక్యవేదిక, దళిత సంఘాలు ఆధ్వర్యంలో అభినందన సభ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా విశాఖ పార్లమెంట్ సభ్యులు, తూర్పు నియోజకవర్గం సమన్వయకర్త ఎంవీవీ సత్యనారాయణ హాజరయ్యారు. అనంతరం ఆయన చేతులు మీదుగా పిల్లి వీర్రాజుకు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు కార్పొరేటర్ కెల్ల సునీత సత్యనారాయణ, పార్టీ సీనియర్ నాయకులు గొలగాని శ్రీనివాస్, తూర్పు ఎన్నికల పరిశీలకులు మొల్లి అప్పారావు హాజరై సన్మానం చేశారు.

## 11వ వార్డులో సీసీ రోడ్డుకు శంకుస్థాపన చేసిన మేయర్

ఆరిలోవ, మార్చి 9, ప్రభాతవార్త



నగర ప్రజలకు మౌలిక వసతులు కల్పనలో భాగంగా 30 లక్షల వ్యయంతో సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశామని నగర మేయర్ గొలగాని హరివెంకటకుమారి పేర్కొన్నారు. ఈ మేరకు శనివారం స్థానిక 11వ వార్డు రవీంద్రనగర్‌లో జీవీయంసీ నిధులతో సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నగర ప్రజలకు మౌలిక వసతులు కల్పించడంలో వైఎస్సాఆర్ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని, రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి సారద్యంలో విశాఖ నగరం ప్రపంచ స్థాయిలోనే ఒక గుర్తింపు వచ్చిదన్నారు. ప్రజలకు మౌలిక వసతుల కల్పనలో భాగంగా ప్రతి వీధికి రోడ్డు కాలువలు నిర్మించడం జరుగుతుందని, నేడు రవీంద్రనగర్‌లో 30 లక్షల రూపాయలు వెచ్చించి సీసీ రోడ్డుకు శంకుస్థాపన చేశామన్నారు. ఈ కార్యక్రమంలో జీవీయంసీ ఇంజనీరింగ్ అధికారులతో పాటు పార్టీ నాయకులు హాజరయ్యారు.

## భక్తులకు ప్రసాదం వితరణ

ఆరిలోవ, మార్చి 9, ప్రభాతవార్త



మహాశివరాత్రి పర్వదినం పురస్కరించుకొని రాత్రంతా జాగారం చేసి పుణ్యస్నానాలు చేసేందుకు సముద్ర తీరానికి వచ్చే భక్తులకు స్థానిక 9వ వార్డు జోడుగుళ్ళ పాలెం వద్ద శనివారం ప్రసాదం వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా వార్డు ఇంచార్జు బుడుమూరి గోవింద్ హాజరై ఆయన చేతుల మీదుగా భక్తులకు ప్రసాదం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కొత్తమాంబఅమ్మవారి ఆలయ కమిటీ సభ్యులు చిన్న అప్పారావు, గరుమూర్తి, నల్ల ఈశ్వరరావు, కొన్న పకీర్, బట్టన రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## 60వ వార్డులో చిల్డ్రన్స్ పార్క్‌ను ప్రారంభించిన ఆడారి ఆనంద్‌కుమార్



విశాఖపట్నం, మార్చి 9, ప్రభాతవార్త

వుడా కాలనీలో 60వ వార్డులో వార్డ కార్పొరేటర్ పి వి సురేష్ ఆధ్వర్యంలో 70లక్షల రూపాయల వ్యయంతో హెచ్పీసీఎల్ సౌజన్యంతో అభివృద్ధి చేసిన చిల్డ్రన్స్ పార్క్ ను పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్ పాల్గొని ప్రారంభించారు రిబ్బన్ కత్తిరించి శిలాఫలకాన్ని ఆవిష్కరించి పార్కును ప్రారంభించారు. అదే విధంగా షెటిల్ ఆడి సెటిల్ కోర్టును వాకింగ్ ట్రాక్ ని కూడా ప్రారంభించడం జరిగింది ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నివాసాల మధ్య పిల్లలు పెద్దలు సౌకర్యార్థం ఇంతటి చక్కని ఆహ్లాదకరమైన పార్కును నిర్మించిన హెచ్పిసి ఎల్ యాజమాన్యానికి ఆయన అభినందనలు తెలిపారు. పిల్లలు పెద్దలు ఆరోగ్య ంగా ఉత్సాహంగా ఉండాంటే పార్కులు ఎంతో అవసరమని ఆయన తెలిపారు.



కాలనీ లో పార్కులు అభివృద్ది చేయడం వల్ల పిల్లలు ఆదేవిధంగా పెద్దలు మధ్య స్నేహపూరిత వాతావరణం ఐక్యత పెంపొందుతాయని ఆయన తెలిపారు. నియోజకవర్గంలో మిగిలి ఉన్న అభివృద్ధి పనులు కూడా త్వరలోనే చేయడం పూరి తచేయ డం జరు గుతంది అని అన్నారు. ఈకార్యక్రమంలో కార్పొరేటర్ బల్ల లక్ష్మణరావు, వైయస్సా టియుసి అధ్యక్షు లు పుర్రె సురేష్ హెచ్పిసిఎల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వి రతన్‌రాజు, జనరల్ మేనేజర్ జి కిరణ్ కుమార్ పిఆర్వోసిఎస్ఆర్ హెడ్ ఎం కాళీ, యు ఎల్ నరసింహం, వివిధ వార్డుల కార్పొరేటర్లు అధ్య క్షులు మండల పార్టీ అధ్యక్షులు జేసిఎస్ కన్వీనర్లు,సచివాలయం కన్వీనర్లు, పార్టీ సీనియర్ కార్యకర్తలు అభిమానులు హెచ్పిసీఎల్ ప్రతినిధులు స్థానిక ప్రజలు పిల్లలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## తూర్పు నియోజకవర్గంలో రాష్ట్ర టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి పట్టాభిరామ్ ప్రచారం నిర్వహణ

### ఎమ్మెల్యే అభ్యర్థి వెలగపూడి, ఎంపీ అభ్యర్థిగా శ్రీభరత్‌ని గెలిపించాలని పిలుపు

విశాఖపట్నం, మార్చి 9, ప్రభాతవార్త



విశాఖ తూర్పు నియోజకవర్గం పరిధిలో ఎంవిపి కాలనీలో అంజయ్యనగర్ లో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి పట్టాభిరామ్ ప్రచారం నిర్వహించారు. విశాఖ తూర్పు నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి గా వెలగపూడి రామకృష్ణబాబు , ఎంపీ అభ్యర్థిగా మతుకుమిల్లి శ్రీభరత్ ని గెలిపించాలని ఆని ఆయన కోరారు.. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ జనసేన గెలుపు ఇక్కడ వెలగపూడి , శ్రీభరత్ గెలుపు ఖాయమని చెప్పారు. ఈకార్యక్రమంలో నెక్కంటి సత్తిబాబు పూజపాటి రాజు, కళావతి, వీరస్వామి, శ్రీను, కోదండ, నరేంద్ర వాసు, దేముడు బాబు తదితరులు పాల్గొన్నారు.

## 48వ వార్డులో అభివృద్ధి పనులు పరిశీలించిన కెకె రాజు

విశాఖపట్నం, మార్చి 9, ప్రభాతవార్త



విశాఖ ఉత్తర నియోజకవర్గంలో పరిధిలో అభివృద్ధి పనులు పరిశీలనలో భాగంగా 48వ వార్డు శ్రీనివాసనగర్ ఇంచార్జి నీలి రవి తో కలిసి విస్తృత స్థాయి పర్యటన చేపట్టారు కొండవాలు ప్రాంతంలో జరుగుతున్న సీసీ రోడ్లు డ్రైన్లు మెట్లు పలు అభివృద్ధి పనులను కె కె రాజు నేరుగా పరిశీలన చేశారు.ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రత్యేక చర్యలు చేపట్టారని అన్నారు.



ఈకార్యక్రమంలో కర్రి రామారెడ్డి సత్యనారాయణ రెడ్డి రుత్తుల రాంబాబు పి పద్మా, పార్వతి, హేమంత్ కుమార్, కండిపల్లి శ్రీను, జాన్సన్ జికె మహేష్ పి గోపి, గెలాక్సీ శ్రీను, జి అప్పారావు, రామునాయుడు, ఆర్ వి అప్పారావు కె రాము, కభరత్ కె దేముడు వరుణ్ గంజి శ్రీను, రాగతి రాజు, సీరం నూక రాజు సింహాద్రి ఎల్లాజీ ఈశ్వర్ రాజు, సతీష్, జగల్ రమణ, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## భారతీయ ఫ్యాషన్ ప్రదర్శన

ఆరిలోవ, మార్చి 9, ప్రభాతవార్త



నూత్రా ఎగ్జిబిషన్ వారు బీచ్ రోడ్డులోని నోవాటెల్ హోటల్ నందు ఈ నెల 9,10 తేదీలలో రెండు రోజుల పాటు ఎగ్జిబిషన్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భారతదేశంలోని వివిధ నగరాల్లో తమ ప్రదర్శనలను నిర్వహించట ద్వారా భారతీయ ఫ్యాషన్లకు ఒక అద్భుతమైన ప్రాముఖ్యం కలిగిస్తున్నారు. ఎగ్జిబిషన్ నందు దుస్తులు, గౌన్లు, చీరలు, పాదరక్షలు, ఉపకరణాలు మరెన్నో విభిన్న డిజైనర్ ఉత్పత్తులను ప్రదర్శిస్తున్నారు. ఈ సూత్రా ఫ్యాషన్ ఎగ్జిబిషన్ నందు దేశంలోని వివిధ ప్రాంతాల నుండి 40మంది కంటే ఎక్కువ మంది ఎగ్జిబిటర్లు తమ ఉత్పత్తులను ప్రదర్శిస్తారన్నారు.

## ఘనంగా ఉపవాస ప్రార్థనా కూడిక

జగదాంబ, మార్చి 9, ప్రభాతవార్త



కైలాసపురంలో ఉన్న గ్రేస్‌బాప్టిస్టు టెంపుల్ చర్చి ఆవరణలో గత రాత్రి 9 గంటల నుండి తెల్లవారుజాము 4గంటలవరకు ఉపవాస కూడికను చర్చి పాస్టర్ పాల్ విక్టర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా చర్చిపాస్టర్ పాల్ విక్టర్ మాట్లాడుతూ ఉపవాస ప్రార్థనలో సంఘం ఆధ్వర్యంలో పలు అంశాలను ప్రార్థనలో ఎత్తిపట్టుకుని దేవునికి మొరపెట్టారు. ఇప్పటి వరకు సంఘం ద్వారా జరిగిన సేవాకార్యక్రమాలతోపాటు ఈనెల 8వ తేదీన ఉపవాస ప్రార్థనా కూడికను నిర్వహించారు. ఈ ఉపవాస ప్రార్థనల్లో సంఘ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. దీంతోపాటు ఈనెల 24వతేదీన రివైవల్ వీక్‌ను నిర్వహిస్తున్నారు. దీనిలో భాగంగాఈనెల 24 నుండి 31వ తేదీ వరకు, మార్చి 29 నుంచి30 వరకు, శుక్రవారం, శనివారం బ్రదర్ ఆగస్టిన్ పాల్గొంటారు.ఏప్రిల్7వ తేదీన పెదకాద గ్రామంలోగల ట్రినిటీ బాప్టిస్టు చర్చిలో ఆరాధన దీనిలో వక్తలుగా బ్రదర్ ఆగస్టిన్,పొద్దుటూరు పాస్టర్ పీటర్ దైవ వాక్య సందేశం ఇస్తారు.మే 6న జరగనున్న చిల్డ్రన్ అండ్ యూత్ క్యాంప్, మే 29న ఉమన్స్ రిట్రీట్,ఆదేరోజు కుట్టుమిషన్లపంపిణీ జరుగుతుందని తెలిపారు. తదితర విషయాలపై ఈ ఉపవాస ప్రార్థనా కూడికలో పాల్గొన్న పాస్టర్లు, దైవ సేవకులు పాస్టర్ పాల్‌విక్టర్, సువార్తికులు తదితరులు దేవునికి ప్రార్థించారు.

## 14నుంచి గీతం బయోమెడికల్ డివైజ్ హ్యాకథాన్

విశాఖపట్నం మార్చి 9, ప్రభాతవార్త

గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలోని స్కూల్ ఆఫ్ టెక్నాలజీ, గీతం ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్ అండ్ రీసెర్చ్ (జిమ్సర్) సంయుక్త నిర్వహణలో మార్చి 14, 15 తేదీలలో బయోమెడికల్ డివైజ్ హ్యాకథాన్ (బయోమెడ్ భారత్-2024) నిర్వహిస్తున్నట్లు గీతం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ దయానంద సిద్ధవట్టం తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్యరంగం అవసరాలను గుర్తించి నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని దేశీయంగా అభివృద్ధి చేయడానికి యువతను ప్రోత్సహించే ఉద్దేశంతో జాతీయ స్థాయిలో ఈ హ్యాకథాన్ ను నిర్వహిస్తున్నామని వెల్లడించారు. దేశంలోని గుర్తింపు పొందిన విద్యా సంస్థలలో ప్రస్తుతం పూర్తి కాలపు అండర్ గ్రాడ్యుయేట్ పోస్ట్ గ్రాడ్యుయేట్ కోర్సులు అభ్యసిస్తున్న వారు మరియు పరిశోధక విద్యార్థులు (పిహెచ్‌డి విద్యార్థులు) ఈ హ్యాకథాన్ పోటీలలో పాల్గొనడానికి అర్హులు అని తెలిపారు. ఈనెల 15వ తేదీ న జరిగే ఫైనల్ లో విజేతలను ఎంపిక చేసి ప్రథమ బహుమతిగా రూ. అక్షరపాయలు నగదు ను అందజేస్తామన్నారు. అలాగే తరువాతి స్థానాలలో నిలిచిన వారికి రూ. 50వేల చొప్పున నగదు బహుమతి అందిస్తామని వెల్లడించారు పూర్తి సమాచారం కోసం హెచ్‌టిటిపిఎస్: బైమెడ్‌భారత్.గీతం.ఈడు. పరిశీలించాల్సిందిగా సూచించారు.

## రేపు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి పర్యటన

### మండల పరిషత్ అభివృద్ధి అధికారి లాలం సీతయ్య



కొయ్యూరు, మార్చి9, ప్రభాతవార్త

ఈనెల11న సోమవారం మండలంలో పాడేరుఎమ్మెల్యే కొట్టగుల్లిభాగ్యలక్ష్మి పర్యటిం చనున్నట్లు ఎంపిడిఒ లాలంసీతయ్య శనివారం ఒకప్రకటనలో తెలిపారు. మండలంలోని కంఠా రం గ్రామసచివాలయ భవనాన్ని, అలాగే రైతు భరోసా కేంద్రాలను ప్రారంభించనున్నట్లు ఎంపి డిఒ వివరించారు. ఈ కార్యక్రమానికి సంభంధిత శాఖల అధికారులతోపాటు,మండలప్రజాప్రతినిధులు హాజరవనున్నట్లు ఎంపిడిఒ సీతయ్య వివరించారు.

## అరకులోయలో ఘోర రోడ్డు ప్రమాదం

### మూడు ద్విచక్ర వాహనాలు ఢీ- ఐదుగురు మృతి దుమ్మగుడి వద్ద ఘటన -జాతరకు వెళుతూ ప్రమాదం

అరకులోయ, మార్చి 9, ప్రభాతవార్త



అరకులోయ మండలం లో శుక్రవారం రాత్రి ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. మహాశివరాత్రి సందర్భంగా జాతరకు వెళ్ళి వస్తున్న మూడు ద్విచక్రవాహనాలు అదుపుతప్పి ఢీ కొన్నాయి. ఈ ప్రమాద సంఘటనలో ఐదుగురు మృతి చెందగా, మరో నలుగురు తీవ్రంగా గాయపడ్డారు. ఈ సంఘటన అరకులోయ మండలంలో తీవ్ర విషాదాన్ని నింపింది. దీనికి సంబందించి వివరాలిలా ఉన్నాయి. అరకులోయ మండలంలోని మాదల పంచాయతీ నందివలస గ్రామంలో మహాశివరాత్రి సందర్భంగా జాతర జరిగింది. ఈ జాతరకు వెళ్లి వస్తున్న మూడు ద్విచక్రవాహనాలు మాదల పంచాయతీ పరిదిలోని దుమ్మగు డ్రి వద్ద అదుపుతప్పి ఢీ కొన్నాయి. ఈ సంఘటనలో చినలబుడు గ్రామానికి చెందిన బురిడి హరి (17), గొల్లోరి అమలా కాంత్ (13), లోతేరు గ్రామానికి చెందిన త్రినాధ్ (32), భార్గవ్ (6) మృతి చెందారు. అలాగే ఈ ఘోర సంఘటనలో తీవ్రంగా గాయపడిన జి సింహాద్రి (35) విశాఖ కెజిహెచ్ కు తరలిస్తుండగా మార్గమద్యలో మృతి



చెందారు. కాగా ఈ ఘోర రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన మరో నలుగురు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఇదిలా ఉండగా ఘోర రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కుటుంబాలను, ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న క్షత గాత్రులను శనివారం స్థానిక ఎమ్మెల్యే చెట్టి ఫాల్గుణ, టిడిపి అరకు అసెంబ్లీ అభ్యర్థి సివేరి దొన్నుదొర, సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కిల్లో సురేంద్ర, టిడిపి అరకు అసెంబ్లీ రెబల్ అభ్యర్థి సివేరి అబ్రహం, పెదలబుడు మేజర్ పంచాయతీ సర్పంచ్ పెట్టెలి దాసుబాబు తదితరులు పరామర్శించారు. అలాగే ప్రమాద సంఘటనను తెలుసుకున్న వైసిపి అరకు అసెంబ్లీ సమన్వయకర్త రేగం మత్స్యలింగం తన ప్రగాడ సానుభూతిని తెలియపరిచారు.

## బంద్ కు టిడిపి సంపూర్ణ మద్దతు

### టిడిపి అరకు పార్లమెంట్ అధ్యక్షులు కిడారి శ్రావణ్ కుమార్




అరకులోయ, మార్చి 9, ప్రభాతవార్త

ఆదివాసీల నిరుద్యోగుల సమస్యలపై నేడు జరగబోయే బంద్ కు టిడిపి పార్టీ సంపూర్ణ మద్దతు ఇస్తున్నట్లు ఆ పార్టీ అరకు పార్లమెంట్ అధ్యక్షులు కిడారి శ్రావణ్ కుమార్ తెలిపారు. శనివారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ ఆదివాసుల నిరుద్యోగుల కోసం జరుపుతున్న బంద్ కు తెలుగుదేశం పార్టీ సంపూర్ణ మద్దతు నిస్తుందన్నారు. జిఓ నెంబర్ 3, స్పెషల్ డియస్‌సి సాధనకై చేపడుతున్న బంద్ లో టిడిపి పాల్గొంటుం దన్నారు. వైసిపి ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి గిరిజనులకు అన్ని విదాలుగా అన్యాయం జరుగు తూనే ఉందన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో గిరిజన నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలన్న ఉద్దేశ్యంతో టిడిపి పార్టీ జిఓ నెంబర్ 3 ను తీసుకువచ్చి గిరిజన ప్రాంతంలో గిరిజన నిరుద్యోగుల చేత భర్తీ చేసి ఉపాది అవకాశాలు కల్పించినట్లు తెలిపారు. అయితే వైసిపి ప్రభుత్వం ఏర్పడిన వెంటనే జిఓ నెంబర్ 3 ను తొలగిస్తే దాని మీద రివ్యూ పిటిషన్ వెయ్యలేని దౌర్భాగ్య స్థితిలో ఉందని, అదే విదంగా వైసిపి ప్రభుత్వం ఏర్పడి ఐదేళ్ళు కావస్తున్నా ఒక్క స్పెషల్ డిఎస్సీ కూడా తియ్యలేని పరిస్థితి లో ప్రభుత్వం ఉందని చెప్పారు. తెలుగుదేశం పార్టీ అదికారం లోకి వచ్చిన వెంటనే జివో నెంబర్ 3 ను తీసుకువచ్చి స్పెషల్ డిఎస్సీ, ఇతరత్రా ఉపాది అవకాశాలు గిరిజనులకు కల్పిస్తుందని ఆయన చెప్పారు.

## పుస్తక రచన, పఠనం అలవాటుగా మారాలి : డాక్టర్ బొత్స ఝాన్సీ

విశాఖపట్నం, మార్చి 9, ప్రభాతవార్త




ప్రొఫెసర్ విశ్వేశ్వరరావు చెనమల్లు , సీతం ఇంజినీరింగ్ కళాశాల ప్రొఫెసర్ ఎన్ సతీష్‌కుమార్ లు రచించిన ది మేజర్ థీమ్స్ అండ్ కన్సర్న్స్ ఆఫ్ ఇండియన్ కా ంపస్ నోవెల్ అనే పుస్తకాన్ని పార్లమెంట్ మాజీ సభ్యు లు డాక్టర్ బొత్స ఝాన్సి లక్ష్మి సీతం ఇంజనీ రింగ్ కళాశాల డైరెక్టర్ డా మజ్జి శశిభూషన్ రావు , ధీర ఫౌండేషన్ అధ్యక్షులు డా.బొత్స సందీప్ బాబు చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగిందిఐఐటి, నిట్ వంటి పెద్ద విద్యాసంస్థలలో విద్య ను అభ్యసించిన రచయతలు క్యాంపస్ లలో తమ అనుభవాలను నవలల రూపంలో రూపొందించారు. ఆయా నవలల్లో భ్యావితరాలకు ఉపయోగపడు విషయాలను క్రోడికరించి, వాటిని తొమ్మిది భాగాలుగా వర్గాకరించి ప్రస్తుత పుస ్తకం రచించడం జరిగింది. ఈసందర్భంగా డా. బొత్స ఝాన్సి లక్ష్మి రచయితలను అభినందిస్తూ మరిన్ని పుస్తకాలను రచించాలని కోరారు. పుస్తక రచన , పుస్తక పఠనం అలవాటు చేసుకోవాలని కోరారు. ఈపుస్తకం ముమ్ము ందు ఐఐటి, నిట్ వంటి పెద్ద విద్యాసంస్థలో చాలా విషయాలు చాలా చక్కగా పొందుపరచారని పేర్కొంటు డా. బొత్స సందీప్ బాబు రచయితలను అభినందించారు ఈపుస్తకావిష్కరణ కార్యక్రమంలో రఘు ఇంజనీరింగ్ కాలేజీ అధ్యాపకులు, రోహిణ చెనమల్లు, వసంత హైస్కూల్ సైన్స్ టీచర్ సిరిపురపు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## ఆసియాలో మరో కొత్త ప్రీమియం ఎక్స్‌పీరియన్స్ స్టోర్ ప్రారంభం

జగదాంబ, మార్చి9, ప్రభాతవార్త

భారత దేశంలో అతిపెద్ద ఎలక్ట్రానిక్స్ కంపెనీ సామ్‌సంగ్, బెంగుళూరులోని మాల్ ఆఫ్ ఆసియాలో మరో కొత్త ప్రీమియం ఎక్ స్పిరియన్స్ స్టోర్‌ను ప్రారంభించింది. విక్రయాలు, సేవలకోసం వన్‌స్టాప్ షాప్‌గా రూపొందించబడిన ఈ స్టోర్ వినియోగదారులకు ఆకర్షణీయమైన అనుభవాలను అందిస ుంది. దీనితో అనుసంధానించబడిన కనెక్టెడ్ డివైజ్ ఎకోసిస్టమ్-సామ్‌సంగ్‌స్మార్ట్ థింగ్స్, ఆయా ఉత్పాదనల ప్రదర్శనతోపాటు వివిధరకాల ఆకర్షణీయమైన కార్యకలాపాలను కూడా అందిస్తుంది. కొత్త ప్రీమియం ఎక్స్‌పీరియన్స్‌స్టోర్, మాల్ ఆప్ ఆసియా 1200 చదరపు అడుగుల విస్తీర్ణంలో బెంగుళూరు ఉత్తర ప్రాంతాలలలోనికస్టమర్ల అవసరాలకు అనుగుణంగా సామ్‌సంగ్ ఉత్పత్తులుమరియు సేవల సమగ్రశ్రేణిని అందిస్తుంది. స్టోర్‌లోకి వచ్చే వినియోగదారులు పరిమితకాలపుఆఫర్‌గా హామీ ఇవ్వబడిన బహుమతులు, 2ఎక్స్ లాయల్టీ పాయింట్‌లు 15వేల రూపాయల పైబడి ఉన్న అన్ని లావాదేవీలపై ఎంపిక చేయబడిన గెలాక్సీ పరికరాలతో రూ.2,999కి గెలాక్సీ బడ్‌స ఎఫ్ఇని పొందుతారు.రూ.20 వేలు విలువైన సామ్‌సంగ్ ఉత్పత్తులను కొనుగోలుచేసే మొదటి 200 మంది కస్టమర్‌లు ఎర్లీబర్డ్ బహుమతులను పొందుతారు.నగరంలో మా ఫ్లాగ్‌షిప్ ఎక్స్‌పీరియన్స్ సెంటర్ సామ్సంగ్ ఒపెరా హౌస్‌కి ఆరేళ్ళ అద్భుతమైన స్పందనను అనుసరించి, బెంగుళూరులోని మాల్‌ఆఫ్ ఆసియాలో మరో ప్రీమియం ఎక్స్‌పీరియన్స్ స్టోర్‌ను పరిచయం చేయడం పట్ల మేం సంతోషిస్తున్నామని శాంసగ్ ఇండియా డి2సి బిజినెస్ వైస్‌ప్రెసిడెంట్ సుమిత్ వాలియా చెప్పారు.

## విద్యార్థులు అత్యున్నత శిఖరాలు అధిరోహించాలి




జగదాంబ, మార్చి 9,ప్రభాతవార్త

విద్యార్థులు అత్యున్నత శిఖరాలను అధిరోహిం చాలని ఆచార్య పిఎస్ అవధాని పేర్కొన్నారు. శనివారం అక్కయ్యపాలెం మెయిన్‌రోడ్డుగల వేదిక ఫంక్షన్‌హాల్‌లో వాగ్ధేవి పాఠశాల ప్రిన్సిపాల్ ఎంవి వి సత్యనారాయణ, వైస్‌ప్రిన్సిపాల్ ఎంఎస్ ఎల్ శైలజ ఆధ్వర్యంలో పదోతరగతి విద్యార్థుల వీడ్కోలు సభలో ఆయన పాల్గొని మాట్లాడారు.పోటీ ప్రపంచాన్ని ఎదుర్కొంటు విద్యార్థులైన మీరంతా అత్యు న్నత శిఖరాలు అధిరోహించాలన్నారు. గౌరవ అతిధి వంకాయల సన్యాసిరాజు మాట్లాడూత ర్యాంకులకు చిరునా మాగా నిలిచిన వాగ్దేవి పాఠశాల కీర్తిని దిగంతాలకు తెలిసేలా విద్యార్థులకు పిలుపునిచ్చారు.ప్రత్యేక ఆహ్వాని తులుగా రమేష్‌చంద్ జైన్, ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎంవిరాజశేఖర్ తదితరులు పాల్గొన్నిసంగించి, విద్యార్థులకు ఆశీస్సులు అందచేసి ఉత్తమ విద్యార్థులుగా ఎదగాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని అలరించాయి.ఈ సందర్భంగా నిర్వహించిన మహిళా దినోత్సవంలో భాగంగా ఉపాధ్యాయినీలు, ఉపాధ్యాయులను,విధులు నిర్వహిస్తున్న మహిళలను అందరి సమక్షంలో పాఠశాల ప్రిన్సిపాల్ ఎంవివి సత్యనారాయణ, వైస్‌ప్రిన్సిపాల్ ఎంఎస్‌ఎల్ శైలజ ఘనంగా సత్కరించారు.ఈ కార్య క్రమంలో ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎంవి.రాజశేఖర్ పాల్గొన్నారు.

## కన్నుల వైకుంఠంగా సాగిన మహాశివరాత్రి రథోత్సవం

### రథాన్ని లాగడానికి పోటెత్తిన భక్తజన సందోహం -రెండో రోజు కొనసాగిన అన్నదానం



రాజవొమ్మంగి, మార్చి 9, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగి మండలం జెడ్డంగిలో మహాశివరాత్రి ఉత్సవాల నేపద్యంలో శుక్రవారం రాత్రి శ్రీశ్రీశ్రీ భ్రమరాంబికా సమేత మల్లిఖార్జునస్వామి ఊరేగింపులో రథోత్సవ కార్యక్రమం కన్నుల వైకుంఠంగా సాగింది. రథానికి ముందు భాగంలో జెడ్డంగికి చెందిన శ్రీవిజయదుర్గా భజనమండలి నిర్వాహకులు కొప్పిలి లక్ష్మి ఆద్వర్యంలో కోలాట ప్రదర్శనలను నిర్వహించారు. శివపార్వతులుతో అగోరాల ప్రదర్శనలు జరిగాయి, బ్యాండు, సాంస్కృతిక కార్యక్రమాలుతో రథోత్సవంలో భక్తులు పోటెత్తారు. రథాన్ని లాగడానికి భక్తులు కోకొల్లలుగా తరలివచ్చారు. కోలాటం, శివపార్వతులు నృత్యప్రదర్శనలు చూస్తూ శివనా మస్మరణతో తన్మయత్వం చెందారు. గ్రామ వీధులు గుండా జరిగిన రథయాత్రలో భక్తులు రథానికి ముందు జలధారను పోసి పరమేశ్వ రునికి పూజలను చేసి హారతులను ఇచ్చారు. అడుగడునా శ్రీశ్రీశ్రీ భ్రమరాంబికా మల్లిఖార్జున స్వామి ఉత్సవమూర్తులకు హారతులను ఇచ్చా



రు.విద్యుత్ అలంకరణ మద్య కోలాటం, వివిద సాంస్కృతిక కార్యక్రమాల మద్య జరిగిన రథోత్సవాన్ని కిక్కిరిసిన భక్త జనులను చూడటానికి రెండు కళ్ళు చాలవేమో అనేలా ఊరేగింపు జరిగింది. శనివారం జెడ్డంగి శివాలయం వద్ధ జెడ్డంగి పంచాయతీ కార్యదర్శి పావని, ఆలయకమిటీ వారు సంయుక్తంగా నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో భారీ ఎత్తున భక్తులు పాల్గొని స్వామి ప్రసాదంగా బోజనాలను చేసారు. సచివాలయ వ్యవసాయ సహాయకులు ప్రవీణ్, వలంటీరు, కమిటీ బదిరెడ్డి శ్రీధర్, కాళ్ళకూరి రాంబాబు, గుడివాడ రాజేష్, అడపా సాయి. అడపా రాజా, కురుముళ్ళ వెంకటరమణ, అడపా వరప్రసాద్, చిలకచర్ల వీరబాబు, వలంటీర్లు పాల్గొని భక్తులకు బోజనాలు, త్రాగునీటిని అందించారు. జెడ్డంగి పిహెచ్‌సి వైద్యాదికారులు డా.యామినిప్రియ, డా.నాగార్జున పర్యవేక్షణలో ఆలయం వద్ద వైద్యశిబిరం జరిగింది. రోగులుకు వైద్యసేవలను చేస్తూ సికెల్‌సెల్ ఎనీమియా రక్తపరీక్షలకు కూడా వైద్యసిబ్బంది చేసారు. ఈకార్యక్రమంలో కె.శేషారత్నం, పి.మంగయ్యమ్మ, యం.లక్ష్మి. యం.లోవరాజు. కె.భవాని, డి.మల్లేశ్వరి, జె.శ్రీనివాస్ పాల్గొన్నారు. ఆదివారం ఆలయకమిటీ, హెడ్‌కానిస్టేబుల్ విశ్వా కిషోర్‌లచే అన్నదానం కార్యక్రమం జరుగనుంది. సోమవారం జెడ్డంగికి చెందిన చంద్రపాటి శ్రీనివాసరావు, గంగిరెడ్ల నాగబాబు వారిచే అన్నదానం జరుగుతుందని కమిటీ తెలిపారు.

## 11న రాజవొమ్మంగిలో ఇంటిపట్టాలు పంపిణీ

### మండల వైసిపి కన్వీనరు శింగిరెడ్డి రామకృష్ణ

రాజవొమ్మంగి, మార్చి 9, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగి మండలపరిషత్ కార్యాలయం వద్ధ 11 తేదీ సోమవారం మండలపరిషత్ కార్యాలయం వద్ధ రెవిన్యూ, గృహ నిర్మాణశాఖ వారితో యంపిపి గోము వెంకటలక్ష్మి, జెడ్‌పిటిసి వడుగుల జ్యోతి, ప్రజాప్రతినిధులు చేతులుమీదుగా ప్రభుత్వ పథకంలో మంజూరైన ఇళ్ళకు పట్టాలను పంపిణీ చేయడం జరుగుతుందని మండల సొసైటీ కన్వీనర్ శింగిరెడ్డి రామకృష్ణ తెలిపారు. ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొనాలను రామకృష్ణ కోరుతున్నారు.

## 12న ఉన్నతిలో నిరుద్యోగ యువతీ యువకుల జీవనోపాధికి ఇంటర్వ్యూలు

### ఎంపిడిఓ ఎల్.యాదగిరేశ్వరరావు

రాజవొమ్మంగి, మార్చి 9, ప్రభాతవార్త

అల్లూరి జిల్లా రాజవొమ్మంగి మండల పరిషత్ కార్యాలయంలో ఈనెల 12 తేదీన నిరుద్యోగ యువతీ, యువకులకు ఉపాధిహామీలో ఉన్నతి కార్యక్రమంలో ఇంటర్వ్యూలను నిర్వహించడం జరుగుతుందని యంపిడిఓ యల్. యాదగి ేశ్వరరావు తెలిపారు. గిరిజన, గిరిజనేతరులు అందరూఈఇంటర్వ్యూలకు హాజరుకావచ్చునని యంపిడిఓ అన్నారు. ఉపాధిహామీలో 100 రోజులు పనిదినాలు పూర్తి చేసుకున్నవారికి మొదటి ప్రాదాన్యతను ఇవ్వడం జరుగుతుందన్నారు. ఇంటర్వ్యూకు హాజరై ఎంపిక చేసుకున్న రంగంలో శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. శిక్షణలో ఉపాధిహామీ అలవెన్సు ఇవ్వనున్నారన్నారు. ఇంటర్వ్యూకి వచ్చేట ప్పుడు పాస్‌పోటోలు, ఆధార్, రేషన్, ఉపాధిహామీ జాబ్‌కార్డులు, కులద్రువపత్రంను తీసుకుని రావాల న్నారు. ఈకార్యక్రమంలో యంపిడిఓ యల్.యాదగిరేశ్వరరావు, ఏపిఓ సురేష్‌కుమార్ పాల్గొన్నారు.

## నేడు రాష్ట్ర బంద్‌ను విజయవంతం చేయండి

రాజవొమ్మంగి, మార్చి 9, ప్రభాతవార్త



గిరిజనుల హక్కులు అమలు కోసం 10 తేదీన చేపట్టిన రాష్ట్ర బంద్‌ను విజయవంతం చేయాలని రాజవొమ్మంగి మండల గిరిజన సంఘ అద్యక్షులు కుంజం జగన్నాథం, కార్యదర్శి కోండ్ల సూరిబాబు కోరారు. బంద్ విజయవంతం చేయాలని రాజవొమ్మంగిలో గిరిజన సంఘ నాయకులు షాపుల యజమానులను శనివారం జరిగిన ప్రచారంలో కోరారు. ఈసందర్భంగా కుంజం జగన్నాథం మాట్లాడుతూ జీవోనెంబరు.3ని పునరుద్ధరణ, గిరిజన సంఘాలు , హక్కులు చట్టాలను పూర్తిగా అమలు చేయాలన్నారు. కోండ్ల సూరిబాబు మాట్లాడుతూ గిరిజన ప్రాంతంలో నూటికి నూరుశాతం ఉద్యోగాలు గిరిజనులకే ఇవ్వాలన్నారు. గిరిజన సంఘ నేతలు, ఆదివాసీ జేఏసి, ప్రజాసంఘాలు బందుకు పూర్తిగా సహకరించాలనిపిలుపు నిచ్చారు. ఈకార్యక్రమంలో కుంజం జగన్నాథం, కోండ్ల సూరిబాబు, గిరిజన సంఘ నాయకులు పాల్గొన్నారు.

## 'బోడిదొర' మరణం.. ఎంతో విచారకరం..!

### మృతదేహం వద్ద ఘన నివాళులర్పించిన కొట్టగుల్లి సుబ్బారావు

కొయ్యూరు, మార్చి9, ప్రభాతవార్త



మన్యంవీరుడు అల్లూరిసీతారామరాజు ప్రధాన అనుచరుడైన గాంమల్లుదొర మనవడు బోడిదొర గతకొంతకాలంగా అనారోగ్యంతోబాధపడుతూ చికిత్సపొంది, ఎట్టకేలకు శుక్రవారం రాత్రి మృతిచెందడంతో పలువురు నేతలు, ప్రజాసం ఘాల ప్రతినిధులు విచారం వ్యక్తంచేస్తున్నారు. ఈమేరకు శనివారం మండలంలోని లంకవీధి గ్రామానికివెళ్లిన పాడేరు టిడిపి మాజీఅధికాం ప్రతినిధి, అల్లూరిసీతారామరాజు జాతీయయువజనసంఘ ఉపాధ్యక్షుడు కొట్టగుల్లి సుబ్బారావు, తదితరనేతలు బోడిదొర మృతదేహంవద్ద ఘనంగా నివాళులర్పించారు. బోడిదొరను బతికించుకోవడానికి అందరూ ఎంతో శ్రమించారని, అయినప్పటికీ ఫలితం దక్కలేదని కొట్టగుల్లిసుబ్బారావు తీవ్రవిచారం వ్యక్తంచేసారు. బోడిదొర మృతితో ఓ స్వాతంత్ర్యసమరయోధుని కుటుంబీకుడ్ని కోల్పోయినట్టయిందని ఆయన ఆవేదన వ్యక్తంచేసారు. ఈ కార్యక్రమంలో అల్లూరి సీతారామరాజు యువజనసేవాసంఘం కోశాధికారి శ్యామలవరలక్ష్మి, శివంగినాగేశ్వర్రావు, ఆడారి నాగసత్యనారాయణ, చిట్టిబాబు, మొట్టడంఅశోక్, టిడిపినేత కాకూరుచంద్రరావు, మాకాడబూర్గులయ్య, పిడి అంబటినూకరాజు, జనసేనపార్టీ నుండి ప్రకాష్, ఐటిడిపి మండల ఇన్‌ఛార్జి కురుజుశ్రీనుబాబు తదితరులు బోడిదొర మృతదేహంవద్ద పూలమాలలు ఉంచి నివాళులర్పించారు. కాగా బోడిదొర విశాఖపట్నం కెజిహెచ్‌లో చికిత్సపొందుతున్న సమయంలో కొట్టగుల్లిసుబ్బారావు పరామర్శించి, రూ.20వేలు ఆర్థికసాయమందించిన విషయం విధితమే.

## సమరయోధుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకుంటుంది

### 'బోడిదొర' మృతిపట్ల ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి దిగ్భ్రాంతి

కొయ్యూరు, మార్చి9, ప్రభాతవార్త




మన్యంవీరుడు అల్లూరి సీతా రామరాజు ప్రధాన అనుచరుడైన గాంమల్లుదొర మనవడైన బోడిదొర అనారోగ్యంతోబాధపడుతూ ఎట్టకేలకు శుక్ర వారం మృతిచ ందడంపై పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసారు. ఈమేరకు ఆమె హుటా హుటిన శనివా రం మండలంలోని లంకవీధి గ్రామానికివెళ్లిన ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి, బోడిదొర పార్థివదేహంవద్ద పుష్పగుచ్ఛంఉంచి ఘననివాళులర్పించారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యేభాగ్యలక్ష్మి మాట్లాడుతూ-బోడిదొర మృతి తనను ఎంతో కలచివేసిందన్నారు. స్వాతంత్ర్యసమరయోధుల కుటుంబీల సంక్షేమార్ధం వైసిపిప్రభుత్వం ఎన్నో చర్యలు చేపట్టిందన్నారు. గాంగంటందొర, మల్లుదొర వారసులను ప్రభుత్వం అన్నివిధాలా ఆదుకుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి బడుగురమేష్, స్థానిక సర్పంచ్ బాలకృష్ణ, మాకవరం సర్పంచ్ రాజు, చీడిపాలెం సర్పంచ్ నత్తూరుసోమన్నదొర, వైసిపినాయకులు, ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొని బోడిదొరకు ఘనంగా నివాళులర్పించారు.

## సీతంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ సంబరాలు



మాధవధార, మార్చి 9, ప్రభాతవార్త
స్థానిక సీతం కళాశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి థీమ్ ఇన్‌స్పైర్ ఇంక్లూజన్ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చిన డా.సుష్మ మాటూరు ఎంఎస్(జెన్), మేక్ ప్లాస్టిక్ సర్జరీ మాట్లాడుతూ పురుషులు, స్త్రీలు ఒకే సమీకరణ ద్వారా జీవితంలో విజయవంతం కాగలరని తెలిపారు. కృష్ణ షాపింగ్ మాల్ ప్రొప్రిటర్ నీతా విజ్వాని నూతన వ్యాపారాలు చేయాలని స్త్రీలకు పిలుపు నిచ్చారు. పి.ఉషారాజు డైరక్టర్ అవని ఆర్గానిక్ మాట్లాడుతూ స్త్రీ పురుషులు సమాన కృషితో అభివృద్ధి జరుగుతుందని తెలిపారు. సేంద్రీయ ఆహారం ఆరోగ్యానికి దోహదం చేస్తుందని తెలిపారు. కళాశాల డైరెక్టర్ డా.మజ్జి శశిభూషణరావు మాట్లాడుతూ ఉపాధ్యాయుని అందరికీ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. సీతం కళాశాల ప్రిన్సి పాల్ డా.డి.వి.రామమూర్తి, వైస్ ప్రిన్సిపాల్ సీ.హెచ్.వెంకటలక్ష్మి, డిపార్ట్‌మెంట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ స్టడీస్ హెచ్.ఓ.డి డా.ఎస్.వరూధిని ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. చివరగా అధ్యాపకులకు నిర్వ హించిన పోటీలలో విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమం జాతీయగీతంతో ముగిసింది.

## కొండకరకంలో సీతంలో ఎన్.ఎస్.ఎస్.యూనిట్ ప్రత్యేక శిబిరం



మాధవధార, మార్చి 9, ప్రభాతవార్త
స్థానిక గాజులరేగ పరిధిలో గల సీతం ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన ఎన్.ఎస్.ఎస్.యూనిట్ ప్రత్యేక శిబిరం కొండకరకం గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ప్రారంభమైనది. ఈ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిలుగా సర్పంచ్ రాంబాబు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు లక్ష్మి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథి లక్ష్మి మాట్లాడుతూ విద్యార్థులలో సామాజిక సేవా దృక్పథాన్ని పెంపొందించడానికి ఇటువంటి కార్యక్రమాలు ఎంతగానో ఉపయోగపడతాయని, ప్రతి విద్యార్థి ఎన్.ఎస్.ఎస్.లో చేరాలని పిలుపునిచ్చారు. సీతం కళాశాల డైరెక్టర్ డా.మజ్జి శశిభూషణరావు మాట్లాడుతూ పుస్తకం ద్వారా విద్యనందిస్తే సరిపోదని, ఆచరణాత్మక శిక్షణకు కూడా ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీతం కళాశాల ప్రిన్సిపాల్ డా.డి.వి.రామమూర్తి, ఎన్.ఎస్.ఎస్. ప్రోగ్రామ్ ఆఫీసర్ ఎన్.సతీష్ కుమార్, ఎన్.ఎస్.ఎస్ క్యాడెట్స్, ఉన్నత పాఠశాల విద్యార్థులు హాజరయ్యారు.

## జలధార కిటకిట...



మాధవధార, మార్చి 9, ప్రభాతవార్త
ప్రముఖ పుణ్య స్థలం మాధవధారలో వెలసిన శ్రీభ్రమరాంబ మల్లికార్జున స్వామి ఆలయం శివరాత్రి సందర్భంగా భక్తులతో నిండిపోయింది. శనివారం తెల్లవారి నుండి జలధార భక్తులుతో కిట కిటలాడింది. శివాలయం, మాధవస్వామి ఆలయంను భక్తులు దర్శనం చేసుకున్నారు.

## సత్య కళాశాలలో ముగిసిన ఉద్యోగ నైపుణ్యాలపై వర్క్‌షాప్



మాధవధార, మార్చి 9, ప్రభాతవార్త
స్థానిక తోటపాలెంలో గల సత్య డిగ్రీ, పీజీ కళాశాలలో ఉద్యోగ నైపుణ్యాలపై ఐదు రోజుల పాటు జరిగిన వర్క్ షాప్ ముగింపు కార్యక్రమం జరిగింది. ఈ వర్క్ షాప్‌ను మహీంద్రా ప్రైడ్ క్లాస్ రూం, నాంది ఫౌండేషన్, ఆంధ్రప్రదేశ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ అకాడెమీ వారి సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ వర్క్ షాప్‌లో డిగ్రీ తృతీయ సంవత్సరం విద్యార్థినులకు నాంది ఫౌండేషన్ ట్రైనర్స్ కె.గౌతమ్ శంకర్, పి.వేణు గోపాల్ ఐదు రోజుల పాటు శిక్షణ ఇచ్చారు. ఈ వర్క్ షాప్‌లో బాడీ లాంగ్వేజ్, ప్రొఫెషనల్ గ్రూమింగ్, గోల్ సెట్టింగ్, ఇంటర్వ్యూ స్కిల్స్, గ్రూప్ డిస్కషన్, ఎక్స్టెంపరో స్పీచ్‌లపై శిక్షణ ఇచ్చారు. ఈ రోజు మాక్ ఇంటర్వ్యూ నిర్వహించారు. తదుపరి విద్యార్థినులకు ఈ శిక్షణ సర్టిఫికేట్స్ ను ఇచ్చారు. కళాశాల సంచాలకులు శశి భూషణ రావు మాట్లాడుతూ విద్యార్థినులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, నైపుణ్యాలను పెంచుకొనపోతే ఈ పోటీ ప్రపంచంలో మంచి అవకాశాలను అందిపుచ్చు కొలేమని, కనుక నైపుణ్యాలను పెంపొందించు కొనేందు ఈ క్లాసుల్లో నేర్చుకున్న విషయాలను ప్రాక్టీస్ చేసుకోవాలని అన్నారు. నాంది ఫౌండేషన్ వారికి, మహేంద్ర ప్రైడ్ క్లాస్ రూం వారికి, ఆంధ్ర ప్రదేశ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ అకాడెమీ వారికి ధన్యవాదాలు తెలిపారు. ఈ ట్రైనింగ్ పూర్తి అయిన విద్యార్థినులకు ఈ నెల 21, 23 తేదీలలో 15 కంపెనీలతో జాబ్ మేళాను నిర్వహిస్తారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎం.వి.సాయిదేవమణి, కళాశాల ప్లేస్‌మెంట్ ఆఫీసర్ ఎం.ఉదయ్ కిరణ్, ఆంగ్ల అధ్యాపకులు కె.పుష్పలత విద్యార్థినులు పాల్గొన్నారు.

## భారత నాస్తిక సమాజం సీనియర్ నాయకులు సిహెచ్.ఎఫ్.లాజరస్ మృతి



మాధవధార, మార్చి 9, ప్రభాతవార్త
భారత నాస్తిక సమాజం సీనియర్ నాయకులు సిహెచ్.ఎఫ్. లాజరస్ (70) ఈరోజు ఉదయం 9గం.కు ఒక ప్రైవేట్ ఆసుపత్రిలో మరణించారు. ఆయన విశాఖపట్నంలో భారత నాస్తిక సమాజం మొదటి శిక్షణ తరగతులు నిర్వహించారు. మూఢనమ్మకాలు నిర్మూల కోసం రెండు పుస్తకాలను రచించారు. మూఢనమ్మకాలు నిర్మూల కోసం శాస్త్రీయ సమాజ నిర్మాణం కోసం పని చేశారు. లాజరస్ షిప్ యార్డ్‌లో పనిచేసేవారు. అక్కడ వామపక్ష ఉద్యమాలతో కార్మిక హక్కుల కోసం పోరాటం చేశారు. ఆయనకు భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఆయన మృతదేహాన్ని ఆంధ్ర మెడికల్ కాలేజ్ అనాటమీ డిపార్ట్‌మెంట్‌కి విద్యార్థుల పరిశోధన నిమిత్తం సావిత్రిబాయి పూలే శరీర అవయవదాన సంఘం ఆధ్వర్యంలో ఈరోజు 11గంటలకి అప్పగించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భారత నాస్తిక సమాజం ఆంధ్ర రాష్ట్ర అధ్యక్షులు టి.శ్రీరామ మూర్తి, జిల్లా అధ్యక్షులు వై.నూకరాజు, విజ్ఞానందు, రామ ప్రభు షిప్ యార్డు ఉద్యోగులు బంధువులు, మిత్రులు, మురళీనగర్ వాకర్స్ క్లబ్ మెంబర్స్ పాల్గొన్నారు.

## నక్కపల్లి వివిధ కాలనీలో బాబు ష్యూరిటీ- భవిష్యత్ గ్యారెంటీ



నక్కపల్లి,మార్చి 8, ప్రభాతవార్త
బాబు ష్యూరిటీ- భవిష్యత్తు గ్యారెంటీ అనే కార్యక్రమంలో భాగంగా నక్కపల్లి టిడిపి పట్టణశాఖ ఆధ్వర్యంలో శనివారం విస్తృత ప్రచారం టిడిపి నాయకులు నిర్వహించారు. ఇదిలా ఉండగా కాలనీలోని ప్రతి ఇంటికి బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ అనే సూపర్ సిక్స్ పథకాలపై మండల శాఖ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ ఆధ్వర్యంలో పట్టణ శాఖ అధ్యక్షుడు అద్దూరి లోవరాజు నాయకత్వంలో వివరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మాజీ సర్పంచ్ మీసాల ఉమామహేశ్వరరావు, అల్లాడ తాతారావు, దేవవరపులోవరాజు, కొప్పిశెట్టి లీలాకృష్ణ తదితరులు ఉన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం

### మహిళలను ఘనంగా సత్కరించిన కొట్టగుళ్ల సుబ్బారావు



పాడేరు, మార్చి 9, ప్రభాతవార్త
అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని జి.మాడుగుల మండలంలో స్వలభం, గడుతూరు, వంతాల పంచాయితీలో తెలుగుదేశం పార్టీ విశాఖ ఉమ్మడి జిల్లా అధికార ప్రతినిధి కొట్టగుళ్ల సుబ్బారావు ఆధ్వర్యంలో గ్రామస్థాయి అన్ని సంఘాల మహిళలతో సన్మానించారు. అందులో భాగంగా రాజకీయం నుండి ఎక్స్ మినిస్టర్ మణికుమారి, మార్కెట్ చైర్మన్ విజయరాణి, ఆశా వర్కర్ గౌరవ వేణి, సులభం రాజులమ్మ, సాగిని సత్యవేణి, ద్వాక్రా మహిళలు కుడుముల ఈశ్వరమ్మ, ఎ.ఎన్.ఎం గొల్లేరి లక్ష్మి, కుమ్మరి మంగమ్మ సుమారుగా 15 మహిళలకు ఘనంగా సన్మానించారు. మాజీ సర్పంచ్ కొండబాబు, మండల పార్టీ ప్రెసిడెంట్ మచ్చరాజు, సంస్కృతి విభాగం నాగ అబ్బాయి, జనసేన సంఘం, తెలుగు యువత శంకర్, రామకృష్ణ, బీసీ సెల్ రామకృష్ణ, నీలకంఠ అమ్మ, అధిక సంఖ్యలో గ్రామ మహిళలు పెద్దలు పాల్గొన్నారు.

## ఆన్లైన్ విధానంలో రేషన్ పంపిణీతో రెండు పంచాయితీ ప్రజలకు ఇబ్బందులు

### ఆఫ్లైన్‌లో రేషన్ పంపిణీ చేయాలంటూ వేడుకోలు



గూడెంకొత్తవీధి,మార్చి 9 ప్రభాతవార్త
ఆన్లైన్ విధానంలో రేషన్ పంపిణీ చేయడంతో సిగ్నల్ లేని కారణంగా తాము చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని తమకు ఆఫ్లైన్ విధానంలోనే రేషన్ పంపిణీ చేయాలని గాలికొండ, అమ్మవారి దారకొండ పంచాయితీల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆన్లైన్ విధానంలో రేషన్ పంపిణీ చేస్తుండడంతో రేషన్ సరుకుల కోసం గంటల తరబడి తమ పనులు మానుకొని వెచ్చించాల్సిన పరిస్థితి ఏర్పడిందని మారుమూల గ్రామాలలో సిగ్నల్ అందుబాటులో లేకపోవడంతో సిగ్నల్ ఉన్న ప్రదేశంలోకి వెళ్లి తంబు వేసి రేషన్ సరుకులు తీసుకోవలసిన పరిస్థితి ఏర్పడుతుందని వాపోయారు. కొన్ని సందర్భాల్లో రేషన్ తీసుకోలేని పరిస్థితులు ఎదురవుతున్నాయని రేషన్ అందకపోతే ఆకలికేకలతో అలమటించాల్సివస్తుందని సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి 26 గ్రామాల ప్రజల సమస్యను దృష్టిలో పెట్టుకుని పరిష్కరించాలని కోరారు. లేకుంటే 26 గ్రామాల ప్రజలతో సోమవారం భారీ ఎత్తున కార్యాలయాల ముట్టడించి ధర్నా చేపడతామని గాలికొండ సర్పంచ్ బుజ్జి బాబు, ఇర్మియ 26 గ్రామాల ప్రజలు హెచ్చరించారు.

## నేడు రాష్ట్ర మన్యం బంద్.. మన్యంలో విస్తృత ప్రచారం



పాడేరు,మార్చి9,ప్రభాతవార్త
ఆదివాసీ డిఎస్సి నోటిఫికేషన్ విడుదల చేయాలని, జిఓ నెం.3 పునరుద్ధరణకు రాష్ట్ర ప్రభుత్వం ఆర్డినెన్సు జారీ చేయాలని, ఆదివాసీ మాతృ భాషా వాలంటీర్లకు కొనసాగించాలని, వంద శాతం ఉద్యోగాలు స్థానిక ఆదివాసీలకే కేటాయించాలని డిమాండ్ చేస్తూ ఆదివాసీ గిరిజన సంఘం, ఏజెన్సీ ప్రత్యేక డిఎస్‌సి సాధన కమిటీ ఈ నెల 10న మన్యం రాష్ట్ర బంద్‌కు పిలుపు నిచ్చింది. బంద్ విజయవంతానికి వ్యాపారులు, విద్యార్థులు, ఉద్యోగులు, ఉపాధ్యాయులు, గిరిజన సంఘాలు, వివిధ ప్రజా సంఘాలు బంద్ కు సహకరించి విజయవంతం చేయాలని బంద్ నిర్వాహకులు పిలుపునిచ్చారు. అంతే కాకుండా బంద్‌లో గిరిజనులంతా పాల్గొని జయప్రదం చేయాలంటూ గ్రామాల్లో గిరిజన సంఘం, ప్రత్యేక డిఎస్‌సి సాధన కమిటీ విస్తృతంగా ప్రచారం నిర్వహించారు.

### అఖిల భారత గిరిజన ఉద్యోగుల సంఘం సంపూర్ణ మద్దతు...

ఏజెన్సీ ప్రాంతంలో ఉద్యోగాలు 100శాతం, గిరిజనులకే ఇవ్వాలని, జీఓ నెంబర్.3 చట్టబద్ధతకు రాష్ట్ర ప్రభుత్వం ఆర్డినెన్స్ జారీ చేయాలని డిమాండ్ చేస్తూ మార్చి 10న గిరిజన సంఘం తలపెట్టిన రాష్ట్ర మన్యం బంద్‌కు అఖిల భారత గిరిజన ఉద్యోగుల సంఘం సంపూర్ణ మద్దతు తెలుపుతుందని జిల్లా అధ్యక్షులు ముఖి శేషాద్రి, ప్రధాన కార్యదర్శి బోయపల్లి సింహాచలం పేర్కొన్నారు. ఆదివాసీ నిరుద్యోగ యువకులకు తీవ్ర నష్టం జరుగుతుందని, డి.ఎస్సీ-2024ను వెంటనే రద్దు చేసి, స్పెషల్ డి.ఎస్సీను ఆదివాసీలకు శతశాతం ఉద్యోగాలు కేటాయించే నోటిఫికేషన్ వెంటనే జారీ చేయాలని జిల్లా అధ్యక్షులు ముఖి శేషాద్రి డిమాండ్ చేశారు. డి.ఎస్సీను ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించేది లేదని ఆయన అన్నారు.

### బంద్‌కు ఆదివాసీ జేఏసి, జిఎస్‌యు సంపూర్ణ మద్దతు...

ఏజెన్సీ ప్రాంతంలో ఉద్యోగాలు 100శాతం, ఆదివాసీ లా చేతనే బర్తి చేయాలని, జీఓ నెం.3 చట్టబద్ధతకు రాష్ట్ర ప్రభుత్వం ఆర్డినెన్స్ జారీ చేయాలని డిమాండ్ చేస్తూ మార్చి 10న గిరిజన సంఘం తలపెట్టిన రాష్ట్ర మన్యం బంద్‌కు ఆదివాసి జాయింట్ యాక్షన్ కమిటీ, జిఎస్‌యు సంపూర్ణ మద్దతు తెలుపుతుందని ఆదివాసీ జెఎసీ జిల్లా కన్వీనర్ రామారావు దొర తెలిపారు. ఆదివాసీ నిరుద్యోగ యువతీ యువకులకు తీవ్ర నష్టం జరుగుతుందని, డి.ఎస్సీ-2024ను వెంటనే రద్దు చేసి, స్పెషల్ డి.ఎస్సీ ఆదివాసీ లకు శతశాతం ఉద్యోగాలు కేటాయించే నోటిఫికేషన్ వెంటనే జారీ చేయాలని రామారావు దొర డిమాండ్ చేశారు. ఈ డీఎస్సీను ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించేది లేదని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జెఎసి జిల్లా కన్వీనర్ రామారావు దొర, కిషోర్, మాధవ్, సురేష్ అనిల్ పాల్గొన్నారు.

### రాష్ట్ర మన్యం బంద్ విజయవంతానికి విస్తృత ప్రచారం...

ఆదివాసి గిరిజన సంఘం ఆధ్వర్యంలో పాడేరు మండల కేంద్రంలో మార్చి 10న జరగనున్న రాష్ట్ర మన్యం బందును జయప్రదం చేయాలని పాడేరులో కిరాణా షాపులో ప్రచారం నిర్వహించారు. నాయకులు మాట్లాడుతూ జీవో నెం.3 చట్టబద్ధతకు ఆర్డినెన్స్ తీసుకురావాలని. ఆదివాసి ప్రాంతంలో 100% ఉద్యోగాలు ఆదివాసులకే కేటాయించాలని ఆదివాసి ప్రాంతంలో స్పెషల్ డిఎస్సీ ప్రకటించాలని ఆదివాసి మాతృభాష విద్యా వాలంటీర్లను రెన్యూవల్ చేసి కనీస వేతనాలు అమలు చేయాలని. గిరిజనులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని. తదితర డిమాండ్లతో మార్చి 10న జరుగు రాష్ట్ర మన్యం బందును జయప్రదం చేయాలని ప్రతి షాపుకు వెళ్లి ప్రచారం నిర్వహించి బంద్‌కు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు సాగిన ధర్మన్న పడాల్, జిల్లా ఉపాధ్యక్షులు ఎల్.సుందర్రావు, జిల్లా నాయకులు వంతల దాసు, మండల నాయకులు కొర్ర కార్తీక్, మత్స్యరాజు, రావణ, ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## భక్తులకు పులిహోర ప్యాకెట్ల పంపిణీ



పాడేరు,మార్చి9,ప్రభాతవార్త
మహాశివరాత్రి సందర్భంగా ప్రముఖ పుణ్యక్షేత్రం మత్స్య గుండం మత్స్యలింగేశ్వర స్వామి ఆలయం ఆవరణలో దర్శనానికి వచ్చిన భక్తులకు వి 216ఎ విసివనిత మోదమాంబ, పాడేరు హిల్స్ అధ్వర్యంలో పులిహోర ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ ప్రెసిడెంట్, సెక్రటరీ, సభ్యులు పాల్గొన్నారు.

## పలు గ్రామాల్లో కవాతు నిర్వహిస్తున్న కేంద్ర పోలీసు బలగాలు



మునగపాక, మార్చి 9 ప్రభాతవార్త
మండలంలో నాగవరం, వాడ్రాపల్లి, టి.సిరసపల్లి, తోటాడ,గవర్ల అనకాపల్లి, తిమ్మరాజుపేట, గంగాదేవి పేట, అరబ్బుపాలెం గ్రామాలలో శనివారం కేంద్ర పోలీస్ బలగాల కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ఎస్సై ప్రసాదరావు మాట్లాడుతూ గ్రామాలలో శాంతి యుత వాతావరణంలో ఎన్నికలు జరిగేందుకు ప్రజలంతా సహకరించాలని ఆయన కోరారు.

## రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో ఎమ్మెల్యే కన్నబాబును అత్యధిక మెజారిటీతో గెలిపించండి

### ఎంపీపీ మళ్ల జయలక్ష్మి, జడ్పీటీసీ పెంటకోట సోము సత్యనారాయణ



మునగపాక, మార్చి 9, ప్రభాతవార్త
రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో ఎమ్మెల్యే కన్నబాబు రాజును అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఎంపీపీ మళ్ల జయలక్ష్మి, జడ్పీటీసీ పెంటకోట సోము సత్య నారాయణ కోరారు. మండలంలో మెలుపాక గ్రామంలో పోలింగ్ కేంద్రం నెంబరు 124లో శనివారం సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు, పోలింగ్ కేంద్రం కన్వీనర్లు, గ్రామ సర్పంచ్ ప్రతి ఇంటికి వెళ్లి రాబోయే ఎన్నికల్లో తమ అమూల్యమైన రెండు ఓట్లను ఫ్యాన్ గుర్తుపై వేసి ఎమ్మెల్యే కన్నబాబురాజును, ఎంపీగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థిని గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో మరొకసారి ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్ రెడ్డిని గెలిపించుకోవాలని అన్నారు. మండల సచివాలయం కన్వీనర్ పొలిమేర పూర్ణచంద్రగణేశ్వరరావు, మండల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆడారి గణపతి అచ్చియ్య నాయుడు, దొడ్డి వెంకట సూరి అప్పారావు, చదరం నాయుడు,జాజుల ప్రసాద్, ఎంపీటీసీలు కాండ్రేగుల కిరణ్ కుమార్, వైస్ ఎంపీపీ బోజా శ్రీనివాసరావు, గ్రామ సర్పంచ్ అయినంపూడి విజయ భాస్కర్ రాజు, మండల బీసీ సెల్ అధ్యక్షులు కాండ్రేగుల జగన్, పిల్లి అప్పారావు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## తెలుగురైతు కార్యనిర్వాహక కార్యదర్శిగా ఆడారి లక్ష్మణరావు ఎంపిక



మునగపాక,మార్చి 9, ప్రభాతవార్త
యలమంచిలి నియోజకవర్గ తెలుగురైతు కార్యనిర్వాహక కార్యదర్శిగా మునగపాక మండలం మునగపాక గ్రామానికి చెందిన ఆడారి లక్ష్మణరావును ఎంపిక చెయ్యడం పట్ల యలమంచిలి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి ప్రగడ నాగేశ్వరరావు, మునగపాక గ్రామ తెలుగుదేశం నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

## బాలికల హాస్టళ్లను సందర్శించిన ఎస్ఎఫ్ఐ నాయకులు



నర్సీపట్నం, మార్చి 9, ప్రభాతవార్త
నర్సీపట్నంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ బాలికల వసతి గృహాలను శనివారం ఎస్ఎఫ్ఐ నాయకులు సందర్శించారు. ఈ సందర్భంగా అక్కడ పరిస్థితులను, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సమస్యలు పరిష్కరించాలని ఆయా వార్డెన్లను కోరారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడుతూ పరీక్షలు కారణంగా బాగా చదివి మంచి ఉత్తీర్ణత సాధించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో నాతవరం మండల ఎస్ఎఫ్ఐ సెక్రెటరీ రాజు డివిజన్ సభ్యులు జ్ఞానేశ్, రాజేష్ పాల్గొన్నారు.

## సిపిఎస్ రద్దు చేసి ఓపిఎస్‌ను పునరుద్ధరించాలి

### యుటిఎఫ్ నర్సీపట్నం మండల కన్వీనర్ అనిమిరెడ్డి సాంబమూర్తి



నర్సీపట్నం, మార్చి 9, ప్రభాతవార్త
యుటిఎఫ్ ఆధ్వర్యంలో సిపిఎస్ని రద్దు చేయాలని ఓపిఎస్ పునరుద్ధరించాలని రాష్ట్ర కేంద్రంలో తాలుకా కేంద్రాల్లో ధర్నాలు చేయడం, ర్యాలీలు చేయడం నాయకులకు వినతిపత్రాలు ఇవ్వడం వంటి కార్యక్రమాలు చేయడంతో పాటు రాష్ట్రంలో గల అన్ని రాజకీయ పార్టీల అధ్యక్షులకు పోస్టు కార్డు ఉద్యమం ద్వారా ఉద్యోగ ఉపాధ్యాయ ఆకాంక్షలను తెలియజేస్తూ పోస్టు కార్డులను పంపించడం జరిగింది. ఇప్పుడు సిపిఎస్ నష్టం గురించి ఓపిఎస్ వలన మాత్రమే ఉద్యోగులకు కలిగే ప్రయోజనాల గురించి ఈ రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన జిపిఎస్ విధానం గురించి సవివరంగా ఒక పుస్తకంలో పొందుపరిచి ఉపాధ్యాయ ఉద్యోగులను చైతన్యం చేస్తున్న ఈ పుస్తకాలను యుటిఎఫ్ నర్సీపట్నం మండల కన్వీనర్ అనిమిరెడ్డి సాంబమూర్తి ఆధ్వర్యంలో నర్సీపట్నం బాలికల హైస్కూల్ గబ్బాడ హైస్కూల్లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సాంబమూర్తి మాట్లాడుతూ సిపిఎస్‌ని రద్దు చేయాలని ఈ విషయాన్ని అన్ని పార్టీలు మేనిఫెస్టోలో పెట్టాలని అన్ని రాజకీయ పార్టీల రాష్ట్ర అధ్యక్షులకు ఉత్తరాలు రాసామని, ఇప్పుడు ఉద్యోగులు ఉ పాధ్యాయులను చైతన్యం చేస్తున్నామని సీపీఎస్ రద్దు చేసే వారికి మాత్రమే ఉద్యోగ ఉపాధ్యాయులు ఓటు వేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మాధవి, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి శ్వేత పత్రం విడుదల చేయాలి : టీడీపీ జిల్లా అధ్యక్షుడు బుద్ధ



అనకాపల్లి, మార్చి 9, ప్రభాతవార్త
వైసీపీ ప్రభుత్వం రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రవేశపెట్టిన ఐదు బడ్జెట్లు సుమారు 12 లక్షల కోట్లకు పైబడి ప్రవేశ పెట్టారని, దీనిలో జగన్ రెడ్డి ప్రభుత్వం సంక్షేమ కార్యక్రమాల కోసం 2.36 కోట్లు బటన్ నొక్కామని బహిరంగ సభల్లో చెబుతున్నారని, బడ్జెట్లో ప్రవేశపెట్టిన తక్కిన 10 లక్షల కోట్లు దేనికి ఖర్చు చేశారో శ్వేతపత్రం విడుదల చేయాలని అనకాపల్లి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాజీ శాసనమండలి సభ్యులు బుద్ధ నాగ జగదీశ్వరరావు వైసీపీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జగన్ రెడ్డి తనను తాను నాయకుడిగా కంటే దైవ సంభూతుడిగా, పెత్తందారుగా ఎక్కువగా ఊహించుకోవడం వల్లే సమస్య అంతా, దీని మూలంగా మంత్రులు, శాసనసభ్యులు, పార్లమెంటు సభ్యులు దేవుడు గుడిలో స్వామివారి దర్శనమైన దొరుకుతుంది కానీ తాడేపల్లిలో జగన్‌రెడ్డి దర్శనం దొరకక వైసిపిను వదిలి పారిపోతున్నారని ఎద్దేవా చేశారు. నాయకుడైతే తన పార్టీ క్యాడర్ గురించి మద్దతు దారులు గురించి రాష్ట్ర అభివృద్ధి గురించి ఆలోచిస్తారని, కానీ జగన్ రెడ్డి మాత్రం తనకు ఓట్లు వేసే వారిని లక్ష్యంగా చేసుకొని అన్ని పంచాలనుకుంటారని, సంక్షేమానికి నేనే వారధినని చెప్పుకునే ఈ పెద్దమనిషి వాలంటీర్లకు, సచివాలయ సిబ్బందికు, పాస్టర్లకు, తుదకు ఓటర్లకు సైతం ఫాంట్లు, చొక్కాలు, చీరలు, కుక్కర్లు, సెల్‌ఫోన్లు, టీ కప్పులు ఇలాంటి చిల్లర తాయిలాలతో కుల మత సంఘాలకు ఎరవేస్తున్నారని అన్నారు. మీపై ప్రజలకు నమ్మకం లేదు కాబట్టే తాయిలాలు ఇవ్వడం మొదలుపెట్టి ఓట్లు కోసం ఎరవేస్తున్నారని నాగ జగదీష్ మండిపడ్డారు. ఒక రాజధాని నిర్మించడం, రోడ్లు వేయడం ఫ్యాక్టరీలు కట్టడం అనవసరమని, అవి ఓట్లు తెచ్చేవి కాదన్న భావంలో జగన్ రెడ్డి ఉన్నారని అన్నారు. ప్రజలు సంపదను పంచడానికి మీరెవరు? ప్రభుత్వం అంటే ప్రజలు ఆస్తులను సంరక్షకులుగా మాత్రమే ఉండాలని, మిమ్మల్ని ఎన్నుకున్నది సంపదను వృద్ధి చేసి ఆ ఫలాలను వారికి అందిస్తారని నమ్మకంతో ఓట్లు వేసి గెలిపిస్తే, రాష్ట్రం కోలుకోలేని విధంగా అప్పులు చేసి కేవలం పంచడం కోసమే ప్రభుత్వం ఉందని భావనతో అహంకారంతో రాష్ట్ర సంపదను బ్యాంకులకు కుదువ పెట్టడం, కోటీశ్వరులకు అమ్మి వేయడం, ప్రశ్నించే వారిపై దాడులు అక్రమ కేసులు బనాయించి వేధించడం వంటి చర్యలకు పాల్పడుతున్నారని అన్నారు. సంపద సృష్టించడం చేతకాక అభివృద్ధిని గాలికి వదిలేస్తే ప్రజలు ఉప్పెనలా వైసీపీని సమాధి చేస్తారని నాగ జగదీష్ జోష్యం చెప్పారు. విలేకరుల సమావేశంలో కడిమిశెట్టి నర్సింగరావు (సింగ్) కొప్పులి జగన్, బోడి వెంకట్రావు, బొడ్డేడ మురళి పాల్గొన్నారు.

## భారీ అన్న సమారాధన



అనకాపల్లి, మార్చి 9, ప్రభాతవార్త
పట్టణంలోని శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి 30వ ఆరాధన, మహా శివరాత్రి మహోత్సవాలలో భాగంగా స్వామి వారి కల్యాణ మహోత్సవ సందర్భంగా శనివారం ఆలయం వద్ద భారీ అన్న సమారాధన నిర్వహించారు. కార్పెంటర్ సంఘం శాశ్వత గౌరవ అధ్యక్షులు కోసూరి మన్మధరావు, అధ్యక్షులు వానపల్లి కోటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి సింహాద్రి కోటేశ్వరరావు, కోశాధికారి మునాసన రామకృష్ణ, పట్టణ కామాక్షి కార్పెంటర్స్ సభ్యులు, పట్టణ విశ్వబ్రాహ్మణ సంఘం సభ్యులు సభ్యులు పాల్గొన్నారు.

## నిరుద్యోగులకు టోకరా వేసిన నకిలీ పోలీస్ అరెస్ట్

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)
రైల్వేలో ఉద్యోగాలిప్పిస్తామని నిరుద్యోగులను నమ్మించి లక్షల్లో డబ్బులు కాజేసిన నకిలీ పోలీస్‌తో పాటుగా అతని ప్రియురాలిని విశాఖ నగర పోలీసులు అరెస్ట్ చేశారు. శనివారం వెస్ట్ ఏసీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఆమీడియా సమావేశంలో డీసీపీ-2 సత్తిబాబు వివరాలను తెలిపారు. శ్రీకాకుళం జిల్లా మెలియాపుట్టి మండలం శేఖరుపురానికి చెందిన హనుమంతు రమేష్ కుమార్ (37) తన కుటుంబంతో పెందుర్తి పీఎస్ పరిధిలో పులగనిపాలెం ప్రాంతంలో నివాసముంటున్నాడు. తాను విశాఖ టూటౌన్ ఎస్ఐనంటూ వైఎస్సార్ నగర్, దుర్గానగర్ ప్రాంత వాసుల్ని పరిచయం చేసుకునేవాడు. నిత్యం యూనిఫాంలోనే కార్లలో తిరుగుతుండడంతో జనం కూడా అతడ్ని పోలీసనే నమ్మేశారు. అదే ప్రాంతానికి చెందిన పెయింటర్ దుంపల కృష్ణారావు(36)ను కూడా రమేష్ పరిచయం చేసుకున్నాడు. భార్య మామ డీఆర్ఎం తన భార్య సరితకు మామ పరుసైన వ్యక్తి సికింద్రాబాద్లోని డీఆర్ఎంగా పని చేస్తున్నారని, ఆయన త్వరలో రిటైర్ అయిపోనున్నారని రమేష్ అందర్నీ నమ్మించాడు. రైల్వేలోని గ్రూప్-సీ ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకుంటే ఆ డీఆర్ఎం పని చేసి పెడతారని నమ్మబలికాడు. దీంతో కృష్ణారావు తన కుమారుడు దుర్గాప్రసాద్కు ఉద్యోగం అడిగాడు. 18ఏళ్లు నిండకపోయినా తాను సిఫారుసు చేసి ఉద్యోగం ఇప్పిస్తానని రమేష్ చెప్పడంతో దఫదఫాలుగా డబ్బులివ్వడం మొదలెట్టాడు. కృష్ణారావు తన స్నేహితులు, బంధువులకు కూడా ఈ విషయం చెప్పడంతో వారు కూడా రమేష్ మాటల్ని నమ్మి మొత్తం 12 మంది వివిధ ధఫాల్లో రూ.85 లక్షల వరకు వివిధ రూపాల్లో ఇచ్చారు. వీరందరికీ రైల్వే అంటూ ఫేక్ మెయిల్లు వచ్చేవి. ఆ తర్వాత విజయవాడలోని ఐశ్వర్య లాడ్జీలో నిరుద్యోగ అభ్యర్థులతో పరీక్షలు రాయించాడు. ఆ తర్వాత కొన్నాళ్లకు వాళ్లందరికీ ఫేక్ అప్పాయింట్మెంట్ లెటర్లు కూడా ఇప్పించాడు. శ్రీకాకుళం జిల్లాకు చెందిన లుకలాపు సాయిప్రవీణ అలియాస్ శ్రావణి (రమేష్ ప్రియురాలిగా అనుమానం)ని డీఆర్ఎం పీఏగా అందరికీ పరిచయం చేశాడు. ఆమె కూడా అచ్చం రైల్వే లేటర్ల మాదిరి అందరికీ కాయితాలివ్వడం, ఇంటర్వ్యూలు చేయించడం వంటివి చేసేది. అనంతరం అభ్యర్థుల్ని సికింద్రాబాద్ తీసుకు వెళ్లి అక్కడి సంతోష్ లాడ్జీలో కూర్చోబెట్టి డీఆర్ఎంతో మాట్లాడిస్తామంటూ 10రోజులు కాలయాపన చేశారు. అట్నుంచటే రమేష్ కుమార్ పరారైపోయాడు. బాధితులు తమ వద్ద ఉన్నఆధారాలతో అక్కడి డీఆర్ఎం కార్యాలయానికి వెళ్లి ఆరా తీయగా అవన్నీ నకిలీవని తేలింది. దీంతో తాము మోసపోయామనుకుంటూ బాధితులు విశాఖ పోలీసుల్ని ఆశ్రయించారు. ప్రియురాలితో పోలీస్ గెటప్ రమేష్ కుమార్ అందర్నీ నమ్మించేందుకు తన భార్య సోదరి, మరో మహిళ (ఇద్దరు పిల్లలున్నారమేష్ ప్రియురాలిగా చెప్పుకొంటున్న మహిళ)ను కూడా రంగంలోకి దించాడు. వారిలో ఒకరికి పోలీస్ యూనిఫాం వేయించి రమేష్ అందర్నీ నమ్మించేవాడు. ఇదిలా ఉంటే తమకు ఉద్యోగం వద్దని, ఇచ్చిన డబ్బు తిరిగిచ్చేయాలంటూ కృష్ణారావు సహా బాధితులు రమేష్‌ను డిమాండ్ చేయడం మొదలెట్టారు. రమేష్ స్వస్థలానికి వెళ్లి వివరాలు ఆరా తీశారు. దీంతో ఓ రోజు రమేష్, యూనిఫాంతో వచ్చి తన స్వస్థలంలో ఎందుకు హడావుడి చేశావంటూ కృష్ణారావు నుదుటిపై గన్ పెట్టి చంపేస్తానంటూ బెదిరించాడు. డబ్బులు వెనక్కు ఇచ్చేది లేదంటూ కృష్ణారావు వద్ద ఉన్న మరో రూ.10వేలు కూడా లాక్కున్నాడు. దీంతో భయపడిపోయిన కృష్ణారావు మెల్లగా తేరుకుని పోలీసుల్ని ఆశ్రయించాడు. ఈ మేరకు రంగంలోకి దిగిన పోలీసులు నిందితులను శనివారం మధ్యాహ్నం జుట్టాడ, పిలగలిపాలెం దగ్గర పోలీసులు అదుపులోకి తీసుకొన్నారు. వారి నుండి కారు, రాయల్ ఇంఫీల్డ్, నకిలీ పోలీస్ దుస్తులు, పిస్టల్, అపాయింటెనెట్ లెటర్స్, రబ్బర్ స్టాంప్స్ స్వాధీనం చేసుకొన్నారు. ప్రధాన నిందితుడు రమేష్ మోసగించిన డబ్బును నెలవారీ ఈఎంఐలు, పర్సనల్ లోన్స్, ప్రైవేట్ వ్యక్తుల వద్ద అప్పులు, పులగాలపాలెంలో తన భార్యపిల్లలు, అడవివరంలో తన వదిన కుటుంబ ఖర్చులకు వినియోగించాడు. అలాగే అతని ప్రియురాలి, కలిసి విలాసమంతమైన ఖర్చులు, జల్సాలు హైదరాబాద్, ఢిల్లీ, బెంగళూరు, చెన్నై తిరుగుతూ విలాసమంతమైన జీవనం గడపడాని, విలాసమంతమైన కార్దు అద్దెకు తీసుకోని తిరగడానికి సొమ్మును వినియోగించారు. ప్రభుత్వ ఉద్యోగాలు ఇప్పిస్తామని మోసకారి వ్యక్తులు మాటలు నమ్మి డబ్బులు మోసపోవద్దని డిసిపి-2 సత్తిబాబు ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## విజయవాడ ఆదివాసి జనరక్షణ దీక్షలో ఎంపిపి లక్ష్మి



వి.ఆర్.పురం, మార్చి 9, ప్రభాతవార్త
విజయవాడ నగరంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జరుగుతున్న ఆదివాసి జనరక్షణ దీక్షలో శనివారం వి.ఆర్.పురం ఎంపిపి కారం లక్ష్మి, శ్రీరామగిరి సర్పంచ్, గిరిజన సంఘం నాయకులు పులి సంతోష్ కుమార్, కూనవరం మండలం పెద్ద ఆర్కుర్ సర్పంచ్ ఎం.నాగమణిలు పాల్గొని దీక్షకు మద్దతు తెలిపారు. పోలవరం ప్రాజెక్ట్ ముంపు మండలాల్లోని ఆదివాసీ గిరిజన నిరుద్యోగ యువత కోసం సిపిఎం రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్‌రావు ఆదివాసి జనరక్షణ దీక్ష చేపట్టటం అభినందనీయం ఈ సందర్భంగా ఎంపిపి లక్ష్మి పేర్కొన్నారు.

## భక్తులతో కిక్కిరిసిన శివాలయాలు



పాడేరు,మార్చి9,ప్రభాతవార్త
మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా రాత్రి జాగారాకు చేసిన భక్తులు శనివారం ఉదయాన్నే శివాలయాలకు వచ్చి ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించి ఆ పరమేశ్వరుని ఆశీస్సులు పొందారు. పాడేరు పట్టణంలో ఉన్న శివాలయాలు భక్తులతో కిక్కిరిసి పోయాయి. పురాతన శ్రీ ఉమా నీలకంఠేశ్వర స్వామి వారిని దర్శించుకోవడానికి భక్తులు బారులు తీరారు. దర్శనానికి వచ్చిన భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా ధర్మ కర్త కొట్టగుల్లి సింహాచలం నాయుడు పర్యవేక్షణలో సభ్యులు కొట్టగుల్లి రామారావు ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. ఆధ్యాత్మిక బృంద సభ్యులు ప్రసాదాన్ని భక్తులకు పంపిణీ చేశారు. పాడేరులో ఉన్న త్రిలింగేశ్వర స్వామి ఆలయం, పాతపాడేరు శివాలయానికి భక్తులు పోటెత్తారు. దీంతో శివాలయాలు మహాశివరాత్రి మరుసటి రోజు కూడా శివనామస్మరణతో మారుమ్రోగాయి.

## టీడీపీ భీమిలి టికెట్ కోరాడకే ఇవ్వాలి



పీఎం పాలెం, మార్చి 9, ప్రభాతవార్త
భీమిలి నియోజకవర్గం టీడీపీ టికెట్‌ను ఆ నియోజకవర్గ ఇన్‌చార్జి కోరాడ రాజుబాబుకు కేటాయించాలని ఆ పార్టీ రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షుడు గొల్లంగి ఆనందబాబు అన్నారు. ఈ మేరకు ఆయన శుక్రవారం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు, ప్రధాన కార్యదర్శి లోకేష్‌లను కోరారు. 2019లో స్థానికులకు పరిచయం లేని సబ్బం హరిని అభ్యర్థిగా ప్రకటించడం టీడీపీ ఓటమి కారణమైందన్నారు. అదే ఎంపీ అభ్యర్థి భరత్ అతి తక్కువ మెజారిటీతో ఓడిపోవడానికి కూడా కారణమైందన్నారు. సబ్బం హరిని కాకుండా లోకేష్‌కు భీమిలి టికెట్ ఇచ్చి ఉంటే లోకేష్ భీమిలి ఎమ్మెల్యేగా, భరత్ విశాఖ ఎంపీగా గెలిచేవారన్నారు. కోరాడకు టికెట్ ఇస్తే భీమిలితో పాటు విశాఖ ఎంపీ భరత్‌ను కూడా నియోజక వర్గ ప్రజలు గెలిపిస్తారన్నారు. స్థానికేతరుడికి టికెట్ ఇస్తే భీమిలి అసెంబ్లీతోపాటు విశాఖ లోక్‌సభ స్థానంలో నష్టం వాటిల్లుతుందని ఆ లేఖలో పేర్కొన్నారు.

## దివ్యాంగులకు పోలీసులు అండగా ఉంటారు

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

ఆపదలో ఉన్న దివ్యాంగులకు పోలీసులు అండగా ఉంటారని విశాఖ నగర్ పోలీస్ కమిషనర్ రవిశంకర్ అయ్యన్నార్ అన్నారు. దిశా దివ్యాంగ సురక్ష హెల్ప్‌లైన్ వినియోగంపై శనివారం పోలీస్ మీటింగ్ హాల్లో నిర్వహించిన అవగాహనా కార్యక్రమంలో డెమో చుపించుట కోసం మీటింగ్ హాల్ నుండి సదరు టోల్ ఫ్రీ నంబరుకు కాల్ చేసి, ఫిర్యాదు చేశారు. దిశా దివ్యాంగ సురక్ష టోల్ ఫ్రీ నెంబర్ల ద్వారా దివ్యాంగుల భద్రతకు మరింత భరోసా కలగడంతో దివ్యాంగులు సీపీకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా దివ్యాంగులు కొందరు తమ సమస్యలను నేరుగా సిపికి తెలిపారు. అందులో ఒకరు తమ షాప్‌ను అద్దెకు తీసుకొని అద్దె చెల్లించడం లేదనీ, షాప్ ఖాళీ చేయడం లేదని, మరొకరు తనకు సంబంధించిన భూమిని అక్రమించారని, ఒక మహిళ తన మామ, ఆమె భర్తతో కలిసి ఉండనివ్వడం లేదని, మరొకరు ఆన్లైన్‌లో వస్తువులు కొని మోసపోయినట్లు, మరొకరు బంగారం పోయినట్లు గతంలో ఇచ్చిన ఫిర్యాదును పరిష్కరించాలని కోరారు. ఈ సందర్భంగా వారి సమస్యలను పూర్తిగా అర్థం చేసుకున్న సీపీ సదరు సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.

### దిశా దివ్యాంగ సురక్ష టోల్ ఫ్రీ నెంబర్ 7337324466..

దిశా దివ్యాంగ సురక్ష హెల్ప్ లైన్ వినియోగంపై అవగాహన కార్యక్రమంలో భాగంగా వీడియో కాల్, వాయిస్ కాల్, టెక్స్ట్ మెసేజెస్ లేదా వాయిస్ మెసేజెస్ ద్వారా పోలీసులను సంప్రదించినట్లయితే తక్షణమే లోకల్ పోలీస్ వారిని అప్రమత్తం చేసి కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా బాధితులకు తగిన రక్షణ కల్పిస్తామని భరోసా ఇచ్చారు. దివ్యాంగులు తమ సమస్యలను నేరుగా టోల్ ఫ్రీ నెంబర్ 7337324466 ద్వారా కమాండ్ కంట్రోల్ సెంటర్‌కు ఫిర్యాదు చేసి తక్షణం స్థానిక పోలీసుల సహాయం పొందవచ్చని తెలిపారు. ఇప్పటి వరకూ ఈ టోల్ ఫ్రీ నెంబర్ కు రాజస్థాన్, ఒరిస్సా, తెలంగాణ, పశ్చిమ బెంగాల్ వంటివి సుమారు 12 రాష్ట్రాల నుండి 65 పైగా కాల్స్ వచ్చాయని, అందులో ఇతర రాష్ట్రాలు ప్రాంతాల కాల్స్ ను ఆయా ప్రాంతాల కంట్రోల్ రూంలకు తెలిపామని, వారు పై దిశా దివ్యాంగ సురక్ష టోల్ ఫ్రీ నెంబర్ల పట్ల తమ హర్షం తెలిపారు.

### ప్రతి నెలా 2,15 తేదీలలో ప్రత్యేక స్పందన...

ప్రతి నెలా 2,15వ తేదీలలో ఉదయం 11గం.ల నుండి 12 గం.ల మధ్య అంధుల సమస్యల నిమిత్తం వారికి 7337324466 నంబరును, దివ్యాంగుల సమస్యల నిమిత్తం వారికి 7337434422 నంబరుతో పాటుగా సైన్ లాంగ్వేజ్ తెలిసిన నిపుణురాలు అందుబాటులో ఉంచి వారి సమస్యలకు సత్వర పరిష్కారం చేపడతామని తెలిపారు. అదేవిధంగా దిశా దివ్యాంగ సురక్ష కంట్రోల్, ఇతర సిబ్బందిని పర్యవేక్షించ డానికి ప్రత్యేకంగా ఒక ఇన్‌స్పెక్టర్ స్థాయి అధికారిని నియమించారు.

## 10న రాష్ట్ర మన్యం బంద్‌ను విజయవంతం చేయండి

### మన్యపుత్ర యువజన సంఘం అధ్యక్షుడు మడపల సోమేష్‌కుమార్



గూడెంకొత్తవీధి, మార్చి 9 ప్రభాతవార్త

జీవో నెం.3ను పునరుద్దరించాలని లేదంటే దాని స్థానంలో వేరే జీవోను తీసు కొచ్చి షెడ్యూల్డ్ ప్రాంత ఉద్యోగాల నియామకాల చట్టం చేయాలని,ఏజెన్సీలోని అన్ని ప్రభుత్వ ఉద్యోగాలు, ఉపాధ్యాయ పోస్టుల నియామకంను నూటికి నూరుశాతం స్థానిక ఆదివాసీలతోనే భర్తీ చేయాలని, ఆదివాసి మాతృభాష విద్య వాలంటీలను కొనసాగించాలని డిమాండ్ చేస్తూ మార్చి 10న బంద్‌కు పిలుపునిచ్చిన ఆదివాసి గిరిజన సంఘం, ఏజెన్సీ ప్రత్యేక డీఎస్సీ సాధన కమిటీ, అన్ని ఆదివాసీ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో జరిగే రాష్ట్ర మన్యం బంద్‌ను ఆదివాసీ నిరుద్యోగులు అందరు పాల్గొని విజయవంతం చేయాలని మన్యపుత్ర యువ జన సంఘం అధ్యక్షుడు మడపల సోమేష్ కుమార్(ఉప సర్పంచ్) పిలుపునిచ్చారు. రానున్నకాలంలో వచ్చిపడే మంచైనా, చెడైనా అనుభవించాల్సింది భావితరమేనని సమాజాన్ని బలహీనపరిచింది వెనుకటి తరమైనా, మన తరమైనా, యువతరమైనా ఈ మూడు తరాలకు చెందిన వారిలోని కొద్దిమందే అయినా, అనుభవించాల్సింది మాత్రం అందరమని అందులోను ఎక్కువ కాలం అనుభవించేది భావితరమే కనుక ఆదివాసి ప్రాంతంలో ఆదివాసులకే ఉద్యోగ కల్పన చేసేలా షెడ్యూల్డ్ ప్రాంత ఉద్యోగాల నియామక చట్టం చేసి ఏజెన్సీ ప్రాంతాలలో నూటికి నూరుశాతం ఉద్యోగాలు స్థానిక ఆదివాసీలతోనే భర్తీ చెయ్యకపోతే నిరుద్యోగం పెరిగిపోయి. ఆదివాసి యువతలో తీవ్రమైన అభద్రత భావంతో చెడువ్యసనాలకు దారి తీసే పరిస్థితి రానుంది. ఆదివాసి చట్టాలు, హక్కులు అమలుకై మనం పోరాడకపోతే భవిష్యత్తులో మన బతు కులు అంధకారంగా అయ్యే అవకాశం ఉందని మన ఉద్యోగాలు మనకు లేకుండా చేసి మన జీవితాలతో ఆడుకుంటున్న ప్రభుత్వాలు, ప్రజాప్రతినిధుల వైఖరిని మార్చుకొని ఆదివాసీల పక్షాన పనిచేసేలా ఒత్తిడి తీసుకువచ్చేలా ఆదివాసీ నిరుద్యోగులు అందరం సిద్ధం కావాలన్నారు. రేపటి రాష్ట్ర మన్యం బంద్‌ను జీకేవీధి మండల వర్తక సంఘాలు, ఆటో యూనియన్, విజయవంతం చేయాలని కోరారు.

## నరసాపురం యాదవులందరికి సమాన న్యాయం

### కావాలనే కొందరు ఎమ్మెల్యేపై బురద జల్లుతున్నారు -అర్హులైన వారందరికీ స్థలాలు కేటాయింపు : డీసీఎంఎస్ చైర్మన్ పల్లా నర్సింగరావు



చోడవరం, మార్చి 9, ప్రభాతవార్త

చోడవరం మండలంలో అందరితోపాటు యాదవు లకు కూడా ఎమ్మెల్యే ధర్మశ్రీ న్యాయం చేస్తున్నారని కావాలనే కొందరు లేనిపోని బురద జల్లుతున్నారని డిసిఎంఎస్ చైర్మన్ పల్లా నర్సింగరావు, జిల్లా యాదవ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి సత్య శ్రీనివాస్ యాదవ్, విశాఖ జిల్లా గొర్రెల సహకార సంఘ చైర్మన్ గంట శ్రీరామ్, నియోజకవర్గ యాదవ సంఘం అధ్యక్షుడు మొల్లి ప్రసాద్ తదితరులు చెప్పారు. శనివారం వారు విలేకరులతో మాట్లాడుతూ నర్సాపురం గ్రామంలో ఒక వ్యక్తి స్వార్థం కోసం సృష్టిస్తున్నారని చెప్పారు. గ్రామంలో 200 యాదవ కుటుంబాలు ఉన్నాయని వారంతా మిగిలిన వారితో కలిసి జీవిస్తున్నారని ముఖ్యంగా గవర కులస్తులతో మరింత సానిహిత్యంగా ఉంటూ సహకారం పొందుతున్నామని చెప్పారు. ఇక్కడ ఎవరికీ అన్యాయం జరగలేదని గొర్రెలు మేకల కోసం స్థలాలు లేని వారికి స్థలాలు అందించేందుకు ఎమ్మెల్యే ధర్మశ్రీ సిద్ధంగా ఉన్నారని లేనిపోని అపోహలు పెట్టుకోవద్దని విజ్ఞప్తి చేశారు. అయితే స్థలాలు కేటాయింపు విషయంలో ఏమైనా సాంకేతికపరమైన సమస్యలు ఎదురైతే వాటిని సరిచేసి యాదవులందరికి స్థలం ఇప్పించాలని సత్య శ్రీనివాస్ యాదవ్ కోరుతున్నారు. గ్రామంలో యాదవుల మధ్య ఎటువంటి విభేదాలు లేవని చెప్పారు. కాబట్టి ఎవరో తమ స్వలాభం కోసం ఎమ్మెల్యేపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని వాటిని నమ్మవద్దని విజ్ఞప్తి చేశారు. అందరికీ సమాన న్యాయం చేస్తున్న ధర్మశ్రీని వచ్చే ఎన్నికల్లో మరింత మెజార్టీతో గెలిపించేందుకు యాదవులంతా సిద్ధంగా ఉన్నారని వారు స్పష్టం చేశారు. అయితే పలువురు యాదవులు మాట్లాడుతూ మండలానికి సంబంధం లేని వ్యక్తి, పేపర్ పరంగా ఫోకస్ అవుదామని, టిడిపి కోవర్టుగా వ్యవహరిస్తూ ఎమ్మెల్యేపై లేనిపోని బురద జల్లుతున్నారని ఆ మాటలు ఎవరు నమ్మ వద్దన్నారు. కులాన్ని అడ్డుపెట్టుకొని తప్పుడు ధృవీకరణ పత్రాలతో బీమా పాలసీలు చేయిస్తూ క్లైమ్లు వసూలు చేస్తూ శవాల మీద డబ్బులు ఏరుకునే విధంగా పబ్బం గడుపుకుంటున్న వ్యక్తి ఎమ్మెల్యేని విమర్శించడం సరైనది కాదన్నారు. అతడి గురించి అందరికీ తెలుసునన్నారు.

## సీఆర్‌టీల రెగ్యులర్ ఉత్తర్వులు జారీ చేసిన జిల్లా కలెక్టర్



పాడేరు,మార్చి9,ప్రభాతవార్త

ఉమ్మడి విశాఖ జిల్లాలో గిరిజన సంక్షేమ శాఖ విద్యాసంస్థల్లో సిఆర్టిలుగా పనిచేస్తున్న 61 మంది సీఆర్టీలను రెగ్యులర్ ఉపాధ్యాయులుగా నియమిస్తూ జిల్లా కలెక్టర్ ఎం.విజయ సునీత శనివారం జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయం ఉత్తర్వులను పంపిణీ చేశారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు 61 మందికి రెగ్యులర్ ఉపాధ్యాయులుగా నియమిస్తూ ఉత్తర్వులను జారీ చేశారు. జీవో నెం.10, తేదీ 7.3.24 ప్రభుత్వ ఉత్తర్వులు పక్కగా అమలు చేస్తున్నామని చెప్పారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గిరిజన విద్యార్థులకు హాన్యమైన విద్యను అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ ఉపసంచాలకులు ఐ.కొండలరావు, పలువురు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## గాం బోడిదొర మృతదేహానికి ఘన నివాళి

### టిడిపి సీనియర్ నేత, అల్లూరి సీతారామరాజు యువజన సేవ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు కొట్టగుల్లి సుబ్బారావు




పాడేరు,మార్చి9,ప్రభాతవార్త

కొయ్యూరు మండలం తీగలమెట్ట గ్రామం లంకవీధి గ్రామం చెందినటువంటి స్వాతంత్ర్య సమరయోధుడు స్వర్గీయ గామ్ గంటన్న దొర మనుమడు గాం బోడిదొర పార్థివ మృతదేహానికి పాడేరు మాజీ అధికారి ప్రతినిధి టిడిపి సీనియర్ నేత అల్లూరి సీతారామరాజు యువజన సేవ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు కొట్టగుల్లి సుబ్బారావు పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్బంగా గాం బోడిదొర మృతదేహం పేటికను శ్మశానం వరకు సుబ్బారావు బుజాన పెట్టుకొని మోశారు.ఈ కార్యక్రమంలో సేవా సంఘం ట్రెజరీ సభ్యులు శ్యామల వరలక్ష్మి, శివంగి నాగేశ్వరావు, ఆదారి నాగసత్యనారాయణ, చిట్టిబాబు, ఎంవివి అశోక్, సర్పంచ్ కాకూరు చందరరావు, మకాడ బూరుగులయ్య, పీడి అంబటి నూకరాజు, జనసేన పార్టీ ప్రకాష్ ఐటిడిపి ఇన్‌ఛార్జ్ కొయ్యూరు కురుజు శ్రీనుబాబు పూలమాల వేసి నివాళ్లు అర్పించారు.

## జాతీయ రహదారి నిర్మాణంలో పంటపొలాలను నష్టపోతున్న ప్రభుత్వం నష్టపరిహారం పెంచాలి

### పాడేరు సబ్ కలెక్టర్‌కు రైతులు వినతి



పాడేరు,మార్చి9,ప్రభాతవార్త

జాతీయ రహదారి పాడేరు బైపాస్ రహదారి నిర్మాణంలో భాగంగా పాడేరు మండలం సెరిబయలు, సుండ్రుపుట్టు గ్రామాలకు చెందిన గిరిజన రైతులు తీవ్రంగా పంట పొలాలను నష్టపోతున్నామని కావునా ప్రభుత్వం నష్టపరిహారం పెంచి ఆదుకోవాలని ఆయా గ్రామస్తులు పాడేరు సబ్ కలెక్టర్ దాత్రిరెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. దీనికి సబ్ కలెక్టర్ ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళతానని సానుకూలంగా స్పందించినట్టు రైతులు తెలిపారు. కలెక్టర్‌ను కలిసిన వారిలో డి.పి.సురేష్, జవ్వాది బాబురావు, బుక్కా జగదీష్, వి.రఘు బాబు, కిండంగి సర్పంచ్ కూడా శ్రీలక్ష్మి, డిపి సంతోష్ రైతులు పాల్గొన్నారు.

## హర హర మహాదేవ శంభో శంకర

### రెండవ రోజు మారు మ్రోగిన శివనామస్మరణం -భారీ అన్నసంతర్పణలు



గొలుగొండ, మార్చి 9, ప్రభాతవార్త

హర హర మహాదేవ శంభో శంకర... రెండవ రాజు శివాలయాలు శివనామ స్వరాలతో మారు మోగాయి. జాగారాలకు భారీగా తరలివచ్చి నా భక్తులు శుక్రవారం రాత్రి ఆలయాల్లో భజనలు, పలు సాంస్కృతిక కార్యక్రమాలతో కాలక్షేపం చేశారు. తెల్లవారుజాము నుండే దర్శనాలకు భక్తులు బారులు తీరారు. వేల సంఖ్యలో దారమతం దార మల్లేశ్వరస్వామి ఆలయానికి భక్తులు తరలి వచ్చారు. జలపాతాల వద్ద పుణ్యస్నానాలు కావించి ధ్యాన శివుని దర్శించి శివాలయంలో పూజలు అందించారు. అలాగే ఏఎల్ పురంలో ఉన్న నీలకంఠేశ్వర స్వామి ఆలయాన్ని కూడా చుట్టుపక్కల గ్రామాల నుండి భక్తులు తరలారు. చీడిగుమ్మల కాశి అన్నపూర్ణేశ్వరి ఆలయంలో శివరాత్రి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయాల వద్ద ఏర్పాటుచేసిన భారీ అన్నసంతర్పణలో భక్తులు బారులు తీరారు. అన్న ప్రసాదం స్వీకరించి ధరించరు. నర్సీపట్నం రూరల్ సిఐ హరి ఆధ్వర్యంలో గొలు గొండ ఎస్సై బి కృష్ణారావు, కృష్ణా దేవి పేట ఎస్ఐ, ఉపేంద్ర, రూరల్ ఎస్సై భీమరాజుతోపాటు సిబ్బంది భక్తులకు అసౌకర్యం కలగకుండా గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. అలాగే అన్నసంతర్పణలో తోపులాట జరగకుండా ఎస్ఐలే భక్తులకు అన్నం వడ్డించారు. దీంతో భక్తులు కూడా సమన్వయం పాటించి ఆలయ కమిటీ సభ్యులకు సహకారం అందించారు. కమిటీ చైర్మన్ అల్లు సత్యనారాయణ, ఆదపురెడ్డి నాయుడు, నిద్ర అప్పలనాయుడు, జక్కు శ్రీనివాసరావు గొర్లు సత్యనారాయణతో పాటు కొత్తపాలెం గ్రామ యువకులు, గొలుగొండ యువకులు అన్నసంతర్పణలో పూర్తి సహాయ సహకారాలు అందించారు.

## డివిఎస్ఎన్ రాజును సత్కరించిన వైఎస్సార్ సోషల్ మీడియా



నక్కపల్లి, మార్చి 9, ప్రభాతవార్త

రాష్ట్ర సూక్ష్మ మధ్యతరహా పరిశ్రమల శాఖ చైర్మన్‌గా ఎన్నికైన మాజీ ఎమ్మెల్సీ, డివి సూర్యనారాయణ రాజును వైఎస్సార్ విభాగపు సోషల్ మీడియా పాయకరావుపేట నియోజకవర్గం ఇంచార్జ్ కొంకు పూడి రామకృష్ణ ఆధ్వర్యంలో శనివారం మర్యాదపూర్వకంగా కలిసి సత్కరించారు. రామకృష్ణతో పాటు చిన్ని, పండు, రాజేష్‌లు ఉన్నారు.

## పదో తరగతి పరీక్షలకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నాం...

### ఉత్తమ ఫలితాలకు కృషి -ఉపమాక వెంకన్నను దర్శించుకున్న డీఈవో



నక్కపల్లి, మార్చి 9, ప్రభాతవార్త

ఏడాది పదో తరగతి పరీక్షలు అనకాపల్లి జిల్లా పరిధిలో సక్రమంగా జరిగేందుకు అన్ని ఏర్పాట్లు చేశామని జిల్లా విద్యాశాఖ అధికారి వెంకట లక్ష్మమ్మ చెప్పారు. శనివారం మండలంలోని ఉపమాక వెంకటేశ్వర స్వామిని దర్శించుకోవడానికి వచ్చిన ఆమె ప్రత్యేక పూజలు అనంతరం విలేకరులతో మాట్లాడారు. మార్చి 18 నుంచి 29వ తేదీ వరకు పదో తరగతి పరీక్షలు జరగనున్నాయని, ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థలకు సంబంధించి 21,756 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారని చెప్పారు. అందుకు సంబంధించి ఇప్పటికే అన్ని పరీక్ష కేంద్రాలను పరిశీలించడం జరిగిందని అన్ని సెంటర్లు సక్రమంగా ఉన్నాయని చెప్పారు. నాడు- నేడు ద్వారా పాఠశాలలో వసతులు సమకూరడంతో ఎటువంటి ఇబ్బందులు లేకుండా పోయిందని అన్నారు ప్రధానంగా అన్ని పరీక్ష కేంద్రాల వద్ద 144 అమల్లో ఉండడంతో పాటు సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగిందని చెప్పారు. ఈ పదో తరగతి పబ్లిక్ పరీక్షలతో పాటు ఓపెన్ ఇంటర్ పదో తరగతి పరీక్షలు కూడా జరగనున్నాయని అందుకు సంబంధించి కూడా ఏర్పాటు చేశామని చెప్పారు. ఇప్పటికే పరీక్షలకు సంబంధించి అన్ని పాఠశాలలు పరిశీలించడం జరిగిందని సంబంధిత సిబ్బందికి పలు సూచనలు ఇవ్వడం జరిగిందని చెప్పారు. ముందుగా ఆమె గత నామాలతో ప్రధానార్చకులు గొట్టుముక్కల ప్రసాద్ ఆచార్యులు పూజ కార్యక్రమంలో నిర్వహించారు. ఆమెతోపాటు వెంకటేశ్వరరావు ఉన్నారు.

## డా.బొత్స ఝాన్సీలక్ష్మి చేతుల మీదుగా పుస్తకావిష్కరణ



మాధవధార, మార్చి 9, ప్రభాతవార్త

విజయనగరంకి చెందిన ప్రొఫెసర్ విశ్వేశ్వరరావు చెనమల్లు, సీతం ఇంజినీరింగ్ కళాశాల ప్రొఫెసర్ ఎన్. సతీష్ కుమార్‌లు రచించిన ద మేజర్ థీమ్స్ అండ్ కన్సర్న్స్ ఆఫ్ ఇండియన్ క్యాంపస్ నోవెల్ అనే పుస్తకాన్ని మాజీ పార్లమెంట్ సభ్యురాలు డా.బొత్స ఝాన్సీలక్ష్మి, సీతం కళాశాల డైరెక్టర్ డా.మజ్జి శశి భూషణ రావు, ధీర ఫౌండేషన్ అధ్యక్షులు డా.బొత్స సందీప్‌బాబు చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది. ఈ నవలలో రచయితలు భావి తరాలకు ఉపయోగపడే విషయాలను క్రోడీకరించి, వాటిని తొమ్మిది భాగాలుగా వర్గీకరించి ప్రస్తుత పుస్తకం రచించడం జరిగింది. ఈ పుస్తకం ఆవిష్కణ సందర్భంగా డా.బొత్స ఝాన్సీలక్ష్మి రచయితలను అభినందిస్తూ, మరిన్ని పుస్తకాలను రచించాలని కోరారు. పుస్తక రచన, పుస్తక పఠనం అలవాటు చేసుకోవాలని కోరారు. ఈ పుస్తకం మున్ముందు ఉన్నత విద్యను అభ్యసించబోయేవారికి బాగా ఉపయోగపడుతుందని డా.మజ్జి శశిభూషణరావు అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఈ పుస్తకంలో చాలా విషయాలను చాలా చక్కగా పొందుపరచారని పేర్కొంటూ డా.బొత్స సందీప్‌బాబు రచయితలను అభినందించారు. రఘు ఇంజనీరింగ్ కళాశాల అధ్యాపకురాలు రోహిణి చెనమల్లు, వసంత హైస్కూల్ సైన్స్ ఉపాధ్యాయుడు సిరిపురపు శ్రీనివాసరావు, పాల్గొన్నారు.

## కొణతాలను కలిసిన రాష్ట్ర తెలుగు మహిళ అధ్యక్షురాలు అనిత



అనకాపల్లి, మార్చి 9, ప్రభాతవార్త


మాజీమంత్రి కొణతాల రామకృష్ణను తెలుగు మహిళ రాష్ట్ర అధ్యక్షురాలు వంగలపూడి అనిత శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. టీచర్స్ కాలనీలో గల జనసేన పార్టీ కార్యాలయానికి ఆమె తన అనుచరులతో కలిసివెల్లారు. ఈ సందర్భంగా ఇరువురూ 30ని.ల పాటు రాజకీయ పరిస్థితుల గురించి మాట్లాడుకున్నారు. అనంతరం ఒకరికొకరు బెస్ట్ ఆఫ్ లక్ చెప్పుకున్నారు.

## ప్రజా సమస్యలపై జాతీయ సేవా పథకం వాలంటీర్ల సర్వే




గాజువాక, మార్చి 9,ప్రభాతవార్త

స్థానిక సెయింట్ ఆన్స్ డిగ్రీ కళాశాల జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో పారిశ్రామిక ప్రాంతంలో నిర్వహిస్తున్న మూడు ప్రత్యేక సేవా శిబిరాల్లో శనివారం ఇంటింటి సర్వే జరిగింది. జాతీయ సేవా పథకం యూనిట్-1 ఆధ్వర్యంలో క్రాంతినగర్‌లో, యూనిట్-2 ఆధ్వర్యంలో ప్రకాష్ నగర్‌లో, యూనిట్-3 ఆధ్వర్యంలో త్రినాధపురంలో దాదాపు 3000 కుటుంబాలను 150 మంది వాలంటీర్లు వ్యక్తిగతంగా కలిసి ప్రజా సమస్యలపై సర్వే నిర్వహించారు. వ్యక్తిగత, సామాజిక సమస్యలను గుర్తించారు. చాలామంది అర్హులకు పెన్షన్లు అందడం లేదని, దోమలు ఎక్కువగా ఉన్నాయని, నీటి బోర్లు పనిచేయడం లేదని, మంచినీరు ప్రతిరోజు ఒకే సమయానికి ఇవ్వడం లేదని, వృద్ధులు, వికలాంగులు నిరాదరణకు గురవుతున్నారని సర్వేలో విద్యార్థినులు కనుగొన్నారు. సర్వే మరొక రెండు రోజులు కొన సాగనున్నది. మధ్యాహ్నం అనేక సామాజిక అంశాలపై సదస్సులు జరిగాయి. యూనిట్-1 శిబిరంలో జాతీయ సేవా పథక కార్యక్రమాలపై ఇ.పి.ఎస్.భాగ్యలక్ష్మి, యూనిట్-2 ఆధ్వర్యంలో పౌష్టికాహారంపై అధ్యాపకులు లక్ష్మీ తులసిలక్ష్మీదేవి, యూనిట్ -3 ఆధ్వర్యంలో సామాజిక సమస్యలపై అంజలీదేవి ప్రసంగించారు. అనంతరం వాలంటీర్లు ప్రదర్శించిన సాంస్కృతిక అంశాలు అందరినీ అలరించాయి. యూనిట్-1 కార్యక్రమాలను ఇ.పి.ఎస్.భాగ్యలక్ష్మి, యూనిట్ -2 కార్యక్రమాలను వై.అనసూయాదేవి, యూనిట్-3 కార్యక్రమాలను అంజలీదేవి పర్యవేక్షించారు.



## వారపు సంతలో బుడియాలు సందడి..

### సుజనకోట గంగమ్మతల్లి ఉత్సవాలకై ప్రచారం

ముంచంగిపుట్టు, మార్చి 9, ప్రభాతవార్త

మండలంలోని సుజనకోట గ్రామంలో గంగమ్మ తల్లి ఉత్సవాల సందర్భంగా మండల కేంద్రంలో శనివారం వారపు సంతలో బుడియాలు సందడి చేశారు. ఈ నెల 11,12న జరిగే శ్రీ గంగమ్మ తల్లి ఉత్సవాలకు విజయవంతం చేయాలని ప్రచార ర్యాలీ బుడియాలు చేశారు. సుజనకోట మత్స్యగెడ్డ ఒడ్డున వెలసిన శ్రీ గంగమ్మతల్లికి ప్రతి ఏటా గిరిజన సంస్కృతి, సంప్రదాయాల ప్రకారం ఉత్సవాలు నిర్వహించి మొక్కులు తీర్చుకోవడం ఆనావాయితీ, ఈ పండుగ సందర్భంగా మండలంలో అధిక సంఖ్యలో గిరిజనులు బుడియా మాల ధరించి కర్రలు పట్టుకొని విన్యాసాలు చేస్తూ పాటలు పడుతూ గ్రామ గ్రామాల్లో తిరుగుతూ పండుగపై ప్రచారం నిర్వహిస్తారు. అనంతరం ఉత్సవాలకు సంబంధించిన వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సుజనకోట సర్పంచ్ వి.రమేష్, ఎంపిటిసి సుబ్బలక్ష్మి, ఉత్సవ కమిటీ అధ్యక్షులు శంకర్‌రావు, కార్యదర్శి నీలకంఠం, గ్రామ పెద్దలు, సూర్యనారాయణ, గాసిరావు, సదానందం, రామ్మూర్తి, నానిబాబు, రాధశ్రీ, ధర్మరావు పాల్గొన్నారు.

## ప్రమాదంలో గాయపడిన గుర్తు తెలియని వృద్ధుడు మృతి



ఎస్.రాయవరం, మార్చి 9, ప్రభాతవార్త

ఈ నెల 4న బైక్ ఢీ కొనడంతో గాయపడిన గుర్తు తెలియని వృద్ధుడు మృతి చెందినట్లు హెడ్ కానిస్టేబుల్ భూలోక తెలిపారు. శనివారం ఆయన అందించిన వివరాల ప్రకారం ఈ నెల నాలుగవ తేదీ రాత్రి తొమ్మిదిన్నర గంటల సమయంలో ఏపి 39బిఎ8207 నెంబరు గల బైక్ ఢీ కొట్టడంతో తీవ్రగాయాలపాలయ్యాడన్నారు. తలకు బలమైన గాయం కావడంతో అనకాపల్లి ప్రభుత్వాసుపత్రికి తరలించగా, చికిత్స పొందుతూ మరణించినట్లు తెలిపారు. ఇతని ఆచూకి తెలిసిన వారు స్థానిక ఎస్ఐ 9440796107కు తెలియపరచాలని సూచించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## అద్దంలా మెరిసిపోతున్న విశాఖ



(విశాఖపట్నం - ప్రభాతవార్త)

విశాఖ నగరం అద్దంలా మెరిసిపోతుంది. విశాఖ అంటేనే ప్రత్యేక బ్రాండ్‌గా మారిపోయింది. పర్యాటకులను ఆకట్టుకొంటున్న థీమ్ పార్కులు. కొత్త బీచ్‌ల సోయగాలతో నగరం తళతళలాడుతుంది. ప్రత్యేకంగా విశాఖను కాలుష్య రహిత నగరంగా మార్చడానికి ప్రవేశపెట్టిన ఎకో-వైజాగ్ సత్ఫాలితాలను సాధిస్తుంది. ఇంతలా విశాఖ అతి సుందరంగా మారడంలో జివిఎంసి కమిషనర్ సాయికాంత్ వర్మ మార్క్ స్పష్టంగా కనపడుతుంది. ప్రపంచ పటంలో విశాఖకు మరింత గుర్తింపు తేవడమే లక్ష్యంగా జివిఎంసి కమిషనర్ సాయికాంత్ వర్మ ముందుకెళ్తున్నారు. బ్యూటిఫికేషన్ పేరుతో కొత్త బీచ్‌లు, కొత్త రోడ్లు, కొత్త పార్క్‌లను అందుబాటులోకి తీసుకొచ్చారు. కొత్త రోడ్లు, కొత్త పార్క్‌లు, కొత్త బీచ్‌లతో కళకళలాడటంతో ఆహా ఓహో అంటూ జివిఎంసి కమిషనర్ సాయికాంత్ వర్మను నగర వాసులు ప్రశంసిస్తున్నారు. విశాఖ బ్రాండ్ ఇమేజ్‌ను పెంచడమే లక్ష్యంగా కొత్త బీచ్‌ల ఏర్పాటు చేశారు. విశాఖకు వచ్చే దేశీ విదేశీ ప్రతినిధులు, అంబాసిడర్లు, బిజినెస్‌మెన్లను ఆకట్టుకొనేలా బ్యూటిఫికేషన్ పేరుతో విశాఖను సర్వాంగ సుందరంగా తాయారు చేసిన ఘనత కమిషనర్ సాయికాంత్ వర్మదే.

### ఆకట్టుకొంటున్న థీమ్ పార్కులు...



పర్యటకులను ఆకట్టుకునే విధంగా నగరంలో థీమ్ పార్కులను సుందరంగా సిద్ధం చేశారు. సుమారు 50 కోట్ల వ్యయంతో 100 కొత్త పార్కులను అభివృద్ధి చేసి ఒకేసారి ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. సార్వత్రిక ఎన్నికల నోటిఫికేషన్‌కు ముందే అనుకున్న థీమ్ పార్కులను ప్రారంభించడానికి కసరత్తు చేస్తున్నారు. ఇప్పటికే నగరంలో మధురవాడ, గోపాలపట్నం, గాజువాక ఇతర ప్రాంతాల్లో ఎకరం, అంతకంటే ఎక్కువ విస్తీర్ణంలో 132 స్థలాలను గుర్తించారు. అలాగే ఈ పార్కులను అభివృద్ధి చేసేందుకు సీఎస్ఆర్ యాక్టివిటీ కింద పరిశ్రమల నుంచి ఆర్థిక సహాయాన్ని కూడా కార్పొరేషన్ ఆహ్వానిస్తోంది. అవసరమైతే, పార్కుల అభివృద్ధికి కార్పొరేషన్ సాధారణ నిధులను ఉపయోగించుకో వడానికి కూడా సిద్ధంగా ఉన్నట్టు తెలుస్తుంది. ప్రతి పార్కులో కనీసం 70 శాతం గ్రీన్ కవర్ ఉండేలా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. 100 పార్కులను ఒకేసారి ప్రారంభించడమే లక్ష్యంగా జివిఎంసి కమిషనర్ సాయికాంత్ వర్మ ఆధ్వర్యంలో అధికారులు కృషికు చేస్తున్నారు. ఇప్పటికే నగరంలో సుమారు 10 థీమ్ పార్కులు ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉన్నాయి. ఇకపోతే జివిఎంసి జోన్-2లోనే కార్పొరేషన్ సాధారణ నిధుల నుంచి సుమారు రూ.6 కోట్ల పెట్టుబడితో మూడు థీమ్ పార్కులను అభివృద్ధి చేశారు. అలాగే పీఎంపాలెం చివరి బస్ స్టాప్ వద్ద యోగా, మెడిటేషన్ థీమ్ పార్క్‌ను అభివృద్ధి చేశారు. అదేవిధంగా మధురవాడ ప్రాంతంలో స్పోర్ట్స్ పార్క్ తరహాలో మరో రెండు థీమ్ పార్కులు కూడా ఉన్నాయి.

### విశాఖలో ఆకర్షిస్తున్న కొత్త బీచ్‌లు...

విశాఖ అంటే ఎవ్వరికైనా ముందు గుర్తొచ్చేది బీచ్‌లే, అది కూడా ఆర్కే బీచ్ లేదంటే రుషికొండ బీచ్. ఆ తర్వాతే ఏవైనా. అంతలా పర్యాటకులను అట్రాక్ట్ చేస్తాయ్ అక్కడి బీచ్‌లు. సాగర నగరానికి బీచ్‌లే అందం, ఆభరణం కూడా. ఆ అందాలకు అదనపు హంగులను జోడిస్తున్నారు. పర్యాటకులను ఆకర్షించడానికి విశాఖ నగరంలో కొత్త బీచ్‌లను సర్వాంగ సుందరంగా అందుబాటులోకి తీసుకొచ్చారు. జివిఎంసి కమిషనర్ సాయికాంత్ వర్మ కూడా రాజీ లేకుండా ఈ ప్రాజెక్టులపై ప్రత్యేకదృష్టి సారించడంతో విశాఖ సిగలో చేరిన కొత్త బీచ్‌లు పర్యాటకులను ఆకట్టుకుంటున్నాయి. గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్ అండ్ జీ-20 మీట్‌లో భాగంగా విలేఖలో కొత్త బీచ్‌లను శరవేగంగా రెడీ చేశారు. ఆల్రెడీ ఉన్న బీచ్‌లకు అదనంగా మరో రెండు కొత్త బీచ్‌లను సిద్ధం చేశాడు. జోడుగుళ్లపాలెం, సాగర్‌నగర్‌లో సన్‌రే బీచ్ సహకారంలో కొత్త బీచ్‌లను తీర్చిదిద్దారు యాభై అడుగుల ఎత్తున్న 2వందల కొబ్బరి చెట్లను తెప్పించి జోడుగుళ్లపాలెం, సాగర్‌నగర్‌లో ట్రాన్స్‌ప్లాంట్ చేశారు. బీచ్‌ల్లో అవసరమైన సౌకర్యాలన్నింటినీ సమకూర్చారు.

### సత్ఫాలితాలు సాధిస్తున్న ఏకో వైజాగ్..

విశాఖను కాలుష్య రహిత నగరంగా తీర్చిదిద్దదానికి ఎకో వైజాగ్‌ను రూపొందించారు. అందులో పొందుపరిచినా ఎకో క్లీన్, ఏకో బ్లూ, ఎకో ప్లాస్టిక్, ఎకో కాలుష్యం, ఏకో గ్రీన్‌ను పటిష్టంగా అమలు చేస్తున్నారు. తీరంలోని ప్లాస్టిక్ను తొలగించేందుకు ఐదు ఎలక్ట్రిక్ వాహనాలను ఏర్పాటు చేశారు. కాలుష్యం నియంత్రణ కోసం మరో 10 వాహనాలను జీవీఎంసీ అందుబాటులోకి తీసుకొచ్చింది. గాలి, ప్లాస్టిక్ కాలుష్యానికి వ్యతిరేకంగా ఏకో వైజాగ్ ప్రచారాన్ని విస్తృతంగా చేస్తున్న ఘనత జివిఎంసి కమిషనర్ సాయికాంత్ వర్మదే అని గంట పదంగా చెప్పొచ్చు

### సీఎం జగన్ ఐడియాలజీకి దగ్గరగా...

ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆలోచనలకు దగ్గరగా కమిషనర్ సాయికాంత్ వర్మ విశాఖను ఏంతో సుందరంగా అభివృద్ధి చేస్తూ ప్రజల హృదయాలను గెలుచుకున్నారు. ఎక్కడ చూసినా కొత్త కొత్త రోడ్లు, పార్కులు, బీచ్ దర్శనమిస్తున్నాయి. ప్రజలను, పర్యాటకులను ఆకర్షిస్తున్నాయి. ప్రతీ ఒక కార్పొరేటర్‌తో మాట్లాడి సమస్యలను తెలుసుకుని వెనువెంటనే పరిష్కరిస్తున్నారు. ప్రతీ ఒక్కరికీ సాయం చేసే వ్యక్తిగా పేరొందుతూ కమిషనర్ సాయికాంత్ వర్మ ప్రజల హృదయాల్లో నిలిచిపోయారు. విశాఖను సుందరంగా తాయారు చేయడంతో ఈ మధ్యనే ఢిల్లీలో ప్రతిష్టాత్మకమైన అవార్డును సాదించగలిగారు. ఏకో వైజాగ్ లక్ష్యంతో ముందుకు వెళ్తూ కాలుష్య రహిత నగరంగా విశాఖను తీర్చిదిద్దడానికి కృషి చేస్తున్న జివిఎంసి కమిషనర్ సాయికాంత్ వర్మ మార్క్ విశాఖపై చెరగని ముద్రగా నిలుస్తుంది.

## శ్రీ గంగమ్మ తల్లి పాకెట్ క్యాలెండర్ ఆవిష్కరణ



ముంచంగిపుట్టు, మార్చి9, ప్రభాతవార్త

మండలంలో గల పాతసుజనకోట గ్రామంలో వెలసిన శ్రీ గంగమ్మ తల్లి పండుగను పురస్కరించుకుని అమ్మ వారి పేరిట పాకెట్ క్యాలెండర్‌ను శనివారం మండల కేంద్రంలో సర్పంచ్ ఫోరం మండల అధ్యక్షులు వెంగడ రమేష్ చేతుల మీదుగా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. సుజనకోట గ్రామానికి చెందిన వైజాగ్ హిందూస్థాన్ షిప్‌యార్డు ఉద్యోగి సమరెడ్డి బాలగంగాధర్ తిలక్, అతని సతీమణి ఉపాధ్యాయురాలు రోజా రమణి దంపతులు ప్రతీ ఏడాది అమ్మవారి పేరిట పాకెట్ క్యాలెండర్‌ను ముంద్రించి పండక్కు వచ్చే భక్తులకు అందిస్తున్నారు. ఈనెల 11,12, గిరిజన సంస్కృతి సాంప్రదాయ ప్రకారం గంగమ్మతల్లి పండుగను ఘనంగా జరగనుంది. ఈ పండుగకు పాకెట్ క్యాలెండర్‌ను అందించిన తిలక్, రోజారమణిలకు పలువురు అభినందించారు. ఆలయ కమిటీ చైర్మన్ సమరెడ్డి శంకర్‌రావు, కార్యదర్శి వెలగడ నీలకంఠం, ఉద్యోగులు, ఉపాధ్యాయులు, గ్రామస్తులు సూర్యనారాయణ, ధర్మారావు, రాధాకృష్ణ, నానిబాబు, మదన్, మోహన్, సదానందరావు పాల్గొన్నారు.

## ఇంటర్ పరీక్షా కేంద్రంలో అప్రమత్తంగా ఉండాలి :జి.మాడుగుల సిఐ రమేష్



ముంచంగిపుట్టు, మార్చి 9, ప్రభాతవార్త

ఇంటర్ పరీక్ష కేంద్రంలో బందోబస్తు నిర్వహించే సిబ్బంది నిత్యం అప్రమత్తంగా ఉండాలని జి.మాడుగుల సిఐ రమేష్ అన్నారు. మండల కేంద్రంలో జరుగుతున్న ఇంటర్ పబ్లిక్ పరీక్షల కేంద్రాన్ని శనివారం సిఐ రమేష్ తనిఖీ చేశారు. పరీక్షలు జరుగుతున్న విధానాన్ని పరిశీలించారు. విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా, మాస్ కాపీయింగ్‌కు ఆస్కారం లేకుండా పరీక్షలు జరిపించాలని చీఫ్ సూపరింటెండెంట్ శ్రావణ్‌కుమార్, ఆర్‌వో కిరణ్‌లకు సూచించారు. అనంతరం బందోబస్తు నిర్వహిస్తున్న పోలీస్ సిబ్బంది మాట్లాడి పరీక్షలు జరుగుతున్న సమయంలో 144 సెక్షన్ అమల్లో ఉంటుందని బయట వ్యక్తులు ఎవర్ని పరీక్ష కేంద్రంవైపు రాకుండా చూసుకోవాలని, పరీక్ష రాసే విద్యార్థిలకు పరీక్ష సమయంలో బయటకు వెళ్లకుండా తగు జాగ్రత్తలు పాటించాలని పరీక్షలు జరుగుతున్న అన్ని రోజులు నిబంధనలకు అనుగుణంగా విధులు నిర్వహించాలని సిఐ రమేష్ సూచించారు. ఈ తనిఖీల్లో ఎస్ఐ రవీంద్ర పాల్గొన్నారు.

## తృటిలో తప్పిన పెను ప్రమాదం



ఎస్.రాయవరం, మార్చి 8, ప్రభాతవార్త

మండలంలోని వెంకటాపురం గ్రామంలో పెను ప్రమాదం తప్పింది. శనివారం మధ్యాహ్నం గ్రామానికి చెందిన మరిశా వరలక్ష్మి మరియు ఆమె మనవడు మరిశా రవికుమార్ ఇద్దరు ఇంటి బయట కూర్చుని ఉండగా, ఇంటి స్లాబ్ ను ఆనుకొని ఉన్న సన్ సైడ్ విరిగి పడటంతో వరలక్ష్మికి తలకి ఒంటిపై తీవ్ర గాయాలైనట్లు బంధువులు తెలిపారు. మనుమడు రవికుమార్‌కి చేతిపై గాయం కావటంతో కుటుంబ సభ్యులు హుటాహుటిన నక్కపల్లి ప్రభుత్వాసుపత్రికి తరలించారు. వెంటనే వైద్యసహాయం అందడంతో ప్రాణాపాయం తప్పడంతో బంధువులు, గ్రామస్థులు ఊపిరి తీసుకున్నారు.

## వారాంతపు సంతలో తప్పిపోయిన చిన్నారి

### తల్లిదండ్రులకు అప్పగించిన పోలీసులు



ముంచంగిపుట్టు, మార్చి 9, ప్రభాతవార్త

మండల కేంద్రంలో శనివారం వారపు సంతలో చిన్నారి తప్పిపోయి పోలీస్ స్టేషన్‌కు చేరింది. తల్లిదండ్రులు కావాలంటూ చిన్నారి రోధిస్తూ ఉండడం, తల్లిదండ్రుల పేర్లు చిన్నారి చెప్పలేకపోవడంతో పోలీసులకు ఏమి చేయాలో తెలియని పరిస్థితి నెలకొంది. దీంతో స్పందించిన స్థానిక ఎస్ఐ రవీంద్ర తప్పిపోయిన చిన్నారి ఫొటోను సోషల్ మీడియాలో పోస్ట్ చేయించి వైరల్ చేసి మండల వాసులకు విజ్ఞప్తి చేయడం, వాట్సప్ గ్రూపుల్లో వైరల్ చేయడంతో ఎస్ఐ శ్రమ ఫలించింది. అప్పటికే తన కుమార్తెను వెతుకుతున్న తండ్రి ఆ పోస్ట్‌ను చూసి పోలీస్ స్టేషన్‌కు పరుగులు పెట్టారు. తప్పిపోయిన చిన్నారి తన కుమార్తె శిరీష అని నా పేరు పాంగి జగ్గారావు అని మాది పెదబయలు సీకరి గ్రామం అని చెప్పడంతో ఎస్ఐ రవీంద్ర పూర్తి వివరాలు సేకరించి, చిన్నారిని తండ్రికి అప్పగించారు. తప్పిపోయిన చిన్నారి తీరుపట్ల ఎస్ఐ రవీంద్ర చూపిన చొరపై మండల కేంద్ర వాసులు హర్షం వ్యక్తం చేశారు.

# ఈ వ్యర్థాలతో చర్మ సౌందర్యం ..



వ్యర్థాలు అంటూ వంటింట్లో చాలా పదార్థాల్ని పడేస్తుంటాం. కానీ వాటితోనూ బోలెడన్ని ఉపయోగాలున్నాయని తెలుసుకొని ఆశ్చర్యపోతుంటాం. గుడ్డు పెంకులు కూడా అలాంటివే! ఇంటి మొక్కలకు ఎరువుగా, చీడపీడల్ని నివారించడానికి.. ఇలా పలు రకాలుగా ఉపయోగపడే ఇవి చర్మ సౌందర్యాన్ని పెంపొందించ డంలోనూ దోహదం చేస్తాయంటున్నారు నిపుణులు అదెలాగో తెలుసుకుందాం..

**ముఖానికి మెరుపు ....**

చర్మంపై ఏర్పడే మృతకణాల వల్ల ముఖం అంద విహీనంగా కనిపిస్తుంది. అయితే వాటిని తొలగించి.. వాటి స్థానంలో కొత్త కణాల్ని ఉత్పత్తి చేసే గుణాలు గుడ్డు పెంకుల్లో ఉన్నాయంటున్నారు నిపుణులు. ముఖ్యంగా ఇందులోని క్యాల్షియం కొత్త కణాల ఉత్పత్తికి తోడ్పడుతుంది. ఇందుకోసం మన చేయాల్సిందల్లా. కొన్ని గుడ్డు పెంకుల్ని తీసుకొని శుభ్రంగా కడగాలి. ఆ తర్వాత వాటిని మెత్తటి పొడిలా చేసుకొని.. ఒక గుడ్డ తెల్లసొలో వేసి కలుపుకోవాలి. ఈ మిశ్రమాన్ని ముఖానికి అప్లై చేసుకొని అరగంటయ్యాక కడిగేసుకోవాలి. ఈ ఫేస్‌ప్యాక్ వల్ల ముఖానికి తేమ అందుతుంది. ఇది చార్మనికి ఎక్స్‌ఫోలియేటర్‌గా పనిచేస్తుంది. తద్వారా మృతకణాలు తొలగిపోయి ముఖం మెరుపును సంతరించుకుంటుంది. ఇలా వారానికి మూడుసార్లు చేస్తే సత్వర ఫలితం ఉంటుంది.

సున్నితమైన చర్మమా? ...

సున్నితమైన చర్మం ఉన్న వారు ఏ వాతావరణాన్నీ తట్టుకోలేదు. ఎండ వేడికి త్వరగా కందిపోవడం, చల్లటి వాతావరణంలో చర్మం పొడిబారిపోవడం, ఎర్రటి దద్దుర్లు.. వంటి సమస్యలు తలెత్తుతుంటాయి. ఇలాంటి వారు గుడ్డు పెంకుల్ని ఉపయోగిస్తే చక్కటి ఫలితం ఉంటుందంటున్నారు. ఇలాంటి వారు గుడ్డ, పెంకుల్ని ఉపయోఇస్తే చక్కటి ఫలితం ఉంటుందంటున్నారు నిపుణులు. ఇందుకోసం గుడ్డు పెంకుల్ని బాగా కడిగి పొడి చేసుకోవాలి. ఒక బౌల్ యాపిల్ సిడార్ వెనిగర్ తీసుకొని.. ఈ పొడిని అందులో వేసి బాగా కలుపుకొని ఐదు రోజుల పాటు నాననివ్వాలి.ఆ తర్వాత ఒక కాటన్‌ని ఈ మిశ్రమంలో ముంచి, పిండి ముఖానికి అప్లై చేసుకోవాలి. 20 నిమిషాల తర్వాత చల్లటి నీటితో శుభ్రం చేసుకోవాలి. ఇలా తరచూ చేస్తుంటే ఆయా సమస్యలు తగ్గుముఖం పట్టడం గమనించచ్చు.

.. మచి ఫలితాన్నిస్తుంది కదా అని ఏదైనా అతిగా వాడితే అనర్థమే.. అలాగే గుడ్డు పెంకుల్లోని క్యాల్షియం కూడా మోతాదుకు మించితే మంచిది కాదంటున్నారు నిపుణులు. కాబట్టి ఏ ప్యాక్‌లో ఎంత వాడాలన్న విషయంలో వ్యక్తిగత సౌందర్య నిపుణుల్ని సంప్రదించి సలహా తీసుకోవడం మంచిది.



# జీవిత పోరాటాన్నే పాఠంగా బోధిస్తూ..



**గృహహింసను భరించలేక భర్త నుంచి విడిపోయి, ఆర్థిక భారాన్ని, కన్నీటి సాగరానికి ఎదురీది సక్సెస్‌ను అందుకోవడం మహిళలకు తెలిసినంతగా బహుశా మరెవ్వరికీ తెలియదేమో. అన్ని ప్రతికూలతలను అధిగమించి అచెంచల సంకల్పంతో జీవితాలను మార్చుకోవడంలో వారి పట్టుదల, శ్రమ అసాధారణం. అలాంటి స్ఫూర్తి దాయకమైన మహిళా ఐఎఎస్ అధికారి సక్సెస్ స్టోరీ గుర్తించి తెలుసుకుందాం..**

మధ్యప్రదేశ్‌లోని మండై గ్రామంలోని గిరిజన కుటుంబంలో పుట్టింది సవిత ప్రధాన్. ఆర్థిక ఇబ్బందులతో సతమతవుతున్న ఆ కుటుంబంలో సవితకు లభించిన స్కాలర్‌షిప్ ఆమె చదువుకు ఆధారం. అలా కష్టపడి 10తరగతి పూర్తి చేసి తన గ్రామంలో టెన్త్ చదివిన తొలి అమ్మాయిగా నిలిచింది. ఆ తర్వాత ఆమెకు 7 కి.మీ దూరంలో కాలేజీలో చేరింది. ఆమె ఫీజు కట్టేందుకు తల్లి పార్ట్ టైం ఉద్యోగం చేసేది. డాక్టర్ కావాలన్న ఆశయంతో సైన్స్‌ని ఎంచుకుంది. కానీ 16 ఏళ్లు వచ్చాయో లేదో పెళ్లి చేశారు తల్లిదండ్రులు. బాగా డబ్బున్న కుటుంబం అన్న ఒకే ఒక్క కారణంతో సవితకు ఇష్టం లేకుండానే ఆమె పెళ్లి జరిగిపోయింది. ఇక్కడే సవిత జీవితంలో మరో మలుపు తిరిగింది. పెళ్లి తరువాత జీవితం దుర్భరంగా మారిపోయింది. అటు అత్తమామ వేధింపులు ఇటు, భర్త హింస మొదలైంది.కొటిన చంపేస్తానని బెదిరించేవారు భర్త. గర్భవతిగా ఉన్నప్పుడు కూడా తిండి సరిగా పెట్టేవారుకాదు. దొట్టెల్ని దాచుకుని దొంగచాటుగా తినేది. ఇదనదరు పిల్లలు పుట్టిన తరువాత కూడా ఇది ఆగలేదు. నరకం చూసింది. ఈ బాధలు తట్టుకోలేక ఇక జీవితాన్ని ముగించుకవోఆలని నిర్ణయించుకుంది. సీలింగ్ ఫ్యాన్‌కు ఉరివేసుకోబోతుండగా కిటికీలోంచి అత్తగారు చూసింది. అయినా ఏమాత్రం జాలి చూపలేదు సరిగదా. మరింత వేధించసాగింది. దీనికి తోడు రాక్షసుడివలె మారిన భర్త చివరికి తన కుఆరుడిని కూడా కొట్టడం మొదలు పెట్టాడు. దీంతో ధైర్యానినన కూడగట్టుకున్న సవిత తన పిల్లల కోసం బ్రతకాలని గట్టిగా భావించింది. కేవలం 2700 రూపాయలతో పిల్లలిద్దరితో ఇంటినుంచి బైటపడింది. తన జీవితాన్ని నిలబెట్టుకోవడానికి బ్యూటీ సెలూన్‌ను మొదలుపెట్టింది. ఇది చాలక పిల్లలకు ట్యూషన్లు చెప్పేది. ఇళ్లలో పనిచేసేది. దొరికిన పని అల్లా చేసేది. ఇది ఇలా సాగుతూండగానే



తల్లిదండ్రులు తోబుట్టువుల సాయంతో భోపాల్‌లోని బర్కతుల్లా విశ్వవిద్యాలయంలో పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్‌లో బిఏ డిగ్రీ చేసింది. డిగ్రీ చదువుతుండగానే సివిల్ సర్వీసెస్ గుఇరంచి తెలిసి వచ్చింది. మంచి జీతం, జీవితం రెండూ ఉంటాయని గ్రహించింది. ఇక అంతే కృషి, సంకల్పంతో తొలి ప్రయత్నంలోనే విజయం సాధిచింది. 24 ఏళ్ల వయసులో ఐఎఎస్ సాధించింది. తొలుత చీఫ్ మున్సిపల్ ఆఫీసర్‌గా ఆ తర్వాత వరుస ప్రమోషన్లను సాధించింది. ప్రస్తుతం, ఆమె గాయలియర్ అండ్ చంబల్ ప్రాంతాలకు తొలి అర్బన్ అడ్మినిస్ట్రేషన్ జాయింట్ డైరెక్టర్‌గా పనిచేస్తున్నారు. మొదటి భర్త నుంచి విడాకులు తీసుకున్న తర్వాత ఆమె మరో పెళ్లి కూడా చేసుకుంది. అంతేకాదు తనలాంటి మహిళలకు, అమ్మాయిలకు ధైర్యాన్నిచ్చేలా హిమ్మత్ వాలీ లడ్కియాన్ అనే యూట్యూబ్ ఛానెల్ కూడా స్టార్ట్ చేసింది. ఏ మీ అమ్మాయి మౌనంగా బాధపడకూడదనేదే ఆమె ఉద్దేశం. తన జీవిత పోరాటాన్నే పాఠంగా బోధిస్తూ ఎంతోమందికి స్ఫూర్తిగా నిలుస్తోంది సవిత. □

# దువ్వెన శుభ్రతకు వెనిగర్ !



దువ్వెనలో మురికి పేరుకుని నల్లగా కనిపిస్తే తప్ప దాన్ని శుభ్రం చేయాలన్న ధ్యాసే ఉండదు కొందరికి. కానీ ఆ నిర్లక్ష్యం మనకి ఎంత చేటు చేస్తుందో తెలుసా? తల్లో చుండ్రు, ఇన్‌ఫెక్షన్లు రావడానికి ఈ మురికే కారణం. అందుకే ఎప్పటికప్పుడు దువ్వెనలని ఇలా శుభ్రం చేసేకుందాం...

✵. బేకింగ్ సోడాలో కాసిని నీళ్ల కలిపి ఈ మిశ్రమంలో దువ్వెనను కనీసం అరగంట నాననివ్వాలి. ఆపై టూత్ బ్రష్‌తో తేలిగ్గా శుభ్రం చేసేయొచ్చు.

✵. వెడల్పాటి గిన్నెలో కొద్దిగా షాంపూ వేసి, తగినన్ని నీళ్ల కూడా వేసి ఆ నీటిలో హెయిర్ బ్రష్‌ను ఓ ఐదు నిమిషాలు ఉంచాలి. మురికంతా పోయి దువ్వెన శుభ్రపడుతుంది.

✵. వెనగర్ సహజ క్రిమిసంహారకం. ఒక బౌల్‌లో కొద్దిగా వెనిగర్ వేసి తగినన్ని నీళ్ల కలిపి దువ్వెనలని ఉంచాలి. తర్వాత గోరువెచ్చని నీళ్లతో కడగాలి. వెనిగర్‌కి బదులుగా నిమ్మరసాన్నీ ప్రత్యామ్నాయంగా వాడుకోవచ్చు. ఇవి మురికిని తొలగించడంతోపాటు చక్కని పరిమళాన్ని కూడా ఇస్తాయి. □

# పనిని నాణ్యతగా చేద్దాం !

**ఎంత పనిచేశాం అన్నది ముఖ్యం కాదు.. ఎంత బాగా చేశాం అన్నది ముఖ్యం. మరి ఆఫీసులో, ఇంట్లో గుట్టలుగా పేరుకున్న పనిని పద్ధతిగా, నాణ్యంగా చేయడం ఎలా అని ఎప్పుడైనా**



**ఆలోచించారా? ఆలోచించండి. లేదంటే పనిని ఆస్వాదించడం మానేసి, ఒత్తిడిగా భావిస్తారు.**

★. ఒకదాని తర్వాత మరొకటి చేసుకుంటూ వెళ్లిపోవడం కాకుండా మీపనిని విభజించుకోండి. అరగంటలోపు పూర్తయ్యేవి చిన్నవి. అంతకన్నా ఎక్కువ సమయం పట్టేవి పెద్దవి. ముందు పెద్దవి చేసేస్తే చిన్నవేముంది. చకచకా చేసుకుంటూ వెళ్లొచ్చు అనిపిస్తుంది కదా! కానీ చిన్నవే తొలుత పూర్తిచేయండి. ఏముందిలే అనుకుంటాం కానీ వీటినే త్వరగా మర్చిపోతాం.

★ మన ఆడవాళ్ల పరిస్థితే విచిత్రం. ఆఫీసులో పని చేయాలి. ఇంటి బాధ్యతలనూ ఓ కంట కనిపెట్టుకోవాలి.

ఆ రోజు భర్త, పిల్లలకు గుర్తు చేయాల్సినవి ఏమైనా ఉన్నాయా? ఇంట్లో గమనించుకోవల్సిన విషయాలు, పిల్లలు పూర్తిచేయాల్సిన హోంవర్క్‌లు వంటివి ఏమైనా ఉంటే ముందుగానే వాళ్లకో మెసేజ్ పెట్టేయండి. పని మీద నుంచి దృష్టి పక్కకు మళ్లదు.

★ ఆఫీసులో కొన్ని మీరే పూర్తి చేయాలి. వాటితో సమస్య ఉండదు. మరికొన్ని ఇతర విభాగాలతో కలిసి చేసేవి ఉంటాయి. ఇలాంటి వాటి విషయంలో వాళ్లతో ఎలా చేయాలన్నది ముందుగానే మాట్లాడండి. ఆఖరి నిమిషంలో హడావుడి, పొరపాట్లకు తావుండదు. మర్చిపోతామని జాబితాగా రాసుకుని పెట్టుకోవడం చాలామందికి అలవాటే! మంచిదే కానీ అది కళ్ల ముందు కనిపిస్తోంటే తెలియకుండానే ఒత్తిడి పెరుగుతుందట. కాబట్టి, పక్కన పెట్టేయండి. □

# శనగలతో సూపర్ రుచులు

తెల్లటి కాబూలీ శనగలు. గోధుమ రంగు దేశీ శనగలు వేటికవే మహా రుచి. నానబెట్టి మొలకలొచ్చాక తిన్నా, ఉడికించి గుగ్గిల్లు తిన్నా మంచి పోషకాహారం. ఇక శనగలతో చేసే వంటలైతే చేసే వంటలైతే వహ్వా అనిపిస్తాయి. వాటిల్లో మీ కోసం కొన్ని..

## కొబ్బరితో కూర...

**కావలసినవి :** శనగలు- 2 కప్పులు, ఉల్లి తరుగు- అర కప్పు, టొమాటో గుజ్జు, బచ్చలికూర తరుగు, కొబ్బరి కోరు- కప్పు చొప్పున, కొబ్బరి పాలు- అర కప్పు, ఆలివ్ నూనె-1 టేబుల్ స్పూన్, బిర్యానీ ఆకు-1, జీలకర్ర-చెంచా, అల్లం వెల్లుల్లి ముద్ద-చెంచా, ధనియాల పొడి, కారం, గరం మసాలా-చెంచా చొప్పున, పసుపు-పావు చెంచా,ఉప్పు-తగినంత, నిమ్మరసం-ఒకటిన్నర చెంచా, కొత్తిమీర తరుగు- అర కప్పు.



**తయారీ :** . ముందు రాత్రి నానబెట్టిన శనగలను నీళ్ల తీసేసి, కడిగి ఉడికించాలి. అడుగు భాగం మందంగా ఉన్నా పాత్రలో నూనె కాగాక.. బిర్యానీ ఆకు, జలలకర్ర అల్లం వెల్లుల్లి ముద్ద, ఉల్లి తరుగులను లేత గోధుమ రగు వచ్చేవరకూ వేయించాలి. అందులో టొమాటో గుజ్జు, ధనియాల పొడి, కారం, గరం మసాలా, పసుపు, ఉప్పు వేయాలి. రెండు నిమిషాలు వేయించి, ఉడికిన శనగలు, కొబ్బరి పాలు, బచ్చలికూర తరుగు, అర కప్పు నీళ్ల జతచేసి ఉడికించాలి. ఆరేడు నిమిషాల తర్వాత కొబ్బరి , నిమ్మరసం, కొత్తమీర తరుగు వేసి.. ఒక నిమిషం ఉంచి దించేయాలి. అన్నం, రొట్టెలు, క్వినోవా.. ఎందులోకైనా సూపర్‌గా ఉంటుందీ కూర.

## ఫలాఫెల్...



**కావలసినవి :** శనగలు-2 కప్పులు, శనగపిండి లేదా మైదా-2 టేబుల్ స్పూన్లు, ఉల్లి తరుగు-అర కప్పు, వెల్లుల్లి తరుగు-చెంచా, ధనియాల పొడి-2 చెంచాలు, జీలకర్ర చెంచా, మిరియాల పొడి-చెంచా, కారం-అర చెంచా, ఉప్పు-తగినంత, పచ్చిమిర్చి ముద్ద - అర చెంచా, కొత్తిమీర తరుగు - అర కప్పు, నూనె-వేయించేందుకు సరిపడా.

**తయారీ :** శనగలు కడిగి 12 గంటలు నానబెట్టాలి. వీటికి కాసనత గాల తగలాలి కనుక మూత పెట్టకుండా శుభ్రమైన వస్త్రాన్ని కప్పాలి. ఆ నీళ్ల తీసేసి కడిగి మిక్సీ జార్‌లోకి తీయాలి. అందులో శనగ లేదా మైదాపిండి, ఉల్లి, వెల్లుల్లి తరుగు, ధనియాల పొడి, జీలకర్ర, మిరియాల పొడి, కారం, ఉప్పు, పచ్చిమిర్చి ముద్ద, కొత్తిమీర తరుగు వేసికాస్త బరకగా ఉండేలా గ్రేండ్ చేయాలి. ఈ మిశ్రమాన్ని నిమ్మకాయంత ఉండలు చేసి కాగుతున్న నూనెతో వేయించుకుంటే సరిపోతుంది. ఇవి కొబ్బరి పచ్చడితో మరింత కమ్మగా ఉంటాయి.

## పంజాబీ ఛోలే...

**కావలసినవి :** శనగలు-2 కప్పులు, టొమాటో గుజ్జు-రెండున్నర కప్పు, ఉల్లి తరుగు కప్పు, అల్లం వెల్లుల్లి ముద్ద- ఒకటిన్నర చెంచా, యాలకులు -5, బిర్యానీ ఆకులు-2. దాల్చినచెక్క-అంగుళం ముక్క మిరియాలు పావు చెంచా , లవంగాలు -4, ఉప్పు-తగినంత, ఛోలే మసాలా-3 చెంచాలు, గరం మసాలా - పావు చెంచా, కారం-అర చెంచా, కొత్తమీర, తరుగు-అర కప్పు, జీలకర్ర పొడి-ఒకటిన్నర చెంచా, సన్నగా తరిగిన అల్లం పాదుచెంచా,మెంతి ఆకుల పొడి-అర చెంచా, నూనె-2 చెంచాలు, నెయ్యి-ఒక టేబుల్ స్పూన్.



**తయారీ :** శనగలు ముందు రోజు రాత్రి నానబెట్టి, ఆ నీళ్ల తీసేయాలి. వాటికి ఐదు కప్పుల నీళ్ల, ఉప్పు జతచేసి కుక్కర్‌లో ఐదు విజిల్స్ వచ్చేవరకూ ఉడికించాలి.కడాయిలో నూనె వేడయ్యాక బిర్యానీ ఆకులు, దాల్చినచెక్క మిరియాలు, యాలకులు, లవంగాలు వేయాలి. మంచి వాసన వస్తుండగా అల్లం వెల్లుల్లి ముద్ద , ఉల్లి తరుగు వేసి బంగారు రంగు వచ్చేవరకూ వేగనివ్వాలి. అందులో టొమాటో గుజ్జు వేసి ఉడికించాలి. మధ్యలో అడుగంటకుండా కలియబెడుతుండాలి. పావు గంట తర్వాత ఛోలే మసాలా, కారం ఉప్పు, జీలకర్ర పొడి, ఉడికించిన శనగల, కప్పు నీళ్ల ఇంకో ఆరేడు నిమిషాలు ఉడికించాలి. నీళ్ల ఇగిరి, చక్కగా ఉడికిందనుకున్నాక.. నెయ్యి, అల్లం తరుగు, గరం మసాలా, మెంతి ఆకులు పొడి, కొత్తిమీర తరుగు వేసి కలియబెట్ట దించేయాలి. అంతే ఘుమఘుమలాడే పంజాబీ ఛోలే తిని ఆనందించడమే తరువాయి.

## హమ్మస్ తాహినీ..

**కావలసినవి :** ఉడికించిన శనగలు-కప్పున్నర, నువ్వులు-ముప్పావు కప్పు, ఆలివ్ నూనె-4 టేబుల్ స్పూన్లు నిమ్మరసం-2 టేబుల్ స్పూన్లు, వెల్లుల్లి రెబ్బలు-2, ఉప్పు-తగినంత, రెడ్ పెప్పర్ ఫ్లేక్స్-అర చెంచా. కొత్తమీర తరుగు-చారెడు, సన్నగా తరిగిన ఉల్లి, టొమాటో, కీరదోస ముక్కలు-అన్నీ కలిపి అర కప్పు, పిటా బ్రెడ్-150 గ్రాములు.


**తయారీ :** ముందుగా నువ్వులను వేయించాలి. వాటికి రెండు టేబుల్ స్పూన్ల ఆలివ్ నూనె జతచేసి రుబ్బి, తాహినీ తయారుచేసుకోవాలి. పిటా బ్రెడ్‌ను కాస్త వేడి చేయాలి. మిక్సీ జార్‌లో ఉడికించిన శనగలు, కొన్ని నీళ్ల, మిగిలిన ఆలివ్ నూనె, నిమ్మరసం, వెల్లుల్లి రెబ్బలు ఉప్పు, తాహినీ వేసి మెత్తగా గ్రైండ్ చేయాలి. ఈ మిశ్రామాన్ని ఒక ప్లేటులోకి తీసి రెడ్ పెప్పర్ ఫ్లేక్స్ కొత్తిమీర తరుగు ఉల్లి టొమాటో, కీరదోస ముక్కలతో గార్నిష్ చేసి. పిటా బ్రెడ్‌తో సర్వ్ చేయాలి.



## చనా పులావ్ ...

**కావలసినవి :** శనగలు-2 కప్పులు, బాస్మతి బియ్యం-కప్పున్నర, నూనె-2 టేబుల్ స్పూన్లు, నెయ్యి-టేబుల్ స్పూన్, ఉల్లిపాయ-1, పచ్చిమిర్చి-4, వెల్లుల్లి రెబ్బలు-4, అల్లం ముద్ద-చెంచా, దాల్చినచెక్క-అంగుళం ముక్క, బిర్యానీ ఆకులు-2, మిరియాలు-అర చెంచా, బ్లాక్ కార్డమం-1, లవంగాలు-5, జీలకర్ర-టేబుల్ స్పూన్, ఉప్పు-తగినంత, కొత్తిమీర తరుగు-చారెడు.

**తయారీ :** శనగలు ముందు రోజు రాత్రి కడిగి నానబెట్టాలి. అడుగు భాగం మందంగా ఉన్న పాత్రలో నూనె కాగాక.. ఉల్లితరుగును వేయించాలి. అది కాస్త వేగాక, దాల్చినచెక్క బిర్యానీ ఆకులు, మిరియాలు, బ్లాక్ కార్డమం, లవంగాలు జీలకర్ర, సన్నగా తరిగిన పచ్చిమిర్చి, వెల్లుల్లి రెబ్బలు, అల్లం ముద్ద వేసి రెండు నిమిషాలు వేగనివ్వాలి. అందులో 8 కప్పుల నీళ్ల శనగలు వేసి కలియతిప్పి.. సెగ పెంచాలి. నీళ్ల మరుగుతున్నప్పుడు కడిగిన బియ్యం, ఉప్పు వేసి మీడియం సెగ మీద ఉడికించాలి. దించే ముందు నెయ్యి కొత్తిమీర వేయాలి. అంతే ఆహా అనిపించే రుచీ, పరిమళాలతో చనా పులావ్ తయారైపోతందుఇ. కీర దోస రైతాతో తింటే అదుర్స్ అనాల్సిందే ! □



# ప్రభువు త్యాగం గొప్పది..



'ఏలయనగా **పాపమువలన** వచ్చు జీతము మరణము, అయితే దేవుని కృపావరము మన ప్రభువైన క్రీస్తుయేసునందు నిత్యజీవము' (రోమా 6:23).'మన పాపములను మనము ఒప్పుకొనినయెడల, ఆయన నమ్మదగినవాడును నీతిమంతుడును గనుక ఆయన మన పాపములను క్షమించి సమస్త, దుర్నీతి నుండి మనలను పవిత్రులనుగా చేయును' (1 యోహాను 1:9). మనమంతా పాపం చేశాం. ఇందులో ఏ అనుమానం లేదు. చేసిన పాపానికి ధర్మశాస్త్రం ప్రకారం శిక్షను అనుభవించాలి. ఆ శిక్ష 'నిత్యనరకం'. అయితే మన దేవుడైన యేసుక్రీస్తు మనందరి దోషాలను, పాపాలను తనపై వేసుకుని, మనకు బదులుగా ఆయన శిక్షను అనుభవించాడు. 'కాబట్టి యిప్పుడు క్రీస్తుయేసునందున్న వారికి ఏ శిక్షావిధియు లేదు' (రోమా 8:1). ఇప్పటివరకూ పాపపు అంధకారంలో జీవిస్తున్న వారు ఎవరైనా సరే, క్రీస్తుయేసు నామంలో క్షమాపణలు వేడుకుంటే చాలు, ఉచితంగా రక్షణ భాగ్యం లభిస్తుంది. త్వరలో 'గుడ్‌ఫ్రైడే' రానున్నది. ప్రపంచమంతా ప్రభువు మరణాన్ని గుర్తుచేసుకుని, ఆయనను ఆరాధించేందుకు సిద్ధపడుతున్నది. యేసుక్రీస్తు నామంలో తప్ప మరే నామంలో రక్షణ లేదని దేవుడి వాక్యం సెలవిస్తున్నది. చాలామంది ఆచారాలు, సంప్రదాయాలు, క్రమశిక్షణతో కూడిన దైనందిన జీవితం, కులం, మతం, జాతిని బట్టి గర్విస్తుంటారు. ఇవన్నీ స్వనీతి. వీటినిబట్టి ఎవరూ తమకుతాముగా నీతిమంతులుగా తీర్చబడలేరు. నీతిమంతుడైన యేసుప్రభువు అనుగ్రహించే కృపను బట్టి, ఆయన ఇచ్చే ఉచిత రక్షణను బట్టి తప్ప ఏవిషయంలోనూ మనం గర్వించలేం. కాబట్టి దేవుడు అనుగ్రహించే రక్షణను నిర్లక్ష్యం చేయకుండా, ఆయన చెంతకు వచ్చి, పశ్చాత్తాపంతో ప్రార్థన చేసుకుంటే అదే గొప్ప భాగ్యం. లేకపోతే మన పాపంలోనే మనం మరణిస్తే, నిత్యనరకానికి చేరుకుంటాం. అప్పుడు ఎంత ఏడ్చినా, క్షమాపణలు వేడుకున్నా ప్రయోజనం ఉండదు. కృపామయుడు మనం ఆ బాధకు గురికాకూడదని, సమయం ఉండగానే తన సత్యసువార్త ద్వారా మనల్ని పిలుస్తున్నాడు. ఆయన చెంతకు చేరి, ఆయనను సేవిద్దాం.

-పి.వాణిపుష్ప

అంతర్వాణి

## చెలి చిట్కా

♦ ఖాళీ అయిన నెయ్యి లేదా నూనె ప్యాకెట్‌లో పప్పులు నిలువ చేసిన ఎంతో కాలం నిలువవుంటాయి.

♦ వాష్‌బేసిన్ రంధ్రాల్లో వాసనరాకుండా ఉండటానికి బేకింగ్ సోడావేసి వేడి నీరు పోయండి.

♦ అన్నం మెత్తబడినప్పుడు కొద్దిగా క్యారెట్ కోరు వేయండి. పొడిపొడిగా ఉంటుంది.

♦ చక్కెరపోసిపాత్ర అడుగుభాగమున లవంగములు వేసి చీమలు రావు. □

## ఘనంగా మహాశివరాత్రి జాతర మహోత్సవ వేడుకలు



శృంగవరపుకోట, మార్చి 9 ప్రభాతవార్త

ఉత్తరాంధ్ర ప్రసిద్ధి చెందిన పుణ్య క్షేత్రమైన ఎస్.కోట పట్టణ సమీపంలో కొండ ప్రాంతంలో ఉన్న శ్రీ ఉమా కోటి లింగేశ్వర స్వామి ఆలయం వద్ద అలాగే మండలంలోని దర్మవరం శ్రీ సన్యాసేశ్వర స్వామి ఆలయం వద్ద మహాశివరాత్రి సందర్భంగా శనివారం నాడు జరిగిన జాతర మహోత్స వ వేడుకలు అత్యంత ఘనంగా జరిగాయి. ఆయా ఆలయాలు వద్ద వేల సంఖ్యలో భక్తులు కిక్కిరిసి పోయారు. ముందు రోజు శుక్రవారం అర్ధరాత్రి నుంచే ఆయా ఆలయాలు వద్ద జాగరాలు నిమిత్తం భక్తులు ప్రత్యేకంగా బసలు ఏర్పాటు చేసుకున్నారు.



అనంతరం శనివారం మూడు గంటల ప్రాంతంలో పుణ్యగిరి పుట్టుదార వద్ద అలాగే దారగంగమ్మ లోయ వద్ద భక్తులు స్నానాలు ఆచరించి అనంతరం స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు, రుద్రాబిషేకాలు నిర్వమించారు. అలాగే దర్మవరం సన్యాసేశ్వర స్వామి ఆలయంలో కూడా భక్తులు స్వామి వారికి భక్తి శ్రద్దలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. గత ఏడాది కంటే ఈ ఏడాది జిల్లాతో పాటు విశాఖ, శ్రీకాకుళం, ఒడిశా తదితర ప్రాంతాల నుంచి ఆయా ఆలయాలకు సుమారు యాభై వేలకు పైగా భక్తులు వచ్చినట్లు సమాచారం. ఆలయాలకు వచ్చిన భక్తు రద్దీని దృష్టిలో ఉంచుకుని పుణ్యగిరి ఆలయ ట్రస్టు బోర్డు చైర్మన్ రామకృష్ణ, ఈఓ నాగేంద్ర భారీ ఏర్పాట్లు చేశారు. భక్తుల క్యూలైన్ సంబందించి ఎటువంటి తోపులాటలు జరగకుండా ఆలయాలు వద్ద బారికేడ్లను ఏర్పాటు చేశారు. అదేవిధంగా ఎస్.కోట ఆర్టీసీ డిపో మేనేజర్ కె. రమేస్ మొత్తం 18బస్సులను ఏర్పాటు చేశారు. అలాగే ఆలయాలు వద్ద ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ట్రాఫిక్ నియంత్రణ కోసం సిఐ మురళీరావు ఆధ్వర్యంలో, ఎస్.ఐ గంగరాజు పర్యవేక్షణలో 200 మందితో గట్టి పోలీసుబందోబస్తును ఏర్పాటు చేశారు. ఆలయాలు వద్ద మంచినీటి సౌకర్యం ఏర్పాటు, పారిశుద్దయ కార్యక్రమాలను నిర్వహించేదుకు ఆయా పంచాయతీ అధికారులు దృష్టి సారించారు. ఆయా ఆలయాల్లో స్వామివారిని విశాఖ పార్లమెంటు టీడీపీ ఇన్‌చార్జి ఎం.భరత్, డిఎస్పీ గోవింద, ట్రైనీ ఊపిపిఎస్ అధికారి ఎం.జావలి, రాష్ట్రటీడీపీ పార్టీ కార్యదర్శి గొంప కృష్ణ, ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు, ఇంకా పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు. రెండు రోజుల పాటు జరిగిన శివరాత్రి జాతర మహోత్సవాలు శనివారంతో ఘనంగా ముగిశాయి.

## 15వ తేదీన జరగబోయే కాంగ్రెస్ పార్టీ సభను జయప్రదం చేయండి : సరగడ

విజయనగరం అర్బన్, మార్చి 9 ప్రభాతవార్త

ఈ నెల 15వ తేదీన తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విశాఖపట్నం విచ్చేస్తున్న సందర్భంగా ఉమ్మడి విజయనగరం జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్దఎత్తున తరలిరావాలని విజయనగరం పార్లమెంటరీ పార్టీ కన్వీనర్ బొడ్డేపల్లి సత్యవతి పిలుపునిచ్చారు. శనివారం తోటపాలెంలో గల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పార్టీ విస్తృతస్థాయి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ ఎంతో చరిత్ర కలిగిన కాంగ్రెస్ పార్టీ ఈ విధంగా చిన్నాభిన్నం అవ్వడం అత్యంత బాధాకరమన్నారు. రానున్న రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో ప్రజలు ఎలాగైతే ఆదరించి అభిమానించారో ఆంధ్రప్రదేశ్‌లో కూడా పార్టీకి పునర్వైభవం తప్పక వస్తుందని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఇటీవల జరిగిన కాంగ్రెస్ పార్టీ విస్తృతస్థాయి సమావేశంలో పేద, మధ్య తరగతి ప్రజల కోసం అనేక పథకాలను ప్రకటించారని తెలిపారు. రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీకి మంచి ఆదరాభిమానాలు రావడానికి ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు, స్వర్గీయ రాజశేఖర్‌రెడ్డి కుమార్తె షర్మిల అహోరాత్రులు కష్టపడి పనిచేస్తున్నారని పేర్కొన్నారు. అటు కర్ణాటక, ఇటు తెలంగాణలో కూడా కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రులు ఉన్నారంటే ఆంధ్రప్రదేశ్‌కు ఎంతో బలమని రానున్న రోజుల్లో హస్తం పార్టీ జెండాను ఎగుర వేసేందుకు మనమంతా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, విజయనగరం ఇన్‌చార్జి నాగభూషణం, మహేష్, పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తూర్పు కాపులకు రాజ్యాధికారం ఇవ్వాలి ; రొంగలి రామారావు

విజయనగరం అర్బన్, మార్చి 9 ప్రభాతవార్త



విజయనగరం జిల్లాలో అత్యధిక జనాభా కలిగిన తూర్పు కాపులకు రాజ్యాధికారంలో మొండి చేయి చూపిస్తున్నారని తూర్పు కాపు సామాజిక వేదిక నాయకుడు రొంగలి రామారావు అన్నారు. శనివారం కామాక్షినగర్‌లోని తూర్పు కాపు సామాజిక భవనంలో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో అత్యధిక శాతం తూర్పు కాపులు ఉన్నప్పటికీ రాజకీయంగా తమకు కేటాయించిన సీట్లు మాత్రం తక్కువేనని అన్నారు. ఎస్.సి ఎస్.టి నిష్పత్తి ప్రకారమైనా సీట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. తూర్పు కాపులు ఆర్థికంగా రాజకీయంగా, సామాజికంగా కూడా వెనుకబడి ఉన్నారని వీరిని ముందుకు తీసుకెళ్ళాల్సిన బాధ్యత తూర్పుకాపు సామాజిక వేదికదేనని తెలిపారు. ఈ జిల్లాలో అత్యధికంగా ఎమ్మెల్యేలు, ఎంపి సీట్లను కూడా తూర్పు కాపులను కేటాయించాలి ్ర ందిగా కోరారు. అలా ఏ రాజకీయ పార్టీ అయితే తూర్పు కాపులకు అత్యధిక సీట్లు కేటాయిస్తుందో ఆ పార్టీకి తూర్పు కాపులంతా మద్దతు ఇస్తారని తెలిపారు. తూర్పు కాపులకు సీట్లు కేటాయించని వారికి తమ మద్దతు ఎట్టి పరిస్థితుల్లో ఉండదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో తూర్పు కాపు సామాజిక వేదిక ప్రదాన కార్యదర్శి ముదిలి నాగభూషణం, మంత్రి రమణమూర్తి, పిన్నింటి సూర్యనారాయణ, పిన్నింటి చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

## మహాప్రసాదం పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఎంపి అభ్యర్థి భరత్



శృంగవరపుకోట, మార్చి 9 ప్రభాతవార్త

మహాశివరాత్రి పురస్కరించుకుని శనివారం జరిగిన జాతర మహోత్సవ కార్యక్రమంలో భాగంగా ఎస్.కోటలోని పుణ్యగిరికి వెళ్ళే రోడ్డులో అన్నా క్యాంటీన్ వద్ద మాజీ ఎమ్మెల్యే కోళ్ళ లలితకుమారి అలాగే దారగంగమ్మ ఆలయం వద్ద రాష్ట్ర టీడీపీ కార్యదర్శి గొంపకృష్ణ ఆధ్వర్యంలో భక్తుల కోసం ఏర్పాటు చేసిన మహా ప్రసాదం పంపిణీ కార్యక్రమంలో విశాఖ పార్లమెంటు నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి ఎం.శ్రీ భరత్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం భర్ విలేకర్లతో మాట్లాడుతూ ఉత్తరాంధ్ర ప్రసిద్ధి పుణ్యక్షేత్రమైన పుణ్యగిరి ఇంకా అభివృద్ధికి నోచుకోలేదన్నారు. టీడీపీ, జనసేన పార్టీలు అధికారంలోకి రాగానే రెండోవ కాశీగా పిలవబడుతున్న పుణ్యగిరిని అభివృద్ధి చేస్తామని ఆయన తెలిపారు. రానున్న ఎన్నికల్లో టీడీపీ, జనసేన పార్టీలు అధికారంలోకి వచ్చేలా ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఇటీవల వైసిపి పార్టీ నుంచి టీడీపీ పారీల్లోకి చేరిన ఎంపిపి, వైస్ ఎంపిపి, సర్పంచ్, ఎంపిటిసిలు ఇతర నాయకులు, కార్యకర్తలకు ఈ సందర్బంగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా భరత్ పుణ్యగిరిలో శ్రీ ఉమాకోటిలింగేశ్వర స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి కోళ్ళ అప్పలరాంప్రసాద్, ఎంపిపి ఎస్.సోమేశ్వరరావు, వైస్ ఎంపిపి సుధారాణి, విశాఖ పార్లమెంటు టీడీపీ ఉపాధ్యక్షుడు ఆర్.చంద్రశేఖర్, పలువురు టీడీపీ నాయకులు, సర్పంచ్‌లు, సంతోషికుమారి, యాళ్ళ రమణ, పలువురు ఎంపిటిసిలు, కార్యకర్తలు, తెలుగు, యువత తెలుగు మహిళా పాల్గొన్నారు.

## విద్యార్థులు నాయకత్వ లక్షణాలు అలవర్చుకోవాలి



బొబ్బిలి, మార్చి 9 ప్రభాతవార్త

విద్యార్థులు నాయకత్వ లక్షణాలు అలవర్చు కోవాలని ఇందిరాగాంది డిగ్రీకళాశాల ప్రిన్సిపాల్ బలగ అప్పలనాయుడు అన్నారు. శనివారం నారాయనప్పవలస, కాశిందరవలస గ్రామాలలో జాతీయ సేవా ప్రేత్యేక శిభిరం ఏర్పాటు చేసారు. ఈకార్యక్రమంలో బాగంగా ప్రారంబ సమావేశంలో ముందుగా సీజనల్ వ్యాదులు పై గ్రామస్తులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని అన్నారు. విద్యార్థి ధశ నుంచే సేవా భావం కలిగి ఉండాలని అన్నారు. సమాజ సేవ చేయడం వలన మానసిక ఆనందం, నాయకత్వలక్షణం పెరుగుతుందని అన్నారు. ఇక్కడ వారం రోజులు విద్యార్థులు పని చేస్తారని అన్నారు. ఈకార్యక్రమంలో కోఆర్డినేటర్సు పి.రామకృష్ణ, వై సత్యనారామణ గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం

బొబ్బిలి, మార్చి 9 ప్రభాతవార్త :



అంతర్‌జాతీయ మహిళా దినోత్సవం జనసేన నియోజక వర్గ ఇన్‌చార్జి గిరడ అప్పలస్వామి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. శనివారం స్థానిక పార్టీ కార్యాలయంలో జనసేనపార్టీ, వీర మహిళలకు చీర. జాకెట్,పండ్లుతో ఇచ్చి ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతు మహిళలు అంతర్ జాతీయంగా ఎదగాలంటే ముందు చోరవతీసుకొని అన్ని సమాసేవా కార్య క్రమాలో ముందుండి నడపాలని అన్నారు. ప్రస్తుతం జనసేన పార్టీని ముందుకు నడుతుందికూడా మహిలలే అన్నారు. ఈకార్యతక్రమంలో జనసేన నాయకులు లెంకరమేష్,అడబాలనాగ్, దివ్య పాల్గొన్నారు.

## నెల్లిమర్ల టీడీపీలో నస...!.

విజయనగరం, మార్చి 9 ప్రభాతవార్త ప్రతినిధి



నెల్లిమర్ల నియోజకవర్గ టీడీపీలో నస ఇంకా తగ్గలేదు...నియోజకవర్గంలో టీడీపీ-జనసేన ఉమ్మడి అభ్యర్థిగా లోకం మాధవి పేరుని అధికారికంగా ప్రకటించిన తర్వాత నియోజకవర్గ టీడీపీలో నెలకొన్న అలజడి ఇంకా సద్దుమణగలేదు...టిక్కెట్ తనకే వస్తుందని గంపెడాశ పెట్టుకున్న టీడీపీ ఇన్‌చార్జ్ కర్రోతు బంగార్రాజు తనకెదురైన అనుభవాన్ని ఇంకా జీర్ణించుకోలేకపోతున్నారు..ఏదో ఒక అద్భుతం జరగకపోతుందా...పార్టీ పున: పరిశీలన చేయకపోతుందా...తనకి అభ్యర్థిత్వం రాకపోతుందా అని ఆయన ఇంకా ఎదురు చూస్తూనే ఉన్నారు..ఈ కారణంగానే లోకం మాధవికి ఆయన మద్దతు పలకలేకపోతున్నారు..ఆమెతో కలిసి తిరగలేకపోతున్నారు..ప్రచారం చెయ్యలేకపోతున్నారు.. ఇంకా మారాం చేస్తూనే ఉన్నారు...తన మనసులో మాటని ఆయన బాహాటంగానే చెబుతున్నారు...ఈ పరిస్థితుల్లో తెలుగు తమ్ముళ్ళు ఏం చెయ్యాలో తెలియక మల్లగుల్లాలు పడుతున్నారు...బంగార్రాజు మాట కాదనలేక, కాదనకుండా ఆయన వెంటే ఉండాలా లేక పార్టీ ఆదేశం ప్రకారం లోకం మాధవితో ప్రచారంలో పాల్గొనాలా అనేది తేల్చుకోలేక తెలుగు అన్నయ్యలు, తమ్ముళ్ళు సతమతమయ్యారు..ఈ నేపథ్యంలో శనివారం కీలకమైన పరిణామం చోటు చేసుకుంది....పార్టీ అధ్యక్షుడు అచ్చెన్న నుంచి కబురు వచ్చిందో లేక నియోజకవర్గ పరిధిలోని నాయకులే అనుకున్నారో..ఈ రెండూ కాకుండా తెర వెనుక ఉండి కథ, స్క్రీన్ ప్లే, డైరెక్షన్ ఇంకా ఎవరైనా చేశారో గానీ నాలుగు మండలాలకు చెందిన ముఖ్య నాయకులు పెళ్ళి ఊరేగింపుకెళ్ళిన చందంగా మందీ మార్బలాన్ని వెంటేసుకుని కార్లలో శ్రీకాకుళం జిల్లా కోటబొమ్మాళి వెళ్ళారు...అక్కడి పార్టీ కార్యాలయంలో అచ్చెన్నతో సమావేశమయ్యారు...బంగార్రాజు సంగతేంటని ఆయన వెంట వెళ్ళిన వారిలో కొంత మంది అచ్చెన్నను అడిగారు..పార్టీ ఆదేశం ప్రకారం లోకం మాధవికి మద్దతు ఇవ్వడం మినహా చేసేదేముందని మరి కొందరు తమ అభిప్రాయం వ్యక్తం చేశారు..దీనికి బంగార్రాజు వెంట వెళ్ళిన ఆయన వంది మాగధుల్లో కొంతమంది చాలా స్పీడ్‌గా రెస్పాండ్ అయ్యారు..బంగార్రాజు సంగతేంటని అడగడానికొస్తే ఇదేంటని కేకలు వేశారు...దీంతో కొద్ది నిముషాలు గందరగోళం నెలకొంది...వెంటనే అచ్చెన్న కలుగచేసుకుని మన చేతిలో ఏమీ లేదని, పార్టీ అధినేత చంద్రబాబు, జనసేనాని నిర్ణయం మేరకే టిక్కెట్ల కేటాయింపు జరిగిందని, జరుగుతుందని స్పష్టంచేశారు.....కాబట్టి ప్రకటించిన అభ్యర్థి ఎవరైనా వాళ్ళకి మద్దతు ఇవ్వాల్సిందేనని, పార్టీ అధికారంలోకి వస్తే ఏదో ఒక మంచి జరుగుతుందని కూడా అచ్చెన్న విస్పష్టంగా పేర్కొన్నారు...ఇక ఎలాంటి అనుమానాలు, సందేహాలు పెట్టుకోకుండా వెంటనే జనసేన అభ్యర్థి లోకం మాధవికి మద్దతు పలకడంతో పాటు ప్రచారంలో పాల్గొనాలని తేల్చి చెప్పేశారు...సహజంగానే ఇది బంగార్రాజు వర్గానికి మింగుడు పడలేదు...అక్కడ అచ్చెన్న సమక్షంలో ఆయన ఎదురుగా ఏమీ లేని కొంతమంది బయటకు వచ్చి మళ్ళీ హడావుడి చేశారు..మలి జాబితా ఇంకా విడుదల కావాల్సి ఉందని, అదొచ్చాక అప్పుడు సమిష్టి ప్రచారం చేద్దామనే వాదన తీసుకొచ్చారు..దీనికి అక్కడే ఉన్న నాయకుల్లో కొందరు భిన్నాభిప్రాయం వ్యక్తం చేశారు...పార్టీ అధినేత చంద్రబాబు ఆదేశించిన తరా ్వత, రాష్ట్ర పార్టీ అధ్యక్షుడు అచ్చెన్న ఇంత క్లారిటీగా చెప్పిన తర్వాత ఇంకా మీనమేషాలు ఎందుకని, ముహూర్తాలు ఎందుకనే వాదన వినిపించారు...ఇన్ని భిన్నమైన, విభిన్నమైన వాదనలు కొనసాగిస్తూనే తెలుగు అన్నయ్యలు తిరుగు ముఖం పట్టారు...కొసమెరుపు ఏంటంటే...ఎట్టి పరిస్థితుల్లోనూ అభ్యర్థిత్వం మారే ప్రసక్తే లేదని శనివారం అచ్చెన్న దగ్గరకెళ్ళిన నాయకుల్లో చాలా మంది చెప్పడం...!

## టిడ్కో ఇళ్ళ పట్టాలు పంపిణీ చేసిన కోలగట్ల

విజయనగరం, మార్చి 9 ప్రభాతవార్త ప్రతినిధి



టిడ్కో ఇంటి పట్టాల పంపిణీ సమయంలో ఏ ఒక్క లబ్దిదారుడూ లంచం ఇవ్వలేదని, అధికారులు సైతం లంచం తీసుకోకుండా పని చేశారని, ఈ ఘనత సీఎం జగన్మోహన్‌రెడ్డికే దక్కుతుందని విజయనగరం ఎమ్మెల్యే, రాష్ట్ర డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి అన్నారు. సారిపల్లిలో నిర్మించిన టిడ్కో ఇళ్ల నాలుగో దశ పంపిణీలో భాగంగా 1,024 మంది లబ్దిదారులకు ఆయన శనివారం పట్టాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటివరకు సారిపల్లిలో నాలుగు దశల్లో మొత్తం 2,656 ఇళ్ల పట్టాలను లబ్దిదారులకు అందజేశామన్నారు. ఎండాకాలంలో కూడా నగరంలో తాగునీటి సమస్య లేకుండా చేశామన్నారు. ఒక సామాన్య వ్యక్తినైన తాను ఎమ్మెల్యేగా విజయనగరాన్ని అభివృద్ధి చేసి చూపించానని, మరోసారి అవకాశం ఇస్తే సమస్యలు లేని విజయనగరంగా తీర్చుదిద్దుతానని ఆయన ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వైసిపికి చెందిన పలువురు నాయకులతో పాటు నగరపాలక సంస్థ అధికారులు, లబ్దిదారులు పెద్దఎత్తున పాల్గొన్నారు.



## ఎన్నికల కోసం పోలీసులు కవాతు

గరివిడి, మార్చి 9 ప్రభాతవార్త



రాబోయే సార్వత్రిక ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించడం, శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా ఉండటంలో భాగంగా ప్రజలను చైతన్య పరిచేందుకు గాను కేంద్ర పోలీసు బలగాలతో పాటు స్థానిక పోలీసులు శనివారం గరివిడిలో నిర్వహించిన పోలీసు కవాతు ప్రజల్ని ఆకట్టుకుంది. గరివిడి ప్రదాన రహదారిలో నిర్వహించిన కవాతు ప్రజలకు ప్రభావతం చేసింది. జిల్లా ఎస్పీ ఎం.దీపికాపాటిల్ ఆదేశాలు మేరకు నిర్వహించిన కవాతు ప్రజలను ఆలోచింపజేసింది. పోలీసులు పెద్ద సంఖ్యలో చేసిన కవాతు ఓటర్లను చైతన్య చకితులను చేసింది. పోలీసు బలగాలను చూసిన ప్రజానీకంలో ఆనందం నిండింది. ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరగాలని ఓటర్లు ఆకాంక్షించారు. చీపురుపల్లి సిఐ షణ్ముఖరావు, గరివిడి సబ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీసు ఎల్. దామోదరావు పాల్గొన్నారు. కాగా చీపురుపల్లిలో నిర్వహించిన కవాతులో ఎస్.ఐలు కిరణ్‌కుమార్‌నాయుడు, లోకేష్, స్థానిక పోలీసులు పాల్గొన్నారు.

## 30 మంది యువకులు రక్తదానం

దత్తిరాజేరు, మార్చి 9 ప్రభాతవార్త



మహిళాదినోత్సవ సందర్బంగా జనసేన పార్టీ ఆధ్వర్యంలో 30 మంది యువకులు మండల కేంద్రంలో శనివారం రక్తదానం చేశారు. న్యూలైఫ్ బ్లడ్ సెంటర్ వారిచే జన సైనికుడు మిత్తిరెడ్డి తిరుపతి ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర రాజకీయ వ్యవహారాల కమిటీ సభ్యురాలు మాజీ మంత్రి పడాల అరుణమ్మ సేవా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ మహిళలకు రక్షణగా ఉండాలని ఇటువంటి సేవా కార్యక్రమాలు యువకులు ఎంతో ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకుడు పడాల శరత్, మండల అధ్యక్షుడు చప్ప అప్పారావు, ములక్కాల జగన్ తదితరులు పాల్గొన్నారు.

## తెట్టంగి గ్రామంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల మంజూరు

గుర్ల, మార్చి 9 ప్రభాతవార్త



మండలంలోని తెట్టంగా గ్రామంలో ప్రభుత్వం జూనియ ర్ కళాశల మంజూ రు కావడం తో సుమారు 15 గ్రామా ల విద్యార్థినీ విద్యా ర్లు ఉ కష్టాలు తీర నున్నట్లు రాజం నియోజకవర్గ పరిశీలకులు కె.వి సూర్య నారాయణరాజు, జిల్లా వెసాసర్ పార్టీ కార్యవర్గ సభ్యుడు పొట్నూరు సన్యాసి నాయుడు, జడ్పీ టీసీ శీర అప్పలనాయుడు, మండల పార్టీ అధ్యక్షుడు జమ్ము స్వామినాయుడు, పేర్కొన్నారు. శనివారం స్థానిక పార్టీ కార్యాలయంలో విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ కృషి వల్ల మండలంలో రెండవ జూనియర్ కళాశాల మంజూ రు కావడం పట్ల వారు హర్షం వ్యక ం చేశారు. గ్రామీణ ప్రాంతాలలో ఉన్న నిరుపేదలకు విద్య అందిం చాలని సంకల్పంతో కళాశాల మంజూరు కావడం మంత్రి బొత్స కృషి చేయడం పట్ల అభినందనలు వెల్లివెత్తారు. ఈ కార్య క్రమంలో మండల జెపిసి కన్వీనరు బెల్లాన బంగారునాయుడు, కెంగువ మధు, వైస్ ఎంపిపి తోట తిరుపతిరావు, గూడెం, తెట్టంగి సొసైటీ చైర్మన్లు రెడ్డి మురళీధరరావు, రవిబాబు, వివిధ గ్రామాల సర్ప ంచ్‌లు, ఎంపిటిసిలు సి.హెచ్ అప్పలనాయుడు గోవింద్, ప్రసాద్, అట్టాడ అప్పలరాజు పాల్గొన్నారు.

పార్వతీపురం మన్యం
విజయనగరం
25 Glorious years
వార్త

## అంగరంగ వైభవంగా శివపార్వతుల కల్యాణం

గరుగుబిల్లి, మార్చి 9 ప్రభాతవార్త



మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని మండల పరిధిలోని బురద వెంకటాపురం గ్రామంలోని శివాలయంలో శనివారం శివపార్వతుల కల్యాణంను అంగరంగవైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విఘ్నేశ్వర పూజ, పుణ్యాహవాచనం, మండల పారధనలు, కంకణధారణ, తదితర పూజా కార్యక్రమాలు జరిగాయి. అనంతరం ఆలయ ప్రాంగణంలో శివపార్వతుల కల్యాణంను వీరఘట్టంకు చెందిన ప్రముఖ యోగ కర్త అసంఖ్యాక దేవాలయాల ప్రతిష్టాపకులు ఎస్.వి.ఎల్.ఎస్.శర్మయాజి, సంపూర్ణ పర్యవేక్షణలో రుత్వికులు నిర్వహించారు. బొత్స చక్రదర్ దంపతులతో పాటు బొత్స జగదీష్ దంపతులు శివపార్వతుల కల్యాణంను జరిపించుకున్నారు. ఈ కల్యాన మహోత్సవంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు జరిపారు. అదేవిధంగా మహాశివరాత్రి పర్వదిన సందర్బంగా బొత్స చక్రధర్, బొత్స జగదీష్‌ల ఆధ్వర యంలో భారీ అన్నదాన కార్యక్రమం నిర్వమించారు. అధిక సంఖ్యలో భక్తులు అన్న ప్రసాదమును స్వీకరించారు.

## ఎంవిఆర్‌జిర్ కళాశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం

విజయనగరం అర్బన్, మార్చి 9 ప్రభాతవార్త



ఎంవిజిఆర్ కళాశాల మహిళా సాధికారత సెల్ బుధవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని మహిళల్లో పెట్టుబడి పెట్టబడి పెట్టండి పురోగతిని వేగవంతం చేయండి అనే థీమ్‌తో జరుపుకుంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథగా జెఎన్‌టియ జివి విజయనగరం రిజిస్ట్రార్ ప్రొఫెసర్ జి.జయసుమ, గొంప అతిథిగా విశాఖపట్నం ఎస్.ఎస్.టి.ఎల్‌లోని సైంటిస్ట్ జి.ఎం విజయ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నాయకత్వ పాత్రల్లో ఉన్న మహిళలపై వారు ఎదుర్కొన్న సవాళ్ల, కార్యాలయంలో వారు పొంచే సెలవుల మొత్తంతో సహా వాళ్ల అనుభవాలను పంచుకున్నారు. ఆమె ఒకే ఇంటిలోని పురుషులు, మహిళలు చేసిన విభిన్న సహకారాలపై వర్క్ ఫ్రొం హోం నుంచి చేసే పనిపై కూడా మాట్లాడారు. ఈవెంట్‌లో విజేలందరికీ బహుమతులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంవిజిఆర్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్.రమేస్, డాక్టర వై.ఎం.సి శేఖర్, వైస్ ప్రిన్సిపాల్ ఎం.వి.జార్ ప్రొఫెసర్ పి.యూ.కె ప్రభ, తదితరులు పాల్గొన్నారు.

## 40 విశ్రాంత బెంచీలు ఏర్పాటు

కురుపాం, మార్చి 9 ప్రభాతవార్త



మండల కేంద్రంలో పలు వీధుల జంక్షన్‌ల వద్ద విశ్రాంతి బెంచీలను శనివారం కురుపాం మేజర్ పంచాయతీ వారు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఉప సర్పంచ్ గార్ల సుజాత, షేక్ ఆదిల మాట్లాడుతూ వృద్దులు, యువత సేద తీర్చుకునేందుకు ఆర్థిక సంఘం నిధులతో 40 బెంచీలను ఏర్పాటు చసినట్లు తెలిపారు. గ్రామ పంచాయతీ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## గర్బిణీల ఆరగ్యో శ్రేయస్సే ధ్యేయంగా పిఎంఎస్ఎంఎ డిఎంఒ

బలిజిపేట, మార్చి 9 ప్రభాతవార్త



గర్బిణీల ఆరోగ్య శ్రేయస్సుకై అంకిత భావంతో వైద్య సేవలు అందజేయాలని జిల్లా మలేరియా అధికారి (డిఎంఒ) డాక్టర్ టి.జగన్మోహన్‌రావు అన్నారు. అరసాడ పిహెచ్‌సిలో నిర్వహించి పిఎంఎస్ఎంఎ కార్యక్రమాన్ని శనివారం ఆయన తనిఖీ చేశారు. గర్బిణీలకు నిర్వహిస్తున్న ఆరోగ్య తనిఖీలు, వైద్య పరీక్షలు పరిశీలించి వాటి నివేదికలను మాతా శిశు సంరక్షణ కార్డులో తనిఖీ చేశారు. కొత్తగా ఆరోగ్య సమస్యలు గుర్తిసే హై రిస్క్‌గా పరిగణించి ఆరోగ్య పర్యవేక్షణ చేయాలని సిబ్బందిని ఆదేశించారు. ఆరోగ్య కేంద్రాల్లో క్షేత్రస్థాయిలో గర్బిణీలకు వైద్య సేవలు అందజేయడంలో సేవా దృక్పథాన్ని కనబరిచి వారి ఆరోగ్య వృద్దికి తోడ్పడాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యధికారి డాక్టర్ పావని, సూపర్ వైజర్స్ నారాయణరావు, కె.సత్యవతి వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గెడ్డపువలసలో మేము సిద్ధం మా బూత్ సిద్ధం

గరివిడి, మార్చి 9 ప్రభాతవార్త

మండలంలోని గెడ్డపువలస గ్రామంలో శనివారం మండల వైకాపా అద్యక్షుడు కొణిశి కృష్ణంనాయుడు ఆధ్వర్యంలో మేము సిద్ధం మా బూత్ సిద్ధం కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో జగన్మోహన్‌రెడ్డి ప్రజలకు అందించిన సంక్షేమ పథకాలు ప్రజలకు వివరించాలని వైకాపా నాయకులు బూత్ కమిటీ సభ్యులకు సూచించారు. ప్రతీ ఇంటికి సంక్షేమ పథకాలు అందించామని ప్రజలకు విపులంగా వివరించి వైకాపా ప్రభుత్వంకి ఓటు వేసే విధంగా కృషి చేయాలన్నారు. ప్రజల వద్దకే పాలన తీసుకెళ్ళిన ముఖ్య మంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డిని మళ్ళీ సీఎంగా బాధ్యతలు చేపట్టే విధంగా కిందిస్థాయి సిబ్బంది పాటు పడాలని వైకాపా నాయకులు కోరారు. మంత్రి బొత్స సత్యనారాయణ, ఎంపి బెల్లాన చంద్రశేఖర్‌ను గెలిపి ంచుకునే బాద్యత మనపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మండల వైకాపా నాయకులు పాల్గొన్నారు.

## బేబినాయనను గెలిపించాలి

రామభద్రపురం, మార్చి 9 ప్రభాతవార్త



రానున్న ఎన్నికల్లో బొబ్బిలి టీడీపీ అభ్యర్థి బేబినాయనను గెలిపించాలని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి చింతల రామకృష్ణ అన్నారు. రామభద్రపురంలో బాబు ష్యూరిటీ భవిష్యత్ కార్యక్రమంలో భాగంగా ప్రజలకు కరపత్రాలను పంపణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో టీడీపీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. 50 ఏళ్ళకి బీసీలకు పింఛన్ టీడీపీ అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షుడు కరణం విజయబాస్కరరావు, మండల టీడీపీ నాయకులు, వెంకటి తాటి శ్రీనివాసరావు, యోగి నాయుడు, చింతల చిన్నమ్మ తల్లి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ పరీక్షలు

బలిజిపేట, మార్చి 9 ప్రభాతవార్త



స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ పరీక్షలు శనివారం మ్యాథ్స్ ఐడి, జువాలజీ 1 హిస్టరీ 1 పరీక్షలకు 319 మందికి 24 మంది పరీక్షకు హాజరు కాలేదు. 295 మంది హాజరయ్యారని ప్రభుత్వ జూనియర్ కళాశాల చీఫ్ సూపరింటెండెంట్ పి.వి గోపీకృష్ణ తెలిపారు. ఈ కళాశాల సెంటర్‌లో జరిగిన ఏడు రోజులు ప్రశాంతంగా పరీక్షలు జరిగాయని ఆయన పేర్కొన్నారు.

# 'భీమా'ను ఆదరిస్తున్న ప్రేక్షకులకు ధన్యవాదాలు : గోపీచంద్

మాచో హీరో గోపీచంద్ యూనిక్ యాక్షన్ ఎంటర్‌టైనర్ భీమా. ఎ.హర్ష దర్శకత్వం వహించారు. ఈచిత్రాన్నిశ్రీసత్యసాయి ఆర్ట్స్ పతాకంపై కెకె రాధామోహన్‌నిర్మించారు. ప్రియాభవానీ



శంకర్,మాళవిక శర్మ హీరోయిన్లుగా నటించారు.. ఈనేపత్యలో యూనిట్‌మీడియాతో మాట్లాడింది..ఇంత మంచి చిత్రాన్ని ఆదురిస్తున్నప్రేక్షకులకు ధన్యవాదాలు అన్నారు. కార్య క్రమంలో నిర్మాత కెకె రాధామోహన్, డాక్టర్ నరేష్ వీకే తదితరులు మాట్లాడారు.

# 'వెయ్ దరువెయ్..' రిలీజ్ డేట్

సాయిరామ్ శంకర్, యషా శివకుమార్, హెబ్బాపటేల్ జోడీగా నటించిన చిత్రం వెయ్ దరు వెయ్...లక్ష్మీనారాయణ పొత్తూరు సమర్పణలో సాయి తేజ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై నవీన్‌రెడ్డి దర్శకత్వంలో దేవరాజ్ పోతూరు నిర్మించిన చిత్రం వెయ్ దరువెయ్.. మార్చి 15న విడుదల కానుంది. ఈసందర్భంగా నిర్మాత దేవరాజ్ పోతూరు మీడియాతో మాట్లాడారు.. ఆయన మాటల్లోనే.. మా సాయితేజ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌లో మేం చేసిన రెండో సినిమా అని అన్నారు. నవీన్‌రెడ్డిగారు చెప్పి కథ వినగానే చాలా నచ్చిందనానరు. ఈ సయంలో రెండు విషయాలపై క్లారిటీగా ఉండాల నుకుంటున్నట్టు తెలిపారు.. 36రోజుల్ల సినిమాను పూరినతచేయాలనేది రెండో విషయం అని అన్నారు.. అందరై సెట్స్‌లో ఉండేలా ముందుగా మాట్లాడుకున్నామనితెలిపారు. సాయిరామ్ శంకర్‌తో నాకు మంచి రిలేషన్ ఉందని, ఫిట్నెస్‌ను ఇప్పటికీ అలాగే మెయిన్‌టైన్ చేస్తున్నారని తెలిపారు.. ఈ సినిమాతో ఆయన కమ్ బ్యాక్ అవుతారనే నమ్మకం ఉందన్నారు.



# ప్రిన్స్, నరేష్ అగస్త్య హీరోలుగా 'కలి'

యంగ్ హీరోలు ప్రిన్స్, నరేష్ అగస్త్య నటిస్తున్న తాజా చిత్రం కలి.. ఈచిత్రాన్ని కె.రాఘవేంద్ర రెడ్డి సమర్పణలో రుద్ర క్రియేషన్స్ నిర్మిస్తోంది.. శివ శేషు దర్శకత్వం వహిస్తునానరు. లీలా గౌతమ్ వర్మ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. సైకలాజికల్ థ్రిల్లర్ కథతో తెరకెక్కుతున్నఈసినిమా షూటింగ్ పూర్తిచేసుకుంది.. మహాశివరాత్రి సందర్భంగా స్పెషల్ పోస్టర్‌ను విడుదలచేశారు.. ఈ



పోస్టర్ ఆసక్తికరంగా ఉంది.. పోస్ట్‌ప్రొడక్షన్‌కార్యక్రమాలు జరుపుకుంటోంది... ఈసినిమాను ఏప్రిల్ ద్వితీయార్ధంలో విడుదల చేయటానికి సన్నాహాలు చేస్తున్నారు. కల్కి పాత్రచుట్టూ అల్లుకున్న ఈ కొత్త కథాంశం సినిమా ప్రేక్షకులకు సరికొత్త అనుభూతి అందిస్తుందని టీం పేర్కొంది...

# 'కన్యాకుమారి' నుంచి సాంగ్ రిలీజ్

గీత్ సైని, శ్రీచరణ్ రాచకొండ జంటగా నటిస్తున్న సినిమా కన్యాకుమారి.. ఈచిత్రాన్ని రాడికల్ పిక్చర్స్ బ్యానర్‌పై దర్శక, నిర్మాతగా దామోదర రూపొందిస్తున్నారు.. విలేజ్ బ్యాక్‌డ్రాప్‌లో రూపొందుతోంది. ఈసినిమా అన్నికార్యక్రమాలు పూర్తిచేసుకుని రిలీజ్‌కు రెడీ అయ్యింది. మహా



శివరాత్రి సందర్భంగా కన్యాకుమారి సినిమా నుంచి కత్తిలాంటి పిల్లవే.. అనే లిరికల్ సాంగ్‌ను విడుదలచేశారు.. దామోదర సృజన్ లిరిక్స్ అందించారు.. ధనుంజయ్ ఆలపించారు.. రవి నిడమర్తి బ్యూటిఫుల్‌గా ట్యూన్ చేశారు.. ఈచిత్రం నుంచి ఇప్పటికే హీరో విజయ్ దేవరకొండ రిలీజ్ చేసిన టీజర్‌కు మంచి స్పందన వచ్చిదఇ.. ఈ సాంగ్ కూడా ఇన్‌స్టెంట్ హిట్ అయ్యేలా క్యాచీగా ఉంది.. త్వరలోనే ఈచిత్రం రిలీజ్ డేట్‌ను మేకర్స్ ప్రకటించనున్నారు.



న్యూ ఫోటో లుక్: ఆదితి అగర్వాల్

# తెలంగాణ మంత్రి సీతక్కచే 'షరతులు వర్తిస్తాయి' సాంగ్ రిలీజ్

చైతన్యరావు, భూమిశెట్టి జంటగా నటించిన చిత్రం షరతులు వర్తిస్తాయి... కుమారస్వామి దర్శకత్వం వహించారు.. ఈచిత్రాన్ని స్టార్ లైట్ స్టూడియోస్ బ్యానర్‌పై నాగార్జున సామల , శ్రీష్‌కుమార్ గుండా, డాక్టర్ కృష్ణకాంత్ చిత్తజల్లు నిర్మిస్తున్నారు. ఈచిత్రం ఈనెల 15న విడుదల కానుంది.. ఈసినిమా నుంచి 'ఆకాశం అందనీ.. ' అనే లిరికల్ సాంగ్‌ను తెలంగాణ మంత్రి సీతక్క విడుదలచేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ, తరతరాలుగా మహిళ అణచివేతకు గురవుతోందని



తెలిపారు. వారికంటూ ఉన్నప్రత్యేమైన రోజు మహిళా దినోత్సవం అన్నారు. ఈ తరుణంలో ఈచిత్రంలోని పాటను విడుదల చేయటం ఆనందంగా ఉందన్నారు.. మనుషుల జీవితాలన్లని కథలు, వెతలు, భావోద్వేగాలన్నీ ఈసినిమాలోఉంటాయన్నారు. హీరో చైతన్య,ఇతర నటీనటులకు, దర్శకుడు కుమారస్వామి,మామిడి హరికృష్ణ లిరిసిస్ట్ చైతన్య పింగలి, అందికీ శుభాకాంక్షలు అని అన్నారు. కార్యక్రమంలో మామిడి హరికృష్ణ, దర్శకుడు కుమారస్వామి, హీరో చైతన్యరావు తదితరులు మాట్లాడారు.

# చేతన్ కృష్ణ, హెబ్బాపటేల్ జంటగా 'ధూం..ధాం'

చేతన్‌కృష్ణ, హెబ్బాపటేల్ హీరో హీరోయిన్లుగా నటిస్తున్నచిత్రం ధూం ,..ధాం... సాయికుమార్ , వెన్నెల కిశోర్, పృధ్వీరాజ్, గోపరాజు రమణ తదితరుల నటిస్తున్నారు. ఈచిత్రాన్ని ఫ్రైడే ఫ్రేమ్స్ వర్క్స్ బ్యానర్‌పై ఎంఎస్ రామ్‌కుమార్ నిర్మిస్తున్నారు. లవ్, ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా దర్శకుడుసాయి కిశోర్ మచ్చ రూపొందిస్తున్నారు.. గోపీ మోహన్ స్టోరీ స్క్రీన్‌ప్లే అందిస్తున్నారు..



ప్రస్తుతం చిత్రీకరణ తుది దశలో ఉంది.. ఈసినిమా ఈ సమ్మర్‌కు విడుదలకు రెడీ అవుతోంది. తాజాగా ఈచిత్రం ఫస్ట్‌లుక్ పోస్టర్‌ను విడుదల చేశారు.. పెళ్లి బారాత్‌లో హీరో, హీరోయిన్లు హ్యాపీగా డ్యాన్స్ చేస్తున్న స్టిల్‌ను విడుదల చేశారు.. కలర్‌ఫుల్‌గా ఉన్న ఈ ఫస్ట్‌లుక్ పోస్టర్ ఆకట్టుకుంటోంది. ఓమంచి లవ్, ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా అన్నివర్గాల ప్రేక్షకులను ఆకట్టుకునేలా

# 'ప్రేమలు'కు తెలుగులోనూ మంచి స్పందన రానుంది: దిల్ రాజు

ఈ ఏడాది ఫిబ్రవరి 9న విడుదలైన మలయాళ చిత్రం ప్రేమలు.. బ్లాక్‌బస్టర్ అందుకుంది.. మంచి కామెడీ, లవ్ అనే అంశాలతో చిత్రం స్టోరీ లైన్, దాన్ని తెరకెక్కించిన విధానాన్ని ప్రేక్షకులు అద్భుతమని మెచ్చుకున్నారు.. ఈచిత్రాన్ని తెలుగు ప్రేక్షకులకు పాన్‌ఇండియా డైరెక్టర్ రాజమౌళి



తనయుడు కార్తికేయ అందించారు. తాజాగా ఈమూవీ తెలుగు వెర్షన్‌కు మంచి స్పందన వస్తోంది. ఈనేపథ్యంలో దిల్‌రాజు మాట్లాడారు.. ఫిబ్రవరి 9న ప్రేమలు విడుదలైన హిట్ అయ్యిందన్నారు. మాలయాళ సినిమా అయినప్పటికీ హైదరాబాద్‌లోనేసినిమా షూటింగ్‌చేశారని తెలిపారు.. మన లొకేషన్స్‌లో చిత్రీకరణ జరిగిందన్నారు. 90శాతం కథ హైదరాబాద్‌లోనే పూర్తయిందని తెలిపారు.. కార్యక్రమంలో ఎస్ఎస్ కార్తికేయ, ఆదిత్య తదితరులు మాట్లాడారు.

# 'గామా' అవార్డుల్లో 'బేబి'కి బెస్ట్ యాక్టర్ అవార్డు అందుకున్న ఆనంద్ దేవరకొండ

దుబాయ్‌లో ఘనంగా జరిగిన గామా అవార్డుల వేడుకలో బెస్ట్ యాక్టర్‌గా ఆనంద్ దేవరకొండ అవార్డును దక్కించుకున్నారు.. బేబి సినిమాలో ఆయన హార్ట్‌టచింగ్ పెర్ఫామెన్స్‌కు ఈ అవార్డు సొంతమైంది.. ఆనంద్‌కు ఇదే తొలి బిగ్ అవార్డు. నటుడిగా ఆనంద్ ప్రతిభకు దక్కబోయే అవార్డుకు ఇదే తొలిమెట్టుగా భావిస్తున్నారు. . దొరసాని సినిమాతో టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇచ్చి ఆనంద్ దేవరకొండ తొలి సినిమాతోనే మంచి ప్రయతనం చేశారని మంచి పేరు తెచ్చుకున్నారు. మిడిల్ క్లాస్ మెలోడీస్ పుష్పక విమానం వంటి సినిమాతో కంటెంట్ ఓరియెంటెడ్ మూవీస్‌చేస్తూ తన



కంటూ గుర్తింపు పొందారు.. సినిమా రిజల్ట్‌తో పనిలేకుండా రొటీన్, రెగ్యులర్ ఫార్మాట్ కమర్షియల్ సినిమాలకు భిన్నంగా మూవీస్ చేస్తూ నటుడిగా పేరుసంపాదించుకున్నారు. గత ఏడాది ప్రేక్షకుల ముందుకు వచ్చిన బేబిమూవీ ఆనంద్ దేవరకొండకు బిగ్ బ్లాక్ బస్టర్ ఇచ్చింది.. ఈసినిమాలో ఆయన భగ్న ప్రేమికుడిగా ఆనంద్ నటన ప్రేక్షకుల మనసులను తాకింది.. గామా అవార్డుల్లో బేబి సినిమాకు బెస్ట్ యాక్టర్ అవార్డు దక్కటం ఆనంద్ పడిన కష్టానికి ఆయన నటన ప్రతిభకు దక్కిన బహుమతిగాపేర్కొంటున్నారు. ఈఅవార్డు ఇచ్చిన స్ఫూర్తితో మరిన్ని సినిమాల్లో నటించబోతున్నారు. ప్రస్తుతం ఆయన గంగం గణేశా, డ్యూయట్ సినిమాలతోపాటు బేబి టీమ్ కాంబినేషన్ మూవీలో నటిస్తున్నారు..

# 'మా అమ్మ ఎప్పటికీ నాతోనే ఉండాలి'

సమాజంపట్ల బాధ్యత, దేశం పట్ల ప్రేమ, మహిళల పట్ల గౌరవం , ఉన్న కథానాయికల జాబితాలో ముందు వరుసలో ఉంటారు హీరో సాయి దుర్గతేజ్,. ఇప్పటికే పలు సేవా కార్యక్రమాలు కూడ నిర్వహించారు.. తన సంపాదనలో కొంత చారిటీకి ఇస్తన్నారు.. ఇపుడు ఆయనకు సరసన కలర్స్ స్వాతి నటించినచిత్రాన్ని దిల్‌రాజు ప్రొడక్షన్స్ పతాకంపై కలసి సాయి దుర్గతేజ్ సొంత సస్థ దుర్గ ప్రొడక్షన్స్ సంస్థ ఈ షాట్ ఫీచర్‌ను నిర్మించింది... హర్షిత్‌రెడ్డి , హన్షిత



నిర్మాతలు.. ఈచిత్రం ప్రత్యేక షోను మీడియాకు ప్రదర్శించారు.. ఈసందర్భంగా యూనిట్ మాట్లాడింది. నిర్మాత దిల్‌రాజు మాట్లాడుతూ, గత ఏడాదాఇ ఈసంస్థలోన బలగం చిత్రాన్ని నిర్మించినట్టు తెలిపారు..మళ్లీ సత్య లాంటి మంచి షార్ట్ ఫిల్మ్‌ను నిర్మించామని తెలపారు. ఈ సొసైటీకి తన వంతుగా ఏమైనా చేయాలని నిత్యం తపన పడతాడని అన్నారు.ఈచిత్రం తప్పకుండా ప్రేక్షకుల ఆదరణ పొందుతుందని తెలిపారు. సాయి దుర్గతేజ్ మాట్లాడుతూ, సినిమా కెరీర్ ప్రారంభించిన్పటి నుంచి నఆకు మా అమ్మపేరు మీద ఓ నిర్మాణ సంస్థను ప్రారంభించాలని ఉండేదన్నారు.. అందుకే అమ్మ పేరు మీద విజయదుర్గ ప్రొడక్షన్స్‌ను ప్రారంభించి, దిల్ రాజు ప్రొడక్షన్‌తో కలిసి ఈసినిమా నిర్మించినట్టు తెలిపారు.. దేశం కోసం, దేశ సరిహద్దుల్లో పాణలకు అర్పిసునతన్నసైనికులకు , వారి వెనుకున్న ఎందలో తల్లులు, భార్యలు, అక్కలకు నివాళి అని అన్నారు.. మంచి కాన్సెప్ట్‌తో షార్ట్ ఫిల్మ్‌ను రూపొందించినట్టు తెలిపారు.

# బాధితునికి వి ఫర్ నీడీ సంస్థ ఆర్థిక సహాయం

సంతబొమ్మాళి, మార్చి 9 ప్రభాతవార్త



అనారోగ్యంతో బాధ పడుతూ వైజాగ్‌లోని ఒక ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వల్లేవలస గ్రామానికి చెందిన అల్లం కోటేశ్వరరావుకి అమెరికాకు చెందిన వి ఫర్ నీడీ సంస్థ ఆర్థిక సాయం అందించారు. కోటబొమ్మాళి (ఆర్‌ఎస్) సాయిబాబా గుడి పూజారి కోటేశ్వరరావు ఆర్థిక పరిస్థితి బాగోలేకపోవడంతో వల్లేవలస మనబడి వెల్ఫేర్ అసోసియేషన్ వారిని ఆశ్రయించారు. ఈ మేరకు పై సంస్థ వారు పూజారి చికిత్స కోసం 20వేల రూపాయలు తక్షణ సాయంగా మనబడి వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు ద్వారా అందించారు. వి ఫర్ నీడీ సంస్థ అందించిన సహాయంకు బాధిత కుటుంబ సభ్యులు, గ్రామస్తులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మనబడి అసోసియేషన్ ప్రతినిధులురెడ్డి సూరిబాబు మాస్టర్, గేదెల శివారెడ్డి, ఇప్పిలి అప్పన్న, జగదీష్, సాయిబాబాలు పాల్గొన్నారు.

# సంతబొమ్మాళిలో గడ్డికుప్పలు దగ్ధం

సంతబొమ్మాళి, మార్చి 9 ప్రభాతవార్త



మండల కేంద్రం సంతబొమ్మాళి పాత బీసీ కాలనీ (వెలమవీధి) సమీపంలో శనివారం జరిగిన అగ్నిప్రమాదంలో గడ్డికుప్పలు దగ్ధమయ్యాయి. ఉదయం 9 గంటల సమయంలో ప్రమాదవశాత్తు జరిగిన ఈ అగ్ని ప్రమాదంలో వెలమల అప్పారావు, చల్ల జగ్గారావు, తంగి అప్పలరాజు, పాపయ్య, నలుగురు రైతులకు సంబంధించిన దాదాపు 20 ఎకరాలు వరి గడ్డి కాలి బూడిదయ్యింది. కాలనీ వాసులు మంటలను ఆర్పేందుకు ప్రయత్నం చేసినప్పటికి కుప్పలు పూర్తిగా కాలి బూడిదయ్యాయి. అయితే దగ్గరలో ఉన్న మిగతా రైతుల కుప్పలకు మంటలు వ్యాపించకుండా చర్యలు చేపట్టారు. ఇదిలా ఉండగా అగ్నిమాపక శకటం వచ్చి మంటలను పూర్తిగా అదుపు చేసింది. ఈ ప్రమాదంలో సుమారు 50వేల రూపాయలు విలువైన వరి గడ్డి కాలిపోయిందని, పశువులకు పశుగ్రాసం కోల్పోయామని రైతులు అంటున్నారు.

# భిర్లంగిలో శివుని విగ్రహం ప్రతిష్ట

ఇచ్ఛాపురం, మార్చి 9 ప్రభాతవార్త



మండలం భిర్లంగి గ్రామంలో శివుని విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం ఘనంగా జరిగింది. మహాశివరాత్రి పర్వదినం మరుచటి రోజు ప్రాణప్రతిష్ట కార్యక్రమం నిర్వహించారు. భారీ విగ్రహ కార్యక్రమంలో ఎంఎల్‌సి నర్తు రామారావు, పిఎసిఎస్ అధ్యక్షులు నర్తు నరేంద్రయాదవ్, వైఎస్సార్ సీపీ పట్టణ నాయకులు పిలక సంతు, పరపటి కోటిరెడ్డి పాల్గొన్నారు. వీరికి విగ్రహ కమిటీ సన్మానించింది.

# సీనియర్ కళాకారులకు సన్మానం

ఇచ్ఛాపురం, మార్చి 9 ప్రభాతవార్త



మండలం టి.బరంపురం సీతారామ ఆలయంలో సీనియర్ కళాకారులు త్రినాథ్‌కు ఘనంగా సన్మానించారు. రిటైర్డ్ రైల్వే ఉద్యోగి మరియు హార్మోనియం కళాకారుడైన త్రినాథ్‌ను సర్పంచ్ ఆరంగి త్రినాథరెడ్డి సమక్షంలో సన్మానించారు. 40 సంవత్సరాలుగా ఉద్యోగరీత్యా రూర్కెలలో స్థిరపడి ఎంతో మంది శిష్యులను తయారుచేసిన త్రినాథ్‌ను తిప్పన ధనుంజయరెడ్డి, పెదిని ధనవతి, దక్కత మోహనరావు, ఏదురు కేదారి, నగిరెడ్ల మాదయ్య, దక్కత వాసు, దూపాన నారాయణ, దూపాన నూకరాజు, పైల కేశవులు, నగిరెడ్ల కాళిదాసు ఘనంగా సన్మానించారు.

# 21వ వార్డులో సూపర్ సిక్స్ పథకాలపై అవగాహన

ఇచ్ఛాపురం,మార్చి 9 ప్రభాతవార్త



తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే ప్రవేశపెట్టనున్న సూపర్‌సిక్స్ పథకాలపై 21వ వార్డులో అవగాహన కల్పించారు. నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు కాళ్ల జయదేవ్‌యాదవ్ 39 మరియు 40 బూత్ పరిధిలో మహిళలకు వందనం పేరుతో ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం, అమ్మకు వందనం పేరుతో ప్రతి సంవత్సరం విద్యార్థి చదువుకు ఎంత మంది విద్యార్థులుంటే అంతమందికి 15వేలు వంటి ఆరు పథకాలు గురించి వివరించారు.

# గూనభద్ర సర్పంచ్ ఆధ్వర్యంలో 'గడపగడపకు సంక్షేమం

కొత్తూరు, మార్చి 9 ప్రభాతవార్త



మండలంలోని వంశధార నిర్వాసిత పంచాయతీ గూనభద్ర ఆర్‌అండ్‌ఆర్ ఆపోజిట్ కాలనీలో శనివారం సంబంధిత సర్పంచ్ పెదకోట సాధుబాబు ఆధ్వర్యంలో గడపగడపకు సంక్షేమం కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఏదైనా చెప్పారంతే చేస్తారంతే అని అన్నారు. ఐదేళ్ల కాలంలో కులం, మతం, ప్రాంతం, పార్టీల కతీతంగా రాజకీయం చూడకుండా ఎలాంటి వివక్ష లేకుండా అర్హులైన లబ్ధిదారులకు పథకాలు ఇవ్వడం జరిగిందన్నారు. ఈ నేపథ్యంలో ఆయన గడపగడపకు వెళ్లి సంక్షేమం పథకాల గురించి వివరించారు. ప్రజలకు ఇంతటి సంక్షేమాన్ని అందించిన జగనన్నకు రానున్న ఎన్నికల్లో ముఖ్యమంత్రిగా మళ్లీ పట్టం కట్టి ప్రజాస్వామ్య ఆలయంలో కూర్చోబెట్టాలని అలాగే పాతపట్నం నియోజకవర్గం శాసనసభ్యురాలిగా రెండో దఫా రెండి శాంతమ్మను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని లబ్ధిదారులను సర్పంచ్ సాధుబాబు అభ్యర్థించారు. అనంతరం ఆయన సిఎం చెప్పాడంతే చేస్తాడంతే, గడపగడపకు సంక్షేమం కరపత్రాలను గ్రామంలో ప్రతి ఇంటా పంపిణీ చేశారు. కార్యక్రమంలో గూనభద్ర ఆర్‌అండ్‌ఆర్ కాలనీ సర్పంచ్ సాధుబాబు వెంట కన్వీనర్ పి.నరేష్, పి.త్రివేణి తదితరులు ఉన్నారు.

# మెగా ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగపర్చుకోవాలి : ఎస్సై

కొత్తూరు, మార్చి 9 ప్రభాతవార్త



మండలంలోని మారుమూల గిరిజన గ్రామమైన లబ్బ ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో కొత్తూరు పోలీసింగ్‌లో భాగంగా ఏర్పాటు చేస్తున్న మెగా ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగపర్చుకోవాలని స్థానిక ఎస్సై ఎంఎ అహమ్మద్ ఓ ప్రకటనలో తెలిపారు. శిబిరానికి వచ్చే రోగులకు అన్ని విధాల సౌకర్యాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. ముఖ్యంగా మారుమూల ఆదివాసీ కుటుంబాలు వైద్య శిబిరాన్ని సద్వినియోగపర్చుకుని ఆరోగ్య సమస్యలకు దూరమవ్వాలని సూచించారు. మహిళల ఆరోగ్య సమస్యల గురించి అనుభజ్ఞులైన గైనకాలజిస్టులు హాజరవుతున్నట్లు తెలిపారు. ఆదివారం నాటి వైద్యశిబిరం ఏర్పాట్లును దగ్గరుండి ఎస్సై అహమ్మద్ పర్యవేక్షించడం విశేషం.

# 160 స్థానాల్లో విజయం సాధిస్తాం

ఆముదాలవలస, మార్చి 9 ప్రభాతవార్త



రాబోవు ఎన్నికల్లో టీడీపీ జనసేనతో కలిపి 160 స్థానాలకు పైగా విజయం సాధిస్తామని రాష్ట్ర అభివృద్ధికై బిజెపి జనసేన టీడీపీ ఒకే తాటిపైకి వచ్చి రాబోవు ఎన్నికల్లో పోటీ చేస్తామని దీనిపై రాష్ట్ర ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం అన్ని రంగాల్లో పూర్తిగా విఫలమైందని రాక్షస పాలన సాగుతుందని దీన్ని అంతమొందించి రామరాజ్య పరిపాలన తెస్తామని తెలుగుదేశం జనసేనతో కలిపి సుస్థిర ప్రభుత్వం ఏర్పాటు చేసి ప్రజల ఆకాంక్షలు నెరవేరుస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో బూర్జ, సరుబుజ్జిలి మండల అధ్యక్షులు పిల్లా జగన్, వేల్పుల గోవిందరావు పాల్గొన్నారు.

# గిరిజనుల సమస్యలను తక్షణమే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పరిష్కారం చేయాలి

## సీపీఎం జిల్లా కార్యదర్శి నేడు ఏజెన్సీ బంద్‌కు సిపిఎం మద్ధతుగా ఆదివాసీ జనరక్షణ దీక్ష

కొత్తూరు, మార్చి 9 ప్రభాతవార్త




ఆదివాసీ సమస్యలను సత్వరం పరిష్కరించాలని జిల్లాలో ఐటిడిఎ, గిరిజనుల సమస్యలు దీర్ఘకాలంగా అపరిష్కృతంగా ఉన్న సమస్యలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే పరిష్కారం చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి డి.గోవిందరావు డిమాండ్ చేశారు. శనివారం కొత్తూరు మండల ఏంద్రంలో సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో నేడు రాష్ట్రవ్యాప్తంగా గిరిజనుల సమస్యలు పరిష్కారం చేయాలని కోరుతూ ఏజెన్సీ బంద్‌కు సీపీఎం మద్ధతుగా ఆదివాసీ జనరక్షణ దీక్షను ప్రారంభించారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు సిర్ల ప్రసాద్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద సంఖ్యలో ఉన్న నిరుద్యోగులకు స్పెషల్ డిఎస్సీ పెట్టి టీచర్ ఉద్యోగాలను కల్పించడంలో ప్రభుత్వాలు విఫలమయ్యాయి. అలాగే కేంద్ర ప్రభుత్వం అటవీ సంరక్షణ చట్టానికి చేసిన సవరణలో ఆదివాసీలు తమ భూములు కోల్పోతున్నారన్నారు. జగన్ ప్రభుత్వం పోడు భూములకు పట్టాలిస్తామని పదే పదే ప్రకటించినా ఆచరణలో అమలు చేయలేదని ఆక్షేపించారు. పైగా రాజ్యాంగ విరుద్ధంగా ఏజెన్సీ భూములను ఆదానీ వంటి బడా కార్పోరేట్లకు అప్పణంగా కట్టబెడుతున్నదని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. అందుకే ఆదివాసీ సంఘాలు, ఉద్యోగ, నిరుద్యోగ జెఏసీలు మార్చి 10న ఏజెన్సీ బంద్‌కు ఇచ్చిన పిలుపును సీపీఎం బలపరుస్తూ ఆదివాసీ జనరక్షణ దీక్షలు జరుగుతున్నాయన్నారు. జిల్లా ప్రజానీకం, ప్రజాసంఘాలు, పార్టీలు, గిరిజనుల న్యాయమైన హక్కులకు సంఘీభావం ప్రకటించాలని ఈ సందర్భంగా సీపీఎం విజ్ఞప్తి చేస్తుందన్నారు. గిరిజన తెగల భాష బోధించడం కోసం నియమితులైన భాషా వలంటీర్లను రెగ్యులర్‌గా పని చేయించడం లేదు సరికదా కనీసం వేతనాలను కూడా ఇవ్వడం లేదన్నారు. ఇప్పటి వరకు ఉపాధి పొందుతున్న గిరిజన గురుకులంలో అవుట్ సోర్సింగ్ ఉపాధ్యాయులు 504 మంది గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో సిఆర్‌టి ఉద్యోగులుగా పని చేస్తున్న 521 మంది ఉద్యోగం కోల్పోయి వారి స్థానంగా గిరిజనేతరులను ప్రభుత్వం భర్తీ చేయాలని చూస్తోందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గిరిజనుల రాజ్యాంగబద్ధమైన హక్కులను గౌరవించి గిరిజనుల న్యాయమైన కోర్కెలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సిపిఐ(ఎం) ఆధ్వర్యంలో ఆదివాసీ జనరక్షణ దీక్షలు నిర్వహిస్తుందన్నారు. కేంద్ర అటవీ చట్ట సవరణలు ఉపసంహరించుకోవాలన్నారు. పోడు భూములకు వెంటనే పట్టాలు ఇవ్వాలన్నారు. వీటితో పాటు జిల్లాలో తక్షనమే ఐటిడిఎ ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ దీక్షా శిబిరంలో సీపీఎం నాయకులు నిమ్మక అప్పన్న, ఎస్.మోహనరావు, పి.లక్ష్మణరావు, పి.శ్రీను, దుర్గారావు, జమ్మయ్య, జయమ్మ తదితరులు పాల్గొన్నారు.

# అలరించిన చిన్నారుల నృత్యాలు

ఆముదాలవలస, మార్చి 9 ప్రభాతవార్త




పట్టణంలోని భవిత పాఠశాలలో పదో తరగతి విద్యార్థుల ఆత్మీయ వీడ్కోలు సమావేశం శనివారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా చిన్నారులు చేసిన నృత్యాలు ఆద్యంతం అలరించాయి. పలు సినీ గేయాలకు హైస్కూల్ విద్యార్థులు చేసిన నృత్యాలు ఆకట్టుకున్నాయి. అంతకు ముందు జరిగిన సమావేశంలో పాఠశాల కరస్పాండెంట్ సువ్వారి మురళీధరరావు మాట్లాడుతూ విద్యార్థులు పట్టుదలతో చదివి ఉన్నతంగా ఎదగాలని ఆకాంక్షించారు. విద్యార్థి దశలో ఒక లక్ష్యాన్ని ఏర్పర్చుకుని మంచిగా చదివి సాధించాలన్నారు. డైరెక్టర్ ఎస్.సునీత అతిథులు పి.మురళీకృష్ణ, కె.నరేంద్ర మాట్లాడుతూ విద్యార్థి దశలో పదో తరగతి తొలి మెట్టు అని అన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# శివరాత్రి ఉత్సవాల్లో అడ్డలపిక్క జోరు..!

## పక్కదారి పడుతున్న యువత -పట్టించుకోని అధికారులు

ఆముదాలవలస, మార్చి 9 ప్రభాతవార్త



శివరాత్రి ఉత్సవాలు గ్రామాల్లో ఎంతో భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నప్పటికీ కొంత మంది నిర్వాహకులు వాటిని పక్కదారి పట్టించే విధంగా అడ్డలపిక్క, జూదం వంటి క్రీడలను ప్రోత్సహిస్తున్నారు. గతంలో రాజుల చరిత్ర,సాంస్కృతిక ప్రదర్శనలు వంటి వాటిని యాత్ర మూడు రోజులు నిర్వహించేవారు. ప్రస్తుతం ఆ సంస్కృతి మారింది. రేలా రే రేలా, డాన్స్ బేబి డాన్స్ వంటి వాటిని ప్రోత్సహించడంతో యువత పక్కదారి పడుతుంది. నిర్మూలించాల్సిన అధికారులు స్థానిక నాయకులను దృష్టిలో ఉంచుకుని అటువైపు కన్నెత్తి చూడటం లేదనే విమర్శలు ఉన్నాయి. దీనికి తోడు జూద క్రీడ, అడ్డలపిక్క వంటి వాటిని నిర్వాహకులు ప్రోత్సహించడంతో గ్రామాల్లోని వారి జేబులకు చిల్లులు పడుతున్నాయి. మద్యం మత్తులో ఈ జూదంలో సర్వస్వం కోల్పోయి ఇంట్లోని వారిని క్షోభకు గురి చేస్తున్నారు. జిల్లా ఎస్పీ ఇటువంటి కార్యక్రమాలపై డేగ కన్నుతో పరిశీలిస్తున్నప్పటికీ నిర్వాహకులు ఎక్కడికి అక్కడ ఇటువంటి అనుమతి లేని వాటిని ప్రోత్సహిస్తూ పబ్బం గడుపుతున్నారని వాదన వినిపిస్తోంది. కార్యక్రమాల నిర్వహణకు వీరిచ్చే ఆ మొత్తాలు ఉపకరిస్తాయని బయటకు మాటలు చెబుతున్నారు. డాన్స్ బేబీ డాన్స్ కార్యక్రమాలు నిర్వహించి యువతను పక్కదారి పట్టిస్తున్నారని విమర్శలు లేకపోలేదు. పండగలు, దైవ కార్యక్రమాలు నిర్వహించేటప్పుడు ఒకప్పుడు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించేవారు. ప్రస్తుతం అశ్లీల ప్రదర్శన జూదం వంటి క్రీడలతో యువత సర్వనాశనం అవుతుంది. అలనాడు సంస్కృతి నేడు విశృంఖలమై అశ్లీలతకు కుటుంబాల వినాశనానికి దారి తీస్తుంది. శుక్రవారం శివరాత్రి ఎన్‌టి వాడ, అక్కులపేట, ఎస్‌ఆర్‌సి పేట, చీమలవలస, చీడివలస, గుత్తావెల్లి, జీకేవలస, తదితర గ్రామాల్లో అశ్లీల ప్రదర్శనలతో పాటు జూదం, అడ్డల పిక్క జోరుగా సాగాయి. కాని ఇటువంటి వాటి వల్ల పేదవారి బ్రతుకులు ఛిద్రమవుతాయని నిర్వాహకులు ఎప్పుడు తెలుసుకుంటారని బాధిత కుటుంబాలు వాపోతున్నాయి. జిల్లా ఉన్నతాధికారులు ఇటువంటి ప్రాంతాలను పరిశీలించి అశ్లీల కార్యక్రమాల్ని అడ్డుకుని యువత పెడదారి పట్టకుండా చూడాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# మేం సిద్ధం... మా బూత్ సిద్ధం

నరసన్నపేట, మార్చి 9 ప్రభాతవార్త



పోలాకి మండలం అంపలాం గ్రామంలో స్థానిక వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులతో బూత్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర బీసీ సెల్ జోనల్ ఇన్‌చార్జ్, నరసన్నపేట నియోజకవర్గం యువ నాయకులు డాక్టర్ ధర్మాన కృష్ణ చైతన్య మాట్లాడుతూ ఎన్నికలు ఎప్పుడు వచ్చినా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సిద్ధంగా ఉండాలని ప్రజలను ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసేందుకు సిద్ధపర్చాలన్నారు. ఈ సందర్భంగా మేం సిద్ధం మా బూత్ సిద్ధం అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో డీసీసీబి చైర్మన్ కరిమి రాజేశ్వరరావు, ఎంపీపీ ముద్దాడ బైరాగినాయుడు, యువజన విభాగం అధ్యక్షులు రెంటికోట త్రినాధరావు, జిల్లా ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి కల్లేపల్లి లక్ష్మణరావు, స్థానిక వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# సీనియర్ తెదేపా నాయకులు దాసరి లచ్చయ్య వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరిక

నరసన్నపేట, మార్చి 9 ప్రభాతవార్త



నరసన్నపేట నియోజకవర్గంలో వలసల పరంపర కొనసాగుతుంది. తెలుగుదేశం పార్టీ నుంచి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరిన వారి సంఖ్య రోజురోజుకి పెరుగుతుంది. మొన్న రావులవలస, నిన్న శ్రీముఖలింగం, ఈ రోజు పోలాకి మండలం అంపలాం గ్రామం తెలుగుదేశం పార్టీని వీడి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో ఒక్కొక్కరిగా చేరిపోతున్నారు. పోలాకి మండలం అంపలాం గ్రామంలో సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు దాసరి లచ్చయ్య వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. శనివారం ఉదయం రాష్ట్ర బీసీ సెల్ జోనల్ ఇన్‌చార్జ్, నరసన్నపేట నియోజకవర్గం యువ నాయకులు డాక్టర్ ధర్మాన కృష్ణచైతన్య సమక్షంలో కండువా కప్పి వైఎస్సార్ సీపీ పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. సీఎం జగన్మోహన్‌రెడ్డి చేపడుతున్న సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితుడినై వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు దాసరి లచ్చయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ కరిమి రాజేశ్వరరావు, ఎంపీపీ ముద్దాడ బైరాగినాయుడు, యువజన విభాగం అధ్యక్షులు రెంటికోట త్రినాధరావు, జిల్లా ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి కల్లేపల్లి లక్ష్మణరావు, స్థానిక వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

శ్రీకాకుళం వార్త



# ఘనంగా షిరిడీసాయి ఆలయ వార్షికోత్సవం

కంచిలి, మార్చి 9 ప్రభాతవార్త



కంచిలి మండలం మకరాంపురం గ్రామంలో షిరిడిసాయి ఆలయ 17వ వార్షికోత్సవం ఘనంగా జరిగింది. ఆలయ ధర్మకర్త రమణస్వామి ఆధ్వర్యంలో ప్రత్యేక వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరుపబడతాయి. ఆలయ వార్షికోత్సవం సందర్భంగా షిరిడీసాయి ఆలయంలో ప్రత్యేక పూజలతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు, అన్న సమారాధన కార్యక్రమం కూడా జరుపబడింది. ఈ కార్యక్రమంలో చుట్టుప్రక్కల ప్రాంతాల నుంచి వేలాది మందిగా భక్తులు తరలి వచ్చి షిరిడిసాయిని దర్శించుకుని తీర్ధప్రసాదాలు స్వీకరించారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఆలయ కమిటీ సభ్యులు అన్ని రకాల సౌకర్యాలు ఏర్పాటు చేశారు.

# అంతర్జాతీయ స్థాయి క్రికెట్‌లో నిలవాలి : ఆర్డీఓ

కంచిలి, మార్చి 9 ప్రభాతవార్త



అంతర్జాతీయ స్థాయి క్రికెట్‌లో రాణించాలని ఆర్డీఓ తమరాల సీతారాం కోరారు. శనివారం కంచిలి మండలం మకరాంపురం గ్రామంలో విశ్వశాంతి క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో క్రికెట్ కిట్‌ను అందజేశారు. భోగి సాయి దీప్తి ఇటీవల జాతీయస్థాయి అండర్ 19 మహిళా క్రికెట్‌లో ప్రతిభ కనబర్చడంతో ఆమెకు ఘనంగా సన్మానించారు. అలాగే కంచిలి ఎంపీపీ పైల దేవదాసురెడ్డి మృత్యుంజయం కూడా సాయిదీప్తిని దుశ్శాలువ, పూలమాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో విశ్వశాంతి యువజన సంఘం సభ్యులు టీవీ రమణ, బెందాళం శోభన్,దుర్గాశి ధర్మారావు,బెందాళం బోగేష్, తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు అందజేత

పాతపట్నం, మార్చి 9 ప్రభాతవార్త



మండలంలోని పెద్దలోగిడి గ్రామానికి చెందిన కాసిన లక్ష్మణరావు కుమార్తె కాసిన వేదశ్రీకి రాష్ట్ర ప్రభుత్వం ద్వారా మంజూరైన లక్ష రూపాయల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును పాతపట్నంలోని ఎమ్మెల్యే కార్యాలయంలో వైఎస్సార్ సీపీ యువ నాయకులు రెడ్డి శ్రావణ్, మండల వైఎస్సార్‌సీపీ నాయకులు చేతల మీదుగా కాసిన లక్ష్మణరావుకు అందజేయడం జరిగింది.

# సరిహద్దు పోలీస్ అధికారుల సమావేశం

పాతపట్నం, మార్చి 9 ప్రభాతవార్త



సరిహద్దు ఒరిస్సా గజపతి జిల్లా పోలీస్ అధికారులతో టెక్కలి డిఎస్‌పి, పట్టణ సీఐ, ఎస్సైలు సమావేశమయ్యారు. రానున్న ఎన్నికల దృష్ట్యా చెక్‌పోస్టులు, ఒడిషా, ఆంధ్ర పోలీసుల సహాయ సహకారాలు, ముందు జాగ్రత్త చర్యలు, వివిధ రకాల రవాణాల గురించి సమావేశమైనట్లు సీఐ తెలిపారు.

# ఆలయ పనుల పర్యవేక్షణలో ఎంపీపీ

సోంపేట, మార్చి 9 ప్రభాతవార్త



సోంపేట పట్టణంలో ఈ నెల 26 నుంచి 30 వరకు శ్రీశ్రీశ్రీ రామా లక్ష్మీ సమేత సత్యన్నారాయణస్వామి వారి విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో భాగంగా ఆలయంలో జరుగుతున్న పనుల పర్యవేక్షణలో సోంపేట ఎంపీపీ డాక్టర్ నిమ్మన దాసు పాల్గొన్నారు. ఈయనతో పాటు సర్పంచ్ ప్రతినిధి నగిరి శరత్‌బాబు, ఆలయ ధర్మకర్త పైడిశెట్టి బైరిస్వామి, డాక్టర్ రమేష్, గుడ్ల కామేష్, ఇందుగు లక్ష్మీనారాయణ మాస్టార్, పైడిశెట్టి కృష్ణారావు, వైస్ ఎంపీపీ ప్రతినిధి రేగు బాలయ్య, కొత్తకోట రవి, కొంచాడ రాంజీ, భూషణ్, సకలబత్తుల కామేష్, తెలుకుల జగ్గు, ఆలయ అభివృద్ధి కమిటీ పాల్గొన్నారు.

# వీరఘట్టంలో సాయుధ బలగాల కవాతు

వీరఘట్టం, మార్చి 9 ప్రభాతవార్త



ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో శనివారం స్థానిక పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో వీరఘట్టంలో ఆయుధ బలగాల కవాతును నిర్వహించారు. వీరఘట్టం మెయిన్‌రోడ్డులో పాలకొండ సిఐ మీసాల చంద్రమౌళి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కవాతులో సిఐ మాట్లాడుతూ త్వరలో ఎన్నికలు జరుగుతున్న దృష్ట్యా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా గట్టి బందోబస్తును నిర్వహిస్తామని ఆయన తెలిపారు. ఎన్నికలను పటిష్టంగా నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్సై ఎం.గోవింద, సిఆర్‌పిఎఫ్ సెంట్రల్ పారా మిలటరీ బలగాలు ఈ కవాతులో పాల్గొన్నారు.

# ముద్దపు కుటుంబాన్ని జెడ్పీటీసీ పరామర్శ

సంతబొమ్మాళి, మార్చి 9 ప్రభాతవార్త



సంతబొమ్మాళి మండలంలోని బోరుభద్ర గ్రామానికి చెందిన వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు ముద్దపు కృష్ణారావు, రమణమూర్తిల కుటుంబాన్ని సంతబొమ్మాళి జెడ్పీటీసీ పాల వసంతరెడ్డి శనివారం పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. వీరి మాతృమూర్తి ముద్దపు రాములమ్మ ఇటీవల మృతి చెందారు. ఈ మేరకు మండల జెడ్పీటీసీ సభ్యులు పాల వసంతరెడ్డి, టెక్కలి వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ నాయకులు చింతాడ గణపతి, కె.ఎం.ఆర్ విద్యా సంస్థలు డైరెక్టర్ జగదీష్, స్థానిక సర్పంచ్ బుసకల లక్ష్మీకాంతం, ఆరంగి రామారావు (డీలర్) పాల్గొని వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానికులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పరమశివుని దర్శించుకున్న ఎంపీపీ

కోటబొమ్మాళి, మార్చి 9 ప్రభాతవార్త



మండలం చిన్నహరిశ్చంద్రపురం గ్రామంలో శ్రీపంచదామ క్షేత్రంలో పరమ శివున్ని ఎంపీపీ రోణంకి ఉమామల్లేశ్వరరావు శనివారం దర్శించుకుని అభిషేకాలు చేసి ప్రత్యేకపూజలు నిర్వహించారు. శుక్రవారం నుంచి ప్రారంభమైన చతుర్ధ మహాశివరాత్రి మహోత్సవాలు శనివారంతో ఘనంగా ముగిసాయి. చివరిరోజు ఉదయం సుప్రభాతసేవ, భక్తి ప్రవచనాలు, పూర్ణాహుతి, స్వస్తినీరాజనం, మంత్రపుష్పం, తదితర ఆధ్యాత్మిక కార్యక్రమాలు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. సాయంకాలం సారంగధర సాంఘిక నాటకం కడు రమ్యంగా ప్రదర్శించారు. ఈ మూడు రోజుల పాటు క్షేత్రాన్ని వేలాది మంది భక్తులు దర్శించుకున్నారు. ముఖ్యంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగలేదు. శుక్రవారం మధ్యాహ్నం ఆరు వేల మంది స్వామి వారి అన్నప్రసాదం స్వీకరించడం చెప్పుకోదగ్గ విషయం. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేశారు. శుక్రవారం రాత్రి స్థానిక సర్పంచ్ గురువెల్లి కేశవరావును క్షేత్ర అభివృద్ధి సేవాసంస్థాన్ ఉప్పాడ కనకరాజు, జబర్దస్త్ కళాకారుడు హైపర్ ఆది తదితరులు దుశ్శాలువ కప్పి ఘనంగా సన్మానించారు. శివున్ని దర్శించుకున్న వారిలో వైసీపీ మండల పార్టీ అధ్యక్షులు నూక సత్యరాజు, ఎంపీటీసీ పూజారి సత్యం, మాజీ సర్పంచ్ సింగుపురం వినోద్, కురుడు సర్పంచ్ కోతి చిన్నారావు తదితరులు దర్శించుకున్న వారిలో ఉన్నారు.

10-3pg10.qxd:10-3pg10.qxd 1/1/02 5:48 AM Page 1





## కుర్రాళ్లే కదా అన్నారు.. చెలరేగి గెలిపించారు!

### సిరీస్ గెలిచిన తర్వాత కెప్టెన్ రోహిత్‌శర్మ

**ధర్మశాల:** ఐదు టెస్టుల సిరీస్‌ను యువభారత్ సాధించిందని, 112 ఏళ్ల తర్వాత ఐదు టెస్టుల సిరీస్‌లో 0-1 వెనుకబడి, 4-1తో సిరీస్‌ను గెలిచిన జట్టుగా భారత్ నిలిచింది. ఎక్కువగా కుర్రాళ్లే ఉన్న ఈజట్టు బలమైనపర్యాటక టీమ్‌పై పట్టుసాధించింది బ్యాటింగ్‌లో యశస్విజైస్వాల్, సర్ఫరాజ్, ధ్రువ్, గిల్‌లు అదరగొట్టారు. ధర్మశాల మ్యాచ్‌లో కూడా ఇంగ్లండ్ బ్యాటర్లు తడబడినవేళ టీమిండియా ఆటగాళ్లు మాత్రం భారీగాపరుగులు రాబట్టారు. సిరీస్‌ను ఇంతటిస్థాయిలో సాధించడం సాధారణం కాదని, కొంతమంది జట్టుపై చేసిన వ్యాఖ్యలుమాలో పట్టుదల పెంచాయన్నాడు. అనుభవం పెద్దగాలేని కుర్రాళ్లతో బరిలోకి దిగామని వారు చూపించిన తెగువ అద్భుతమని ఒత్తిడిలోనూ కీలక ఇన్నింగ్స్ ఆడారన్నాడు. జట్టుమొత్తం కలిసికట్టుగా ఇంగ్లండ్‌ను ఓడించిందని, అందరూ సెంచరీలపై మాట్లాడతారని, కానీ ప్రవత్యర్థికి చెందిన 20 వికెట్లు తీయడం కూడా కీలకమేనన్నాడు. మా బౌలర్లు తమ బాధ్యతలు చక్కగా నిర్వర్తించారని అన్నాడు. యువ బ్యాటర్ జైస్వాల్ సత్తా అందరికీ తెలిసిందన్నాడు. ప్రత్యర్థి బౌలర్లను ఒత్తిడికి గురిచేసే ట్యాలెంట్ ఆతడి సొంతం అని సవాళ్ల ఎదుర్కొంటాడని అన్నాడు. తప్పకుండా ఈ టెస్టు సిరీస్ జీవితంలో చిరస్మరణీయంగా నిలిచిపోయే సిరీస్ అవుతుందన్నాడు.

# బజ్‌బాల్ టీమ్‌ను చిత్తుగా ఓడించిన భారత్

## 4-1 తేడాతో ఐదుటెస్టుల సిరీస్ టీమిండియా కైవసం




**న్యూఢిల్లీ:** ఇంగ్లండ్‌తోజరిగిన ఐదు టెస్టుల సిరీస్‌లో భారత్ ఇంగ్లీషు జట్టును చిత్తుగా ఓడించింది. ఐదో టెస్టులో బజ్‌బాల్‌టీమ్‌ను ఇన్నింగ్స్ 64 పరుగుల తేడాతో ఓడించింది. రెండున్నరరోజుల్లోనే మ్యాచ్‌ను ముగించింది. ఐదు మ్యాచ్‌ల టెస్టుసిరీస్‌ను ఆతిథ్య టీమిండియా 4-1తో సొంతంచేసుకుంది. ధర్మశాల వేదికగా జరిగిన రెండో టెస్టు రెండో ఇన్నింగ్స్‌లో ఇంగ్లండ్ 195 పరుగులకే కుప్పకూలింది. దీనితోభారత్ ఇన్నింగ్స్ 64 పరుగులతేడాతో గెలిచింది. స్పిన్నర్ కుల్దీప్ యాదవ్ ప్లేయర్ ఆఫ్‌ది మ్యాచ్‌గా నిలవగా యువ బ్యాటర్ యశస్విజైస్వాల్ ప్లేయర్ ఆఫ్‌ది సిరీస్‌గా నిలిచాడు. ఈసిరీస్‌లో హైదరాబాద్ వేదికగాజరిగిన తొలిటెస్టులో ఓడి సిరీస్‌ను 0-1తో ప్రారంభించింది. అయితే కోహ్లీ, మహ్మద్‌షమీ, కెఎల్‌రాహుల్ వంటి స్టార్ ప్లేయర్లు లేకున్నా వరుసగా నాలుగు మ్యాచ్‌ల్లో జయకేతనం ఎగురవేసింది. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్‌చేసిన ఇంగ్లండ్ 2018 పరుగులకు ఆలౌట్ అయింది.

ఆ తర్వాత బ్యాటింగ్‌ప్రారంభించిన భారత్ భారీ స్కోరుచేసింది. రోహిత్‌శర్మ శుభ్‌మన్‌గిల్‌లు సెంచరీలు యశస్విజైస్వాల్, సర్ఫరాజ్‌ఖాన్, దేవ్‌దత్‌పడిక్కల్‌లు అర్ధసెంచరీలతో రాణించడంతో 477 పరుగులుచేసింది. అనంతరం 259 పరుగుల లోటుతో రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన ఇంగ్లండ్ ఏదశలోనూ పోటీ ఇవ్వలేకపోయింది. భారత బౌలర్ల ధాటికి ఇంగ్లండ్ బ్యాటర్లు పెవిలియన్‌కు క్యూకట్టారు. బజ్‌బాల్ ఆటతో రెండేళ్లుగాప్రపంచ టెస్టుక్రికెట్‌లో అద్భుత ఫలితాలు సాధించిన ఇంగ్లీష్ టీమ్ ఈ సిరీస్‌లో మాత్రం తేలిపోయింది. ఐదో టెస్టు రెండో ఇన్నింగ్స్‌లోనూ అదే కొనసాగింది.. సీనియర్ బ్యాటర్ జోరూట్ 84 పరుగులచేసాడు. మరే ఇతర బ్యాటర్ కనీసం అర్ధశతకం నమోదుచేయలేదు. దీనితో ఇంగ్లండ్ జట్టు 195 పరుగులకే ఆలౌట్ అయింది. దీనితో ఇన్నింగ్స్ 64 పరుగుల తేడాతో ఓటమి చవిచూసింది. భారత బౌలర్లలో వందో టెస్టు ఆడుతున్న రవిచంద్రన్ అశ్విన్ ఐదు వికెట్లు తీస్తే కుల్దీప్‌యాదవ్ రెండు, బుమ్రా రెండు, సిరాజ్ ఒక వికెట్ తీసాడు. 4-1 తేడాతో సిరీస్ గెలుపొందిప్రపంచటెస్టు ఛాంపియన్‌షిప్ పాయింట్లపట్టికలోభారత్ 68.5 పాయింట్లతో అగ్రస్థానానికి చేరింది.

## టెస్టుమ్యాచ్‌లు ఎక్కువ ఆడితే రూ.45 లక్షలు

### బిసిసిఐ కొత్తస్కీంనుప్రకటించిన కార్యదర్శి జైషా




**న్యూఢిల్లీ:** టెస్టుక్రికెట్‌ను మరింత ప్రోత్సహించేందుకు గాను భారత క్రికెట్ నియంత్రణ మండలి బిసిసిఐ కొత్తపథకంప్రవేశపెట్టింది. ఈమేరకు భారత టెస్టు క్రికెటర్లకు ఆర్థికప్రోత్సాహకాలను అందించేందుకు టెస్టుక్రికెట్‌ప్రోత్సాహక పథకం తెచ్చింది. పురుషుల సీనియర్‌జట్టులోని ఆటగాళ్లకు ఈపథకం వర్తిస్తుంది. భారత్‌ఇ ంగ్లండ్ జట్లమధ్య ఐదో టెస్టుముగిసిన తర్వాత ఈపథకానికి సంబంధించిన వివరాలు బిసిసిఐ కార్యదర్శి జైషా వివరించారు. 2022-23నుంచి అమలులోకి వస్తుందని జైషా వివరించారు. టెస్ట్‌మ్యాచ్‌లకోసం ప్రస్తుతం ఉన్న మ్యాచ్‌ఫీజుపై రూ.15 లక్షలకుమించి అదనపు రివార్డులను అర్హులైన ఆటగాళ్లు అందుకుంటారు. మొత్తంగా ఒక సీజన్‌లో కనీసం తొమ్మిది టెస్టు మ్యాచ్‌లు ఉంటాయనే అంచనాతో ఈ స్కీంను రూపొందించారు. ఒక ప్లేయర్ కనీసం నాలుగు లేదా అంతకంటే తక్కువ మ్యాచ్‌లు ఆడితే ఆతడికిప్రోత్సాహక పథకం వర్తించదు. 50శాతం కంటే తక్కువ ఆడిన క్రికెటర్‌కు ఈ స్కీంను అమలుచేయరు. ఐదారు టెస్టు మ్యాచ్‌లు ఆడే ప్లేయర్ ఈపథకానికి అర్హుడవుతాడు. ఆతడు ప్లేయింగ్ ఎలెవెన్‌లో ఉన్నట్లయితే ఒక మ్యాచ్‌కు రూ.30 లక్షలచొప్పున ప్రోతానసహాకం అందుకుంటాడు. అదే తుదిజట్టులో లేకపోతే మాత్రం ఒక్కోమ్యాచ్‌కు రూ.15 లక్షలుచొప్పున తీసుకుంటాడు. అంతేకాకుండా ఏడు లేదా అంతకంటే ఎక్కువ టెస్టుమ్యాచ్‌లు ఆడే ఆటగాడికి ఈపథకంలో గరిష్టమొత్తం అందుకుంటాడు. తుదిజట్టులో ఉండే ఆటగాడు ఒక్కో మ్యాచ్‌కు రూ.45 లక్షలు తీసుకుంటాడు. అదే ప్లేయింగ్ ఎలెవెన్‌కు ఎంపికకాని ఆటగాడు 22.5 లక్షలు తీసుకుంటాడని బిసిసిఐ కార్యదర్శి జైషా వివరించారు.




## 700 వికెట్ల క్లబ్‌లో చేరిన జేమ్స్ ఆండర్సన్

**న్యూఢిల్లీ:** ఇంగ్లండ్ వెటరన్ జేమ్స్ ఆండర్సన్ 700 క్లబ్‌లో చేరాడు. ధర్మశాల టెస్టులో కుల్దీప్‌యాదవ్‌ను 30 పరుగులవద్ద ఔట్‌చేసిన జిమ్మీ ఈ మైలురాయికి చేరుకున్నాడు. తద్వారా 147 ఏళ్ల టెస్టుక్రికెట్ చరిత్రలో 700 వికెట్లు తీసిన తొలిపేసర్‌గా అరుదైన రికార్డు సొంతంచేసుకున్నాడు. అంతేకాకుండా ఈఫార్మాట్‌మొత్తంలో అత్యధిక వికెట్లు తీసిన మూడో బౌలర్‌గా కూడా రికార్డుసాధించాడు. టెస్టుల్లో ఎక్కువ వికెట్ల వీరుల జాబితాలోముత్తయ్య మురళీధరన్ 800 వికెట్లతో టాప్‌లో ఉండగా ఆస్ట్రేలియా దివంగత స్పిన్నర్ షేన్‌వార్న్ 708 వికెట్లతో రెండోస్థానంలో నిలిచాడు. భారత పర్యటనకు ఎంపికయిన అండర్సన్ వైజాగ్ టెస్టులో బరిలోకి దిగాడు. ఈ లెజెండరీ పేసర్ భారత గడ్డపై అరుదైన ఫీట్‌ను సాధించాడు. ఇండియాలో టెస్టు మ్యాచ్ ఆడిన అతిపెద్ద వయస్కుడిగా రికార్డు సృష్టించాడు. టీమిండియా క్రికెటర్ లాల్ అమర్‌నాథ్‌పేరిట ఉన్న 72 ఏళ్ల రికార్డునుబ్రేక్‌చేసాడు. ఆండర్సన్ టెస్టుకెరీర్ 2003లోప్రారంభం అయింది. అప్పటినుంచి ఆతడు ప్రతి ఏడాది వికెట్లు తీస్తూనే ఉన్నాడు. ప్రధాన బౌలర్‌గా ఎదిగిన ఆండర్సన్ యాషెస్ సిరీస్‌లో చెలరేగి రాణించాడు. ఐదు దశాబ్దాలకుపైగా ఇంగ్లండ్ పేస్‌దళానికి నాయకత్వం వహిస్తున్నాడు. 32 సార్లు ఐదు వికెట్లు తీసిన రికార్డు ఉంది. ఆతనిఖాతాలో 682 టెస్టు వికెట్లు ఉన్నాయి. శ్రీలంక మాజీ స్పిన్నర్ ముత్తయ్య మురళీధరన్ 800 వికెట్లు, ఆస్ట్రేలియా దివంగత లెగ్‌స్పిన్నర్ షేన్‌వార్న్ 708 వికెట్లతో వరుసగా ఒకటి రెండుస్థానాల్లో ఉన్నారు. ఈ లెజెండరీ బౌలర్ టెస్టుల్లో ఒకేసారి ఐదేసి వికెట్లు తీసిన రికార్డు ఉంది.

## బలమైన ప్రత్యర్థితోనే పోటీపడ్డాం: బెన్‌స్టోక్స్



**ధర్మశాల:** నాణ్యమైన ప్రత్యర్థితోనే మేం పోటీపడ్డామని, ఇంకా ఆడాల్సిన క్రికెట్ ఎంతో ఉందని ఈ సిరీస్ ఓటమిని వదిలిపెట్టిముందుకు సాగాల్సిన అవసరం ఎంతో ఉందని ఇంగ్లండ్ కెప్టెన్ బెన్‌స్టోక్స్ అన్నాడు. ఇంతపెద్ద సిరీస్‌లో కొన్ని సంఘటనలు జరుగుతుంటాయని, వ్యక్తిగతంగా మా ఆటతీరు ఎలా ఉంటుందో తెలుసునని, అయితే తప్పు ఎక్కడ జరిగిందనేదానిపై విశ్లేషించుకుంటామని, బౌలింగ్‌పరంగా భారత్ ఆధిపత్యం ప్రదర్శించిందని, బ్యాటింగ్‌లోనూ కొత్తకుర్రాళ్లు చాలా బాగా ఆడారన్నాడు. రిస్క్ తీసుకున్నపుడు కొన్నిసార్లు వెనకడుగు వేయాల్సి ఉంటుందని, జాక్‌క్రాలే, బెన్‌డకెట్ మంచి భాగస్వామ్యాలను నిర్మించారని, యువ బౌలర్లు బషీర్, హార్ట్‌లీ ఉత్తమప్రదర్శనచేసారన్నాడు. మా స్టార్‌పేసర్ జేమ్స్ ఆండర్సన్ 700 వికెట్ల క్లబ్‌లోకి చేరాడన్నాడు. రూట్‌మళ్లీ ఫామ్‌లోకి రావడం ఆనందంగా ఉందని ఇంగ్లండ్ కెప్టెన్ స్టోక్స్ వ్యాఖ్యానించాడు.

## సింగిల్స్ క్వార్టర్స్‌లో సింధు ఓటమి!



**పారిస్:** ఫ్రెంచ్ ఓపెన్ బ్యాడ్మింటన్ టోర్నీలో భారత స్టార్ షట్లర్ పీవీసింధు కథ ముగిసింది. మహిళల సింగిల్స్ క్వార్టర్స్‌లో చైనాకు చెందిన చెన్‌యుఫీ చేతిలో ఓటమి చవిచూసింది. క్వార్టర్స్‌లో చెలరేగి ప్రతిభచూపించిన సింధు చివరకు 24-22, 17-21, 18-21 తేడాతో వెనుదిరగాల్సి వచ్చింది. హోరాహోరీగా సాగిన తొలిసెట్‌లో 24-22 తేడాతో చెన్‌యుఫీని ఓడించిన సింధూ రెండుమూడు సెట్లు మాత్రం ప్రత్యర్థికి కోల్పోయింది. రెండు,మూడు సెట్లలోప్రత్యర్థి చెన్‌యుఫీ అద్భుతమైన కమ్‌బ్యాక్ ఇచ్చింది. ఎలాంటి తప్పిదాలు చేయకుండా సెమీస్ బెర్త్ ఖరారుచేసుకుంది. మరోవైపు పురుషుల డబుల్స్‌లో సాత్విక్‌సాయిరాజ్‌చిరాగ్‌శెట్టిజోడీ 21-19,21-13తో థాయ్‌లాండ్‌కు చెందిన సుపక్ జోకో,కెద్రెన్‌లను ఓడించి సెమీస్‌కు చేరింది. తొలిగేమ్ కష్టంగా గెలిచిన సాత్విక్‌జంట రెండోగేమ్ సులువుగా సాధించారు. సెమీస్‌లో కొరియాకు చెందినమిన్ హ్యుక్‌కాంగ్, సెయింగ్ జెయే జోడీతో తలపడతారు.

## సెమీకండక్టర్ నిపుణులకు పెరుగుతున్న డిమాండ్

**న్యూఢిల్లీ, మార్చి 9:** భారత్‌లో సెమీకండక్టర్ రంగం వేగంగా అభివృద్ధి చెందుతున్న తరుణంలో చిప్‌ల తయారీకి అవసరమైన నిపుణులకు భారీ డిమాండ్ నెలకొంది. 2024లో మొత్తం ఉద్యోగాల్లో 40వేల నుంచి 50వేల మంది నిపుణులు ఈ రంగానికి కావాలని, ఇది గత యేడాదితో పోలిస్తే 25-30శాతం పెరుగుదల అని స్టాఫింగ్ కంపెనీ రాండ్‌స్టాండ్ తెలిపింది. అలాగే ఈ రంగం రాబోయే ఐదేళ్లలో 8లక్షల నుంచి 10 లక్షల ఉద్యోగ అవకాశాలను అందిస్తుందని పేర్కొంది. టాటా గ్రూపుతో సహా ఈ రంగంలోకి 15 బిలియన్ల విలువైన పెట్టుబడులను ప్రభుత్వం ఇటీవల ఆమోదించింది. అంతే కాకుండా ప్రపంచవ్యాప్తంగా వివిధ కంపెనీలు దేశంలోని పలు ప్రాంతాల్లో కొత్తగా చిప్‌ల తయారీ ప్లాంట్‌లను ఏర్పాటుచేయడానికి ముందుకు వస్తున్నాయి. దీంతో ఫీల్డ్ అప్లికేషన్ ఇంజినీర్, ఎక్విప్‌మెంట్ సర్వీస్ ఇంజినీర్, పర్చేజ్ మేనేజర్‌లు, సెమీకండక్టర్ చిప్ డిజైన్, సెమీకండక్టర్ ఫ్యాబ్రికేషన్, అసెంబ్లీ, టెస్టింగ్, మార్కింగ్, ప్యాకేజింగ్ వంటి విభాగాల్లో నియామకాలు ఊపందుకుంటున్నాయి. ఎంట్రీ, మిడిల్-లెవల్ ఉద్యోగుల నియామకం పెరిగింది. సెమీకండక్టర్ తయారీ రంగంలో ఎంట్రీ లెవల్ డిజైన్ ఇంజినీర్‌లకు రూ.15-20 లక్షల వరకు, సీనియర్లకు రూ.2.5కోట్ల వరకు వార్షిక జీతాలు లభిస్తాయని టాలెంట్ అడ్వైజరీ సంస్థ ఎబిసి మురళీమోహన్ అన్నారు. గుజరాత్, బెంగళూరు, తెలంగాణ, తమిళనాడు, అస్సోంలలో ఇప్పటికే పరిశ్రమలు ఏర్పాటవుతున్నాయి. చిప్ డిజైన్‌లో నిపుణుల కోసం కంపెనీలు కొత్తగా నియామకాలను చేపడుతున్నాయి. రానున్న రోజుల్లో నిపుణుల అవసరం మరింత పెరుగుతుందని రాండ్‌స్టాడ్ ఇండియా చీఫ్ కమర్షియల్ ఆఫీసర్ యెషాబ్ గిరి అన్నారు. ఇండియా సెమీ కండక్టర్ మిషన్‌లోకి ఆలస్యంగా ప్రవేశించినప్పటికీ, గ్లోబల్‌గా ఇతర దేశాలతో పోలిస్తే వేగంగా ఈ రంగంలో ప్రధాన సెమీ కండక్టర్ ఉత్పత్తిదారుగా ఉండడానికి తీవ్రంగా కృషి చేస్తుంది.



## 30 బ్యాంకుల్లో అన్‌క్లెయిమ్డ్ డిపాజిట్స్

**ముంబై, మార్చి 9:** బ్యాంకులో పడి ఉన్న 'క్లెయిమ్ చేయని మొత్తాన్ని' వాపసు చేసేందుకు ఆర్‌బిఐ 'ఉద్గం పోర్టల్'ను ప్రారంభించింది. దీనికి 'అన్‌క్లెయిమ్డ్ డిపాజిట్స్ గేట్‌వే టు యాక్సెస్ ఇన్ఫర్మేషన్' అని పేరు పెట్టారు. ఈ పోర్టల్‌లో రిజిస్టర్ చేసుకోవడం ద్వారా పాత డబ్బును తిరిగి పొందవచ్చు. ఈ పోర్టల్‌తో ఇప్పటి వరకు 30 బ్యాంకులను అనుసంధానం చేసినట్లు ఆర్‌బిఐ తెలిపింది. వీటిలో ఎస్‌బిఐ, బ్యాంకు ఆఫ్ బరోడా, బ్యాంకు ఆఫ్ మహారాష్ట్ర, కెనరా బ్యాంకు, పంజాబ్ నేషనల్ బ్యాంకు వంటి ప్రభుత్వ బ్యాంకులు మాత్రమే కాకుండా హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, యాక్సిస్ బ్యాంకు, ఐసిఐసిఐ బ్యాంకు, హెచ్‌ఎస్‌బిసి బ్యాంకు, స్టాండర్డ్ చార్టర్డ్ వంటి ప్రైవేట్ బ్యాంకులు కూడా ఉన్నాయి. ఆన్‌లైన్ పోర్టల్ ఉద్గం సహాయంతో నమోదిత వ్యక్తులు ఒకే చోట వివిధ బ్యాంకు ఖాతాలలో వారి లేదా వారి కుటుంబం యొక్క క్లెయిమ్ చేయని మొత్తం గురించి సమాచారాన్ని పొందుతారు. ఇది క్లెయిమ్ చేయని ఈ డబ్బును ఒకే స్థలం నుంచి క్లెయిమ్ చేయడం వారికి సులభతరం చేస్తుంది. ప్రస్తుతం బ్యాంకుల్లో క్లెయిమ్ చేయని డిపాజిట్లను ఆర్‌బిఐ డిపాజిటర్స్ ఎడ్యుకేషన్ అండ్ అవేర్‌నెస్ కోసం రూపొందించిన ఫండ్‌లో జమ చేస్తుంది. ఈ సమాచారం ఉద్గం పోర్టల్‌లో ఒకే చోట అందుబాటులో ఉంటుంది. ఇప్పటివరకు 30 బ్యాంకులు ఉద్గం పోర్టల్‌లో చేరాయని సెంట్రల్ బ్యాంకు తెలిపింది. మిగిలిన బ్యాంకులు కూడా త్వరలో ఈ పోర్టల్‌కి అనుసంధానించబడతాయి. క్లెయిమ్ చేయని మొత్తం డిపాజిట్లలో 90 శాతం ఈ 30 బ్యాంకుల్లో జమ అయ్యాయి. ఉద్గామ్ పోర్టల్‌లో నమోదు చేసుకోవడానికి, విని యోగదారులు తమ పేరు, మొబైల్ నంబర్ మొదలైన వాటిని నమోదు చేయడం ద్వారానమోదు చేసుకోవడం తప్పనిసరి. మార్చి 2023 వరకు దేశంలోని వివిధ బ్యాంకుల్లో మొత్తం 42,270 కోట్ల రూపాయలు క్లెయిమ్ కాలేదు.




## ఐటి రంగంలో 70% ఉద్యోగులకు షాక్

**ముంబై, మార్చి 9:** కృత్రిమ మేధ (ఏఐ) మనిషి జీవితంలో ఎన్నో మార్పు లు, సౌకర్యాలు తీసుకొస్తోంది. ఆన్‌లైన్‌లో వస్తుసేవల క్రయవిక్రయాలకు తోడ్పడుతోంది. ఓటిటిలో ఏయే సినిమాలు, సిరీస్ చూడవచ్చో సలహాలిస్తోంది. సిరి, అలెక్సాలద్వారా మాట్లాడుతోంది. వ్యాపారాలు సులభంగా వేగంగా సాగేందుకు ఉపకరిస్తోంది. అదే సమయంలో ఉద్యోగాలకు ఏఐ ఎసరుపెడుతుందని, మనిషి అవసరాన్ని తగ్గించేస్తుందన్న బెరుకు వ్యక్తమవుతోంది. ఏఐ ప్రపంచంలో గొప్ప అవకాశాలతో పాటు అనిశ్చితులూ మన కోసం ఎదురుచూస్తున్నాయని నిపుణులు అంచనా వేస్తున్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) రాకతో ముఖ్యంగా ఐటి పరిశ్రమలో కొలువుల కోతపై ఆందోళన నెలకొంది. మనుషులు చేసే ఉద్యోగాలను ఏఐ రీప్లేస్ చేస్తుందనే భయాలు టెక్కీల్లో గుబులు రేపుతున్నాయి. ఏఐ టూల్స్‌తో ఐటి పరిశ్రమలో సిబ్బంది అవసరాలను 70 శాతం తగ్గించవచ్చని హెచ్‌సిఎల్ మాజీ సిఇఒ వినీత్ నాయర్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. మీడియాతో మాట్లాడుతూ, ఏఐ ప్రభావం ఎలా ఉండబోతుందో చర్చించారు. ఈ సందర్భంగా ఆటోమేషన్‌తో మాస్ లేఆఫ్స్ తప్పదని ఆయన హెచ్చరించారు. ఫ్రెష్ గ్రాడ్యుయేట్స్‌ను నియమించుకునే బదులు ప్రస్తుత ఉద్యోగుల నైపుణ్యాలను మెరుగుపరచాలని సూచించారు. చాట్‌జిపిటి, జెమిని కోపైలట్ వంటి ఏఐ టూల్స్ రాకతో లేటెస్ట్ టెక్నాలజీ టూల్స్‌తో సంప్రదాయ ఉద్యోగాలు కనుమరుగవుతాయనే ఆందోళనల మధ్య హెచ్‌సిఎల్ మాజీ సిఇఒ వినీత్ నాయర్ వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి. ఏఐ టూల్స్ కారణంగా కంపెనీల హైరింగ్ అవసరాలు 70శాతం తగ్గుతాయని ఆయన స్పష్టం చేశారు. ఐటి ఉద్యోగులు చేపట్టే కోడింగ్, టెస్టింగ్, మెయింటెనెన్స్, ట్రబుల్ టిక్కెట్స్ రెస్పాండింగ్ స్కిల్స్‌ను ఏఐ చేపడుతుందని చెప్పారు. ఆపై ఈ నైపుణ్యాలన్నీ వాడుకలో లేనివిగా మారతాయని, ఫలితంగా పెద్దసంఖ్యలో లేఆఫ్స్ చూస్తామని నాయర్ హెచ్చరించారు.



## స్టాక్ మార్కెట్లకు ఎగబడుతున్న సినీ, క్రీడాకారులు

**ముంబై, మార్చి 9:** ఈ మధ్య సినీ ప్రముఖులు, క్రీడాకారులు స్టాక్ మార్కెట్‌లో పెట్టుబడి పెట్టడం పెరుగుతోంది. చాలా మంది పబ్లిక్ ఇష్యూల కంటే ముందుగానే ఇటువంటి కంపెనీలలో పెట్టుబడి పెడుతున్నారు. గత 3సంవత్సరాలలో ప్రముఖులు పెట్టుబడి పెట్టిన కంపెనీలు ఏమిటో చూద్దాం. డ్రోన్‌ఆచార్య ఏరియల్ ఇన్నోవేషన్స్‌లో అమీర్‌ఖాన్, రణబీర్‌కపూర్‌పెట్టుబడులు పెట్టారు. ఎస్ఎంఇ లిస్టింగ్‌లో బాలీవుడ్ తారలకు గొప్ప డివిడెండ్‌లను అందించాయి. ప్రీ-ఐపిఒ రౌండ్‌లో అమీర్ ఖాన్ 46,600 షేర్లు, 0.26శాతం వాటాను రూ.25 లక్షలకు కొనుగోలు చేశారు. రణబీర్‌కపూర్ 37,200షేర్లు 0.21 శాతం వాటాను రూ.20 లక్షలకు తీసుకున్నారు. కొనుగోలు దారులకు ప్రీ-ఐపిఒ ధర ఒక్క షేరుకు దాదాపు రూ.53.59 వద్ద కొనుగోలు చేశారు. డ్రోన్ ఆచార్య ఏరియల్ ఇన్నోవేషన్స్ డిసెంబర్ 23, 2022న మార్కెట్లోకి ప్రవేశించింది. బిఎస్ఇ ఎస్ఎంఇ ఎక్ఛేంజ్‌లో రూ.102కి లిస్ట్ అయింది. లిస్టింగ్ అయినప్పటి నుంచి 45.52 శాతం రాబడిని ఇచ్చి మార్చి 7న స్టాక్ రూ.155.85 వద్ద ముగిసింది. అమీర్ ఖాన్ పెట్టుబడి ప్రస్తుత స్థాయిలో రూ.72.62 లక్షలు కాగా, రణ్‌బీర్ కపూర్ షేర్లు రూ.57.97 లక్షలకు పెరిగింది. దాదాపు మూడు రెట్లు పెరిగింది. ఆజాద్ ఇంజినీరింగ్‌లో సచిన్ టెండూల్కర్ పెట్టుబడి పెట్టారు. ఆజాద్ ఇంజినీరింగ్‌లో 4,38,120 షేర్లను మార్చి 2023లో దాని ప్రీ-ఐపిఒ రౌండ్‌లో రూ.114.10 సగటు ధరతో కొనుగోలు చేశారు. రూ.4.99కోట్ల విలువైన వాటాను కొనుగోలుచేశారు. ఆజాద్ ఇంజినీరింగ్ డిసెంబర్ 28, 2023న రూ.720కి లిస్ట్‌అయింది. మార్చి 7న రూ.1,355.3 వద్ద ముగిసింది. ప్రస్తుత మార్కెట్ ధర ఆధారంగా, సచిన్ టెండూల్కర్ పెట్టుబడి విలువ రూ.59.39 కోట్లకు పెరిగింది. దాదాపు 12 రెట్లు వృద్ధి చెందుతుంది. జులై 2020లో ఫల్గుణి నాయర్ నైనాలో అలియా భట్ రూ.4.95 కోట్లు పెట్టుబడి పెట్టారు. కంపెనీ నవంబర్ 10, 2021న లిస్ట్ అయినప్పుడు, భట్ పెట్టుబడి దాదాపు 11 రెట్లు వృద్ధితో రూ.54 కోట్లకు పెరిగింది. కత్రినా కైఫ్ 2018లో 2.04కోట్ల రూపాయల పెట్టుబడితో నైకా-కెకె బ్యూటీ అనే కంపెనీతో జాయింట్‌వెంచర్‌ను ఏర్పాటు చేసింది. కత్రినా కైఫ్ పెట్టుబడి 22 కోట్ల రూపాయలకు పెరిగింది. లిస్టింగ్ సమయంలో దాదాపు 11 రెట్లు పెరిగింది.




## వాణిజ్యం

## బిట్‌కాయిన్ ప్రపంచ రికార్డు

**ముంబై, మార్చి 9:** భారత ప్రభుత్వం ప్రపంచ వ్యాప్తంగా క్రిప్టోలపై సరైన నియంత్రణ లేకపోవడం పై చాలాకాలంగా ఆందోళన వ్యక్తం చేస్తున్న విషయం విదితమే. ఈ క్రమంలో రిటైల్ చిన్న ఇన్వెస్టర్లను వీటికి దూరంగా ఉంచేందుకు కఠిన ఆంక్షలు పెట్టింది. అయితే క్రిప్టో కరెన్సీల్లో ఎక్కువగా ప్రాచుర్యం పొందిన బిట్‌కాయిన్ సంచలనంగా మారింది. బిట్‌కాయిన్ రేటు తొలిసారిగా ఒక్కొక్కటి 70వేలడాలర్ల రికార్డుస్థాయికి చేరుకుంది. ఇది కరెన్సీ జీవితకాల సరికొత్త రికార్డు ధర కావడం విశేషం. దీంతో భారీ ర్యాలీ దిశగా బిట్‌కాయిన్ పయనించింది. ప్రముఖ క్రిప్టోకరెన్సీ మొదటిసారిగా 70వేల డాలర్ల మార్క్‌ను అధిగమించింది. అమెరికాలో కొత్త స్పాట్ ఎక్ఛేంజ్- ట్రేడెడ్ క్రిప్టో ఉత్పత్తుల కోసం పెట్టుబడిదారుల డిమాండ్, గ్లోబల్ వడ్డీరేట్లు తగ్గుతాయనే వార్తల నేపథ్యంలో క్రిప్టో కరెన్సీల్లో కొత్త ర్యాలీ నమోదైంది. గత కొన్ని వారాల్లో బిలియన్ల డాలర్లు ఇటిఎఫ్‌లలోకి ప్రవహించాయి. మార్కెట్‌కు ఎథెరియం బ్లాక్‌చెయిన్ ప్లాట్‌ఫారమ్‌కు అప్‌గ్రేడ్ చేయబడిన విషయం విదితమే. ప్రస్తుతం సెంటిమెంట్లు సానుకూలంగా ఉండడంతో రిటైల్, బిగ్ షార్క్ ఇన్వెస్టర్ల చూపు ప్రస్తుతం క్రిప్టోలపై అధికంగా ఉందని నిపుణులు చెబుతున్నారు. జనవరి చివరిలో యుఎస్ సెక్యూరిటీస్ అండ్ ఎక్ఛేంజ్ కమీషన్ ద్వారా 11 స్పాట్ బిట్‌కాయిన్ ఇటిఎఫ్‌ల ఆమోదం పరిశ్రమకు కీలకమైన క్షణంగా గుర్తించబడింది. 18 నెలల సుదీర్ఘ క్రిప్టో వింటర్‌తర్వాత, అధిక-ప్రొఫైల్ కార్పొరేట్ దివాలా, కుంభకోణాల స్టింగ్‌తో బాధపడుతోంది. క్రిప్టోల్లో ఒకప్పుడు భారీ ఒడుదుడుకుల కారణంగా ఇన్వెస్టర్లు దీర్ఘకాలం పాటు తమ డబ్బును వీటికి దూరంగా ఉంచారు. అయితే తాజాగా ర్యాలీ దశను క్రిప్టోలు కొనసాగించడంతో వారు తిరిగి వస్తున్నారని విశ్లేషకులు చెబుతున్నారు.



## నేపాల్‌లోనూ యుపిఐ సేవలు

**ఖాట్మండూ, మార్చి 9:** నేపాల్‌లో భారత్‌కు చెందిన యుపిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ సేవలు అందుబాటులోకి వచ్చినట్లు నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్‌పిసిఐ) తాజాగా ప్రకటించింది. నేపాల్ వ్యాపారుల వద్ద ఇకపై క్యూఆర్ కోడ్‌లను స్కాన్ చేసి యుపిఐ వినియోగదారులు చెల్లింపులు చేయొచ్చని తెలిపింది. గతేడాది సెప్టెంబరులో నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ఇంటర్నేషనల్ పేమెంట్స్ (ఎన్ఐపిఎల్), నేపాల్ అతిపెద్ద చెల్లింపు నెట్‌వర్క్ ఫోన్‌పే పేమెంట్ సర్వీస్‌ల మధ్య భాగస్వామ్యం కుదరగా, తాజాగా ఈ సేవలు ప్రారంభమయ్యాయి. మొదటి దశలో యుపిఐ ఆధారిత యాప్‌ల ద్వారా భారత వినియోగదారులు నేపాల్‌లోని వ్యాపార కేంద్రాల వద్ద యుపిఐ చెల్లింపులు చేసుకోవచ్చు. ఫోన్‌పే నెట్‌వర్క్‌పైన ఉన్న వ్యాపారులకు భారత వినియోగదారులు యుపిఐ ద్వారా చెల్లించొచ్చు. ఇరు దేశాల పౌరుల మధ్య లావాదేవీల్లో ఈ సేవలు విప్లవాత్మక మార్పులు తెస్తాయని ఎన్ఐపిఎల్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ రితేశ్ శుక్లా పేర్కొన్నారు. తాజా నిర్ణయంతో రెండు దేశాల సంబంధాలు మరింత బలపడతాయని, డిజిటల్ చెల్లింపుల్లో మార్పునకు కట్టుబడి ఉన్నామని అన్నారు. భారత్, నేపాల్ మధ్య ఆర్థికసంబంధాలు, వాణిజ్య, పర్యాటకం గణనీయంగా మెరుగుపడడానికి యుపిఐ సేవలు ఉపకరిస్తాయని ఫోన్ పే చీఫ్ ఎగ్జిక్యూటివ్ దివాస్ కుమార్ వెల్లడించారు.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.